AP 1
121 C
BT



CHENNA BASAVAPURANAMU

BY

ATTHANOORI PAPA KAVI



(New Edition.)

V. RAMASWAMY SASTRULU & SONS,
292, Esplanade,
MADRAS.
1925.

All Rights Reserved.

RETB02E234

I

శ్రీరస్తు.



శ్రీమదద్వైతైకవీరశైవజనశ్రవణపఠనార్చనోపయుక్తంబగు

చెన్నబసవపురాణము

అత్తనూరి. పాపకవిప్రణీతము.

శ్రీమదష్టావరణపంచాచారాన్వితుండును భృంగిగోత్రపవిత్రుండును

వీరమాహేశ్వరస్వరూపుండగు

గంగపట్టణపు సుబ్రహ్మణ్యకవిచే

బరిష్కృతము.



చెన్నిపురి:

వావిళ్ళ. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్వారిచే

ప్రకటితము.

1925.

All Rights Reserved.

Printed at
the " VAVILLA " PRESS, Tondiarpet,
Madras.—1925.

విషయసూచిక.

విషయము.			పుట.
1. కృతిపతివంశవర్ణనము	...	...	4
2. షష్ట్యంశములు	...	...	19
ప్రథమాశ్వాసము.			
3. కథాప్రారంభము	...	...	20
4. కళ్యాణపుర వర్ణనము	...	...	32
5. కక్కయ్యగారికథ	...	...	36
6. చెన్నబసవేశ్వరావతారపుట్టుక	...	...	47
7. చిత్రకన్యకథ	...	...	53
ద్వితీయాశ్వాసము.			
8. గంధర్వసికథ	...	...	60
9. బండంగికథ	...	...	61
10. విభూతిమహిమ	...	...	71
11. రుద్రాక్షమహిమ	...	...	74
12. పంచాక్షరీమహిమ	...	...	,,
13. వేదకితామహులికథ	...	...	80
14. బిళ్వమరాజుకథ	...	...	87
తృతీయాశ్వాసము.			
15. సిద్ధరామయ్యకథ	...	...	107
16. హైధునరామునికథ	...	...	122
17. మడివాలు మాచయ్యకథ	...	...	134
18. హరిక మారన్నకథ	...	...	133
19. కమలవ్యకథ	...	...	146
20. టంగుటూరి మాచయ్యగారికథ	...	...	152
21. అనిమిషునికథ	...	...	154

విషయము.			పుట.
22. పగల్తాండాతికథ	...	...	154
23. ఘటాలయ్యకథ	...	...	158
24. అంబిక చౌడయ్యకథ	...	...	163
25. ఆత్మదేవ్రనికథ	...	...	164

చతుర్థాశ్వాసము.

26. కూకదమారయ్యకథ	...	...	170
27. వీరసంగాంబకథ	...	...	182
28. చక్కి మాచయ్యకథ	...	...	183
29. రౌద్రసత్తక్కకథ	...	...	188
30. చోడరాజుకథ	...	...	189
31. రక్కసి బ్రహ్మయ్యకథ	...	...	194
32. శాంత సత్తక్కకథ	...	...	198
33. కేతయ్యకథ	...	...	199
34. నారదబ్రహ్మయ్యకథ	...	...	202
35. ఘ్రాణదబ్రహ్మయ్యకథ	...	...	211
36. మారట శంభుమూర్తి యను నిశ్శంకునికథ...		...	218

పంచమాశ్వాసము.

36. మల్లయ్య బ్రహ్మయ్యలకథ	...	...	227
37. మల్లయ్య మధుపయ్యలకథ	...	...	229
38. వీరసంగమయ్యకథ	...	...	233
39. బెట్టిదదేవరసుకథ	...	...	251
40. గిలకద మారయ్యకథ	...	...	252
41. ఈయురు లింగపెద్దయ్యకథ	...	...	255
42. ఈంద్రగమారయ్యకథ	...	...	259
43. గుణోంద్రనికథ	...	...	263
44. మామాంసునికథ	...	...	265
45. కూలి చామయ్యకథ	...	...	270
46. రజత్శైలంబున కరుగుట	...	...	274

శ్రీరస్తు.

చెన్నబసవపురాణము.

పీఠిక.

గిరిజనుమధూత్రో
జాగురుకాశ్మీరపంకిలాంకితనక్షి
శ్రీగిరిమల్లేశ్వరుకృప
దాఁగందురమృతలింగధన్యునిఁ బోలిచున్. 1

ఉ. ఉన్నతకుంభముల్ నిజపయోధర మంద గజాస్యు నంకపీ
ఠి న్నివసింపఁ జేసి బలుతేప నిజేశ్వరుసాముమేనఁ దా
ను న్నెడ మూఁడుమోముల గుహుండు స్తనత్రయ మంచుభ్రాంతినా
న న్నిగుడం దదిచ్చ గని నవ్వుభవాని కృతీశుఁ బోలిచున్. 2

చ. ఘనతను దీప్తుఁ డై సమనగండయుగచ్ఛవిదంతకాంతుల
స్నానజభవాచ్యతాబ్జధరవైఖరి దోఁపఁగఁ జేసి యేసె చూ
గనుఁగొనఁగం ద్రిమూర్తులకుఁ గారణమై తగుమూర్తి నంచుఁ జెం
పెనయు గజాస్యుఁ డీవృతఁ గృతీశున కీప్సిత మాచరంబునన్. 3

చ. అరిధరణీధ్రదైన్యశరదాఘవనామయగంధవాహభీ
కరకులిశానలాగ్ని ఫణికల్పితధాతనఖాళిపక్షదు
ర్భరవిషమాక్షవాలములఁ బాటిలు శ్రీశరభాంకసాళువే
శ్వరుఁడు కృతీశుఁ గీర్తిబలశౌర్యశుభాస్పతుఁ జేసి పోల్చుతన్. 4

ఉ. విశ్వకళాప్రవీణపరివీరుఁడ నీకుఁ గృపాణవైనచే
యాశ్వశిలీముఖాంఘ్రికమలామలభక్తధురీణసత్కృపా
శశ్వదురీక్షకోణ యని సారెకు నామదిఁ దాఁడికొండనం
దీశ్వర మద్గురుం బలఁతు నెప్పుడు తా నుపదేశికాత్మజున్. 5

సీ. కందర్పముఖదేవసందోహవినుతగోవిందాస్త్రపహానాభినంది నంది
రంగద్భుజంగేశ్వరాంగదపదపద్మసంగతమానసభృంగి భృంగి
రుద్రనిరాకృతిక్షుద్రదక్షవితానవిద్రావణక్రియాభద్ర భద్ర
గాండసంభవకాండఖండనదూషకకాండసంహరణప్రచండు చండు

తే. సర్వసర్వంసహాచక్రశైలగేహ
భక్తమానవసంశయభారతిమిర
పటలబోధాంబురుహానుహృత్పతిభుని బ్రభుని
బూని వినుతించెదఁ బ్రణామపూర్వకముగ. 6

మ. వరసర్వజ్ఞశిఖామణిక బ్రథితసద్వారప్రమోదాకరుక
నిరతోద్యచ్ఛివధర్మసంచరుఁ గళాసీకాంచితావాసు భా
స్వరలింగాన్వితదేహు సర్వవిబుధవ్రాతామృతాధారు భా
సురపాదుం గళితారిఁ బాల్కురికివంశ్యక గొల్తు సోమాహ్వయున్. 7

మ. వరవల్మీకజ నన్నపార్య ముఖగీర్వాణాంధ్ర భాషాకవి
త్వరమాంభోనిధులం జనాశ్రీయుగజీవంజీవతోషక్రియా
కర తేజోవిధులం నిజానుపమవాక్యవ్రాతసంపాదనా
స్ఫురదాశాంబుధులం దలంతు సతతంబుక గార్యసంసిద్ధికిన్. 8

క. అని యిష్టదేవతాప్రా
ర్థనమును గురుస్తోత్రముక బురాతనగణప
ద్వనజాభివందనము కవి
జననుతిఁ గావించి యక్కజం బగువేడ్కన్.

శ్రీ. కమనీయధర్మార్థకామమోక్షసుఫలాసీకంబునకు సురానోకహాంబు,
బంధురవిజ్ఞానభక్తివైరాగ్యనిష్ఠామాక్తికములకు శంబగనిధి
సాంఖ్యయోగాదికచంపనభూమిరుహావళులకు మలయాచలంబు
సలలితసాలోక్యసామీప్యసారూప్యసాయుజ్యముక్తివజ్రములకుగని

తే. యైన శ్రీచెన్నబసవప్రధానుభవ్య
చరిత మస్మద్గురూత్తమ సత్కటాక్ష
గరిమ నానేర్చుగతి జిహ్వ పరమపావ
నత వహింపఁగఁ జెప్పఁ బూనంగ నంత, 10

సీ. తనయశస్సూన్నఖార్తి శీతనగాంబుజాతజా
తనభోపలగ్నలఘునతఁ దెగడుఁ
దనశౌర్యకలన శంతనుసూను కీచకే
తన జమదగ్ని నంకనుల నొంచుఁ
దనరూపగరిమ శ్రీతనయ నైషధ జయం
తనలకూబరుల వాదున జయించుఁ
దనయోగి త్రికాంత నరవాహన దైవ
తనగ కర్ణుల లెక్క గొనక నెగడుఁ
తే. దనవచోగరిమంబు థా తనగఁ జాలుఁ
దనప్రతాపంబు సూర్య నెం తనఁగ నోపు
దనరు శ్రీ కందుకూరిసంశాబ్ధిచంద్రుఁ
డరితిమిర హేళి యమృతాంగార్యనాళి. 11

వ. మఱియు సమస్తసిద్ధవిద్యాధరపరిపృతుండును ననంతామరసంస్తూ
యమానుండును బరభూభృత్పక్షచ్ఛేదనదక్షుండును గమనీయసుధ
ర్మాధివాసుండును నిగంతరగురువాక్యానుసారప్రచారుండును హస్త
గతశతకోటిసాధనుండును నందనవిహారసంజనితప్రమోదస్వాంతుం
డును శుచిసమవర్తిపుణ్యజనధనేశమహాబలధనాధ్యక్షసన్నిభసమా
కీర్ణుండును నగునమ్మంత్రిపురంధరుం డొక్కనాఁడు శ్రుతిరంజకవిప్రవర
విహారకోలాహలంబై నిరుపమామోదసుమనోవిలాసభాసురం బై
యశస్కాంతకమలాంచితాలవాలం బై సకలితసిద్ధాభినయనవిహార
మూలం బై యాశ్రితాళిమనోరథపూర్ణాకారం బై కల్పభృత్కుంబన
నొప్పునాస్థానసౌధరాజంబున జ్ఞాతి బంధు మిత్రామాత్య పురోహిత
సామంత దండనాయక కవి పండిత పౌరాణికేతిహాసక పాఠక పరి
హాసక తాంత్రిక భిషగ్వైణిక వాంశికనర్తక ముఖజికవై తాళిక వంది
జనపరివేష్టితుం డై మణిఖచితకార్తస్వరసింహాసనంబున నొడ్డోలగం
బున్న సమయంబున నిజపితృపితామహాదులుమున్నందినసత్కృతులు
ప్రసంగవశంబున సభాసదు లైనబుధజను లుపన్యసించిన విని సంతో
షస్వాంతుం డై సత్ప్రసంతానంబులలోఁ గృతియ యుత్తమోత్తమం
బుగావున నే నొక్కప్రబంధంబు గైకొనిమెదఁ గాకయని తలంచి

తత్పాదిజ్ఞులకు నిజాభిధానం బెఱింగించిన వార లిట్లనిరి. 12

మ. అనఘా! మీరు దలంచినట్టితలఁ పార్యాభీష్ట మాప్తాళిరం
జన మంపెరాపళనం బమేయఫలకృత్సంతానముఖ్యంబు గా
వునఁ గీర్త్యాస్పద మైనయొక్కకృతి నీవు న్వేడ్కఁ గైకొమ్ము ముఁ
ఘనతాసింగయబాచయాదిసచివోన్నత్యంబునం జెందెడిన్. 13

ఆ. సుగుణసత్కులీను శుభవాక్యసర్వజ్ఞు, ఋణధురీణుసరసకావ్యరచను
వీరశైవగ్రంథవేత్త తేజస్విగా, నెఱిఁగియందుమాతఁడిచ్చుసుకృతి.

చ. అనవుడు మంచహాసవదనాంబుజుఁ డై యపుడత్తలూరిపా
వనకుల జక్కిరాజునకుఁ బౌత్రుఁడ శ్రీగిరిమంత్రివాళిక్ష
ఘనమతి సుందరాంబికకు నంచనుఁ డబ్బసవేశుఁడే యనం
జను బసవేశుమంత్రి కనుజన్ముని బాపయసత్క-వీంద్రునిన్. 15

క. ననుఁ బిల్వ బంచి తగు తెఱఁ
గునఁ బూజ లొనర్చి యిష్టగోష్ఠి వినోదం
బునఁ గొంతప్రొద్దు గడపిన
వినయవచోగరిమ నసమె వేడుక నాతోన్. 16

చ. శివకరుణాకటాక్షమునఁ జేకుఱెఁ దక్కినయట్టిసంతతుల్
కవిజనహృద్యముక్త భువనగణ్యము భక్తిరసోల్బణక్రియా
భవనము క్లేశపరికరపాటన మై తగునొక్కసత్కృతిక్త
దవిలె మదీప్సితం బిపుడు దాన మనోరథపూర్తిఁ జెందెడిన్. 17

క. సంతానభూజములలో, సంతానం బైనయట్టిసత్కృతి నీచేఁ
గాంతునని కోర్కిఁ జెందితి, సంతసమున నొసఁగవలయుసరసకవీంద్రా!

మ. అని జాంబూనదనిర్మితాంబర మణీహారాగ్రహారాశ్వచం
దనవీటీ చతురంతయాన సుమనోధామాదివస్తువ్రజం
బున న న్వేడ్క బహూకరించుటయు నే బూర్ణానుమోదంబుతో
ననఘుం బైన తదీయవంశకథనం బాసక్తి వర్ణించెదన్. 19

కృతిపతివంశవర్ణనము.

క. హృతకామముఁడు యుతవారిజ
హితధాముఁడు విష్టపత్రయీభరిత యశో

జితసోముఁడు ధారుణిలో
హితనామముఁడు వేయు సన్మునీశాగ్రణి యై.
క. అబ్బాసవాలుకులమున, బిబ్బోకవతీస్మరుండు పృథివితరుణిహా
నిబ్బరుఁడరివృగతతికిం, బెబ్బులియన నప్పమంత్రి పెంపొందుధరన్.
క. ధీరుఁడగునప్పమంత్రికి, వీరేశ్వరుఁ డనఁగ నుద్భవించెను సుజనో
ద్ధారుం డాతని కాత్మజుఁ, డై పంజిలె నప్పసచివ్రుఁ డతిథార్మికుఁ డై.
ఆ. అప్పమంత్రి భార్యలై నపార్వతియందు, గంగవలనసుతులఁగనియెజగ్గ
మాభిధానుమఱియునమృతకవీంద్రుని, శ్రీగిరీశ్వరునివిశేషమతుల.
ఉ. అందులఁ బార్వతీతనయుఁ డై చెలువొందిన జగ్గనాహ్వాయుం
డిందుధరాంఘ్రిభక్తి ధరణీశవశీకృతమంత్రశక్తి మె
చ్చందగు సూన్నతోక్తి గరసాహసభోగకళాధురంధరుఁ
నందను రామకృష్ణ ఘుననామముని గాంచె జగత్ప్రసిద్ధిగన్. 24
చ. ఘనుఁ డగురామకృష్ణుని వికాసమనీషకు మెచ్చి సంతసం
బున ద్రిజగత్ప్రతాపకులభూషణరాయుఁ డనంగ మేటిపే
రును మణిభూషణంబులు హరుల్ గజదంతపుఁబల్లకీలఁ గొ
మ్మని దయ గోలకొండవసుధాధిపుఁ డాతని కిచ్చి పెంచ్చుగన్.
సీ. భూనుతకీర్తియాభూషణరాయండు హేలానగరరాజ్యమేలుచుండి
నిడుదవోల్నీమలోనిరుపమవాసిష్ఠ తటినీతలంబున ధరణిసురుల
కగ్రహారములు కల్పాంతరస్థాయిగా నొసఁగి వసీపకవిసరములకు
వాంఛితార్థంబు లవ్వారిగా నొసఁగుచు బంధుల నయముచు బహుళ
తే. పుత్రకల్యాణవృద్ధిచే బరిఢవిల్లఁ [పుత్ర
గాంతిజితహేళి శివపాపకమలజాళి
దళితదురితాళి నిరుపమదానకేళి
రమ్యగుణపాళి భూషణారాయమౌళి. 26
తే. అప్పనకుఁ బిన్నయాలైనయట్టి గంగ
కుద్భవించిన యాత్మజయుగ్మకమున
నమృతకవిచంద్రుఁ డలరు ప్రఖ్యాతి మీఱ
యరివిభేదియు ఘనతమోహరణుఁ డగుచు. 27
క. ఆతఁడుకొండాంబికయం, దాతతశై వ్రతుని సదాచారగుణో

పేతుని జేరయలింగా, ఖ్యాతామాత్యాగ్రగణ్యుఁ గనిసిరులొందెన్.
క: పేరయలింగామాత్యుఁడు, భూరియశోలలిత మల్లిపూఁడి కులజుఁడౌ
వీరనసుత యగుకొండఁ, భారతిఁ బరమేష్ఠిపగిదిఁ బరిణయమయ్యెన్.
క. ఆతస్వాయందుఁగనియెఁ, బాతకసంహరణచణులఁ బార్థివఫణులఁ
ఖ్యాతికళామృతలింగ, జ్యోతిర్లింగాభిధానసూనృతగుణులన్. 30
మ: అమృతామాత్యుఁడు బుద్ధిరాజుకులపద్మాప్తుఁడౌ పర్వతుం
డమితామోదముతోడఁ గన్నగురువాంబాసాధ్వికేల్వట్టిత
త్పరిమదారత్నమునందుఁ గాంచె తనయుఁ భావాంతరస్థాద్రిజా
రమణుం బేరయలింగమంత్రి శశభృద్రామేయసౌందర్యునిన్. 31
ఉ. పేర్కొన నొప్పు కందుకురి పేరయ సత్పరిభుచక్రవర్తి క
ర్జార్కసమానకీర్తి మఘువాత్మజతుల్యవిలాసపూర్తి దు
ష్కర్కశవైరిసంఘభయకారణమూర్తి పరాంగనాళిసం
పర్కవిచారకల్పవిభంజనసత్పథవర్తి ధారుణిన్. 32
తే. భవ్యగుణధుర్య ముడిగొండ పర్వతార్య
వరవిశాలాత్ములకుఁ గల్గు వనజగంధి
వీరమాంబను వరియించె విభవ మెసఁగ
నంగజాకారి పేరయలింగసూరి. 33
ఉ. పేరయలింగమంత్రి తనప్రేయసియై తగు వీరమాంబికా
సారసగంధియందు శుభచర్యల మేరుసమానధైర్యులఁ
బారధితూణభక్తుల దివాకరకాంతినియుక్తులఁ సిరుల్
చేరఁగఁ గాంచె శ్రీయమృతలింగశుభాహ్వయు మల్లికార్జునిన్. 34
క. ఆయిరువురయం దగ్రజుఁడై యలరిన యమృతలింగమహితావనిభృ
న్నాయకభయదాయకవా, క్పాయకుఁడై యేలెనుసరసాపుర మెల్లన్.
సీ. అతిథార్తికుం డైన యమ్మంత్రివర్యుఁ డశేష దిగంతప్రసిద్ధి గాఁగ
మేటియై తనపేర పేట మాదేపల్లె కాట్రేనిపల్లెయఁ గ్రామములను
రహి గుడుల్ కట్టించి రామలింగేశ మల్లేశ్వర శరభ మల్లేశ్వరాఖ్య
శర్వలింగప్రతిష్ఠలుసేసి శర్వపురాద్యగ్రహారము లవనిదివిజ
తే. వారములఁ గిచ్చి సర్వాధికారదత్త
దంతపత్యంకికావాహధవళఛామ

రాతపత్రాదిబిరుదచిహ్నాములు మెఱయఁ
బూజ్యసామ్రాజ్యభోగవిసూచ్ఛత్రిఁ దనరె. 36

ఉ. శ్రీముదిగొండవంశసరసీరుహభాస్కర వీరనార్య పు
త్రీమణి సంతతాశ్రిత సుధీజన యాచకబంధులోకచిం
తామణి నాఁగ సర్వవసుధాస్థలి నెన్నికఁ గన్న సోమమాం
బామహిళ న్వరించె మును పద్మ వరించిన కృష్ణు కైవడిన్. 37

క. సత్యవ్రతు లగువారికిఁ, గా ర్యాయనివరునికరుణఁ గలిగిరి కాంత్యా
దిత్యులు పేరయలింగా, మాత్యుఁడు వీరేశలింగమంత్రియు ననఁగన్.

ఆ. పృథివి నెన్నఁబగిన పేరయలింగంబు, బొమ్మకంటివంశ బుచ్చిరాజు
తనయ యైనయట్టినఁబోణిశ్రీవిశా,లాక్షిఁ బెండ్లియాడియలరెసిరుల.

సీ. అతనికి నవరజుఁ డైనవీరేశ్వరుం
డవనిఁ బ్రఖ్యాతిచే నలరి సత్క
ళాశాలి కవ్వాలి లక్ష్మీపతికి సుతా
రత్నమా వీరమ్మ రమణిఁ బెండ్లి
యాడి యబ్బింబొట్టియం దమృతాఖ్యకు
మారు హూరు నుదారు మేరుధీరుఁ
గనియె నాతఁడు మానఘనుఁడైన ముదిగొండ
గౌరన్నపుత్రియై గణుతి కెక్కు
తే. పర్వతమఁ బెండ్లియాడి తత్పర్వహిమక
రాస్యయందునఁ గనె మల్లికార్జునాఖ్య
లేఖకాగ్రణి పేరయ లింగసచివ
సార్వభౌమునిఁ బార్వతీశ్వరునికరుణ. 40

తే. అనఘుతఁడాని యగుమల్లికార్జునుండు
కూర్మి ముదిగొండ శరభన్నకూఁతు నుండ
రీసతీమణిఁ బెండ్లియై భాసురత్రి
మూర్తులను బోలు తనయుల మువ్వరఁ గనియె. 41

తే. అగ్రజుం డొప్ప నమృతలింగాహ్వాయుండు
నేపునను రెండవసుతుండు పాపరాజు

పరగ మూఁడవతనయుండు శరభమంత్రి
దానమానయశోభాగ్యధైర్యయుతులు. 42

సీ. వరమల్లికార్జునావరజుఁడై తగువేర
యాఖ్యుండు బుద్ధిరాజామృతారు
వసుతవియ్యంబ పరియించి యమృతలిం
గాహ్వాయవ్వయము మల్లన్నబసవ
రాజు పాపయ్యను రసికుల నేపుర
సూన్మతవాక్యాల సుగుణయుతులఁ
గరుణాసముద్రాల గాంభీర్యవంతులఁ
గసి మహాదైశ్వర్యగరిమ గాంచె

తే. వీరికూటస్థుఁ డగునట్టి వేరయాఖ్య
మంత్రివల్లభతనయుండు మల్లికార్జు
నాహ్వాయుం డొప్ప నమృతలింగాహ్వాయుండు
వంశభూషణమణి జనావళి నుతింప. 43

సీ. నేర్చినాఁ డేజాణ సిపధకాశ్మీరాదిబహుళదేశామేయభాషణములు
చేర్చినాఁ డేమేటి శీతాచలాత్మజావరపాదయుగళిహృత్సరసిజమున
దీర్చినాఁ డేమంత్రి ద్విజవరాధ్యాది సకలవర్ణాశ్రమాచారసరణి
కూర్చినాఁ డేదాని కుంభినీవ్యోమాష్ట హరినంతరాళసంభరితకీర్తి

తే. యతఁడు పొగడొందుఁ గందుకూర్యన్వవాయ
కలశవారాశిపూర్ణిమాకైరవాప్త
వేరయామాత్యతల్లజ వీరమాంబి
కాభవదనాత్మజుఁడు మల్లికార్జునుండు. 44

ఉ ఆతతకీర్తి కై కువలయాశ్వచరిత్రకృతిం గ్రహించి ప్ర
స్ఫీతము లైనకొత్తపలియే లెటిపాఁ డను నగ్రహారముల్
ఖ్యాతిగఁ జేసి బంధులకు గ్రాససమృద్ధు లొసంగి శాంభవ
వ్రాతముకోర్కి లిచ్చి విభవంబున మల్లనమంత్రి వర్ధిలెన్. 45

సీ. అతఁడు శాంత్యాదిగుణాఢ్యుఁ డై యేలూరు
రాజమహేంద్రసరంబు కొంక

పల్లియ దుర్గముల్ పాలింపుచుండి కో
మరవోలుమూర్తికోమార్తె సద్గు
ణాలంబ దుష్కలుషావనీధరశంబ
యగుగురువాంబఁ బెండ్లాడి శోభ
నాంగుఁడఁ బేరయలింగంబు నమృతలిం
గంబు వీరేశలింగంబు సాళ్వ

ఆ. పతియు మూర్తిరాజు బసపరా జన నొప్పు
సుతుల సుజనహితుల సుఖసహితుల
నతులవిభవయుతుల నార్యుఁడ గనియె నం
చగ్రజుండు పేరయామాత్యుండు. 46

ఉ. బాలశశాంకమౌళిపదపద్మసమర్చనశీలి సత్కళా
శాలి మదాంధశత్రుపరిషద్దహనోద్భటకీలి యాత్మభా
హేలి నికంతదాశ్రితమహీసురపాళి సుసద్గభీరతా
వేలి యనంగఁ దేజరిలుపేరయలింగము మంత్రిమాత్రుఁడే?. 47

తే. అతఁడు శ్రీబుద్ధిరాజవంశాక్షిరాజ
పుత్రి సోమాంబికానామఁ బుణ్యసీమ
విశ్వాపాపవిరామ సాధ్వీలలామ
వరగుణస్తోమఁ బ్రేమ నుద్వాహమయ్యె. 48

ఉ. ఆతనితమ్ముఁ డైనయమృతాహ్వాయుఁ డీశ్వరతత్త్వవేది భూ
నేతృసభాంతరాళినుతనిర్మలసూనృతవాది లోకవి
ఖ్యాతకళావినోది సమదాంధవిరోధివిభేది సంతతో
పేతశుభప్రమోది కడుఁ బెంపు వహించె ధరాతలంబునన్. 49

ఉ. పుణ్యచరిత్రుఁ డాత్మకులభూషణుఁ డౌనయగారిభద్రస
ద్గణ్య సుతావరేణ్య సతతాశ్రితదీనశరణ్య భవ్యలా
వణ్య సమస్తబంధుజనవర్ణితనాయకహర్ష దాయిసా
ద్గుణ్య పరించె నియ్య మని కాంక్షసుకోరిక సమ్మబాత్ముఁ డై.

క. తత్సోదరుఁ డాకృత్యవి, భిత్సూనుఁడు కీర్తివిజితభిదురాబ్జశ్రీ
భృత్సంహుఁడు వీరేశుఁడు, పత్సానసవినయుఁ డారి ప్రబలె సిరులచేన్.

సీ. మహితపంచాక్షరీమాహాత్మ్య మనుకృతి
యంది త్రైలోక్యవిఖ్యాతిఁ గాంచె
నతిభక్తి శ్రీశైలమందు మూనులు మెచ్చ
సంవత్సరము నివాసంబు చేసె
నిష్ఠాగరిష్ఠుఁ డై నేఁడు నాఁ డనక సాం
ఖ్యమహేశ్వరార్చనఁ దా నొనర్చె
హితుల రక్షించి యహితుల శిక్షించి భూ
పతుల వశ్యులఁ జేసి చతురుఁ డయ్యె

తే. నితని కెన యైనమంత్రి లీక్షితలమునఁ
గలరె? యని సర్వజనములుఁ బలుక నెగడెఁ
గందుకురి మల్లికార్జునందనుండు
సంగరగుహుండు వీరేశలింగవిభుఁడు. 52

మ. అనఘుం డాతఁడు విన్నకోటవరవంశాంభోధిశీతాంశుఁ డౌ
ననఁ బెంపొందిన భీమరాజసుతయా నక్కాంబికాకాంత స
జ్జనసంస్తుత్య యశోనిరాకృతసుధాసత్కాంత నుద్వాహ మై
కనియెన్ మల్లయపేరయాహ్వయులఁ దత్కాంజాక్షియం దిద్ధరన్.

ఉ. అగ్రజు మల్లికార్జునుఁ డపూర్వవిఖండనతుల్యవైభవుం
డుగ్రసమర్చనానిరతుఁ డూర్జితసత్యవచోవిశాలుఁ డ
త్యగ్రహవైరిసంహరణుఁ డంగజసన్నిభరూపవంతుఁ డా
శాగ్రణితాచ్యకీర్తి గుణశాలి తలంప నమాత్యమాత్రుఁ డే?. 54

సీ. పీరశైవుల కెల్ల వెండిబంగరులింగ
మేటిసూత్రంబు లేమేటి యొసఁగె
శతములసంఖ్య దంపతిపూజ లొనరించి
శాటికాంబరము లేసచివుఁ డిచ్చెఁ
గమనీయమౌరత్న కాంచనన్నైచిక
ప్రముఖదానంబు లేప్రభువు చేసె
సతతంబు షడ్రససహితాన్నములు భక్త
గణతృప్తి యేమంత్రిమణి యొనర్చె

తే. నతఁడుఁ గొనియాఁడఁ వగుమల్లికార్జునుండు
కోరి ముదికొండయన్న య్యకూఁతు నైన
వియ్యమాచంద్రవదన వివేకసదనఁ
బెండ్లియాడి ధరాస్థలిఁ బెంపుఁ గనియె. 55

క. ఆరసికుని యనుజుఁ డగు, పేరయలింగప్రధాని పేర్కొన నొప్పుఁ
శారదఘననారవఘున, సారదళనవటుకీర్తిసహితుఁడు సభలన్. 56

ఉ. శాంతుఁడు దుష్టభావరిపుసంఘమదాంధతమిస్రపద్మినీ
కాంతుఁడు భవ్యరూపజతకంధరవాహనసంభవైణభృ
త్కాంతుఁడు సంతతాశ్రితబుధప్రకరావనతారణేందిరా
వంతుఁడు సారధైర్యహిమవంతుఁడు పేరయ మంత్రియే సుమీ. 57

సీ. అత్రఁడు శ్రీబుద్ధిరాజాన్వయశ్రీశైలపతిసుతకామాక్షివలన సుతులఁ
బేరయలింగంబు వీరేశలింగంబు బసవరా జన నొప్పు భవ్యగుణులఁ
గనియెముప్రకనగ్రగణ్యుఁడౌ పేరన్న బుద్ధిరాజయ్యన్నపుత్రిఁదాయ
మాంబిక వరియించియవనియేలుచునుండెవీరన్న గండ్రపువీరరాజు

తే. తనయ వియ్యాంబకే ల్పట్టి ఘనతఁబ్రబలి
బహుళవిఖ్యాతిఁ గనుచుండె బసవరాజు
బుద్ధిరాజవీరేశ్వరు పుత్రియైన
వియ్యమాంబను వరియించె వివశమతిని. 58

తే. మఱియుఁ బేరయలింగాఖ్యమంత్రి పిన్న
యతివ యెద్దనపూఁడి నారప్పపుత్రి
యైన కామాక్షివలన మల్లయ్య మొదలు
గాఁగలుగునందనులఁ గాంచి ఘనత నెగడె. 59

తే. సుగుణులగు మల్లికార్జునసుతులలోన
నాలుగవ నందనుండగు సాళువపతి
సంతతాత్మీయమహావయపద్మాంతరాళ
సంచరత్సాళువపతి ప్రశస్తిఁ గాంచె. 60

శా. ఢిల్లీనాయకుచేత దంతిహయథాటీముఖ్యవస్తువ్రజం
బెల్లం గైకొని కాశికాప్రముఖగౌరీశావనుల్ గాంచి సి
త్కల్లాసంబున శంకరార్చనలు దివ్యుల్ మెచ్చఁ గావించి సం

ఫుల్లాంభోరుహలోచనావదనుఁ డై పూషప్రభఁ వర్ధిలెన్. 67

ఆ. అయ్యమాత్యవర్యుఁ డతిమోహమునభావ
రాజకులవతంస రామచంద్ర
పుత్త్రియైన లక్ష్మీ బురుషోత్తముఁడు లక్ష్మీ
బెండ్లియాఁడురీతిఁ బెండ్లియాఁడె. 62

తే. భువనవిఖ్యాతిగలవారి పుత్త్రి యగుట
సత్కళాఢ్యయై వాత్సల్యసహజ యగుట
భవ్యగుణపురుషోత్తము భార్య యగుట
లక్ష్మియే యన వచ్చు నీలక్ష్మి నపని. 63

క. సరసుఁడు సాళువపతికి న, వరజుం డగుమూర్తిరాజు వర్ధిల్లె రహిం
బురహరకులధరచలహర, ధరధరనలశరసమాన ధవళయశుండై.

సీ. బిరుదముల్ సృపతిచే బెదతండ్రివలేఁ గాంచి
నత్యున్న తమగు స్థాన్యము ధరించి
గురువరులకు సింగవర మనుపుర మిచ్చి
వరనియోగుల కెల్ల పన్నె దెచ్చి
నగణితభక్తగణార్చనములఁ జేసి
యవనిభారము భుజమందు మోఁపి
లింగాంగసమరసంగతి నుతి కెక్కి
ప్రమథకథాశ్రవణమునఁ జొక్కి

తే. సప్తసంతతు లొనరించి శాంతి మించి
యరులఁ బరిమార్చి పౌరులసిరుల కోర్చి
కుజనసంగతి మాని సద్గుణము పూని
ర్తి గనె వాక్యగోగోజు మూర్తిరాజు. 65

క. అన్నమునకు జరుగక తా నున్న పురిని లింగభారి యొకఁ డుపవాసం
బున్న నుగుడు నసివ్రతమున, నెన్నికపల్లోసఁగె వారికెల్లముదమునన్.

ఉ. అమ్మనుజేంద్రమాన్యుఁ డమృతాంశుమదాస్యుఁడు సమ్మదాత్ముఁడై
తుమ్మలపల్లిసంశ్రథితుం డగువీరనముద్దుపట్టి పే
రమ్మ యనంగ నొప్పుసుగుణాకర నుద్వహమయ్యె భారతిం
దమ్మి పసింపువేల్పు ప్రమదంబునఁ బెండిలి యైనచాడ్పువన్. 67

సీ. పలుకువేళల సత్యభాషణంబు లైకాసియన్యతవాక్యముజిహ్వానంటసీదు
భక్తపూజలు సేయుపట్ల నోపెకకాని మేన రాజసవృత్తి పూనసీదు
దీనులకన్నంబు పూసిపెట్టెడువేళ జేత సంకోచంబు చెందసీదు
పెనిమిటికినుక చేసిన సంతసమెకాని చిడిముడి మనసునఁ జెందసీదు
తే. సర్వసర్వంసహాపుణ్యసతులలోన
నిమ్మహాసాధ్వియే గణియింప మేటి
యనఁగ నుతి కెక్కె మూర్తిరాజ్యనుగుఁబోఁడి
మహితగుణకోటి శ్రీదేవమావధూటి. 68

క. అమ్మూర్తిరాజుమంత్రికిఁ, దమ్ముఁ డగుచు బసవరాజు ధర వర్ధిల్లెన్
దమ్ములదొరకెంపులమె, త్తమ్ములదొరయైనసత్ప్రతాపోన్నతుఁడై.

సీ. నారదప్రభమించి నారదప్రభనెంచి యమరినకీర్తిదానములవాఁడు
చిత్రభానునిమీఱిచిత్రభానునిగేరి పరగుసుచిత్ప్రతాపములవాఁడు
భీముపెంపును గెల్చిభీముపోఁడిమి మెచ్చిసఖీనశూతిసత్వములవాఁడు
ధర్మగర్వముద్రోచిధర్మగర్వముఁబాఁచి తగుశివభక్తిసత్వములవాఁడు
తే. జగతిఁ జెలువొందె నుదయాస్తశైలసేతు
శీతనగమధ్యరాజత్సభాంతరాళ
వినుత సుగుణుండుమల్లికార్జునసుతుండు
మహితధృతిశాలి బసవరాణ్మంత్రివరాళి. [సఁ

క. ఘనముగ నైతమపూఁడియు, మినుమించిలిపాఁడుసిరులు మించంగనొ
గెను గురుచరవరులగు బస, వనితో నెనయైనమంత్రివసుధంగలఁడే.
క. తనమేనయల్లుఁ డావృత, వినయుం డగుబుద్ధిరాజు వీరనచేత
గొనె సత్యవతీపరిణయ, మరుకృతి శ్రీబసవమంత్రి యతిసంప్రీతిన్.

సీ. శరభమల్లేశ్వరస్వామిఁ బ్రశిష్టించె నైతమపూఁడియం దధికభక్తి
నారామనిధితటాకాదులైతగుసప్తసంతతులొనరించెశాశ్వతముగ
రెండవబసవేశ్వరుం డన లక్షలసంఖ్య గణార్చనల్ సలిపె నిష్ఠ
సాళువేశ్వరకృపాసంలబ్ధఘనతరభోగభాగ్యముల విస్ఫూర్తి నలరె
తే. సీతఁ డని యెన్నఁదగియె ధరాతలమున
నతిఫలద సోమవాసరవ్రతయుతుండు

మల్లికార్జునగురుపమాంబాత్మజుండు
శరణసమథాని బసవరాజప్రథాని. 73

ఆ. రసికుఁడతఁడు బుద్ధిరాజకులాగ్రణి
వీరభద్రతనయ వియ్యమాంబ
సకలబంధువినుత సద్గుణనికురుంబ
ప్రేమ మదిఁ దలర్పఁ బెండ్లి యయ్యె. 74

ఉ. ఇంతులు సాటి వత్తురె మహీస్థలి వియ్యమతోడ సత్కృపా
శాంతగభీగశీలపురసంహారభక్తసమర్చనక్షమా
శాంతవికీర్ణపూర్ణసతతాశ్రితపోషణసత్యభాషణా
శాంతనిజేశభక్తబుధసంఘమునుదావహాసువ్రతంబులన్. 75

తే. అనఘుఁడైనట్టిబసవరాజునకు వియ్య
మాంబికకు నుద్భవించిరి యబ్జభూష
ణాంఘ్రిసేవాభిమతులు మల్లయ్యమూర్తి
రాజు వీరేశలింగ మన్న రసికవరులు. 76

క. ఆనువ్వారిలో నగ్రజుఁ, డై మెఱసినమల్లికార్జునామాత్యుఁడు స
త్కామఁడు తేజోధాముఁడు, ధాముఁడుకీర్త్యాకృతిప్రతాపగుణములన్.

తే. అతఁడు శ్రీబుద్ధిరాజు వీరార్యతనయ
విశ్రుతనయ వీరాంబను బెండ్లియాడి
సద్గుణనిధాని బసవరాజప్రధానిఁ
గనియెఁ గలశాబ్ధి చంద్రునిఁ గన్నపగిది. 78

ఆ. భూతిసాతిసత్త్వవీతులఖ్యాతిచే, వారిజారిధారిసౌరిశౌరిఁ
గేరి మీఱుకందుకూరిబసవరాజు,తోడ నీడు సేయుపోరిఁడ గలఁడె.

క. అక్కలుపహారుఁడువాగ్జిత,వాక్కాంతుఁడుబుద్ధిరాజు బసవన్న సుత
మక్కువనెక్కొనిచక్కని, యక్కమహాదేవిఁ బెండ్లియైసిరులొందెన్.

తే. అతనిపినతండ్రి మూర్తిరాజాహ్వయుండు
విశ్వరాజసభాంతర వినుతి గాంచెఁ
దామరసజాండభరితప్రతాపచండ
కిరణవికసితనిజకీర్తికిరణుఁ డగుచు. 81

సీ. దానగునంబున మానధనంబున రాజరాజవ్రభఁ బ్రబలువాఁడు

సత్పథాపంబున సాధురూపంబున నలరాజకలచేత నలరువాఁడు
భరితకళాపూర్ణబాహుస్థలస్ఫూర్తి రేవతీరమణుని తేవవాఁడు
తతమంజుతరభూతి ధైర్యసమాఖ్యాతి చంద్రధరాభ్రప్రశస్తివాఁడు

తే. ధాత్రినితడనఁగఁదెసుత్రామముఖ్య, దేవకోటీరమణిసుప్రదీప్తపాద
భైరవేశ్వరదత్తసంపత్ప్రమోద, సౌఖ్యశుభశాలిమూర్తిరాట్సచివ
తే. రసికుఁడాతండు శ్రీబుద్ధిరాజు బసవ. [మాంబి.

రాజపుత్రికమాధాత్రి రమ్యగాత్రి
నచ్చమను బెండ్లియాడి యయ్యతిశయందు
బసవరాజాదులను గని ప్రబలె సిరుల. 83

శా. ఆమంత్రీశ్వరు తమ్ముఁ డొప్పు మిహికాహార్యాత్మజాధీశ్వరా
ర్చామోదాత్ముఁడు కందుకూరికులదుగ్ధాంభోధిరాకాసుధా
ధాముం డుగ్రవిరోధిసంతమసమార్తాండుండు వీరేశలిం
గామాత్యుండు బిలేశయేశసమవాగ్వ్యాపారుఁ డిద్ధారుణిన్. 84

సీ. కొండసంభవదండిఖండనాఖండల తుండిపాండురమెల్ల బెండొనర్చి
సారసీకదవారిసారమిళఁగఁదేరి రాజరాజఖ్యాతి మ్రుంచఁజూచి
కంతుజయంతవసంతనలావనీ కాంతతేజము లిసుమంతసేసి
గంగాతనూజవిహంగతురంగస భ్రాంగారజపోషి భంగపఱచి

తే. యేపుగనుకీర్తి వితరణ రూప శౌర్య
ములు ప్రసిద్ధి వహించె భూతలమునందు
బసనమంత్రీంద్రవియ్యమాంబాసుతుండు
సంగతావారి వీరేశలింగసూరి. 85

తే. అతఁడు భాషాజబుద్ధిరాజాత్మకీరాజు
కన్య గుణధన్య లోకైకమాన్య యైన
వీరలక్ష్మిని బెండ్లియై విశదకీర్తి
నలరు శ్రీమల్లికార్జునాదులను గనియె. 86

క. స్మరసుందరుఁ డీవీరే, శ్వరసచివుని పెద్దతండ్రి సత్యవచోభా
సురమూర్తిరాజు సుగుణా, కర యగుశ్రీపేరమాంబికామణివలనన్.

క. చతురంభోనిధి వనజజ, చతురాస్యము లనఁగ జగతి సతతగభీరాం
చితభాషోన్నతినొప్పెడు, సుతులఁగనియెనలువురనువిశుద్ధచరితులన్.

క. అం ధగ్రనందనుండు పు, రంధరసమవైభవుండు రాజకలాపా
మంచక్రపాకరుఁ డీభువి, యందుఁబ్రబలెమల్లి కార్జునామాత్యుఁడనన్.
క. రెండవతనయుఁడుశాత్రవ,ఖండనుఁ డవనీశకార్యఘటనాధ్యుఁడుభూ
మండలమునఁ గీర్తి దిశల్,నిండించిన కాళహస్తిలింగమువెలయున్.
తే. అయ్యమాత్యుఁడు ముడిగొండ యయ్యనార్య
పుత్రియైనట్టి సుందరీపూర్ణచంద్ర
వదన సద్గుణసదన సుదాహమయ్యె
సకలబంధుజనంబులు సమ్మతింప. [నుండు
తే. మూఁడవసుతుండుమల్లయమురవిరోధి, బాణసుతసమశౌర్యసంపద్ధు
బహుళయాచకసురలోకపాదపంబు,ధారుణీస్థలినొప్పెనుదారమహి
తే. అతని యనుజన్ముఁ డమృతలింగాహ్వయుండు [మ.
హరపదధ్యాని బంధులోకాభిమాని
యబ్జసమధాని సకలవిద్యానిధాని
సతతసన్నుతభూజాని జగతి వెలయు. 93
సీ. అతులితరాజకళాభియుక్తుం డౌట ఘనవిబుధాధారగరిమ గనుట
ద్వారసనాభిప్రాయవిముఖత నొందుట సహజలక్ష్మీవిలాసంబు గనుట
సమధికద్విజరాజసమ్మదాకర మాట వర్ధితస్వచ్ఛభావంబు గనుట
బటుచిత్రభానుప్రభాసంగతం బౌట నాశ్రితజీవనాధార మగుట
తే. నమృత మనుపేరు రూఢిగా నతిశయిల్లి
వన్నెగాంచె వసుంధరావలయమందుఁ
గందుకూరి కులాంబుధి కైరవాప్తుఁ
డరితమోహాళి యమృతలింగార్యమాళి. 94
సీ. శివభక్తిచేఁగ్రేణి సేయుటింతియె కాదువీఁడుధర్మస్ఫూర్తివృషభమూర్తి
దానగుణంబున తగ్గొనర్చుటె కాదు ధనవృద్ధినిరసించు ధనదుమించు
విక్రమాధికతనువైత్తి సేయుటె కాదువాక్పాఠిగేరు బార్హస్పతికుమారు
వైభవారూఢిచేవంచించుటయె కాదు పృథుభోగములనొప్పు నింద్రు
తే. సుందరాకృతి నపహసించుటయె గాదు [పెంపు
సగసతరనీతి నెన్నుఁ నైషధునిచెన్ను

భళిర! యిం డని కవివరుల్ ప్రస్తుతింప
నలరె రిపుజేత యమృతలింగాఖ్య నేత. 95

ఆ. శుక్ర కాంతి జూల్కొ నూచి చంద్రప్రభ
గేరి యర్క దీప్తి గ్రేణి సేసి
కొమరు సిగిలే గ్గందుకురి యమృతాఖ్యకే
ర్తిప్రతాపరుచులు విశలయందు. 96

చ ఎనిమిదిజాము లేవరుస నీశ్వరుఁ బూన్చు సహస్రబాహువుల్
తనకుఁ గలంగి చాలవట తన్మహిమం బది యెంత యంగు బా
ణుని నగి శర్వుఁ బూన్చెఁ బదినూఱుమూఁటులు నైదుజాలయ
న్నినమృతాఖ్య సించుక మనంబునఁ గొంకక యొక్కనేలునన్. 97

సీ. యేఁటేఁట శివరాత్రి నీశ్వరప్రీతిగా దీపాయుతంబు లెత్తిడిగుణంబు
కాలమ్ముఁ దప్పక త్రిసంధ్యలందు నుమాధీశుఁ బూజించునట్టినెళవు
శతసహస్రాయుతసంఖ్యలు శివభక్తసంతర్పణంబులు సలుపుమహిమ
సమశీలతీర్థప్రసాదపాకంబులు నిరతంబు గొనియెడి నియమవృత్తి

తే. ఘనిశ మౌషధసేవ సేయనివ్రతంబు
ననుదినము లింగములకు రుద్రాభిషేచ
నంబు గావించునిష్ఠ జనంబు లెన్న
ఘనతఁ జెన్నొందె నమృతలింగప్రభుండు. 98

సీ. సర్వాగమోక్తితప్రస్థానాచారపూర్వప్రతిష్ఠాపనప్రాజ్ఞుఁడితఁడె
యానుపమవేదవేదాంతశాస్త్రపురాణసంగీతముఖకళాశాలియితఁడె
పనిధిరూపశేషధిశివాగాగాసంతానకరణపరిశస్తుఁడితఁడె
సర్వాంగసహనాక్షసర్వకార్యక్రియావిశ్వసనాక్షటనప్రవీణుఁడితఁడె

తే. తీర్థయాత్రపరాయణాతిథిసమృద్ధి
నాన్నపానీయదానగుణాఢ్యుఁడితఁడె
యనుచు సకలజనంబులు నినుతి సేయ
ననని వర్ధిల్లె నమృతలింగాహ్వయుండు. 99

తే. బంధుపోషణుఁ డాతండు భారతాబ్జ
వేంకటేశ్వర వెంకమాంబికల కుక్షి

వించి జననుతిఁ గాంచిన వెంకమాంబి
కాహరిణనేత్రఁ బ్రేమ నుచ్వాహమయ్యె. 100

సీ. విమలపతివ్రతత్వమునఁబోలఁగలేకసగమయ్యెఁబ్రాలేయశైలతనయు
వినుతక్షమాగుణంబున సాటిరాలేక నడుగంటి దానయ్యె నభిరళన
సకసవాజ్ఞాభరీసమము గానేరక వెల్లఁదనము నొందె విధిలతాంగి
శ్రీతభాగ్యదానప్రసిద్ధికి సరిరాక చంచలమతి యయ్యె జలధికన్య

తే. ఖ్యాతిగలయట్టివాక లీరీతి గాఁగఁ
బుడమిఁ దక్కినసాధ్వు లీపొలఁతి కెనయె?
యనఁగ నుతి కెక్కె నమృతలింగార్యభార్య
శంకరపదాబ్జరోలంబ వెంకమాంబ. 101

క. బొంకుకలనైనఁ బలుకద,హంకారం బెప్పుడెఱుఁగదతిథులఁబ్రోచుఁ
శంకరుగనెంచు శరణుల, వెంకాంబకు సాటియైనవెలఁదులు గలరే?

తే. అమ్మహాసాధ్వియం బమృతాభిధానుఁ
డతులసౌందర్యయుతుల దానాభిరతుల
విితతశుభకరమతుల సద్వితతిహితుల:
గాళహస్తిలింగాదులఁ గనియెఁ నీతి. 103

ఆ. మతియు నయ్యమాశ్యమణికొమ్మరాజయ్య
పాద్యనకును లక్ష్మి యాత్మజాత
యైనవియ్యమాంబ నతివేడ్క హరియించె
నఖిలబంధుసమ్మదావహాముగ. [దుపఅచి

సీ. గోపాలబాల యై గోత్రమణిచువానిఁ జెందులోపాముద్ర గ్రిం
శివవిముఖునకు సంభ్రమమునఁ గళంకుఁ గూడినరోహిణిఁ గొదవఁజేసి
భంగసంగతునకుఁ బట్టియై పుణ్యజనాళిఁబొందినలక్ష్మి నపహసించి
చట్టుపుట్టుఁ యయి స్థాణునిబలచిన కాత్యాయినీదేవి గాకొనర్చి

తే. బ్రహ్మతేజంబు శుభము నభంగ మార్ద్ర
హృదయపద్మంబు గలవాని కుదయ మంది
పంశరక్షామలాభ్యసంభరణ సరస
గుణగణుని నొందె వియ్యమ్మ కోర్కెతోడ. 105

ఆ. బంధుపోషణంబు పతిభక్తి శాంతంబు
సుకృతవర్తనంబు సూన్యతంబు
తనకు సహజములుగ ధారుణి వర్ధిల్లె
వినుతగుణకదంబ వియ్యమూగంబ. 106

క. ఆసాధ్వియందు వినుతక, యాసాగరుఁ డమృతలింగమాకృతివిజిత
శ్రీసుతుల నీశపదపూ,జాసక్తుల మల్లికార్జునాదులఁ గనియెన్. 107

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశగుణధీరున, కాతతకవిబంధుసమునయధారునకున్
నేతమణిజాతఫణీరు, ట్పీతఘృణిత్యాగకర్తిశృంగారనకున్. 108

క. అరిభయదామర్షనకున్, ధరణీసురనినుతవాక్సుధావర్షనకున్
శరణాగతశరణాంచిత, చరణానతశీర్షనకు సుజనహర్షనకున్. 109

క. భూలలనాపాలసభా, జాలనుతాగణ్యపుణ్యసంసక్తునకున్
శైలాధిపబాలానుప, మాలాపపరాంతరంగవారభక్తునకున్. 110

క. హృతరిపుధరణీపతికిన్, సతతావితకీనమర్త్యసమితికిఁ జక్రు
శ్శ్నితిభూషణగతిదూషణ,మతిశోషణధృతికిదానమహిమోన్నతికిన్.

క. భూవిదితాత్తీయయశో, జైవాత్మకమునుళితశ్వపట్కమలునకున్
శైవాగమభావాగమ, ధీవాగమలునకు సాహితీకుశలునకున్. 112

క. శ్రీకందుకూరికులర, త్నాకరశశిమూర్తి రాజహర్షపదేరాం
బాకమలాక్షభవునకుం, బ్రాకటగుణ్యామృతలింగవరసచివునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయెనల్పం బూసిన చెన్నబసవ
పురాణం బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 114

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

మవ్వైశ్చలసుతాధినాథపవరాఙీవాళిసద్గుణ్య లో, పాము
ద్రాహ్మవయానుకూల్యయుత భాస్వత్కీళియాదిత్య భూ
స్వామి బ్రహ్మముఖామరాభినుత సిష్టాశాలి పాపాటవీ
స్తోమానర్గళకీలి యైనఘటజాతుం డొక్కనాఁ డిమ్ములన్.1

సీ. అతులీతవేదవేదాంతచర్చలబ్రహ్మనైనఁగోడిగమాడుహంసతతులు
వాడించి పాంచరాత్రాదికఁబుల దినకరునైనఁ దెగడుశుకప్రతాన
మాగమమంత్రరహస్యార్థములఁజంద్రధారినైనహసించుశారికాళి
,మహితపురాణవిమర్శ సాత్యపటేయునైన నెంచెడిభుజంగాళినికర
తే. మఁటరఁ జెలుసందుచుండు నిజాశ్రమమున
శిష్యసంఘంబు సేవింపఁ జెలువుతోడఁ
గూర్మికుశపీఠమున నిష్టగోష్ఠిఁ బ్రొద్దు
గడుపుచున్నెడ నాకస్మికంబు గాఁగ. 2

శా.శ్రీరుద్రాపరమూర్తి మౌనిముఖరాజీవార్యమస్ఫూర్తి స
ద్వారోదారమనోనుపర్తి హృతభక్తవ్రాతజన్మార్తి యో
గారూఢ్యాగతకీర్తి రేణుకగణాధ్యక్షుండు భూలోకసం
చారేచ్ఛం జనుదెంచి యత్తఱి మహాసంతోషసంయుక్తుఁ డై. 3

క. తనయాశ్రమంబునకు రాఁ
గని యెదురుగ నేగి మ్రొక్కి ఘటజన్ముఁడు దో
డ్కొనిపచ్చి యర్ఘ్యపాద్యా
ద్యనుపమపూజన లొనర్చి యతిభక్తిమెయిన్.

శా.స్వామీ ! యెచ్చటనుండి వచ్చితిరో భవ్యంబైన మీరాక మ
ద్ధామం జేము శుభంబు నొందితిమి చింత ల్వీడ సాక్షాచ్ఛివా

రామాధీశ్వరమూర్తిఁ గాంచినటులఁ రంజిల్లె మత్సాన్వయంత మ
య్యా! మీపాదసమర్చనల్ సలుపుభాగ్యం బబ్బె నేఁ డియ్యెడన్.
క. అనపుడు చరహాసితానన,మున నాతం డిట్లు పల్కు మునిపుంగవ నీ
వనఘతపోనిధి పని ని, న్ననువాంఛ న్వచ్చినాఁడఁ గౌతుకమొదవన్. 7
వ. అని మఱియును.
ఉ. కంతువిరోధియూఁజ్ఞ నసుకంప దలిర్పఁగ పీరనై నసి
ద్ధాంతము నీకుఁ జెల్పి విరితంబుగఁ బత్క్రిమ మెల్ల గన్వరా
ద్ధాంతము నీముఖోదితపథంబునఁ జేయఁగఁ బూని భూమిభృ
త్కాంతతనూభవాధిపుసిథామము వెల్వడి సత్వరంబునన్. 8
వ. వచ్చియిటనిన్నుఁగాంచితిఁ, బచ్చరితమువినుమటంచుఁబప్పకయాతం
డచ్చోత్తినగతిఁ జెప్పన,సచ్చరితుఁడుకుంభజుండు సంభ్రమపరుఁడై.
చ. అనఘ బయాత్రతిఁ ఘనరహస్యము దెల్పితి బుద్ధ మయ్యెఁ బొ
నమతి వైతి నిం కొకటి వాంఛిత మెట్లున విన్నపించెదఁ
మనసిజవైరియూఁజ్ఞ మెయి నాగభగర్వ్యుఁడు భూస్థలిం గరా
శనమహిమంబుఁ బొంచె నని సంయమిసత్తముఁ డొక్కనాఁ డిలన్.
వ. స్కందపురాణంబునకు నాయకరత్నంబైన శంకరసంహితయందలి
శివరహస్యఖండంబునందు వక్కాణింప వింటి నక్కుమారం డెవ్వి
ధంబున మహీతలంబు పావనంబుగా భక్తిపర్థనం బొనరించెఁ
దద్వృత్తాంతం బంతయుం దెలిపి కృతార్థుం జేయువడయు ననిన
నప్పార్వతీగ్రామణి యత్యంతసంతోషితస్వాంతుం డై యొక్కింత
సేపునకుఁ బూర్వంబున శర్వుం డార్యాసమేతుఁ డై పేరోలగం
బున్న సమయంబునఁ దద్దర్శనకుతూహాలంబునం జనుదెంచి విరించి
క్రమ్మతి పోవుచుఁ దన్నుఁ బ్రణవార్థం బడిగిన కుమారునితోడఁ
దత్ప్రణవార్థంబు లేన యనిఁ యపార్థంబుగా నెదు రెలుంగక పలికి
యతనిచేతఁ గారాగృహబద్ధుం డగుట సురలవలనఁ బరమేశ్వరుండు
విని యతని విడిపించి తదోంకారార్థంబు సవిస్తరంబుగాఁ దేటపడం
బలికిన నిజతనయుప్రజ్ఞావిశేషంబునకుఁ బరితోషంబు నొంది మేదినీ
తలంబున మన్మహిమంబు ప్రకటింపు మని యనుచుటయుఁ దదనం
తరవృత్తాంతంబును దత్ప్రణాళి హృదయగోచరంగ బగుటయు నానంద

బొప్పుధారాపరిషిక్తాంగుండును గంచుకీభూతరోమాంచుండును
గద్గదకంఠుండు నై యతనితో ని ట్లనియె. 11

మ. అనఘా! నీవు వినంగఁ గోరిన మహోపాఖ్యాన మత్యంతపా
వన మంహోవళనం బహీనఫలదప్రాగల్భ్య మార్యేశభ
క్తనికాయప్రమదాస్పదం బతులమోక్షప్రాప్తిసంసూచకం
బనిమేషప్రకరాభిగణ్య మయి పెంపొ ధారుణీమండలిన్. 12

తే. కుంభసంభవ నీమదికోర్కి దీరు
ఁనుము శర్వానికరుణ నేఁ గనినభంగిఁ
బెలుపుదు నటంచు రేణుక దేశికుండు
చెన్న బసవేశుచరితంబు చెప్పఁదొడఁగె. 13

సీ. శ్రీకరాంబరచుంబిశిఖరాభిరామంబు బహురత్న సానుపిభ్రాజితంబు
శరభమృగేంద్రాదిసత్వసంకీర్ణంబు దేవవృక్షోద్యానదీపితంబు
కనకాంబుజోజ్జ్వలకాసారకలితంబు బహుళఝరీచయభ్రాజితంబు
కిన్నరబృందసంగీతనాదయుతంబు పటుతాపసావాసభాసితంబు [బు
తే. చళితపాపంబుముక్తిప్రదాయకంబు, ప్రమథనిలయజ్ఞసర్వజ్ఞపాలితం
వేదవేద్యంబు తారకపిలసితంబు, భవ్యశిభవంబు కైలాసపర్వతంబు.

ఉ. ఆయతతద్ధరాధరశిఖాగ్రసమంచితహీరదేవతా
నాయకరత్నకాంచనఘనద్యుతిసంచయ మెల్ల నేకమై
తోయదమార్గదేశమునఁ దోరముగాఁ గనుపట్టు టొప్పె గం
గాయమునాసరస్వతు లుపకంధి నభిన్నతఁ జేరుకైవడిన్. 16

సీ. పున్నాగవిస్ఫూర్తిఁ బొల్చు టింతియె కాదు
పున్నాగవిస్ఫూర్తిఁ బొల్పు మీఱెఁ
జమరికాకీర్ణమై చెన్నొందుటయె కాదు
చమరికాంచత్ప్రభ ల్చాల మిగిలెఁ
గుంజరాశనదీప్తి గొరలు టింతియె కాదు
కుంజరాశనదీప్తి గొమరు మిగిలెఁ
బ్రియకబృందంబునఁ బెంపొందుటయె కాదు
ప్రియకబృందంబునఁ బేర్మిఁ గనియె

తే. నన: గ వృక్షమృగాకీర్ణ మగుచు సకల
భ్రమనసన్నుతిఁ గాంచె నద్భుతము గాఁగ
నతసహస్రసుధాభానుసన్నిభప్ర
కాశమహిమాస్పదంబు తత్క్షీధరంబు. 16

వ. మఱియు నద్ధరాధరరాజంబు విరాజమానం బై స్వర్గలోకంబునుం
బోలె కంభాదేపపల్లభసురుచిరవిలాసం బై యర్చిష్మతీపురంబునుం
బోలె నిరుపమశుచిప్రదేశం బై సంయమనీనగరంబునుం బోలె నిల
సితధర్మావాసం బై నిర్ఋతిభవనంబునుం బోలె సంతతపుణ్యాజనస్థానం
బై వరుణపట్టణంబునుం బోలె భాసురభవనోన్నతం బై గంధవతీ
పుటభేదనంబునుం బోలె శంకరప్రవాహావిలసితం బై యలకాపురం
బునుం బోలె శంఖమకరపద్మాకరం బై యీశానలోకంబునుం బోలె
నీలకంఠసంచారం బై పాతాళంబునుం బోలె నాగలోకకలితం బై
యెప్పుపర్వతశిఖాగ్రంబున. 17

చ. పగడపుఁగంబముల్ తళుకుబంగరుఁదోరెలు తమ్మికెంపురా
నిగనిగ లీనువాకిలులు నిద్దపువెన్నెల జేసిరాల జె
న్నగుజిగిగోడలుఁ సొగసులై తగుపచ్చలతోరణంబులుం
బగఁ జెలువొందు నొక్కమణిధామము శర్వనివాసయోగ్యమై. 18

క. ఆమహనీయ సభాభవ
నామలమధ్యప్రదీపతారాకృతి యే
భీమయనకత్నాంచిత
శ్రీ హైమసుఖాసనమునందు నతిముద సొదవన్. [లుప

కమఁ భవాంధమున్ కందుకంబులరీతిఁ బట్టియూఁదెడుగణప్రభులుగొ
సహజైకలింగనిష్ఠావ్రతస్ఫూర్తిచే జరియించు భృంగిలాస్యంబొనర్ప
నాంనిని వృషభేశ్వరాకారంబయి నగఁ నందిసంపడి తలఁగజడియ
తే. నతులితాష్టాంగయోగానంపరవశు. లైనమౌనీశ్వరు లభినుతింప
నమరగజగామినులు చామరములు నీవ
గరుడగంధర్వముఖు లిరుగడలఁ నిలువ
శైలతసుజాతయును దాను జంద్రమౌళి
నిండుకొలు వుండఁ గన్నులపండువుగను. 20

వ. ఆసమయంబున. 21

ఉ. పాలును నీరు నేర్పరుచుపక్కిపయి న్వాడి నెక్కి స్వప్రభా
జాలము మేపువుం దెగడ సంచితపణ్యానదీనదాచ్ఛతో
యాలయమా కమండలువు హస్తమునఁ వెలుఁగొంద శారదా
లోలుఁడు వచ్చె సర్వానురలో చనపద్మము లుల్లసిల్లఁగన్. 22

చ. అటు చనుదెంచుచుఁ గిరిసుతాత్మజుఁ డొక్కఁడె బాలకేళి బ
ర్యటన మొనర్చుచున్నటఁటి నాతనిలెక్క యొనర్ప కేగ ది
క్పటు గని తత్పదాబ్జములపై నుదు రంటఁగ సాఁగి మ్రొక్కి వి
స్ఫుటనిగమాంతసూక్తములఁ బొంగుచు సన్నుతిఁ జేసె నీగతిన్.

సీ. బాలేందుకోటీర పన్నగకేయూర పాథోధితూణీర భవవిదూర
పద్మాక్షసుతశిక్ష పావనమునిరక్ష భక్తసంచయపక్ష పావకాక్ష
కలితకృపావాల కార్ముకాయితశైల కంధరకాకోల ఖటవిఫాల
నీరజాంబకమిత్ర నిర్జితాసురగోత్ర నిరుపమశుభగాత్ర నిగమసత్ర

తే. పార్వతీసంగ రవినిశాపతికథాంగ, గగనధునిజూటహస్తపంకజకరోట
కోటిరవితేజ తాగకకుధరరాజ, నిరుపమోల్లాస దారుణనీవిలాస

చ. అని యిటు సన్నుతించి ప్రమథాధిపు లోచనసంజ్ఞ నొక్కఁడట్
వినయము మీఱ నిల్చి యతినిస్మయ మందుచు నాతఁ డాత్మహృ
ద్వ్యనజ మెలర్పఁ గొంతవడి తద్ధరిజేశసభావినోదముల్
గనుఁగొని శర్వ వీడుకొని క్రమ్మఱి పోవుచుఁ దొంటికైవడిన్.

ఉ. శంకరతుల్యుఁ డైన శరజన్మునిఁ జూడక నేగుచుండఁ గ
త్పంకజగర్భుఁడై గినుక పర్వఁగ మూరకుఁ డౌర నీఁడు ని
శ్శంకతఁ బోవుచుండె నసు సడ్డి యొనర్పక యంచు నుగ్రుఁ డై
కింకరుచేత వాఁ బనిచి గీష్పతితో నిటు పల్కె నత్తఱిన్. 26

తే. ఎవ్వఁడవు నీవు? నీనెల వెచటి నుండు?
నామ మెయ్యది? యుద్యోగ మేమి? యిప్పు
డిటుగు నాఁ గత మెద్ది? మా కెఱుఁగఁ దెలుపు
మని యడుగ నట్లు లజిగిన నబ్జభవుఁడు. 27

మ. అమగజ్యేష్ఠుఁడ సత్యలోకము మనీయం బైన ధామంబు నా
మము నజ బ్రహ్మ యటండ్రు. నెల్లెడల నస్మత్కృత్య మెన్నంగ స్వ

ర్గము భర్గుం గొనియాడఁగా నిటకు వేడ్క స్వచ్ఛతి న్నావుడుఁ
మిము నిం కొక్కటి వేఱె నే నడిగెదఁ నిక్కంబుగాఁ దెల్పుమా.
క. ఏమేమి చదువుకొంటివి, తామరసభవా! యటన్నఁ దనమని వాణీ
కామునిఁ ననుఁ జదువఁగఁగ, నేమిటికని తలఁచినఁగుచు నిట్లనిపలికెన్.
క. వేదములు నాముఖంబునఁ, బొదుకొన స్విచ్ఛలడుగఁ బనియున్నదియే
నేఁదెలియని యదియెయ్యది, లేదు తలఁపనాకుసాటిలేరుజగములన్.
ప. అనిన పగహసితాననుం డై నుమారుండు. 31
తే. సకలవిద్యలలోపలసారమైన, విద్య యొక్కటివినుటకు వేడ్క యయ్యెఁ
గాన ననుఁ జిన్న వాఁడనిగడుపకిపుడు, పన్యసింపుమటన్న నప్పద్మభవుఁడు.
క. వేదముల కాదియూఁబు, గ్వేదమునఁబరియింపు మొపలవిస్పష్టముగా
నాదానుస్వారసువ, ర్ణోదారం బైనప్రణవ మొప్పఁ బలుకనన్. 33
చ. విని తలయూఁచి చాలు నరవింపఁజ! యీ ప్రణవార్థ మెట్టిదో
కినియక తెల్పి నాహృదయకీలితసంశయ మెల్లఁ బాపుమా
యనిన నజుండు లేఁతనగ వాననసీమఁ బలిర్చ నంబికా
తనయునితోడ గర్వ మెసఁ దార్కొన నిట్లని పల్కె నత్తఱిన్. 34
ఆ. మాటలేల ప్రణవమంత్రంబు నేన తి, ర్థ మేన యనిన నగ్నిభపుఁడు
గనుఁగొఁపుగదుపగండ చేపటికాఁపూర్వకముగ నతనిగర్వమణఁచి.
సీ. అంతటఁ గినుక చల్లారక కాఁగ్నేయ
సాధ్యకుఁ డతిరోహితాక్షుఁ డై న
పీగబాహుని బిల్చి నిమలప్రణవమంత్ర
మంత్రార్థములు చంద్రమౌళి యగ్ని
యెఱిఁగి యుండియు జ్ఞానహీనుఁడై నే నని
పలికెఁ గానున నీనిఁ బట్టి కట్టి
స్కంధశైలంబున బంధి నుంచు మటన్న
నాతఁడు పరమేష్ఠి నట్లు చేసె
ఆ. లోకసృష్టి పెరప లోపంబు గానీక
స్కందుఁ డెప్ప టట్లు జరుపుచుండె
నంత సురలు మునులు నంబుజాసనునకై
చింత నొంది సాంబశివు గుఱించి. 36

చ. ఘనతర మైననిష్ఠ జిరకాలతపం బొనరించి పార్వతీ
నవజముఖీసమేతుఁడయి సన్నలతం బొడసూపినట్టి భ
ర్గుని విమలాంఘ్రియుగ్మమునకుఁ బ్రణమిల్లి యనేకభంగులఁ
వినుతియొనర్చి పాంచిరము నేఁడుఁ డటన్న మహేశుతోడుతన్.

క. శరజనునికోపంబున
సరసీజాసనున కైన సంకట మెల్లం
గరుణ జనింపఁగఁ బలికి ఖ
చరమునిసంఘంబు మతీయు సవినయ మొప్పెన్. 38

క. దేవాదిదేవ! వినుము మీ
సేవకుఁ డగుబ్రహ్మకైనచి క్కొడలుటయే
మావాంఛిత మని పలికిన
భావజసంహారుఁడు మిగులఁ బ్రముదితుఁ డగుచున్. 39

క. పరమేష్ఠి న్నిడిపించెద, నరుగుఁడు మీమనంబిరంబులకు వడి నందీ
శ్వరుఁగనుఁగొనిపీవిప్పుడు, సరగునమత్సుతునికడకుఁజనియాతనితోన్.

శా. స్వాతంత్ర్యంబు వహించి గర్వ మెసఁ బర్వం బల్కి నీరేజసం
జాతుం బంపిని బెట్టె శీతలకుభృజ్జాసూనుఁ డంచుక్త సురల్
నాతోఁ గూయిడి రట్లు గావున వయాలంబుండవై యాతనిక్త
పీతాజ్ఞాలయుఁ జేసి పుచ్చు మిపుడే విశ్వంబు నిర్మింపఁగన్. 41

మ. అని నావాక్యము గాఁగఁ బల్కి విగతాహంకారుఁ గావించి జీ
వనజాతోద్భవుఁ డాఁక పీడి సుఖియా వార్త ల్వడిం దెమ్ము పో
మ్మని పంపం జని నంది కేశ్వరుఁడు స్కందాద్రిక సఖుల్ దాను దా
రొక్కాని క్రీడించుచునున్న షణ్ముఖు హతాఘుక్తగాంచి మోదంబునన్.

క. నిటలతటఘటితకరసం, పుటుఁడై యిటుపల్కినతఁడుస్ఫుటనాక్యములం
జటివినతుఁడైన విక్పటుఁ, డిటు కనిచిన నచ్చినాఁడ నినసంఖ్యాక్తా.

క. నవజాసను చెఱ మానుపు
మని యనిమిషమునులు వేఁడ ననబాక్షుఁడు దా
విని యిటు లొనరింపుదుఁ గా
కనియెం గాఘ్నన పదాబ్జ యాకల నిడుమా. 44

చ. అన విని యీశ్వరాజ్ఞ దలయంక ధరించితిఁ గాని చర్మబం

బునఁ దను దా నెఱుంగక ప్రపూర్ణమహా_త్వ మనుస్వరూప మే
నని వచియించినట్టి నలినాసను ముఁ జెఱఁ బెట్టి యూరకే
చను మని యి_త్తఱి న్విడచి చక్కఁగఁ బంపఁగ నంత వెట్టినే. 45
తే. నలినసంభవు విమ మంచు నందికేశ
నీవు వచ్చితి గావున నే సహించ
నయ్య నీక నొండుపలుకకు మఱగు మసిన
నాతఁ డరుదెంచి శివుసి కారీతి దెలుప. 46

చ. విని పరహాసవక్త్రి డయి విశ్వగురుండు గిరీంద్రనందనం
గనుఁగొని వింటి నీతనయు గొళకు మచ్చట కింక వేగ నేఁ
జనక విధాత్రమోక్షణము సల్పఁడు వాఁ డని తెల్పి యప్పుఁ డా
య్యనఁ గడుప్రేమ మీఱు సతి నంతిపురంబున కిచ్చి చెచ్చెరన్. 47
క. పారిషడామరముని పరి, వారుండును దివ్యవృషభవాహుం డై నీ
హారకిరణార్ధధారి కు,మారగిరీంద్రమున కరిగె మదిముదమొదవన్.
చ. అటు చని కాంచె శంకరుఁ డహార్యసుతావరపుత్రి సన్నుతో
కటకకిరీటికుండలవికాసితశోభనగాత్రు సృష్టిసం
ఘటనవిలాసముదితకాంచనశైలనివాసగోత్రువి
స్ఫుటనుతిపాత్రు దీప్తిపరిభూతసహస్రపయోజమిత్రునిన్. 49
మ. కని డాయం జనునంతలోపలన తత్కాంచోర్వీభృద్భేది ది
గ్ధన సర్దం బటు సిల్పి లేచి వృషరాట్కాండావతీర్ణుండు సం
జనితామోదియు నైన తండ్రికి నమస్కారంబు గావించి ని
ల్చిన పట్టిం గని కౌగిలించి యెదలోఁ జెన్నొందుమోదంబునన్. 50
తే. అంత గిరిధన్వి పరిచారికాళి సత్వ
రముగ నుంచిన సింహాసనమునఁ గూరు
చుండి సుతు నంకతలమున నుంచుకొని శి
రంబు మూర్కొని బుజ్జియొగంబు దువ్వి. 51
మ తనయా యాటలు మాని వేఱె పనిమీఁద స్నిల్చుచందంబు దో
చె న దేకార్యము? దెల్పుమా! యనిన నే సృష్టిక్రియారూఢవ
ర్తనచే నుంటి నటన్నఁ బద్మజునిఁ గాదా మున్ను తత్సృష్టి నే
య నియోగించినవార మిప్పు డిటు సేయం గారణం బేమొకో! 52

వ. అనిన నతం డి ట్లనియె. 53

క. తను నెదిరి నెఱుఁగ కాడిన, వనజాసనుఁ బట్టి బంధివై చితి నన నా
తనిమాట లేమొపిచప, స్వానియెదఁగా కిపుడువాని విడువ్రము పుత్రా!

చ. అనపుడు నేమియుఁ బలుక కాతఁడు మో మర వాంచియున్నఁ గ
న్గొని శివుఁ డబ్బజన్తుపయి నూల్కొనుకోపము నాదువాక్యముల్
మనమున లగ్న మౌకతన మా అనఁ జాలక మిన్నకుండె నీ
తని నటలించి చెప్పక విధాతఁ జెఱి న్వీడఁడంచు నత్తఱిన్. 55

ఉ. నేరపు నేరముల్ పిచప నిర్ణయ మయ్యెడుఁ గాని యిప్పు డా
నీరజసంభవుఁ విడుము నీమదిఁ గోపము గూడ నించు నే
గారవ మొప్ప వెల్ప వినఁ గానవు తండ్రి యనుజ్ఞ మీఁతి సం
చార మొనర్చి కుచ్చితుల సాటికి రా మని నెంచినాఁడవో? 56

తే. అనిన గిరిజేశుభావంబుఁ గనులకెంపు
బొమముడియుఁ గాంచి పార్వతీపుత్రుఁడాత్మ
జంకి వినయంబుతో లేచి చాఁగి మ్రొక్కి
పీరబాహుని గను నంత వేగ యతఁడు. 57

క. జంభారిముఖులుచూడఁగ, నంభోరుహభవునిఁ దెచ్చిహారుమ్రోలనిడం
గుంభినిజాఁగిలఁబడివా, గ్జృంభణ మొప్పంగనతఁడుగీలొక్కనుభక్తిన్.

దకారగుణితము.—

చ. దరసమ దేవదానవవిదారణ దిక్పట దీనపోషకా
దురితతమస్సహస్రకర దూషకసంహర దేవదేవ నై
న్యరహిత దోర్బలాంతకవినాశన దౌత్యభృదాది తేయ దం
భరసవిశోషణ ప్రథితపావక దర్పకదర్పభంజనా. 59

చ. అని వినుతించు నాతని ప్రియంబునఁ గన్గొని శూలపాణి యి
ట్లను శిఖిసాది వీ వనుచు నాటతవిఁ జెలియంగలేక వం
చన మొనరించె నందుకు విచారముఁ జెందకు మెప్పటట్లుల
జని సుఖవృత్తి నొందు మని సారసగర్భుని వీడుకొల్పినన్. 60

క. మదిముదమందుచునాతఁడు, చుదనారికిఁదత్కుమారమణికివినతుఁడై
కదలిచని తొంటిగతి నిజ, సదనంబున భువనసృష్టి జరుపుచునుండన్.

క. తదనంతరమున సిచ్చటఁ
బొదలెను మోహమున మగుడఁ బుత్రుని దనపే
రెదఁ జేర్చి యంకతలమునఁ
గదియించి లతాంతకాండఘస్మరఁ డనియెన్. 62

శా. ఏరా చిన్నకుమార నీరజభవుం డేనేరముల్ సేసెరా!
సాగో వారుఁడు పజ్రిముఖ్యసుమనస్సంసేవ్యుఁ డౌ నాతనిం
ఘోరంబౌ చెఱ నుంచ నీకుఁ దగునా! కోపించి నీ పట్లనఁ
ధీరత్వంబున బాహులేయుఁడును వండ్రిం గాంచి కేల్మోడ్చుచున్.

గీ. అన్న విధాత మి మ్మర్పింప వచ్చెడువేళఁ గ్రమ్మణిపోవు వేళనైన
నన్ను రక్ష్యము సేయ కున్న నాతనిఁ బిల్చి యెవ్వఁడ? వీవిటఁ కేలఁ చ్చి!
తనఁ దనపేరను బలమునుద్యోగంబు ఘనతయుఁ చ్చినపనియు విద్యఁ
బెంపునఁ జెప్పనపివపనేబ్రణవార్థమెఱుఁగవే డఁగనాతఁ డెదురుపన్ను

తే. నవయక యపార్థముగఁ బ్రణవాఖ్యమంత్ర
మును దదర్థంబు నే నని పెనుమపంబు
తోలుకఁ బలికిన తులవయా నలువ బంది
నిడితి పదలితి మీ రిష్ట విడువు మసిన. 64

చ. అనవుడు పిన్ననవ్వు నగి యబ్జభరుండు కుమార ఖ్యాత పం
చన మొనరించినాఁడ పదిసమ్మతమే? యిఁక నీవు చెప్పుమా
యసితరసాధ్యమైన ప్రణవార్థము తేట పడంగ నావుడుఁ
జకమునితోడ ని ట్లనియె శ్రీసుతాతనయుండు నముఁడై. 65

క. సర్వజ్ఞుల రగుమీకుఁ, సర్వేశ్వర యొకటిఁ దెలుపఁ జాలుదు నే?త
ద్దుర్వధిపఠితమంత్రం, బుర్వీని శిష్యుండు దెలుప నోపునె యెందున్.

తే. అయిన నాయందుఁ గలుగుదయాసమృద్ధి
కతన మన్ముఖమున నిఁక గాంక్ష చేసి
నారు గావున మీపాదనలినబలము
చేత విన్నప మొనరింతుఁ జిత్తగింపు. 67

ఉ. నాప్రభు శంకరుండు నిజనంద వాక్యము లాలకించి తా
భావమునందు సంతసము పర్వ రహస్యముఁ గాఁగ విందు సొ
ప్యాపహమంత్రరాజ మని యాతనికై చెవి యొగ్గి సంశయా

భావముగాఁగఁ జెప్పెఁ బ్రణవప్రకటార్థ మతండు ధీరుఁ డై. 68

ఉ. ఆగతిఁ జెప్పిన న్మనుగహస్యము వీనులవిందు గాఁగ ది
వ్యాగశరాసనుండు విని యద్భుతమోహదయానుమోదసం
యోగమనస్కుఁ డై నిజసుతోత్తము నెంతయు గారవించి యా
రా గుణధుర్య చెప్పితి పరాత్పరమంత్రము తేట తెల్లఁగన్. 69

ఉ. నీకును మాకు భేదము గణింపఁగ లే వణుమాత్రమైన భూ
లోకమునందు భక్తి కడు లోపముఁ జెంది న దట్లు గాన మ
ర్త్యాకృతిఁ బుట్టి నా పగు మహత్త్వము బోధ మొనర్చి మానవా
నీకములఁ బవాబ్ధిపరిఁ జేర్పుము నీ పగు నే ర్పెలర్పఁగన్. 70

తే. ఏతపర్థంబు మును నందికేశ్వరుని ధ,రాతలంబున కనిచితి నాతనికిస
హోదరిత్నమైభక్తినొప్పనాగ,మాంబికాదేవితనయుఁడవై జసించి.

చ. అసమృశనందికేశ్వరుని యంశమునం జనియించి యించు త
చ్చసవనితోడ సంతతశుభప్రద భక్తి శుభానుభూతిఁ బెం
పెసఁగుచు మర్త్యమానశరణేశ్వరపద్మజనం బొనర్చుచుఁ
వసుమతిఁ గొన్నవర్షములు వర్తిలు మత్సమదాజ్ఞవెంబడిన్. 72

న. అని యి ట్లానతిచ్చిన జనకునివాక్యములు విని కుమారుం డసనీత
లోద్భవంబున కసమ్మతంబును జనకాజ్ఞోల్లంఘనానర్హావిచారంబును
మనంబునం బెనఁగొనుటయు నేపియుం బలుకక యశ్రుపదనుండై
యూరకున్నతసిభావంబు శంకరుండు దివ్యచిత్తంబున నెఱింగి ధరా
తలంబున భక్తివర్ధనంబొనరింపఁదలయు ననుతలంపు ప్రేరేపవీడంబి
కాసంబోధనంగాసి చక్కఁబడఁడని యూహించి పార్వతిందలంచిన
సమస్తజగద్వృత్తాంతవేదినియగు తత్సతీపతంసం బనర్ఘ్యమణిభూష
ణాలంకృతయు నిరుపమవాసనాసమాగతచంచరీకనాదమేదురాది
తేయమేచినీజలతాంతదామాభిరామయు మందస్మితసుందరవదనా
రవిందయు రాజకీరలీలాసరోజాతహస్తయు దేదీప్యమానకాంచనాం
బరసహితయు నై యనేకనాకలోకైకకోక స్తనీలోకంబుల ధరసమా
నమణిమయంబు లగునాలవట్టంబులు గొందఱు వజ్రమయదండచా
మరంబులుం గొంద ఱతులితశాతకుంభశుంభద్దండపుండరీకంబులుం
గొందఱు చిత్రవిచిత్రపట్టాంబరకేతనంబులుం గైకొని యురుదేఁ

విద్యాధరకన్నకలకింపురుషగంధర్వకామినులు సంగీతసాహిత్యవేణువీ
ణాదివినోదంబుల నింపు సంపాదింప యక్షగరుడోరగసిద్ధసాధ్యవి
ద్యాధరులు ఖడ్గవేత్రపాదుకాజలకలశవీటికాపేటికాధారిణు లై
నడువ దివ్యవిమానం బధిరోహించి స్కందమహీధరంబునకు వచ్చి
విభావరీశభూషణసభానికటప్రదేశంబునం దదావాహనావతరణంబు
గావించి తచుంగనుంగొనలేచి నమగిపూర్వకంబుగా నిటలతటఘటిత
కరులగు సుపలసరపమకరుణాకటాక్షక్షణంబున నీక్షింపుచుం బ్రాణే
శ్వరు డాయం జనుదెంచి ప్రణమిల్లి తవనుమతి నర్ధాసనాసీనయై
యుండి చింతానను డైనసుతుం గని మీఁ డిట్లు చింతాక్రాంతుండై
యున్నకతం బేమని పతి నడిగిన నతండు మందస్మితవదనుండై సతి
తోడ గతవృత్తాంతంబంతయుం దెలిపి యేతదర్థంబుగా నిన్నుఁదలం
చితిం గావున నీతని క్షితితలంబున కరుగునట్లు సమ్మతిపఱుపు మన
విని నగతనయ మనంబున నొక్కింత విచారించి తొల్లి భూతలం
బున సంభవంబు నొందునిజవయస్యయగు నాగేంద్రగమనకుఁగుమా
రుని గుమారునిఁగా నిచ్చెద నన్న నచనంబున కనురూపంబుగా నీక్ష్వా
కు డాన తిచ్చుట కానంపంబు నొంది తనయుం డాయఁ దిగిచి
తొడలపై నిడుకొని కూఁకటులు పుణుకుచు నిట్లనియె. 73

ఉ. అన్నకుమార! మీరాయయ్యచెప్పినమాట కీవియ్యకొనఁదగునిలజసించు
కతననీకుఁగొఱంత గలుగదు తనకు నీకొక్కింతవేఱులే కునికినిన్నుఁ
బంచెఁదాఁజనునట్టిపని కనిగాకనే మున్నె పంపఁదలంచి యున్న దానఁ
గావున మాయాజ్ఞ గైకొనిభూతలంబునకేగి యచ్చట పొనుగుపడిన

ఆ. భక్తి నుద్ధరించి పరవాదుల నడంచి
యశము ద్రుంచి దెసల యశేము సింహ
ప్రాణి మించి శర్వభక్తుల రక్షించి
మఱలిరమ్ము చింత మాను మనిన. 74

ఆ. సమ్మతించి గుహుఁడు జననీజనకపాద
సరసిజాతములకు సాఁగి మ్రొక్కి
మీరాయనుజ్ఞ నేను మీరంగనేర్తునే?
యట్లు సేయువాఁడ ననుచుఁ బలికె, 75

వ. అట్లుపలికిన కుమారుని వాక్యంబులకుఁ బార్వతీపరమేశ్వరులానవం
బు నొంది యతనిం గౌఁగిలించుకొని దీవనలొసంగి పొమ్ము వేగమ్మున
మరలి రమ్మని యనేకవిధంబుల గారవించి పారిషదబర్హిర్ముఖ బ్రహ్మ
దేవర్షిపరివారంబులతో నిజనివాసంబున కరిగి యిష్టవినోదంబులం
దేలుచుండి రక్కుమారుం డవనీతలంబునఁ జెన్న బసవేశ్వరుం డన
బసవేశ్వరభాగినేయుం డై జనియించి యసదృశమహిమావిశేషం
బున భక్తివర్ధనం బొనరించెఁ గుంభసంభవా ! తద్విధంబు విస్తరంబు
గా వినుమని రేణుకుండు చెప్పం దొడంగె. 76

కళ్యాణపురవర్ణనము.

సీ. శ్రీసమంచితరాజశేఖరాగారంబు వరసర్వమంగళావాసభూమి
ప్రాకటవీరభద్రాకరవిభవంబు పటువంతిముఖబలభానుసంబు
నతుల్లకంభాదికోద్యానవిలాసంబు రమ్యవిద్యాధరభ్రాజితంబు
నగణితపురుషరత్నావళీకలనంబు వ్రబలగంధర్వవిరాజితంబు.
తే. నగుచు మాఁగట నై ాస మనుచు సకల
జనము లద్భుతపూరితస్వాంతు లగుచు
వినుతిఁ గావింపఁ వనరఁ బృథ్వీతలమున
భాగ్యజనకంబు కళ్యాణపట్టణంబు. 77

మ. జ్వలపత్యున్నతసౌధసంఘటితభాస్వద్వజ్రనీలోపలో
జ్జ్వలకాంతిప్రకరంబు నల్దెసలఁ బర్వం జౌగలోకంబు ని
చ్చలుఁ శ్వేతాసితపక్షిమానికుల లేఖం బైన స్వాంతంబునం
దెలియంజాలక సంశయించు పురిఁ దర్కింపఁ గశేంబే! ధరన్. 78

తే. ఆకసం బంటుకొమ్మల నమరి సద్వి.
జాధిపాగార మగుచు జంభారివినుతి
పాత్రమై మూలబలముచేఁ బరిఢవిల్లి
సాలము వనర్చుఁ బురిఁ గల్పసాల మనఁగ. 79

తే. రాజమండలసంశక్తిఁ దేజరిల్లి
పుష్కరఖ్యాతిఁ జెలువొంది భువనవినుత
మేఘపదసంగతిఁ వనర్చి మెప్పు గులుకు
కరినికర మొప్పు దివిఁబోలు పురమునందు. 80

చ. జలజసఖాశ్వములగతులు సాటికి రాఁ గని తన్మనోద్ధతిం
దొలఁగఁగఁ జేయ నింగి కయి చూఁగగ నైజఖురోత్థితావనీ
తలరజ మంబరాంబరము దార్కొని క్రమ్మిన దానిచాటునం
బలువిడి భీతిఁ బాఱఁ గని వాని హసించుఁ బురీసరాశ్వముల్. 81

చ. అతులితతత్పురీపశమహాధ్వజసంఘటితోచ్ఛమంటికా
వితతిజయాభిరావములు విశ్వము నిండినఁ దద్భయార్తి న
చ్యుత జలజాతబాణ పురుహూతసభంబులు గానలంబుఁ బ
శ్వతగుహాలం దదీయశిఖరంబులుఁ జేర రయంబు మీఱఁగన్. 82

క. తెలతెలఁబోవుచుసమనీ,డలకులుకుచుబిలములోన డాఁగెడుసింహం
బులుశౌర్యకలనమాసరి,వెలయునెయనినగుదుగచటివీరన్నసింహుల్.

ఉ. చేడియవల్ల సించుకఁ బ్రసిద్ధి వహించెను గాని నిల్చి మా
టాడిన నాల్గుదెర్లు ధర నాతనిపోర్మిమ లెక్క వెట్టఁగాఁ
గూడునె యంచుఁ బద్మజునిఁ గొద్దిగ నెంచి వసింతు రప్పురిఁ
బాడబు లుత్తమోర్జితులు భవ్యసిరూఢవచోధురంధరుల్. 84

చ. నిరుపమపద్మినీహితులు నిర్మలమూర్తులు సత్ప్రతానభా
సురతరమోదదాయకులు సుస్థికమిత్రసమేతు లప్పురీ
వరనిలయాభిరామములయి పర్థిలు రాజులు రాజు లెక్కసే
యరు తమవిక్రమస్ఫురణ నాతఁడు వర్తిలలేక యుండుటన్. 85

క. జేహారులు మృదుసత్య, వ్యాహారులు కీర్తివిజితహాకశైలసమీ
కాహారులు కవిచంతిమ,జేహారులు గలరు పురి నసంఖ్యవిహారుల్. 86

క. శూద్రులు హాలనిర్జితబల, భద్రులు సద్గుణగణాధిభద్రులు సుఖని
ర్ణిద్రులు వితతగభీరస,ముద్రులు గల రచట బుధసమూహాసుహద్రుల్.

సీ. ఏవీథిఁ జూచిన నిభదానవాంతకసదనసముత్కరసంభ్రమంబు
లేఁకంక నరసిన నేణాంకకోటీరపావపం కేజాతభక్తమహిమ
లేచాయ నాలింప హిమగిరిజాధిపలలితకథాసుధాలాపచయము
లేచక్కఁ గణియింప హేమధరాధరబాణాసునేవానుభావనంబు

తే. లెచటఁ దలపోయఁ బద్మిసీహితమ్మగాంక
జాతవేదాంబకాభంగశాస్త్రచర్చ

లప్పుర్వీవరమాహాత్మ్య మభినుతింప
నలవియే శేషఫణికైన నజునికయిన. 88

క. ఆపుటభేదన మేలెడు
భూపాలకుఁ డర్థినికరపోషణుఁడు సమి
ద్వ్యాపారచణుఁడు శుభముల
నేపుఁ డనఁ బిజ్జలాఖ్యుఁ డివ్వసుమతిలోన్. 89

ఉ. జైనకులప్రవర్ధనుఁడు శాశ్వతకీర్తియుతుండు నిర్మలా
నూనగుణాభిరాముఁడు ధనుర్గుణటాంకరణారిమండలీ
మానససాధ్వసప్రదుఁడు మన్మథమాధవరూపశాలి నా
నానరనాథసన్నుతసనాథుఁడు తత్క్షితినేత వర్ధిలెన్. 90

క. ఆరాజమంత్రివర్యుం, డై రాజీలు సకలదిగధిపాంబుజవదనా
భూరిస్తనహారాయిత, చారుసమాఖ్యుండు బసవసచివుం డెలమిన్.

సీ. యేధన్యమానసం బిందుశేఖరపాద
తోయసంభూతభృంగాయమాన
మేకృతార్థకృపానలోకనం బర్థిదై
న్యాశాశుకక్షణివార్షికాంబువృష్టి
యేపుణ్యచారిత్ర కోపయుగుభ్భిధంగ
మఖిలాన్యమతజాత్రపాహరణమూల
మేమంత్రమాహాత్మ్య మింద్రాబ్జభవముఖి
బృందారకానీకవినుతిపాత్ర

తే. మతఁడు గొనియాడఁ దగు మహిమాచలేంద్ర
సంభవావల్లభనియోగసకలమర్య.
పానార్థమావాఖ్యసత్పత్నిమాద
మాంబికాగర్భజుఁడు బసవార్యనరుఁడు. 92

సీ. సతతంబుగురులింగచరసమర్చలెకాని యితరార్చనంబుల నేవగించు
జంగమతీర్థప్రసాదసేవయెకాని యితరంబు రుచిగొన నేవగించు
మాహేశ్వరవ్రాతమాహాత్మ్యమేకాని యితరంబునినుటకు నేవగించు
సతతగణాధీశసఖ్యలాసమెకాని యితరంబు గనుఁగొన నేవగించు

తే. నెంతసజ్జనుఁ డీధన్యుఁ డెంతధీరుఁ
డెంతమహిమాఢ్యుఁ డని జను లెన్నుకొనఁగ
రాజ్యభారంబు శివభక్తి రాజ్యభార
మెలమిఁ బాలించె శ్రీబసవేశ్వరుండు. 93

తే. అనుదినము లక్షతోంబదియాఱువేల
జంగమంబుల కిష్టాన్నసమితి యొసఁగి
మిండజంగమములకుఁ బండ్రెండువేల
కనుచు వేశ్యాగృహంబున కట్టిపగిది. 94

క. అచలితతైక్యకర్మ, ప్రచురశ్రవణానుమోదభరసకలదిశా
నిచయసమాగతశరణుల, ఖచరజ్యేష్ఠునకు వశమె గణుతింపంగన్.

సీ. సుజ్ఞానశీలురు సూనృతవాక్యులు త్రిభువనపూజ్యులు ధీరమతులు
వేదాంతవేదులు వీరశైవాచారసంగ్రహకర్తలు శాంతిసహితు
లష్టపీఠాంగయోగానందపరవశు లసదృశలింగలీనాక్షివర్ధి
లంతకదూరు లత్యంతక కరుణాసముద్రులు సిరుపమభద్రగుణులు

తే. సత్పథైకాదాంగు లకుటిలస్వాంతరంగు
లతులభవదూరు లన్యదుర్మతవిదారు
లచలదాసోహమతులు భక్తాధిపతులు
శర్వపదపద్మభృంగముల్ జంగమములు. 96

క. పరవికచాబ్జేక్షణ సో
దరి ముక్తి సతీలలామ దారకశుకు బం
గరుపెంచు రుణము గరళము
కరుణయ పూన్కిగ నటించు గణసింహంబుల్. 97

తే. నిండి కళ్యాణపురము పండ్రెండుయోజ
నముల నెల్లెడ నెడలేక నమితు లగుచుఁ
గాలకంధరుపరభద్రగజము లనఁగ
నతిముదంబున వసియించి రంపతేముగ. 98

చ. వినయవివేకభక్తిగుణవిస్ఫ్రుతుఁ డాబసవేశ్వరుండు దా
ననయము తద్గణాధిపుల కంచఱి కీప్సిత వస్తుజాత మిం

పొనరఁగ నిచ్చుచుఁ బ్రమదమొంది సుధామయతత్ప్రసాదమున్
వననిధిఁ దేలుచుఁ మహిమ నర్థిలఁజేయుచు నున్న యత్తఱిన్. 99

కక్కయ్యగారి కథ.

ధాదృక్కర్ణేశకలాపమూర్తి సుధాత్రీజప్రభాకీర్తియు
ద్ధికూకాలప్రకరుండు కామముఖవిద్విట్సంహరుం డాశ్రిత
ప్రాక్కర్మాంబుధిబాడబానలుఁడు భాస్వత్తేజుఁ డాపోర్తిలో
గక్కాఖ్యుం డొకభక్తసత్తముఁడు శ్లోకాఖ్యాతి వర్తిల్లఁగన్. 100

తే. బసవపండాధినాథుండు భక్తితోడఁ
దద్గణాధిపవరు ప్రసాదంబుఁ గొనఁగఁ
దలఁచి పండ్రెండుపవత్సరంబులు మహాప్ర
యత్న మొనరించి యంతట నబ్బకున్న. 101

మ. కమనీయామలతత్త్వయుక్తుఁ డగునాకక్కయ్యదివ్యప్రసా
దము నేఁ గాంచఁగ నేకనైతి నకటా! తద్భాగ్య మేతీరునన్
సమకూరున్ ననుఁబోలువాని కనుచున్ స్వాంతంబులో నెంచి యు
త్తమమై యొప్పు తదీయమందిరముచెంతం జేరి యచ్చోటునన్. 102

ఉ. అంగణ సీమ నల్లడల నంతట నింతట సిల్చి కాంచుచున్
ముంగల నొక్కచీమ కొనముక్కున నొక్కకణంబు పట్టి యే
గం గని జ్ఞాని గా న నిది కక్కయగారిమహాప్రసాద మె
బ్భంగి నసంశయం బనుచు భావమునందుఁ దలంచి వేడుకన్. 103

చ. భవములఁ బాసితి న్మిగుల భాగ్యముఁ జెందితిఁ గోరుకోర్కి చేఁ
దవిలె సమస్తసద్గుణవితానములోపల వన్నెగాంచితిన్
భువననుతాభిరామగుణపూజ్యుఁడు కక్కయసత్ప్రసాద మీ
భువిఁ గనుఁగొంటి మంటి నతిపుణ్యచరిత్రుఁడ నైతి రూఢిగన్. 104

క. అనయముగురుసంగయఁ జే,పుసిగొలిచినయట్టిఫలము పొందుగ గణప
వ్రనజములుపూజగాఁ,చిన ఫలమునుదోడుతోడఁ జేకూరెబలే.

తే. అనుచు ముద మంది యప్పు డయ్యనఘమూర్తి
చీమనోటిప్రసాదంబు చేకొనంగ
నొకయుపాయంబు గని యట నున్న యిసుక
జగతిపై మష్టిమాత్రంబు చల్లుటయును. 106

క. అక్కజముగ నవ్వాలుక, చక్కెరపొడియైనఁ దత్ప్రసాదకణంబుల్
లెక్కగొన కప్పసీలిక, యక్కడ సిడి పంచదారకై యరుగుటయున్.
క. ఆనంద మంది బసవఁడు, దా నాకణ మాత్మహస్తతలమున నిడి ఒల్
దీనునకు నిధియు వాడిన, చేనిక్ ష్వర్ణంబుపగిదిఁ జేకుఱె నాకున్. 108
ఆ. ఈమహాప్రసాద మిష్టలింగార్చన
చేసికాసి కొనఁగఁ జెల్ల పనుచుఁ
బొలుపుమీఱి తనదుతఁలపాఁగకొంగున
విడకయుండ ముడియవేసి యంత, 109
వ. భక్తాగ్రగణ్యుం డైనకక్కయ్యగారి యంతర్గృహంబునకుం జని ప్ర
సాదోపభోగానంతరంబున సుఖగోష్ఠి నున్న యతనిం గాంచి వినయ
భక్తిప్రమోదంబులు ముప్పిరిగొనఁగ సాష్టాంగపఁబనం బాచరించి
కరంబులు మొగిచి దేవా! బహుకాలంబుననుండి కాంక్షించు
చున్న నాకు మదాభ్యంబ పిపీలికారూపం బై భగవత్ప్రసాదంబు
గొసిలెచ్చి యిచ్చి నేటికిఁ గృతార్థుండ నైతి ననిన నప్పరమ
పురుషుండు విస్మయం బంది గురుకటాక్షలబ్ధి లగువారి కెయ్యది
యసాధ్యం బని తలంచి యతనితో ని ట్లనియె. 110
చ. అనపరతాఖిలాంచితనిశాధిపభూషణసుప్రసాదభా
జనరసనాంచలుం డనఁగ జాలిన నీకు మదీయకర్త యై
జననుతి గాంచు చెన్నయప్రసాదము సంభవమౌట! చోద్యమే
నను నొకపెద్దనేయుటకు న్యాయమె నీకు వివేకభూషణా! 111
చ. అని సగసంబుగాఁ బలికి యంపిన బండరితత్ప్రసాదమున్
గొనుతఱి నాత్మగేహమునకుం జనుచో నెదు రేగుదెంచి పా
వనసుగుణాభిరామ శివభక్తిలలామ దయాబ్ధిసీమ యీ
నన నగు నక్కనాగమ సమంచితసంభ్రమ మొప్ప ని ట్లనున్ 112
ఆ. ఎచట కేగి తయ్య యిష్టలింగార్చన
సమయ మయ్యె వేగ స్నానవిధులు
సలుపు మనినఁ దనదు తలపాఁగ యొక్కచో
ననిచి తడుపు గట్టుకొని రయమున. 113
క. జలకం బాడఁగ నేగిన, నలినీదళనేత్ర యక్క నాగాంబిక యీ

తలపాగకొంగుముడిఁగని, చలమగుసంశయముతన యెనంజనియింపన్.
క. నాముద్దుతమ్ముఁ డెన్నం, డేమియు డాఁమూఁటగట్టి నెఱుఁగఁ డిదేమో
యీమముడుపుఁజూడఁవలెనని, ప్రామినకుతుకమునమున్లెవచలిచికాంచెన్.
ఉ. కాంచి గణప్రసాద మగుఁ గా యని సంతస మంది ఫుల్లనే
త్రాంచలమోదబొప్పయుత యై బసవండు గణాలయంబుల్
సంచితభక్తి వారలప్రసాదము గోరికడీఱ మెక్కి యె
క్కించుక దెచ్చె నా కొసఁగ నెంతయుఁ గూరిమి గల్గుఁ గావ్రనన్.
ఆ. ఈప్రసాదమహిమ యెంచి వర్ణింపఁగ
నలవి యగునె తమ్మిమొలక కైనఁ
గలువవిరులతేనిఁ దలమానికము గాఁగఁ
దాల్చినట్టి దొరకుఁ దప్ప జగతి. 117
శా. ప్రబలారివర్గవ్యప్రతాపంబున కంఠశం బగు నిమ్మహాప్రసాద
మతులితదుర్విషయావనీధరముల కశనిరూపం బిమ్మహాప్రసాద
మత్యుగ్రతాపత్రయాంభోదములకుజంఝానిలంబగు నిమ్మహాప్రసాద
మచలితమాయాబలాటవీస్థలమున కనలతేజం బిమ్మహాప్రసాద
తే. మఖిలవేదాంతవేద్యమౌ హరునిభక్తి
కాస్పదం బయి తగు నిమ్మహాప్రసాద
మఘతరనావబిందుకళాత్మకంబు
తలఁపఁగా నిమ్మహాప్రసాదంబు జగతి. 118
క. అని కొనియాడుచు మోదం, బున బద్దిగ్యప్రసాదమున కతులితవం
దనము లొనరించి వేగం, బున లింగార్పితముఁజేసిభుజియించెనటన్.
తే. బసవదండేశుఁ డామోదకుసుమవారి
స్నాన మొనరించి ధౌతవస్త్రములు దాల్చి
లీల జెన్నొందు లింగార్చనాలయంబుఁ
జేరి చిత్రాసనమున నాసీనుఁ డగుచు. 120
తే. భూతి రుద్రాక్షమాలికల్ పొసఁగఁ దాల్చి
కరతలంబున నిష్టలింగంబుఁ బూని
సద్గురుఁ దలంచి తనయగ్రజాతఁ బిలిచి
నిరుపమానందభరితహృత్సరసుఁ డచుగు. 121

క. అక్కా! పాగాకొంగున
కక్కయ్యమహాప్రసాదకణ మున్నది నే
మక్కువ మెక్కఁగపలయును
జక్కఁగ కొని తెమ్మటన్న సతి యిటు పలికెన్. 122

క. పాగాకొంగునఁ బ్రసాద, మేఁ గని నా కొఱకు తెచ్చి తీసని కడకం
వేగ భుజించితి నన వినిఁతా గుండెగుభిల్లు మనఁగఁ గలపోసెమాన్.

ఉ. అకటా! నా కిపు డేల గల్గు? నిజచిత్తాంభోజపీఠస్థితాం
తకసంహారసదాశివీనయనపద్మోద్యత్కృత్యకటాక్షాభ
క్తకలాపప్రథితప్రసాదసుధాకల్లోలినీసౌఖ్య మీఁ
గకు సౌరభ్యము చేకుఱుం గలదె లోకంబందు వీక్షింపఁగన్. 124

సీ. కారణజన్ముఁడౌ కక్కయ్యసత్ప్రసాదము గొన నెమ్మదిఁ దలఁపనేల?
తలఁచి పండ్రెండుఁగత్సరములుపొంచ నాతోఁటిపుణ్యంబునదొరకనేల?
వొరికిన నచట సంతోషినై మెక్కక తలపాగకొంగున దాఁచనేల?
దాఁచిన నాగాంబ తత్ప్రసాదముఁ గని తోడరి నన్నడుగకకుమున
తే. కుమున నేశ్వరి మాయక్క కుమతి నేను [నేలఁ
వేల నైనట్టి నాభోటి కేల గల్గు?
సంగమేశ్వరకరుణ యీనాయ నుండె
నెంత చింత యొనర్చిన నేమి గలదు!. 125

క. నేమకు సిటు కలపోసిన, నామయనకు ముక్తిగలదె పామాడినచో
కామిత భోగులు చేకొనఁ, సీమహిలోనన్నమాట యేనిజమయ్యెన్.

క. అని యిట్లు నాగమాంబా, వనజాతాస్యప్రకృష్టభాగ్యంబునకుం
బనయెఱుకలేమి కెంతయు, మనమునఁదర్కించుచుండె మాటికినంతన్.

ఉ. భోగివిభూషణాజ్ఞ మెయి భూమికి వచ్చు మయూరవాహనుం
డాగమవేద్యసర్వమహిమాకరకక్కయసత్ప్రసాదసే
వామహిమంబున నిర్మలఁ బావనమై కనుపట్టై నిప్పు డీ
నాగమగర్భధీమ యిఁక నాదుమనోరథసిద్ధి గాంచితిఁ. 128

క. ఈసుకవితిమణికిడుపున, భాసురముగఁ బుట్టి కీర్తిఁ బ్రబలెద ననియు
ల్లాసమునఁ గార్తికేయుం, డాసతి గర్భప్రవేశమై చెలువొందెన్.

క. జలజాయతాక్షిగర్భ
స్థలమందుఁ గుమారమూ_ర్తి తగ సిల్చినచోఁ
వలమగుచు గర్భచిహ్నం
బులు గానఁగ నయ్య జనులు ముక్కు_ముడువఁగన్. 130

మ. ఇది యేమో విపరీత మంచుఁ దనుఁ దా నేపంబునుం జెందుచుఁ
మదిలో సిగ్గున నెవ్వరిం గనక యూనాగాంబ యున్నంత నా
సుదతీరత్న ముచోప్పు గాంచి బసవేశుం డెంతయుం జింతచేఁ
జెదరం బాఱెఁడు చిత్తమందుఁ దలపోసెఁ బెక్కు_చందంబులన్.

క. అవివాహ పుణ్యచారిణి, ప్రవిమలసద్భక్తియుక్తభావంబుజ యీ
ధవళాక్షి యిట్టినింపం, దవులఁ వలసెఁ విధాతతల పేమందున్.

క. కలలోన నైనపురుషుని, దెలియం జూడసికళావతీతిలకము తె
క్కలిగర్భముదాల్చు నె యని, నలుగురువినినిందచేసి నవ్వఁగవలసెన్.

క. ఏమసి యూఁబడియుండుదు, నీమహిజనులాడుకొనెడుహీనోక్తులు నే
నేమని చెవులం జొనుపుదు, నామది దరిలేనిచింత నాట్యఁగవలసెన్.

ఆ. లోకనిందఁ బాపి మాకు సద్గతిఁ జూపి
యరయు నిట్టితఱి మహానుభావ !
నీవె దిక్కు_సుమ్ము దేవ ! సంగయదేవ !
యనుచు గురునిఁ దలఁచునవసరమున. 135

సీ. బాగైనతగటంచు పాగలోఁ జెక్కిన
కమ్మపుఖ్వాలబంతి యెమ్మె గులుక
నగమోఁపఁ బై వల్లెపాటుగా వైచిన
జిలుగురెంటెపుడాలు చెలువుమెఱయ
డాకాలఁ దవిలించు డంబైనరతనాల
కడియంబు రవళిచే ఘల్లు రనఁగ
మెయినిండ నలఁదిన మెఱుఁగు గంధపుఁదావి
మించి నల్దిక్కులు ముంచికొనఁగఁ

తే. గేల నందంబు గలబొంకెకోల దనర
నుదుట యెఱుపైనబూది సంపదలు నింప

వెడఁదయుగమున లింగంపు వేటు దనర
సంగఁమేశ్వరుఁ డొకవింతజంగ మగుచు. 136

తే. నెదుట నిల్చినఁ గని బసవేశ్వరుండు
జంగమాంఘ్రిద్వయమునకుఁ జాఁగ మ్రొక్కి
వేదసూక్తుల నెంతయు వినుతిఁ జేసి
సముచితాసనమున నుంచి సంభ్రమమున. 137

తే. అర్ఘ్యపాద్యాదు లిచ్చి యయ్యనఘమూర్తి
పార్శ్వతలమున నంజలిఁ బట్టి భయము
భక్తియును నాత్మలోపలఁ బాదుకొనఁగ
వినయమున నున్న శిష్యునిఁ గని గురుండు. 138

తే. బసవ! నీమోము వెలవెలఁబాఱి యున్న
దేమి కత మని యడుగ నోస్వామి! యొకటి
విన్నవించెదఁ దోఁబుట్టువెల్లఁ బికతన
యొక్కబలునింద సంభవ మొందె ననిన. 139

క. చింతలకు నిందకై యా, వంతయు నీమనసుతోన యంగన యితర
భ్రాంతివహించుసెగరోఁ, బంతమునకు వేఱె యొకకతముగలదనఘా.

తే. అంబ పులిననితంబ దయావలంబ
సృజనగిరిశంబ ముఖవిజితేందుబింబ
చికురపరిభూతగోలంబ శ్రీవిడంబ
డంబుగా నొకనాఁడు ముదంబుతోడ. 141

ఉ. రాజతశైలకూటనవరత్నమయాంచితసౌధమధ్యవి
భ్రాజితరత్నపీఠమున వాణిశ-చీప్రముఖాళి తేయసీ
రేజవిలోచనల్ గొలువ శ్రీ పళుకొత్తఁగ నున్న వేళఁ దే
జోజితకోటిసూర్యుఁ డగుచుఁ శరజన్ముఁడు వచ్చుఁ జెచ్చెరన్. 142

ఆ. వచ్చి సుతునిఁ జూచి వాంచి క్ష్మేల్గవ సాఁచి
నాథసంబుకుప్ప నాదుహంస
నన్నుఁ గన్నతండ్రి నాపట్టి నాచిల్క-
రాయ యన్న యనుచు గారవమున. 143

శా. తా ముద్దాడుచుఁ గౌఁగిలించుకొని మూర్ధఘ్రాణముం జేసి బ
ల్వ్యామోహంబున నంకమం దిడి తదీయాలాపముల్ ప్రేమచే
నేమేమీ యసి మాటిమాటి కరుదై యింపొంద నగ్గింపుచున్
గామారిప్రియభామ తోష మొదవంగా నన్నచో నత్తఱిన్. 144

క. నాగేంద్రగమన యన మిహి
కాగతనూభవకుఁ బ్రియవయస్య యపుడు త
ద్రాగంబుఁ గాంచి యొకసఖి
తోఁ గీలొక్కాను మందబుద్ధి దోఁపఁగఁ బలికెన్. 145

చ. అరయఁగ నాత్మగర్భజుని యట్టుల నీశ్వరజన్ము వేడ్క మీఁ
దరయక గాంచువారు తను నాఁటము సేయుదు రంచు నెన్న వే
గిరికరజాతముద్దు దిలకింపఁగ లాలన మాచరించె నో
కరివరయాన! యీమె యెడఁ గాంచితి మెందున లేనిచోద్యమున్.

క. అని సెలవిఁ బొజ్జనవ్వినఁ, వనితం దిలకించి కోపనహ్నికణంబుల్
కనుగొనలఁ జాఱఁగా ని, ట్లనియెఁ మిహిరకాధరాధరాత్మజ పెలుచన్.

ఉ. ధైవతసంచయాంధిప సుధాకరశేఖర వీర్యజన్ముఁ డౌ
నావరపుత్రుఁ గన్గొని మనంబున నోరయఁజాల కిట్లు పా
పావహవాక్యముల్ సుదతి యాడఁగఁ గూడునె మేలుమేలు నీ
భావము గాన నయ్యె నిఁక బల్కులు నేయును నేల మాటికిన్.

క. ప్రేలరితనమున నిటు నిం, దాలాపము లాడి నవ్వి తిటు గాపున న
బ్జాలోకంబున నింపల, కాలయమై జననమందు మంబుజనయనా.

మ. అని యాతీరున శాప మిచ్చిన నవశ్యాయాద్రిజానవ్యప
ద్మినజాతంబులపై నొరంగి మదిలో ధైన్యంబు రెట్టింపఁగా
ననియె న్యాగణయాన తల్లి యిటు న్యాయం దొక్కఁ యె గ్గెంచఁగాఁ
జనునే? నవ్వచు నాసిన్నట్టిపలుకుల్ సత్యంబుగాఁ గొందురే?. 150

ఉ. దాపుననుండఁనీక వసుధాస్థలి సంభవమందు మంచు బల్
శాప మొసంగ నీ కగునె? జన్మము నొందఁగఁ జాలఁ దత్క్రియం
బాపఁగదే యటంచు బహుభంగుల వేఁడిన గౌరి నెమ్మదిం
గోప మొకింత డిందుపడఁ గోమలి కిట్లనియెఁ బ్రియంబునన్,

సీ. తరుణి నాశౌపంబు దప్పదు గావున
ధరణీతలమున నుద్భవము నొంది
పరిణయరహిత వై భక్తభుక్త్యవశేష
మాహాత్మ్యమున గర్భ మమరఁ దాల్చి
ప్రజ లెల్ల నిందింపఁ బండ్రెండుపర్షముల్
భరియించి పుట్టెడుపట్టినఁటన
లోకాపవాదంబుఁ బోకార్చి సద్భక్తి
చర్యచేఁ గొన్నివత్సరము లుండి

తే. మరలి యిటు రమ్ము నాపుడు మగువ మ్రొక్కి
దేవి! నీయాజ్ఞ జసన మొందెదను గాని
యిక్కుమారుఁ గుమారుఁగా ని మ్మటన్న
నట్లయాఁ గాక యని గౌరి యానతిచ్చె. 152

క. నాగారిగమనయానతి, నాగాంతకవాహుఁడయ్యనందనుఁడనుచున్
నాగేంద్రగమన ముదమున, నాగమయై జగతిపావనంబుగఁబుట్టెన్.

క. కావున నీతోఁబుట్టువు, పావనగుణశీల దీనిభాము దెలియం
గా వశమే యేరికైనను, నీ విం కిటఁజింతలుడుగు నిరుపమచరితా.

సీ. ఘనభక్తవర్యుఁడౌ కక్కయ్యసత్పుత్రి
దంబు గైకొనుమహత్త్వంబుచలన
దనలాతి గర్భంబుఁ దాల్చి తద్గర్భస్థుఁ
డై యున్న వాఁడు షడాననాఖ్యుఁ
డిటమీఁదఁ బదియు రెండేండ్లకు బిడ్డలు
సభ సర్వజనులు నాశ్చర్య మొంద
జననిదక్షిణకర్ణమునఁ బుత్రుఁ డుదయించు
ద్వాదశవత్సరబాలుఁ డగుచు

తే. నాతనికిఁ జెన్నబసవఁడా జనెడునామ
మెలమి గావింపు మని పృత్త మెల్లఁ దెలిపి
సంగమేశుఁ డంతర్ధానసరణిఁ దాల్చె
బసవఁ డంతట లింగదర్పణమునందు. 155

సీ. పద్మాసనస్థుఁడై పరమేశ్వరునకు హృ
త్పద్మంబు నెలవుగాఁ బరగువానిఁ
బశ్చిమనాళసంభవఘంటికారవ
పరవశభావుఁడై వఱలువానిఁ
గడు నధోముఖము లౌ కమలంబు లాఱును
నూర్ధ్వముఖములుగా నొనరువాని
శశిరథస్యందనశర్మనిర్మలసుధా
స్వీకారవృత్తిచేఁ జెలఁగువాని
తే. నమలబిందుకళాతీతుఁడైనవాని
నయుతసూర్యప్రభాభాసుఁడైనవాని
నాత్మసోదరిగర్భమునందుఁ గాంచి
యాపె కెఱిఁగించి సంతోష మంది యుండె. 156

తే. ద్వాదశాబ్దంబు లంతట చఱియరాఁగ
నెలమితో నొకనాఁడు మహీశుఁ జేరి
గూఢచారుఁ డొకండు దాఁ గొంకి కొంకి
పలికె జోహా రొనర్చుచు భయము మిగుల. 157

క. జననాథ! నేఁడు ప్రొద్దున, జనియించిన వార్త లిపుడు సర్వముఁదెలియ
న్వినివచ్చినాఁడఁ దెలుపఁగ్గనమున శంకింతు ననిన మనుజేశుఁడనున్.

చ. మనమున భీతి దక్కఁ మనుమానముఁ జెందకు మెట్టివార్త లై
నను వినుపింపుమా యనిన నాథునితోడుత గూఢచారుఁ డి
ట్లనుఁ బురిలో ఐధూజనము లంతట నింతట గుంపు గుంపులై
మనబసవన్నఁ జేరుకొని మాటికి ని ట్లనసాగి రెంతయున్. 159

క. బండారితోడఁబుట్టువు, నిండిన యశ మెల్ల వరదనీటఁ గలిపి తా
పెండిలిగాకటమున్నే, యుండెన్గర్భమున లజ్జ నొందెడుమదితోన్.

మ. బసవామాత్యుఁడు శైలజారమణసద్భక్తాగ్రగణ్యుండ ని
ధ్వసుధ న్నా కెదు రెందు నెవ్వరను గర్వస్ఫూర్తినో తోడఁబు
ట్టు సరోజానన వీడఁజాలకయె మూఢుండై మనోవీథి సా
ధ్వసమున్ జెందక రంకు గల్పుకొనె నెంత ల్పుట్టెనివ్వీటిలోన్.161

ఉ, ఏమనవచ్చు నింక నని యింతులు కొందఱు వల్క నంతలో

తామరసాయతాక్షులు విదగ్ధులు వారి నదల్చి తాళరే
యేమిటి కీకఠోరపరిహేళనవాక్యము లయ్యమాత్యుఁడో
భూమివరుండు గాన మనబోఁటికి నేటికి? మాటి కిట్లనన్. 162

తే. అనుచుఁ బెక్కువిధంబుల నాడుకొనఁగ
పిని తెలుపవచ్చినాఁడ నుర్వీకళత్ర!
యసిన నౌఁ గాక యసి వాని నసిచి నృపతి
తనమనంబున ని ట్లని తలఁచె నపుడు. 163

ఆ. బసవఁ డిట్టికలుషబద్ధుఁడై యుండుట
తెలిసి యూరకునికి వలనుగాదు
వసుధలోన సకలవర్ణాశ్రమాచార
సరణు లెల్లఁ జనవు వరుసతోడ. 164

క. సకలమెఱుఁగు'రాజా'కా,ప్రకృతంపాపం'బటంచుఁజదువులుభువిలోఁ
బ్రకటింపఁదెలసి నేనూ,రకయుండుటచను నెయనుచురభసముతోడన్.

ఉ. కంచుకి నొక్కనిం బిలిచి గ్రక్కున నేగి ప్రధానుఁ దోడితె
మ్మంచు ననుజ్ఞయిచ్చినఁ బదాబ్జ శిరంబునఁ దాల్చి వేగ యే
తెంచి వినమ్రుఁడై బసవధీమణి! సద్వినయం బెలర్ప రా
జంచితలీల నిట్లనిన నంపిన వచ్చితి నంచుఁ బల్కినన్. 166

క. ఘనుఁడగు నబ్బసవాగ్రణి,తనపరివారంబుగొలువఁ బగురీవిమెయిన్
జనిధరణీనాథుఁగనుం,గొనియుచితాసనముఁనందుఁగూర్చున్నఁ దడన్.

చ. కనుగవ కెంపు నింప నలుకన్ బసవేశునిఁ జూచి బిజ్జలుం
డనియెఁ బ్రధానశేఖరుఁడ వై నుతిగాంచుట వన్నె కెక్కి యి
ట్లనుచితవృత్తిఁ దగిలి యగ్రజచీఁకటితప్పు నైపఁ గూ
డునె కులశీలమానములు డొంకి చనన్ ధరణీతలంబునన్. 168

క. బలయుతులమమాకేమని,నలుగురిలో నిందఁజెంద నన్యాయమెమిమ్ముం
గలసి వసించుటి మాకుం,జలకనయగుఁగన్నె కెట్లుచూలయ్యే? ననన్

మ. ధరణీకాంతుసిఁ జూచి యి ట్లనియె శాంతస్వాంతుఁ డై కల్మషా
కరవాక్యంబుల లాభమే మిటకు నాకంజాక్షి గర్భంతు దు
ర్భరగర్భస్థితి దానినే యడుగుఁ డేర్పాటయ్యెడు నీకు నం
చు రయం బొప్పఁగ బిజ్జలానుమతిచేఁ జోద్యంబుగా నత్తఱిన్. 170

చ. తన కగు నాప్తు నొక్కరునిఁ దా దరిఁ జేరఁగఁ బిల్చి నీవు వే
చని యిట కక్కనాగమను జయ్యనఁ దోడ్కొని ర మ్మటన్న న
య్యనఘచరిత్రుఁ డేగి సతియంఘ్రులకుం ధరఁ జాఁగి మ్రొక్కి మా
యనుజుఁడు ధారుణీపతి సభాంతరమందున నుండి చెచ్చెరన్. 171

చ. అచటికి నిన్నుఁ దోడ్కొని రయమ్మున ర మ్మని పంప వచ్చితిఁ
విచికిలగంధి! యంచు సభవృత్తము లెల్ల నెఱుంగఁ జెప్పఁగా
నచలితచిత్తయై గురుపదాబ్జము లాత్మ ఘటించి మ్రొక్కి భ
క్తిచయదయాకటాక్షమునఁ దార్కొను వేగ శుభంబులం చొగిన్.

క. మేలగు సన్నణిఖచితాం, దోలికలో నెక్కి సఖులు తో నడువఁగ న
బ్బాలామణి బిజ్జలుని స, భాలయ మటుచేరి యంతికావని నుండెన్.

క. అప్పుడు గోత్రాకాంతుం, డప్పావనిఁజూచి యజ్ఞుఁడై యాహా!యీ
యెప్పులకుప్పకుఁ జెప్పఁగఁ, జొప్పుఁడని గుణంబు పుట్టె ఛీ ఛీ స్థలిపై.

ఉ. పాపపుబ్రహ్మవ్రాత నగుపద్ధతి దప్ప దటంచు నెంచి యా
భూపపురంవరుం డనియెఁ బొల్తుక! పెండిలి లేనియట్టి నీ
వేపగిదిఁ గర్భ వయి తేర్పఁడఁ జెప్పు మటన్న భూమిభృ
చ్ఛాపపవంబు లాత్మ నిడి సాధ్వి ధ రాధిపుతోడ ని ట్లనున్. 175

క. ఏకర్మం బెఱుఁగని నే, నేకైవడిఁ దెలుప నేర్తు? నీగర్భస్థుం
డౌ కొమరువిఁగులు శిశువ్రం, బ్రాకటముగనడుగనాత్మపద్ధతిఁ దెలుపున్.

చ. అన విని విస్మయాన్వితహృదంబుజుఁ డై ధరణీశుఁ డెన్నఁడుఁ బ
వినియపూర్వవాక్యములు వింటిమి యీసతిపల్కు లౌట్టు లై .
నను గనుఁగొంద మంచుఁ జిఱున వ్వోలయఁ సభవార లబ్బురం
బని వినుచుండ ని ట్లనియె నప్పుడు పెద్దయెలుంగున న్వడిన్. 177

వ. తద్గర్భాంతరార్భకు నుద్దేశించి. 178

ఉ. ఓ హొహో! యీసతిగర్భదేశమున నేయోజం బ్రవేశించి తీ
వ్యాహారంబు వినంగ నీసభజనుల్ వాంఛించియున్నా రనఁ
నీహారాచలకన్యకారమణపన్ని రేజభక్తుండు కో
ధాహంకారమదాదిదూరుఁడగు కక్కయ్యాఖ్యభాస్వత్కృపన్. 179

క. ఈనాగాంబ గ్రహించిన, మానితదివ్యప్రసాదమహిమమువలనఁ
నేనంగకలనఁ జెందితి, భూనాథ!యటంచు శిశువుపాలుపుగఁ దెలుపన్.

చ. వినిసభవార లెల్ల నతివిస్మయ మందఁగ రాజు నెమ్మనం
బున నభవాంశుజాతుఁ డని బుద్ధి నెఱింగియు డింభకాకృతో
ననకుతుకంబుచే నమరి క్రమ్మఱి సి ట్లనియెఁ బ్రదీయవ
స్తన మెనరింప మా కిపుడు చూలఁగఁ వేడుక యయ్యెఁ గావునన్.

చెన్నబసవేశ్వరావతారఘట్టము.

ఉ. శాపకదర్మనం బొసఁగి ధన్యులఁజేయు మటంచు వేఁడ న
బ్భూపవరవాక్యములఁ విని యపూర్వమహానుహిమంబుఁ జూపఁగాఁ
భావమునం వలంచి హరుపాదను లాత్మ ఘటించి నాగమాం
బావరగర్భసంగతకుమారుఁడు భూరిగుణాఢ్యుఁ డయ్యెఁగన్. 182

ఉ. తల్లికంటె నితరదైవంబు లేఁగని, సకలసేవసనీతి నాటుఁ గాన
నట్టితల్లిబ్రాసనాయాస మెంచిప, లనదనుచునొకయుపాయమెంచి,

చ. సురుచిరలీలదేహ మతిసూక్ష్మముగా నొనరించి దూషణో
త్కరముల వాక్ప్రబంధములు గాఁగ మెఱుంగువిధంబునం దిగం
తరగతతేజుఁ డై జననిదక్షిణకర్ణము నిర్గమించి సుం
దరతను వొప్పఁగా నిలిచె ధారుణినాథునియంతికంబునన్. 184

క. అలరుల సోనలు గురిసెఁ, దెలివిం జెలువొంది సకలదిక్కులు చలమై
నెలకొనుచు దేవదుందుభు, లొలసెఁ నాగాంబికాత్మభోదయవేళన్.

ఉ. అపుడు తత్కుమారుఁ డంబికాంశులకు న
మస్కరించి తపనుమతిని బసవ
పంపనాయకునిపదంబుల కెఱిగిన
లేవనెత్తి కౌఁగిలించుకొన్న. 186

ఉ. శాలమున భూతి ధరియించి ప్రణవసహిత
శైవపంచాక్షరము కర్ణశష్కులీకను
బ్రోనిపి వాదివ్యలింగయుక్తునిగఁ జేసి
శిష్యునిఁగఁ జేయుకతన రోచిష్ణుఁ డగుచు. 187

ఉ. పదియు రెం డేండ్లబాలుఁ డై యెదుర నిలిచి
వెలయు డింభకుఁ గాంచి యుర్వీవిభుండు
నిరుపమాద్భుతమందాక్షుభరితుఁ డగుచు
నాత్మలోపల నపు డిట్టు లనుచుఁ దలఁచె. 188

చ. నుఱుచఁదనంబు వచ్చు నని కొంకు వహింపక నిర్మలాత్ముఁ డై
వఱలినయట్టి శ్రీబసవవల్లభు సన్మహిమంబు ముందుగా
నెఱిఁగియెఱిఁగి యుండి యిపు డేటికిఁ గానిపరీక్ష చేసితిఁ?
గొఱవిని నెత్తి గోకికొనుకూళలభంగి వివేకహీనతన్. 189

క. ఇప్పరమపవిత్రులకుఁ, బొప్పడునే యొక్క యఘము శ్రోణీస్థలిపై
నెప్పాట నైనఁ జూడఁగ, సిప్పునఁ జెదలంట నేర్చునే వివరింపన్.

చ. అనుకొని చండనాథుఁ గని యాదొర యిట్లను నీవు సత్కృపం
గనినఁ బ్రణంబు మేరు వగుఁ గా దనినం బ్రణమౌను మేరు వో
యనఘ! నుతింప శక్య మగునయ్యా? భవన్మహిమంబు లంచు నే
చ్చిన మృదుభాషల స్తుతిచేసె జనావళి చోద్య మందఁగన్. 191

మ. కమనీయామలరత్నభూషణములఁ గార్తస్వరాంభోమిళ
త్సుమహాచ్ఛేలము లిచ్చె గాఢతరసంతోషాత్ముఁ డై యక్కనా
గమకుఁ శ్రీబసవాదినాథునకు లోకవ్యాప్తి సత్కీర్తిసం
గమత న్మించిన యర్భకోత్తమునకుఁ గల్యోత్సవం బొప్పఁగన్. 192

క. అంతట నాగాంబామణి, కాంతాసంఘంబు గొలువ ఘనసంతోషా
క్రాంతస్వాంతాంబుజయై, వింతగనిజభవమునకును విజయముచేసెన్.

సీ. బసవేశుఁ డానందభరితాంతరంగుఁ డై
రాజానుమతిచే విరాజమాన
వంతావళంబుపైఁ దనయల్లు నెక్కించి
తానును దో నెక్కి భవళచామ
రాతపత్రంబు లనల్పంబులై యొప్ప
భేరీమృదంగముల్ మోరుకోనఁగ
గణికాంగనానృత్యగానముల్ చెలఁగంగ
బందిమాగధులు కైవా మొసఁగఁ

తే. బఱచు చతురంగబలము క్రిక్కిరిసి నడువ
వేత్రహస్తసాహారవవితతి మనఁ
బనితమంగళాలంకృతం బైనపురము
రాజవీథుల నరిగె విభ్రాజితముగ. 194

చ. ఘనబసవేశు నర్భకుని గన్గొనె బౌరనికాయ మష్ట శో
భనసహజాకృతిస్ఫురణపాటితశక్రతనూజకాములన్
వనరుహసంభవాదిసుకవర్ణితదివ్యగుణాభిరాములన్
ధనవసభాంసిసేవకహితప్రదనామములన్ గీర్తిధాములన్. 195

చ. ఎడనెడఁ గామినీమణులు హేమమయోన్నతసౌధవీథులన్
గడు ముద మొప్పఁగా నిలిచి సవ్యసుమాక్షత భవ్యబాజలిం
పడవఁగఁ జల్లి వంతఁ వృషాధిపుపై మఱి నాగకూంబికా
జడజముఖీతనూజుపయి సర్వజనాళి చోద్య మందఁగన్. 196

తే. జన్నిగట్టుము త్తైదువల్ జతల జతల
నిలిచి యాడాడఁ బుత్తడితళుకుఁబల్లె
రములతో మంగళారతుల్ ప్రమద మెసఁగఁ
బట్టి యిచ్చిరి యమ్మహాభాగులకును. 197

క. విలసితమణిమయసౌధ, స్థలములపై నుండిచూచు తామరసాక్షుల్
తెలియఁగనొండొరుతోడన, బలికిరి పికకలనినాదపద్ధతి నిటులన్.

సీ. నలినాక్షి! యీతఁడే నాగాంబికాకర్ణసంభవుం డైనట్టి డింభకుండు
ఘనవేణి! యీతఁడేగర్భంబులోపలఁబడియు రెండేండ్లున్న బాలకుండు
మాసిని! యీతఁడే మారటరుద్రుఁడై యవతారమెత్తిన యర్భకుండు
చంద్రాస్య! యీతఁడే జననినింవలఁబాసి, పతిచేతమన్న నవడయుకుట్టి

తే. కంటిమిగదమ్మకన్నులకవుదీఱ, బుట్టువులు నేఁడుసఫలతఁబొందెఁగాదె
యనుచునీరీతిఁ బురజనులందు నిందు, వినుతి సేయుచు నుండిరి వివి

వ. మతీయును. [ధగతులు.

సీ. ద్వాపశాబ్దంబులుతల్లిగర్భములోన నుండుటేయాశ్చర్యమువిడలార
యుండెఁబో తనుఁబిల్వమండలేశునిసభఁబలుకుటంతకువింతభామలార
పలికెఁబోయంతలోఁబడఁతికర్ణమునందుఁబుట్టుచిత్రంబుపొలతుఁగార
పుట్టెఁబోతనతల్లిపొట్టనుండేండ్లతో నిలుచుట చోద్యంబు నెఱఁతలార

ఆ. యీజనానుమోదుఁడీభానుసిభతేజుఁ, డీవయాసముద్రుఁడీశుభాంగుఁ
డీప్రసావజనితుఁ డెంతపుణ్యాత్ముఁడో, యెన్న నేరిశక్య మింతులార!

మ. కలిక్! శంకరుభక్తులెల్లఁ బ్రమథుల్గాకున్న నీవింత ము
న్కలనైనఁ గనుఁగొంటిమే! యిపుడు కాక్ష్యప్రసాదంబుచే

మొలచెఁ గర్భము నాగమూరమణి కామగ్ధ స్వీచారింప నే
తలపుం జెంప నెటుంగనట్టి యబలం బవ్వెంచు టెం తప్పగున్. 202

చ. పరమపవిత్ర యైనసతిభాఁ మెఱుంగక కానిచేష్టలం
బరఁగెను నాగమాంబ యని పల్కితి మయ్యయొ! మున్ను సింగా
దురితము వచ్చె నీయఘము దొల్గఁగఁ జేసెదుమార్గ మెయ్యదో
హరహర! తెల్విమాలిన జనాళి కెక్కుడిసత్యవాక్యముల్ !. 203

చ. అసమశీలీముఖాంతకమదావహామూర్త్యపరావతారమా
బసవనితోడఁబుట్టు వఁట భక్తపరేణ్యపదావలగ్న మా
నస యఁట సర్వపావనగుణంబుల పోగి వఁట యట్టిసాధ్వీకి
వసుమతిలోనవేఱు యొకవాంఛ జనించునె? యెంచిచూచినఁ. 204

క. తెలియక యాడిన క్రింకటి, పలుకులవలనఁ ఘటించుపాతకమిపు డీ
యలఘుమహత్తులఁ గనుటఁ, దొలఁగెఁ గసమకూరు ముక్తి తుది మన
[కరయన్.

చ. ఇటు వినుతింపుచుఁ గరము లెత్తి నమస్కృయ లొప్పఁజేయుచుఁ
బటుహర్షమామికాముకజబంధురనాకము లాలకింపుచుఁ
స్ఫుటనటనాదిచోద్యములు చూచుచు నచ్చెరువొందుచుండి ర
క్కటకనివాసు లవ్యాడ వికాసమనోనినాభిరాము లై. 206

క. ఈచందంబున బురజన, లోచనపద్మంబుగాఁ గలుగుచుం బ్రభులై
యాచకవాంఛితమొసఁగుచు, నీచపుఁ బ్రభుతమునొందికీర్తింపంగన్.

ఆ. రాజ్యలక్ష్మినివాసమై ప్రణుతికెక్కు.
నిజగృహామునకుఁ జనుదెంచి నిరుపమాన
భద్రదంతావళము డిగ్గి భాగినేయు
కరము చేఁబట్టి బసవఁ డక్కజము మిగుల. 208

క. కంచుకులుపాయఁదొలఁగుమ, టంచేఁబురోవీథినడువహర్షముతోడం
గాంచనసింహాద్వికం,బంచితగతిఁజొచ్చి యరిగి యచ్చటరహిచేన్.

ఉ. భర్మమణీసమంచితసభాభవనాంతరరత్నపీఠిపై
నిర్మలభావుఁడైన భగినీసుతు నుండగఁజేసి భూమిభృ
ద్ధర్మసమానమూర్తియగు తానును నందె వసించి కొంతసే
పర్మిలి సర్వచోద్యనివహమ్ములుఁ జూచుచు నుండి యంతటన్. 210

చ. నిరుపమకాంచనాంబరమణీమయభూషణసంతతిం గవీ
శ్వర బుధవర్య సూరజిక వాంశిక వైణిక నర్తకాదులక్
సిరి దొలుకాడఁ దృప్తులుగఁ జేసి ముదంబున వారి నెల్ల మం
దిరముల కన్పి యబ్బసవధీమణి లోపలి కేగి వేడుకన్. 211

ఆ. గంగమాంబికాదికామినీమణులకు, భాగినేయు చేతఁ బ్రణుతిసల్పి:
బనిచియప్పుడుచితపరివారయుక్తుఁడై, యొనరియిష్టగోష్ఠినున్న వేళ.

సీ. చిరలంటినభవిఁ జీరి క్రమ్మఱవాని నసుయుక్తుఁజేయుమాచయ్యగారు
పదపు చేపట్టి మేల్పసిఁడిగాఁ జేసి ప్రఖ్యాతి కెక్కిన కలకేతపరుఁడు
శరణపదాంబువుల్ చల్లికట్టెలువైఁడిఁ జేయు మోళిగమారశేఖరుండు
మృడునిచేఁబల్కించిమిత్తిపాలగుగొల్లప్రాణ మిచ్చినకన్న వయ్యగారు

తే. వసుధలోపల నేడునూర్వత్సరములు
వేవమితి మీఱి వర్తించుపూదికాజు
మొదలుగాఁగల జంగమంబులు మనోబ్జ
భరితసంతోషులై వచ్చి రురుతరముగ. 213

ఉ. వచ్చినఁ గాంచి యబ్బసవవల్లభుఁ డంబకి కర్థి మ్రొక్కి తో
డ్తెచ్చి సుఖాసనంబుల నతిప్రమదంబున నుంచి యల్లునిన్
మచ్చిక మీఱ వారికి నమస్కరణంబులు సల్పఁబంచి దా
నెచ్చినభక్తి నున్నెడ గణేశ్వరు లిట్లని పయ్యమాత్యతోన్. 214

సీ. బసవ! నీమహిమంబు బ్రహ్మాదులకునైన వర్ణింపనలవియే? వసుధలోనఁ
దటివచ్చినపుడు ప్రత్యయములుగాన్పింపనీకెచెల్లెనుగాదె నిత్యసత్య!
నీతోడఁబుట్టువైఖ్యాతికెక్కినానాగమాంబికమహిమయేమనఁగవచ్చు
తత్కర్ణమునసద్భుతంబుగఁబుట్టినయిక్కుమారునినుతియింపఁదరమె

తే. యొరపురత్నము లన్నియు నొక్కచోటఁ
దెచ్చి కూర్చినయాశ్వసు మెచ్చుపలవె
యనుచు నుతియించి మఱియు నయ్యార్యకేంద్రు
నెలమి నుద్దేశ మెనరించి యిట్టు లనిరి. 215

ఉ. ఈసుచరిత్ర మీవినయ మీయుపేతజ్ఞత యీవనోజ్ఞభా
షాసముదాయ మీయచలజంగమపాదపయోజభక్తి యీ
భాసురశాంతియుం బసవభావమునందుఁ దలంచి చూచినఁ

ద్రాసునఁ బెట్టి తూఁచినవిధంబున నీసరి వచ్చు మెచ్చఁగాన్. 216

సీ. శ్రీకరశివభక్తలోకవికుంబుల కేధన్యచరితుండు మాధవుండు
జంగమసమువయచాతకాండజములకేయనఘాత్ముండుతోయదుండు
శరణసముచ్చయచక్రవాకంబుల కేకృతార్థుండు ప్రభాకరుండు
కలితమాహేశ్వరగణచకోరంబుల కేసత్యసంధుండు హిమమయూ

తే. డట్టి యాదివ్యపురుషుని నభినుతింపఁ [ఖుఁ
గన్నులఁ గనంగ భాగ్యంబు గలిగెఁ గాదె!
యితని దర్శించుమాత్ర ముత్కీభయాన
వలచి పైకొనదే యెట్టివారినైన. 217

క. ఈవిధమున సకలావనిఁ, బావనముగఁ జేయ దుష్టపరమతశిక్షఁ
గావించి భక్తిఁ బ్రోవఁగ, నావిర్భవమొందు నీమహాత్ముఁడు బసవా.

సీ. ప్రబలభక్తిజ్ఞానవైరాగ్యనిష్ఠల నీసరి గాననినిర్మలాత్మ
లీపేరు పిలచుట నిఖిలభక్తాభీష్ట మైయున్నదనుచు మాచవ్యాముఖ్య
లనవ్రుడు నాతఁ డట్లగుఁగాక మద్దేశికాజ్ఞయు నీగతి యయ్యెఁ గానఁ
గరుణమీరలునామకరణంబు సేయుఁడు నావుడువారలందఱునుసమ్మ

తే. దాత్మలై చెన్నబసవరా జనుచు నుడువ
బసవఁ డత్యంతసంతోషభరితుఁ డగుచుఁ
జెలువు మీఱంగ జంగమంబులకు భూతి
వీడ్యములు వస్త్రభూషణవితతు లొసఁగి. 219

ఆ. దళితపాపులైన యలభక్తపర్యాలుఁ
దాను నెలమితోడఁ దత్త్వగోష్ఠి
సలుపుచున్న యట్టి సమయంబునం దొక్క
ద్వారపాలకుండు వచ్చి మ్రొక్కి. 220

శా. దేవా! యొక్కవిచిత్ర మిప్పు డతిదేదీప్యప్రభారమ్యము
క్తావైడూర్యపుకంఠరాశ్మముఖరత్నస్వర్ణసంయుక్తభూ
షావిద్యోతితహస్తయుగ్మమున భాస్వత్సత్వరాయాతమై
భావాశ్చర్యముగాఁ బడెఁ బడి బహిర్ద్వారప్రదేశంబునన్. 221

క. ఆకలితభూషణావళు, లాకరములు గనినశ్రీకరాకృతి దోఁచెఁ
మా కెల్ల ననుడు బసవం, డాకాంక్షఁ బదీయవీక్షణారంభుండై.

ఉ. అచ్చట నున్న శక్తిసహాయంబును దానును సత్వరంబుగా
మచ్చ యపూర్వశోభలఁ గనంబడు హస్తయుగంబు గాంచి లో
నచ్చెరు వంది యస్వతికయంబులు నెచ్చటనుండి వచ్చెనో
యిచ్చటికన్నఁ జాలుఁ బొకఁ డిట్లని పల్కి నమస్కరింపుచున్. 223

చిత్రకన్యకలు.

తే. అధిప! బిజ్జలుతోఁబుట్టు వైనచిత్ర
కన్య యనునది వనవిహార మొదవ
గుట్టుముల కాఁపరిని గూడెఁ గులము నీల
శీలమును మూన మెంచక సిగ్గుమాలి. 224

క. పెఱవాసి నసుజ గూడిన, తెఱఁగాప్తుఁడు పిల్లవరవ వెలిపినచో న
క్కొఱగాసిమూఁపుచెఱ్ఱలకుఁ, గొఱవిం జొన్పినటులైనఁగుందెడుమదితోన్. 225

క. ఏమియుఁబలుకగఁ దోచక, యీవిఁగనుంగొనుచుఁగొంతప్రొద్దుండివిభుం
డాధన్యునితోనను నా, హా! మానిని యెంతసాహసాత్మక యయ్యెన్. 226

చ. సకలుషమై విభుఁ విడిచి సాధ్వసమర్మము లుజ్జగించి బం
ధుకులము విన్నఁ దన్ను వెలిదోర్యు నటన్న భయంబు మాని యీ
సఖి యొకయన్యమానవునిసఖ్య మొనర్చెఁగదే పయోజజా
తకృతముఁ బాయఁగాఁ దరమె ధారుణిలోపల నెట్టివారికిన్. 227

చ. అని మఱి యిట్లు పల్కుబసవాధిపుసోదరి నేనునించచే
సినఫల మూరకే చనక చేకుఱు నా కిఁక దోడుతోడునఁ
న్మనసిజవైరికాంత కెన నాఁ జనుతత్సఖి నట్లు పల్కఁగాఁ
జనునె యెఱుంగనైతిఁ గడచన్నపనుల్ నుడువంగ నేటికిన్. 228

చ. నలుగురు నింద చేసినను నవ్వఁగ నేకరణిఁ సహింతు న
క్కలుషమనస్కమో మెటులఁ గన్గొనఁజాలుదు నంచుఁ గోప పు
ష్పలతికఁ బూని గుట్టుములకోపరిఁ గొట్టున నేయఁ జంపి లో
పలికి భయంబు మీఱఁ జని భావము గొల్వ వసింపుచెల్లెలిన్. 229

చ. కనుఁగొని మోమునఁ బెనుక గానఁగనీయక నాతి యిందుర
మ్యని సఖి నేకతంబ భవనాంతరకీమకు మెల్లమెల్లఁ దో
డ్కొని చని దాను మున్నట నిగూఢత నిల్పిన నిల్చునారెకుల్
గనుకని మెల్లిక్క భూధవుఁడు కామిని వాదికిఁ జూపె యిట్లనున్.

క. ఈవనితం గొనిచని విపి,నావసితలమందు నొక్కయసియంత్రముపై
వైవుడుతుత్తునియలుగా, నావుడునేఁగాకయుచు నతులైనంతన్.
చ. చెలియలిదిక్కు గన్గొనక చెచ్చెర నవ్వలి కాతఁ డేగినఁ
దలచరు లంతటం బరుణి పవ్వళిఁం గొసిపోయి చంపఁగాఁ
దలఁచి తదీయకూపమును దైన్యమునం గని సంహరింపఁ జే
తులు వెస రాక యిట్లనిరి దుగ్ధితమానసు లోచు నొంపొరుల్. 232
సీ. అక్కటా! శుద్ధాంతమందు నుండెడుతన్వికశ్వపాలకసఖ్య మబ్బెనేట్లు
కట్టన్ను: జెల్లెలిఁ బట్టిచంపు మనంగ నాలుక యెట్లాడె నరవరునకు
మిగులసౌఖ్యాన్విత యగురాజసుం బరిక్రీగతిపరమేష్ఠి యెచటవారిసె
నబలఁజంపఁగఁగూడదసిరాజుతోఁ దెల్పుమతివంతు లెవ్వరుమాన్పవైరి
తే. దైవ మిటు తప్పఁజూచినతటి మతెవ్వ
రెంత చింత యొనర్చిన నేమిగలదు
కఠినుఁడగు రాజుఁ గొలిచినకతన నిట్లు
గోరి వధియింపఁగా నియ్యకొనఁగవలసె. 233
క. అని వగచివగచివిభుపం, పొనరింపక తీవపనుచు నొళయసియంత్రం
బునవై చిచనిరిచెలితు, త్తునియలగుచునుఁనిమిాఁదిదొరుఁగఁగనంతన్.
క.మాయుతరయమునదత్కర,వారిజములువచ్చియిచటవారిలెనటంచుఁ
జూపుఁడు దెల్పిన బసవఁడ, వారితవిస్మయనియుక్తభావుం డయ్యెన్.
ఉ. అప్పుడు మింటజంగమము లచ్చెరు వందు చయూరె చేతులే
యిప్పగిదిం పసించె మఱి యీకరముల్ గలయింతిరూప మే
చొప్పున నుండునో యిపుడు చూడఁగనౌఁ గద యంచుఁ గోరికల్
విప్పు దలిర్పఁగా బసవవీరునిఁ గన్గొని పల్కి రంతటన్. 236
మ. బసవాధీశ్వర! యీకరద్వయమునఁ భాసిల్లుపద్మాక్షిసొం
పెసఁగంజూడఁగ వాంఛ చెందినది మాయిష్టంబు చేకూర్చి త
ద్విసజాతానన నెవ్వెఁ నసిచి ప్రీతిం జూపవే యిప్పు డో
యసమాస్త్రీమితగర్వనిర్దళనపాదాబ్జాతపుష్పంధయా ! 237
చ. వలచినవాంఛితం బొసఁగి వారవధూజనతామనోజ్ఞలీ
లలఁ జరియింపఁబంచి మము లాలనసేయుట కెల్ల మూలమై
యలరుగదయ్య మాపునవి యాత్మఘటింపుచు నీప్రయోజనం

చెలమి నొనర్పఁ జేసి యని చెచ్చుగు వేడ్కల వేఁడునంతఁటన్. 237

సీ. భక్తు లెయ్యది వేఁడఁ బ్రత్యుత్తరంబీక
యొసఁగునేమము గాన బసవమంత్రి
తనతోడ మున్నఁ జెల్పినచారుఁ బిల్చి సీ
వరిగి వేగంబ తవంగనాంగ
శకలంబు లన్నియు సమకూర్చి కొనిరమ్ము
నావుడుఁ జని విపినంబులోన
నాడాడఁ బడియున్న యత్తున్క లన్నియు
జతఁ జేసికొని వచ్చి సచివమౌళి
తే. యెదుట నుంచిన చారుని యిష్ట మొసఁగి
శరణసందోహమున కెల్లఁ జాఁగి మ్రొక్కి
సంగమేశ్వరు మఁడిలోన సంస్థరించి
యతులలింగస్థాయతహస్తుఁ డగుచు. 239

తే. వెలఁదితనుఖండచయనులు వేఱుసేయ
నేర్చి యంగాంగములు జతఁగూర్చి యచటి
భక్తపాదాంబువులు దానిపైసిఁ జల్లి
యించుక విభూతిఁ గొని చిలికించుటయును. 240

తే. తత్పదాంభోజజలము సంధానకరణి
పావనంబగు తద్భూతి జీవకరణి
యైన నిద్దుర మేలొక్కొను నట్లుగాఁగ
జిత్రకన్యక యపుడ సజీవ యయ్యె. 241

ఉ. మాకుని మేల్కటారి వెలమావినిగుర్కొనుకొమ్మ మేలిబం
గారుమెఱుంగుతీవ రతికామినికేలసపించుచిల్క సిం
గారపుఁగ్రోవిపట్టి పుజొకాటపుబొమ్మ యనంగ నప్పుడా
వారిజగంధి నిచ్చె బసవప్రభుమోలి విలాససుర్య యై. 242

వ. ఆసమయంబున. 243

ఉ. అక్కడ నున్నమర్త్యనివహం బతివిస్మయసంగతాత్మయై
యెక్కడ నైన జూచితిమె యిట్టినిచిత్రము చేదితంబులై
యక్కడ నక్కడం బడినయట్టి కళేబరఖండముల్ భళీ

యొక్కటఁ గూర్చి యీ బసవఁ డొప్పగఁ జేసె సతిక్ష సజీవఁగాన్.

చ. ఇతనిప్రభావముల్ గసిన నీశ్వరుఁడే యగుఁగాక మర్త్యఁ డట్ట
మతి గనఁ బోలునే యసుచు మాటికి సన్నుతి సేయుచుండఁ ద
త్పతి బసవేశ్వరాంఘ్రిజలజంబులపైఁ బడి మ్రొక్కి పల్క న
న్నతులభవత్కృపామృతరసాంబుధిఁ జేర్చి పునీతఁ జేయవే. 245

ఉ. నీకరజాత సౌట నతిశిష్టుకపాపభయం బణంచితిక్ష
బ్రాకటసౌఖ్యసంపదకుఁ బాల్పడి యుండితిఁ గాన నేక్రియం
జేకొని నన్నుఁ బ్రోచెదవొ నిర్మలచిత్త నొనర్చి పోనవే
లోకనుతప్రభావ! యని లోలవిలోచన వేఁడునంతటన్. 246

తే. బసవనామాత్యచంద్రుండు ప్రమద మెసఁగఁ
గ్రమముగా నూర్ధ్వరేతయ్యగారిచేత
లింగధారణ మపుడొనర్పంగఁ జేసి
విమలసుజ్ఞానఁ గావించు వీని విధము. 247

సీ. అక్కలక్క-క్రమ్మఱమ్రొక్కుచు నిట్లను బసవేశ నావిన్నపంబువిను:డు
ధరణిపై నేనిమిషమతేమయిష్టదైవాభిధానంబుల నమరియుంట
జనవేద్యమే కాదె! సకలవిధంబుల నావేల్పు వరయంగ నీవె కాన
భవదీయనామసంప్రాప్తగా ననుఁజేసి యవనిఁ ధర్మిలఁజేయు మనినబసవఁ

ఆ. డఖిలకరణవశలయూననంబులుగాంచి, నన్ను చూచకన్న నగశరాస
భక్తు లతనిభావపద్ధతి బసవయ్య,ంచు నామమిడిరి యబల కపుడు.

మ. అతిప్రీలాతియై ధరం బరగునయ్యంభోజపత్రేక్షణాం
చితశోభాకలనాభిరూప్యవిలసచ్ఛృంగారముల్ గాంచి య•
ద్భుత మొప్పఁ వడి మింతజంగమవరుల్ పుష్పాంబకోద్యచ్ఛరా
తతవైశ్వానరహేతికానిచయసంతప్తాత్మచేతస్కులై. 249

ఉ. అంగజకేళిఁ దేల హృదయంబులఁ గోరినవారి వాంఛితం
బంగద కూర్పఁబూని బసవాధిపుఁడాజలజాక్షిఁ బిల్చి యీ
జంగమమూర్తులక్ష గనుమమసాయకుక్రీడఁలోన నేలుపొ
మ్మంగన! యన్న మ్రొక్కి జలజాసితవేణి రచించె నీగతిన్. 250

క. క్షితితలమునఁనొఁసతి కొక, పతియుండినయోగ్యమగుచు భాసిలుగాకే
గతివలఁప నొక్కయువతికిఁ, బతిబాహాళ్యంబయుక్తపద్ధతియగునే.

క. మితిలేనిజంగమావళి, మతివాంఛలు తీర్పఁగా సమర్థనై నా కో
గతి కల్పింపక కరుణో, న్నతిచే మీదాసిచేసి ననుఁ బ్రోవఁగదే.

చ. అన బసవేశుఁ డిట్లనియె నంబుజపత్రవిశాలనేత్ర! యి
ట్లనఁ బనిలేదు భక్తనిరహమ్ములఁ గామసుఖాభిలాష లిం
పెనయఁగఁ దీర్పఁ నిన్ను సృజియించె శివుం డటుగానఁ జింతఁ జిం
జనకు మదీయసత్కరుణ సత్త్వసమర్థత గల్గు నీ కికన్. 253

తే. పొమ్ము వారియధీనపు గమ్ము నిన్నుఁ
గ్రమ్ముకలుషమ్ములను విడఁజిమ్ము మదిని
నమ్ము నామాట మేలు చెకొమ్ము సుస్థి
రమ్ముగను ముక్తి దొరకు నిజమ్ము సుమ్ము. 254

చ. అని నవలా నొడంబఱచి యాత్మల నువ్విళులూరనిండభ
క్తనిచయముక్త ముగం బలరఁ గన్గొని మీనలు వేడ్క నీశుభా
ననవలనక్త ననోబ్జముల నాటినకోరిక లెల్లఁ దీర్చికొం
డని యనుపక్త వడిం జనిరి యంగనఁ దోడ్కొని వార లందఱున్.

క. ఈకరణివారలేగఁ గృ, పాకరుఁడగుబసవమంత్రి యద్భుతమహిమం
బాకాంక్షుంగొనియాడుచుఁ, బ్రాకటమహిమాఢ్యమాదిరాజప్రముఖుల్.

తే. నాగమావలోకనమునకు హృష్టులై
యంతిపురికి వేగ నరుగువారి
నమ్మృగాక్షి చూచి హర్షంబు సభ్క్తి
దొలుక వందనములు సలుపునంత. 257

శ. నవనజాక్షిభక్తివైరాగ్యనియమమహత్త్వసిద్ధ లాత్మలకు ముగం
బొనరింపఁ దొక్కవిధుల, స్తనుతింపుచునొక్కహర్షవిధిం తలమానన్.

చ. బసవనితో సమస్తశివభక్తనికాయ మతిప్రమోదహృ
ద్బిసరుహాయుక్తమై మహిమఁ దెం పెసఁగక్త సభ దీర్చియుండె నిం
పెసఁగ హిమాపనీధరసుతేశ్వరసంగతమై నిరంతరో
ల్లసనము నొందునాప్రమథులం బురుణించి విలాససంపదన్. 259

వ. అని చెప్పినఁ గుంభసంభవుం డవ్వలికథ యెఱింగింపు మనుటయు.

మ. మిహికాహార్యసమానధైర్య! మధురామేయాబ్జసౌందర్య! పూ
ర్ణాహారిద్రాజితధైర్య! శైత్యగుణపారావారగాంభీర్య! దు

స్నహా తేజోజితసూర్య! భాసురమనీషాదేవతాచార్య! వే
దహాయాంఘ్రిద్వ్యయసంతతాశ్చనకళాతాత్పర్య! వీర్యోన్న తా!.261

క. లబ్ధనికాయవిదూరా!, యబ్ధిసమగభీర వైరిహరణవిచారా!
లబ్ధశివాచారా! ప్రా, రబ్ధసుకృతభవశరీర! రమ్యాకారా! 262

తోటకవృత్తము. శ్రీకరబంధుపశీకరచర్యా!,ప్రాకటభూపరిపాలనధుర్యా!
లోకనుతేశశిలోచ్ఛయధైర్యా!, భీకరశత్రువిభేదనశౌర్యా!. 263

గద్య. ఇది శ్రీమ చ్చెన్నమల్లి కార్జునకరుణాకటాక్ష లబ్ధకవితామాధురీ
ధురీణ కౌశికగోత్రపవిత్రకవిజనస్తుత్య పాపయామాత్యప్రణీతంబైన
చెన్న బసవపురాణంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

శ్రీమచ్ఛ్రీమరాంబాహృత్తామరసవిహారపట్టపదన్యస్తశ్రీ
స్వామికృపాలబ్ధశుభస్తోమా శ్రీయమృతలింగశోభననామా. 1

వ. అవధరింపు మయ్యగస్త్యమునీంద్రునకు రేణుకగణాధీశ్వరుండు తరువాతివృత్తాంతం బిట్లని చెప్పందొడంగె. 2

చ. అటు పసియించు భక్తనిచయంబులు జంగమసత్పరిసాదవి
స్ఫుటమహిమల్ వినం దివిరి భూరథమూర్తి దిగంతపూరితో
త్కటసిజకీర్తియై వెలసి ధన్యతఁ జెందిన మాదిరాజు హృ
జ్జటిలముదంబునం గని రసస్ఫురితోక్తులఁ బల్కె సీగతిన్. 3

మ. అనఘా! శైవరహస్యముల్ భవభిన్నోక్తంబులై యుండుఁ గా
వున శ్రీజంగమసత్పరిసారమహిమంబుల్ దెల్పి రక్షింపవే!
యన నాధన్యుఁడు మున్ను మీకరుణ నాహ్యంబైన భక్తాళిచే
వినిన ట్లే వచియింతు నంచుఁ బలికెన్ విస్పష్ట మౌనట్లుగాన్. 4

తే.అమృతసంధాయకంబయియప్పరగిప్ర, పూర్ణమైమత్తసారంగకీర్ణమైచ
ప్పరుద్వారగంధర్వరాజమగుచు, నతిశయిల్లెశ్రీశైమాతమవనియందు. 5

వ. తద్గిరీంద్రంబున. 6

మ. అకలంకోజ్జ్వలమల్లికార్జుననుతివ్యాహారయుక్మారికా
శుకముఖ్యాండజనాథసంశ్రుతిముపస్తోకప్రరోమాంచకం
చుకదేవర్షినివాసదేశవిలసచ్ఛోభాపహాచ్ఛాయడ
ప్రకటాహ్లాదిమహీజమౌ కదళికారణ్యంబునం దొక్కచోన్. 7

గంధర్వునికథ.

క. కమలాధివాసవిలస, త్కమలాసవపాయిభసలకమనీయంబుల్
గమలీకకిరణశీతల, కమలంబగు నొక్కకొలనుగడువెలుఁగొందున్.

ఉ. తత్తీరంబున గంధ, రోత్తముఁ డచలుండునై మహోక్షతురంగుం
జిత్తమునం డిడిసురమని, సత్తములగ్గింపఁ దపమునల్పుచునుండెన్. 9

ఉ. అంతట నొక్కనాఁడు నిటలాక్షపదార్చకు లంజసంజవ
భ్రాంతివిదూరు లంతరచరద్రిపుదూరులు యోగమార్గవి
శ్రాంతులు పంచవర్ణమనుజాధిపమూర్తులు నైనశాంతుఁ డో
కాంతుఁ డనంగ నిద్దఱుమహత్తులు శ్రీగిరి సంచరించుచున్. 10

తే. అచటి జంగమదివ్యగేహాంబులందు
మాధుకిభిక్షుఁగొని శివారాధనంబుఁ
జేసి భుజియింత మనుచు విలాస మలరఁ
దత్సరోవరతీరంబు పటియ నేగి, 11

సీ. విమలమానోకచోరఁబ్రవేశించి తద్భక్తమంబులఁగడిగిపాత్రంబులందు
నించియోంకారయుక్పంచాక్షరీమంత్రపూజితలోపేతభూతిఁ జల్లి
యిష్టలింగార్చన నెలసి-తోనొనరించి యర్పితంబగు తన్మహాప్రసాద
మొదటికడికడికగపఱచుచుభుజింపుచు లింగయోగవిస్ఫూర్తినున్న

తే. వారలను దత్సమీపనివాసమందుఁ
దపము సల్పుచునున్న గంధర్వవిభుఁడు
వీక్షణము చేసి తచ్చర్య వెగటు దోఁప
నిట్టు లని పల్కె నజ్ఞానహృదయుఁ డగుచు. 12

చ. శివు ధరియించి సంతతము శ్రీవరబాణునిఁ బూన్చి యాత్మసం
భవహరుఁ జిత్తమందు నిడి ఫాలవిలోచనలాంఛనంబులే
యవిరళభక్తిఁ దాల్చి ఘను లౌ నన వర్తిలు మీర లీగతిన్
సవనవిరోధి కెంగిలిప్రసాదము కొంకక యిచ్చు టొప్పునే. 13

క. నరులెవ్వరైన మీగతి, హరునకు నిటుభక్తశేష మర్పించుట యీ
ధరణీతలమునఁగలదే, దురితాత్మకులారయనుచుదూషించుటయున్.

మ. విని కోపజ్వలనావృతాత్ముఁ డగుచున్ వేగంబ గంధర్వునిం
గని యోమూఢ! మహాప్రసాద మెటులఁగంగా లేక యుచ్ఛిష్టభా

వన దూషించితి గాన నీయఘము పోవం జాలఁ దేవెంట నీ
ఘన తేజం బటు గ్రామసూకరపు మేళ్ గైకొమ్ము పో మ్మిం కిటన్. 15
చ. అనవుడు భీతి నొంది వినయంబున నిట్లనుఁ గేలు మోడ్చి యో
యనఘతరాత్ములార ! తెలియం గనకే మిము నాడినట్టి దు
ర్వినయవచోఫలం బనుభవింపక తీఱునె యింక శాపమో
చన మెటు లయ్యెడున్ వెలిప సంతస మందఁగఁ జేయరే! యనన్. 16
ఉ. కోపము మాని యిట్టినిరి కొన్ని దినంబులు థాకుణీస్థలిం
బ్రాపితపోత్రిరూపమునఁ బర్యటనం బొనరింపుచుండి రు
ద్రాపరమూర్తియైన శరణాగ్రణి డించుప్రసాపసేవఁ వ
చ్చాపము వీడి హేమగిరిచాపునిప్రాపునఁ జేరి వెట్లనన్. 17
తే. అమృతసంపాపకంబుఘూోరాఘమోచన, నాదికారణమైనదివ్యప్రసాప
మేవగింపఁగవచ్చినయేనఘితర, గతిఁ జెడదుతత్ప్రిసాపభోగమునఁగాసి.
క. అని జంగమవరులొసఁగిన, ఘనశాపాక్రాంతుఁడగుచుగంధర్వుఁడుశో
భనసిజరూపముగోల్పడి, కొనియెఁబిశాచత్వ మగ్రగ్రామకోలమురూపున్.
చ. కొఱకొఱ లాడుచుం బుడమి గ్రుచ్చుచు బల్వియతోడ నోరగాఁ
బిటిగిటికిఁ జూచుచుఁ గడుపువేగున వంకరగాఁగఁ బోవుచుఁ
గఱకఱ పండ్లు గీటుచు నెగంబడి ముట్టెను దుంగము స్తైలం
బెఱలిచి మేయుచుఁ బొదలతీఁగల డాఁగుచు నేగె జాగునన్. 20
క. ఈకరణిం జనిచని యా, సూకర మూరూఁదిరుగుచుంజనుచును శో
భాకలన ధరిత్రి లస, న్నాకంబగు విజయవాటినగరము చేరెన్. 21
తే. ఆపురంబున నెపు డుండుఁ గాపురంబు
నెఱుకకులమున జనియించుఁ బెరుకుపుండ్ర
పామరుం డనఁ గలఁ డొకపామరుండు
సకలకర్మసుగుణరాశి సత్యరాశి. 22
వ. వానియాలు బండంగి యనునది. 23

బండంగి కథ.

సీ. సం బెఱిఁగినదొంగ సాటెనగొట్టు పిసాసి దిమ్మరి జెరజముబటూని
తచ్చనగొండి పోతరకత్తె కల్లరి వల్లింత మాయలబెల్లి కటికి

నక్కచిక్కులమారి పెక్కురూపిదూబరదిండిబొంకులచానమొండి
బొజ్జగులాడిలడారి బిల్లిపల్లాకిజూదరియబ్బెరాసిగాతలకొట్టారు
ఆ. మగనికంటినెరసు పగలాడి శివసత్తి
బలుగయాళి పొరుగుపాలిజాలి
మందులాడి చెడుగుమానిసి బూతంబు
పిసిడి బిచ్చగాండ్లు వెన్నుగుడియ. 24

ఆ. అట్టివారి యింట నటుతగా నున్నట్టి
పెకటిపంచలోన గుటుకు లిడుచు
నచట నచటఁ దిరిగి యల పంది యలపంది
పంటియున్నఁ బుండ్రపామరుండు. 25

చ. కని సతిఁ బిల్చి యిక్కటిని గామిని చూచితె యెన్న! డిప్పరిక్
గనుఁగొను పంటిగా దిది దినంబును గంజియుఁ గాటఁ బోసి పెం
చిననిటనుండు నంచుఁ జతి చెప్పిన సంతసమందిదాని నో
య్యనఁ దరిఁ జేరఁ బిల్చి పులియంబలి యించుక వోసె మూఁకుటన్. 26

ఆ. అంబకళము ద్రావి యది మొద లాపంది
యెచటి కరుగఁబోక యెటుకునింట
గంజికడుగుచేతఁ గడుపు నింపుచుఁ గొంత
కాలముండె జాతిగతుల నంత. 27

సీ. శివరాత్రికతిభక్తి శ్రీశైల పల్లభుఁ గనువేడ్కఁ బృథ్వీజంగమ మొకండు
చనిచని బెజవాడ సాయంతనమునకుఁ జేరి పేరాఁకటిచిచ్చుచేతఁ
బడలేక భిక్షకై భవభక్తభవనంబు లెచ్చోటఁ గల వని వచ్చివచ్చి
యెటుఁగఁజాలక యిది కటుకఁటు భక్తమందిర మని పుండ్రపామరుని
తే. కరిగి తద్ద్వారదేశమునందు నిల్చి . [యింటి
ఘంటవాయించి తోడ శంఖంబు నొత్తి
భిక్ష యనవుడు బండంగి విని యడంప
రానికోపంబునను మందిరంబు వెడలి. 28

సీ. కనుఁగొనె వళులఁ గ్రమ్మినమేను వాల్చిన
కనుబొమల్ లోఁతులౌ కనులదోయి

వణఁకెడుశిరమును బెణఁకెడు గమనంబు
భగ్నదంతావళి పక్కకంతి
జొల్లుగారెడు నోరు తెల్లనిగడ్డంబు
తెగనిశ్లేష్మంబుచేఁ దగులుమాట
వెన్నంటు డొక్కయు సన్నపుఁజేగోల
పొడివగ్గు కాకిచూపులును మఱియు

౨. జడలు కటుపాల గొడుగు జీర్ణపుగంప
చెప్రల: దగులుబడఁగ చింపిగోఁచి
యెదను శివనిశ్చ రుదురాకలును బూని
యమకు ముసలిజంగమయ్య నపుడు. 29

చ. కనుఁగొని డాయ వచ్చి శునకంబువిధంబునఁ గక్కరించి యి
ట్లును నను నొంటి నుంట: గని యద్దమరాతిరికాడ బిచ్చమున్
గొనునెప మూని వేఱొకటి గో రిటు వచ్చినజాడ దోఁచె నా
పెనివిటిఁ గన్న సి న్నిడుమ పెట్టక యూరక పోవనిచ్చునే?. 30

ఉ. కల్లరులైన యాపొరుగుకాంత లెఱింగిన గేలి సేయుచుం
దొల్లిటివైర మెంచి పతితో వినుపింపక పోవ రంతతోఁ
జెల్లును నాదుకాఁపురము చిక్కిన నీకును భంగపాటుగుం
దెల్లముగాఁగ నింక నిట ద్రిమ్మరఁ గూడదు పొమ్ము క్రమ్మఱన్. 31

క. అనియది యూడినమాటలు,విని జంగమమూర్తిమనికివెగటు దోఁపం
గనలీశివాయనిర్ణము, లనుగరమునఁ జేర్చిచనిలంబడియనియెన్.

ఉ. అక్కట! యిట్టు లాడఁ దగునమ్మ? నర్వతఁ గామచారియా
తెక్కలికాని నాడుపగిదిఁ; బిరిట్టునివాసుఁ గొల్వ బె
న్నక్కువ నేగుచో జనసమాజము గూడఁగ లేక యాఁకటిన్
జిక్కుటచేత భిక్షుకయి చేరితి నీగృహమ్మిమ కోమలీ!. 33

ఉ. కాలము సర్వమున్ గడచి కాళ్మ్యము మేనునఁ జెంది వృద్ధుఁడనై
కాలు కదల్పలేని నసుఁ గామనికారి పటన్న నన్వరే?
యేల ప్రథాకులాపముల నేచఁగ బిచ్చము వేచ్చి వెట్టినం
జాలు మఱేమియున్ వలదు నావుడుఁ గోపముతోడ ని ట్లనున్. 34

క. ముని మని దప్పెనో పైత్యము
గదిరెనో యటుగాక యుమెతకాయ నమలిత్రో
మదనారభ క్తవర్యుల
సదనములకుఁ గాక యిటుకుఁ జనుదే నగునే?. 35

వ. అసిన నతం డి ట్లనియె. 36

శా. నైలత! నీ వనుమాటయే నిజముగాని
మానుఁ గల దొక్కప్రత మేరిమందిరమున
మునుపు వేఁడితి నచటన గొనఁగవలయుఁ
గానఁ బగుభిక్ష పెట్టుము గడప వలదు. 37

క. నాపుడుఁగావినియిట్లను, మావంగడమందు జంగమములకు బిచ్చం
బానంతపెట్టనొప్పదు, నీవెట్టితనంబు మాని నిలువక చనుమా. 38

ఆ. అనినజంగమయ్యయనియెఁదొల్లిటివారి,చర్య లెల్లసూరసాని మొదలు
శైవవరులు పూజసేయుటచేఁ గాదె?, యిహపరార్థసిద్ధు లెల్లఁగసిరి. 39

క. కావున జంగమపర్యాల, సేవించుటఁగలనఁ గీడు చెందుట గలదే?
కేవలపాపపువాక్యము, లీపిధి జను లెవ్వరైన సిల నవఁ గలరే? 40

చ. అన విని క్రోధఘూర్ణితనిజాననమై శివస త్తికై పడి
విన వెగటైన పల్కు లివియే యన నేటికి? వారిచాడ్పునఁ
ఘనమగు కొల్పుగాదియలు గల్గినవారము గాము మిన్నకే
చను మిఁక నిచ్చితేని వెలుచఁ నినుఁ గొట్టక మాన గట్టిగన్. 41

ఆ. ఆఁకటను మోవఁజాలవే నంగడింట,గంట తాకట్టుగానుంచికడుపునిండఁ
గుడుపుమిచ్చుటనీడ్డిఁదబడి తెలారు, దాఁకనొరలినఁగలుగదుతథ్యమ 42

చ. అడిగినచోటి భిక్షుఁ గొనునట్టివ్రతంబున నొంచుచోటు నే [సిన.
నడుగఁగఁబోదునే! తగినయట్టు లొసంగకపోవరా నన
జెడుఁగుసిసాసి బల్లుదియ చేకొసి జంగమసొమ్ముంచుఁ బె
న్నిడిఁ గదియంగఁ బోవుతఱినాతిమగం డరుదెంచి చెచ్చెరన్. 43

ఉ. కోమలి! యేల భిక్షకుని గొట్టఁగఁ బోయెవ పన్న నాథుతోఁ
గామిని పల్కునట్టి తరి గా దనిన న్వాని పోక భిక్షకై
గాము తెఱుంగునఁ దగిలెఁ గావునఁ గొట్టక మాన నన్న న
ప్పామునఁ డాలితో నిటులఁ బల్కె నయాసము పేతచిత్తుఁ డై. 44

ఆ. వృద్ధు వేళగానివేళ నాఁకట డస్సి, వచ్చినాఁడు గాన వలదు గడుపఁ
గలుగుకొలఁది పెట్టుమలుకయేమిటికిటు,లనినవిభుసిపల్కులరుచిదోఁప.

ఉ. ఈనడుపీనుఁ గెక్కఁడఁ మఱెవ్వరిఁ గానక వచ్చె నంచుఁ గో
పానన యాచు నెక్కఁడివ్యయం బొదవెంచె నటంచు నాథు లో
లోన గొణంగి తిట్టుచు విలోలతఁ దోఁచక సంచరించుచుఁ
దా సిటు కొంతపోద్దుఁ గడుతల్లడ మంది యొకింత కిన్కతోఁక

ఆ. తనదుప్రాతమగఁడు మనిన నాఁ డాకమూల
దొంతికుండలోన దొంగతనము
పనఁ డాఁచినట్టి తమిదెపిండి యొకింత
పెట్టి పొమ్మటన్న భిక్షకుండు. 47

సీ. అఖిలంబు నెఱుఁగ 'ఋుధాతురాణాం న రు
చి ర్న పక్వం' బనఁ జెల్లుఁ గాన
నాఁకటిపెల్లున నప్పుఁడియాతయు
నతివేగమునఁ గొని యాత్మలింగ
మునకు నివేదనం బొనరించి యించుక
యాఁగగింపం బొడియగుట్ఁ గుతుక
కడ్డమై యవ్వలి కరుగక యున్న నూ
ర్వెడలమిఁ గేల నె త్తడఁచి కొనుచు

తే. డిల్లపడి యిలపై బొగిల్లి కొంత
తడవునకు లేచి మూర్ఖుండి పరిన నిల్చి
నెఱుకుజవరాలిఁ గనుఁగొని యెలుఁగు రాక
సన్నముగ నిట్టు లనియెఁ దజ్జంగముండు 48

క. కనుఁగొనిన మధికసహ్యత, నీనెడియాపాత్రతసున్ని తగ నాకైడాఁ
చినదానవెచాలుసుమా,యనిఱిగిలిన కచటనుఁచియత్తఁడేగెవెసన్.

చ. అనఘతరాత్ముఁ డిట్లరుగ నంతట నక్కలుపాత్మ యాప్తు లై
తనరెడికాంతలం బిలిచి తామరసాయతనేత్రులారఁ! నా
పెనిమిటి సేయుడండుగము పింటిరె! తా నొక పెద్దదాత నం
చును గృహ మెల్లపాకడి చెడ్డ దలపోసె వివేకహీనుఁడై. 50

ఉ. ఎక్కడనుండి నచ్చెనొకో యీమునిజంగము వానిమాయలో

జిక్కి తరాలనుండి యొకచీమకుఁ బోవఁగ నీక డాఁచునా
చక్కనిపిండి నన్నదిమి సర్వముఁ బెట్టుఁగఁ బనిచె నింక నే
నెక్కరణిఁ వసింతు మరు లెత్తి వ్యయం బొనరించుపీనితోన్. 51

క. అప్పిండియఁ బులగమువైఁ,బప్పుగతిఁ జైఁపకతఁడు పాఱఁగఁజల్లెం
దప్పానరించితి నెచటనో,తప్పఁజసినవానిమోఁవ వయవలఁచుదురే.

ఆ. ఏనసేకపతులనెనసి కాఁపురముంటిఁ,గానియింతబెరుకువాసి నెఱుఁగ
జంగమయ్యతోడజరుపుఁగాఁపురము దా,నింకనసుచునువిదయిల్లువెడ

ఉ. తోడన యేగి పామరుఁడు తొయ్యలిఁ జక్కఁగఁ బట్టినాతి!నిఁ[లె.
వీడి నిమేషమేనియును నే వసియింపఁగ నేర యిట్టులా
గూడునె నాపయిం బెలుచఁ గోపము సేయక తప్పు సైఁచి న
మ్మేడకుఁ బోయె పంచుఁ దనయింటికిఁ దోడ్కొనివచ్చె క్రమ్మఱిన్.

చ. అటు చనువెంచుముఁ తపసి యచ్చటఁ డించుప్రసాద మప్పు డ
క్కిటి భుజియింపఁ గాంచి కడుఁ గేరుచు సొమ్మున సొమ్ముఁ జెందెమే
లిటు వసియింపఁగా వలువదే? మనభాగ్యములంచు నత్తఱిఁ
దటుకున నిల్లుఁ జొచ్చి ప్రమథంబున సిద్ధరఁ జెంది రిద్ధలన్. 55

తే. అంత నప్పోత్రిభక్తిసశాంతజంగ,మప్రసాదోపభోగసన్మహిమఁలన
విమలసుజ్ఞానమాత్మఁబర్వినగిరీశ,భక్తులిచ్చినశాపంబువాసె ననుచు.

వ. ప్రమోహంబు నొంది యప్పుడద్దేహంబు విడనాడి గంధర్వరూపంబు
వహించి ఈశ్వరపదంబు నొందం దలంచియు నంతలోన తన
మనంబున. 57

ఆ. ఇక్కి రాతవర్యు నింట నుండుట సుఖి, నైతి సత్పసాదమబ్బె శాప
ముజ్జగింప గంటి నొక్కమేలైన నీ,తనికిఁ గూర్పకున్నఁ దప్పు గాండె.

క. కాపునఁ బ్రత్యుపకారము, గావించినపిదప ముక్తిఁ గైకొన దగు నే
నేవిధి నంతటిదాఁకఁ, భూవలయమునందు నిల్తుఁబో త్రాక్యకృతిచేన్.

వ. అని తలంచి యచ్చటు వాసిచసి యొక్కశివాలయప్రాంతంబున
నిజజన్మ రనంబులు మాని యీశ్వరపదధ్యానం బొనరింపుచు
నుండె నిచట. 60

క. తెలవాఱుటయుగిరాతుఁ, డలసతి మేల్కాంచియాలయప్రాంగణభూ
తలమునఁ గిటిఁగానకమునిఁ,గలపలమందుచును దుర్వికారాకృతులై.

ఆ పెఱుదు సిరుగు పొరుగు మఱి వాడవాడలు
పుకము బయలు వెదకి సరవిఁ బండిఁ
గనక ముసలి జంగమయ్య గైకొనిపోవ
వలయు నింత నిక్కువంబు దలప. 62

తే. నత్తుఁడని వచ్చి యెంతటి కెత్తుకొనియె
బడుగుజంగము కాళ్ళుడు కుడుచునింటి
కెగ్గు చేసిన దుష్కర్మ కేటిగతియె
యనుచుఁ జితించి యటఁ గొన్నిదినము లరుగ. 63

క. శరవికసనంబు నిర్మల, శరసకసీభాస్వకబ్జసముదయమగు నా
శరదాగమమున మాధవ, శరదేవ్యర్చనములు చసుదే నంతన్.

క. నిండినవేడుక ధరణీ, మండలపతి చండికకు సమర్పణ సేయన్
బండుగవేఁటలు వే గొని, తెండసి తలవరులఁబంప దృష్టగతివారల్.

చ. పురిఁ గలచోటులన్ వెదకి పూర్వ మొసంగెడిచోట్ల మేష కా
సర కీటి తామ్రచూడములఁ జయ్యనఁ గైకొని యంత ప్రుంద్రపా
మరుఁ గని యోరి పామర! యుమాసతి పండువు గాన నీదుమం
దిరమున సిచ్చవచ్చు కిటఁ దెమ్ము రయమ్మున నాతఁ డయ్యెడన్. 66

క. మందిరమున వసియించెడి, పంది యటకొతప్పచనియేఁబండువకిఁకనే
చంపమునఁ దెత్తునని డో, లాందోళనచిత్తుఁడగుచునతఁడుండుతఱిన్.

చ. వనజశిలీముఖాంతకనివాసమునన్ వసియించె సూకరం
బని యొకరుండు దెల్పిన రయంబున నచ్చటి కేగి దాని బం
ధన మొనరించి తెచ్చి నరనాథుని సన్నిధి నుంచి చెంచుఁ దాఁ
జనినతదీయపుత్రిఁ గని సమ్మద మొందెఁ; మహీశుఁ డంతటన్. 68

క. ఎవ్వారు గొట్టుగఁ జనఁ దీ, క్ష్వ్వినకిఁ బట్టి నేన కొట్టెద నని చే
రివ్వున నసిగొని వ్రేసిన, యవ్వరఖడ్గంబు భర్మమై కనుపట్టెన్. 69

మ. నరనాథుం డతివిస్మయాన్వితమనోనాళీకుఁ డై మంత్రి నే
ఖరు ఁ గావించి విచిత్ర మయ్యెడుఁ గిటిం గన్గొమ్ముఖడ్గంబు బం
గరువై కన్పడె దీని సోఁకి యిటు లోకంబందునం గంటమే
కిరిమాత్రం బని చూడరా దనుచు లెక్కింపంగ నమ్మంత్రియున్. 70

క. అరుదందిదేశమున నిజ, పురమునఁ గలయినుము దెచ్చిపోత్రివరకళా

బరముదగిల్చినఁ జూమీ, కరమై యొకపర్వతంబుకైవడి నుండెన్.

వ. అంతటఁ దద్ధ్రీమవరాహం బాత్మశరీరంబు వీడుకొని గంధర్వుండైత
త్సమయాగతభర్మరత్నాంచితదివ్యవిమానం బధిరోహించి జంగమ
ప్రసాదోపభోగంబునంజేసి శాపమోచనం బందితి సుఖి నైతి నని
సంతసింపుచు శివపురి కరిగెఁ దత్కోలాంగం బతివిమలశాతకుం
భంబై వెలుంగుచుండె నంతయుం గని రాజపురందరుండు విస్మయం
బంది యయ్యాటవికు రావించి నీ కీవరాహం బెట్లు దొరికె నని
యడిగిన వాఁ డిట్లనియె. 72

సీ. నరనాథ! విను మొకనాఁడు మాగృహమున
కెచ్చోటనుండియో యేగుదెంచి
గండికడుగు ద్రావి కవలక యున్నంతఁ
గొంతకాలమునకుఁ గుధరభక్తి
భజియింపఁ బోవుచు బడుగుజంగముఁ డొకఁ
డద్దమరేయి మాయాలయమున
కశనార్థియై చేర నతని కించుక చోఁడ
సున్ని పెట్టిన నది చొరక కొంత
తే. డించి చన నది యిక్కటి గాంచి నమలె
నదియ మొద లిల్లు వెడలి శివాంగణమున
నున్న యాజాడఁ దెలిసి నేఁ డుత్సవమున
కీశ్వరికిఁ బ్రీతిగాఁ దెచ్చి తిటకు ననుడు. 73

పంచచామరము. రసాతలాధినాథుఁ డబ్బురంబు నొంది జంగమ
ప్రసాదసన్మహత్త్వమెంచఁ బంకజాతసూతికిన్
వసంబె యంచు సన్నుతించి వస్త్రభూషణాదిన
స్తుసంతతిన్ ముదం బొనర్చి తోలెఁ జెంచు నంతటన్. 74

వ. ఇట్లయ్యనీశ్వరుచేత బహుమానాన్వితుం డై శబరాన్వయభూష
ణుం డాత్మగతంబున నిప్పందివలనం గాదె రాజుమె ప్పంది లెక్క
లేనిధనంపుఁగుప్ప దిలకింపఁగంటి మతూర్వజన్మసుకృతఫలం బి
వ్వేరాహరూపంబై వచ్చి నాయింటఁ గష్టంబున కోర్చియుండి యం
తరబున నన్నింతభాగ్యవంతునిఁ జేసి యియ్యనంతాకాంతునకు సంత

సం బొనగూర్చి తనుపు వీడ్కొని చనియెం గాని కేవలసూకరంబు
గాదని ప్రమోదంబు నొందుచు నిజగృహంబున కరుగునవసరంబున.

చ. సిరిమలతోనిఁ గాంచి నిజసీమకుఁ గ్రమ్మఱఁ బోవునట్టియా
శరణునిరథ్యఁ గన్గొని ససంభ్రమముఁడై శబరుండు వచ్చి భూ
వరునకు మ్రొక్కి నాఁటిగణనార్యఁ డిదే చనుదెంచె నన్ను సు
స్థిరతరసమ్మదాంబుసిఁ దేలి మహీతలనాథుఁ డవ్యోడన్. 76

శా. ధీరామాత్యులఁ బంచి జంగమునిఁ దోడ్తెప్పించి మాణిక్యపీ
ఠారూఢుం దగఁ జేసి యర్ఘ్యమును బాద్యం బిచ్చి శశ్వన్నమ
స్కారవాగ్వితము సన్నుతుల్ సలిపి లోకస్తుత్యా! ప్రాంచత్కృపా
మీ రిచ్చోటికి వచ్చుటన్ మిగుల నెమ్మిం జెందె మాభాగ్యముల్. 77

శా. స్వామీ! తావకభుక్తశేషము ఘనంచం గల్గి కోలం బయ
స్సామగ్రిం గనకం బొనర్చి పరపన్ సదూపదీపగంధర్వుఁడై
హేమస్థాపవిధానమెక్కి సుపథానీశాదు లగ్గింపఁగా
సోమార్ధాంకితజూటువీటి కరిగెన్ జోద్యంబు వెట్టింపఁగన్. 78

ఉ. కావున నీమహామహిమ గన్గొన శక్యమె యంచు నెంచున
బ్భావపవాక్యము ల్వినయపూర్వవయోరస మొప్పతిల్లఁగా
భావజవైరితుల్యుఁడగుభక్తపరేణ్యుఁడు పల్కె నౌర నీ
భావము గాననయ్యెఁ గులపావనమూర్తివి రాజశేఖరా! 79

క. భువి జంగమప్రసాదము, భవరోగౌషధము గానఁ బార్థివ! నీ కే
వివరింతుఁ దన్మహత్త్వము, ప్రవిమలమతివినుమటంచుఁ బలుకఁదొడంగెన్

చ. కలఁ డొకభక్తుఁ డబ్జశరభస్మరపావపయోజషట్పదుం [గెన్.
డలఘుతరప్రభావుఁ డతఁ డక్కడ నక్కడ శైవమందిరం
బులఁ దగుభిక్ష మెత్తి జలపూర్ణతటాకసమీపధారుణీ
తలమునఁ జేరి యచ్చట సుధాకరశేఖరుపూజ సల్పుచున్. 81

తే. తత్ప్రసాదంబు భోజనాంతరమునందు
నుంచి లింగార్పితంబు గావించి యూర
గించి యూభాజనం బప్పు కెడతటాక
జలనులో వైచి చరమూర్తి చనినయంత. 82

వ. అట్లు నీటఁ వైచినతరియం దొక్కకణం బుండి రాలిన. 83

చ. అతులితపూర్వజన్మసుకృతాతిశయంబునఁ దజ్జలాంతర
స్థితశరణప్రసాద మతితీవ్రత నొక్కఋషంబు మ్రింగి వ
ర్ధితసుషుమ్నాంగమై యట చరించుచు నుండినకొన్ని నాళ్లక
ద్భుతముగఁ జెం చొకండడవి దూరపువేఁటల కేగి వచ్చుచోన్. 84

క. చెఱువునసీరమునఁగనుఁగొని, తఱుచుగఁగలవిచలమీాలుతథ్యమనుచున
య్యెఱుకపుడుసంతసంబున, మెఱయుచు వలవైచితిగిచె మక్కువతో

[డన్.

నే. జాలమునఁ జిక్కివచ్చిన మీాలతోడ
సత్పసాదోపభోగి ఋషంబు దగులఁ
గాంచి సంతసమున మెయి పెంచి చెంచు
చిక్కమున వైచికొని గృహాసీమ కరిగి. 86

చ. తనసతిఁ జేరఁ బిల్చి వనితా! యిది చూచితె మంచిచాయమీా
న్గొని చనుదెంచినాఁడ యిది గొబ్బునఁ గూరఁగవండి తెమ్ము నీ
వనవ్రతు నట్లు చేసి యది యన్నము పెట్టిగఁ దట్టఁ బెట్టినం
దినె శబరాస్యయోద్భవుఁడు తేపకుఁ దద్రుచు లుగ్గడింపుచున్. 87

చ. అది మొద లాకిరాతపతి యంబకు మేలన హింస సేయుటఁ
బదలి గిరీశ్వరాంఘ్రిలు దలంచుచు నెమ్మది నుండినంతఁ గొ
న్నిదినము లేగ భీకరవనీకిటి యొక్కటి పక్కణంబులో
మకమునఁ జొచ్చి యందుఁ గల మానవులం గలగుండు సేయుచున్.

క. చనుదెంచి యాశబరుఁ గ, న్గొని వడి దంష్ట్రివిటంకకోటినఁ బడఁ జి
మ్మినవిగతజీవుఁడైయ, య్యనఘుఁడుభవినోరఁగెవ్రహతగిరివోలెఁ.

ఉ. వానిఁ బరేతరాజభటవర్గము నారకబాధఁ జేయఁగాఁ
బూని కఠోరచర్యఁ గొనిపోవఁగ వచ్చిన నీశుదూత లో
హో నిలువుం డితండు మహిమోన్నతజంగమసత్పసాదభు
జ్మీనచరప్రభావమున మేలగుపుణ్యశరీరి గావునన్. 90

చ. యమనిలయంబుఁ జేరఁగ ననర్హుఁడు సొండని కల్పభూజసూ
నమయవిమాన మాతని మనఃప్రమదంబున నెక్కఁబంచి ది
వ్యమునులు సన్నుతింపఁ బ్రమథాధిపలోకముఁ జేర్చ నాతఁ డం
దమితసుఖానుభూతిఁ గని యంచితలీల వసించెఁ గావునన్. 91

క. శరణప్రసాదమహిమము

ధరణీశ్వర! యిట్టిసని ముదం బిగురొ త్తఁ
జరమూర్తి తన్మహత్త్వము
దిరముగఁ దెలుపుటయు వసుమతీపతి యంతన్. 92

ఉ. క్రమ్మఁజమ్రొక్కి యోశరణరత్నమ! జంగమసత్ప్రసాదస్థా
ఖ్య మ్మొనగూర్చి నఁ విమలకాయునిఁ జేయు మటన్న మంగహా
స మ్మిగురొ త్త ని ట్లనియె నాంకకవంశసుధాబ్ధిరాజ! నీ
కెమ్మెయిఁ దద్విభూతి ధరణీశ్వర! కల్గఁగ నేర్చు? చెప్పుమా!. 93

తే. భస్మరుద్రాక్షధారియై పంచవర్ణ
మంత్రపఠనం బొనర్చుచు మహితనిష్ఠ
లింగమును దాల్చి గురుభక్తిసంగుఁ డైనఁ
గాక దివ్యప్రసాదంబు గలుగు దిట్లు?. 94

చ. అనుడు మహీశుఁ డిట్లనియె నయ్య! తదీయమహత్త్వముల్ క్రమం
బున నెఱిఁగింపు నాప్రుడు విభూతిమహామహిమంబు చెల్వొనఁ
వినుము వసుంధరావరణ! నిశ్చలచిత్తముతోడ నంచు న
య్యనఘుఁడు చెప్పఁగాఁ దొడఁగె నాత్త వయాకస ముప్పతిల్లఁగన్.

విభూతిమహిమ.

సీ. ఉడు రాజధరపశ్చిమోత్తరపూర్వ
పూర్వాభిముఖములఁ బుట్టినే బింగ
ళాసితధవధూమ్రాయణవర్ణంబు
లను సంపద్రసుకభీసుకీల
సుమన యన్నామవాదముల గోప్రులు వాఁ
వలన విభూతియు భసితభస్మ
మును ఔపకర్తులు జనియించె నబ్భాతి
గావించు నట్టిమార్గములు నాల్గు
తే. గలవు కల్పానుకల్పోపకల్పములను
గల్పమును నన నందులోఁ గల్పభూతి
యుత్తమం బది దొగకక యుండెనేని
తక్కినవి మూఁడుఁ జేయంగఁ దగు మహీశ!. 96

సీ. క్షితి విభూతి యెనప్పుగతి విను ముత్తమం
బగు గోమయము భూమి నంటనీక
యంభోజపత్రంబునందు సద్యోజాత
వరమంత్రమునబట్టి వామదేన
మున బిండములు సేయుచును దత్పురుషమున
నాకంగ నిపుచు నఘోరమున శి
వాగ్నిలో దటికొల్ప నది ; కల్ప మడవి సెం
దినగోమయపుంబొడి మునుపు చెప్పు

తే. కరణిం గాల్చిన నది యనుకల్ప మయ్యె ;
దానె కాలినభూతి పస్త్రీమున ధూళి
తంబుగాం జేసి గోవుమూత్రమునం జేయు
కరుడు గాల్చిన నిది సంకల్ప మయ్యె. 97

చ. ఇట్లుగాక తక్కినయది యకల్పంబని యెఱింగి యేతద్విభూతి కాలా
గ్నిరుద్రోపసిపదాదిశ్రుత్యంతోక్తవార్గంబున సతతంబు నుత్తమాం
గప్రముఖాంగంబుల ద్రిపుండ్రధారణం బొనర్చునది. 98

క. ఇట్టినిభూతి ధరించిన, యట్టిమహామహుండుజగతినవయవయుతుండై
గట్టువిలుతుండెయగు నై, పుట్టిన సంశయము లేదు పార్థివతిలకా!.

ఉ. శ్రీకరమోక్షలక్ష్మినశీకరణాకృత్యాంకితతిలకవిఖ్యాతి భూతి
యత్యంతఘోరమహాపాతకౌఘమహీధరాశనవజ్రాతి భూతి
కాకోదరాధిశకంకణసర్వశరీరవిలేపనప్రీతి భూతి
ఫాలతలాంభోజభవపూర్వవిలిఖిత పాతకాక్షరతమోభ్యోతిభూతి

తే. సంతతాత్మీయమానసాసన్నశక్తి, భావనాధారిమానవావ్రాతినిరుప
మైహికాముష్మికోరుదివ్యప్రభావ, పూరణాభవకారుణ్యభూతిభూతి.

వ. ఇవ్విభూతిమాహాత్మ్యంబున నొక్కఁడయితిహాసంబు గల దెట్లనిన
నొక్కపాపాత్ముం డత్యంతరోగబాధితుం డై యుండేనిం జనిచని
ప్రాణాంతసమయంబున నొక్కపట్టణబాహ్యాంతరదేశస్థానవాటికా
సమీపంబునఁ గబలంజాలక పడియున్న నొక్కసారమేయం బచ్చ
టిస్థానభస్మసంగతపాదద్వయె వచ్చి యప్పాపాత్ముపాపతలంబు ద్రో
క్కి చనినకొంతవడి కతండు మృతిఁజెందిన కింకరు లతనిం గొనిచని

వైవస్వతాంతికంబున నిల్వినకృతాంతుం డతనిప్రాణాంతసమయంబునం
దైనభస్మధారణమహత్త్వంబువలనం గల్మషంబులుఁబోలంగి పుణ్యా
త్ముం డయ్యె నితండు మదీయవంశనంబున కనర్ఘ్యం డనిన బహుమా
నంబుగా నతని శివలోకంబున కనిచెం గావున భస్మధారణమాహా
త్మ్యం బిట్టిదని మతీయు ని ట్లనియె. 101

మ. ఒకచోదేవుఁడు ఘోరపాపకరుఁడై యుండంగఁ దద్బాంధవ
ప్రకరం బాతనిదుష్కృతంబులు సహింపక లేక వెల్వెట్టినక
సకలంబుక విడిపోయి ఘోరవిపినస్థానంబునక బల్కిరా
తకదేశంబునఁ జేరి యందు నతిఖేదం బంది వర్తింపఁగన్. 102

తే. అతఁడు ఘోరాఘమహిమ మంద యనుభవింప
వలయు ననుమాట జనులకుఁ దెలియునట్లు
లమ్మహీవరు దేహంబునందుఁ గుష్ఠ
రోగము జనించె నొరులకు రోఁత దనర. 103

తే. ఒడలు చూచిన జను లెల్ల నోకిలింప
గాలిచే దూరమునకు దుర్గంధ మెగవ
నడు గిడఁగ శక్తి యించు కంతైన లేక
పట్టదెగిపడు మేనుచేఁ బాఱుఁ డుండి. 104

క. ఒకనాఁ డాకటఁ బడ నో,పక తత్పక్కణసమీపవనిఁ దిరుగుచు నం
తకమున్నుదవానలచ, గ్ధకుజామితభస్మ మచట గనుఁగొనియందున్.

తే. మండి చల్లాఱినట్టిగోమయపుఁగరడు
గాంచి యాఁకట డస్సినకతన వేగఁ
బుచ్చుకొని తిని యబ్బ్రాహ్మప్రోవునందుఁ
బడియె నడువంగ లేక యాబ్రాహ్మణుండు. 106

చ. అటు పడియున్న తీవ్రగహనానలదగ్ధమహీజలోష్మతఁ
బటపట మేను ప్రక్కలయి పాఱునిదేహము వీడ నత్తటిఁ
గుటిలభయంకరాకృతులు ఘోరగదాయుధపాణులై సము
ద్భటగతి వచ్చి కింకరులు పట్టుము వే గొనిపోయి యాతసిన్. 107

ఉ. కాలునిప్రోల నిల్ప నతికంపితదేహముతోడ దూతలఁ
దూలఁగఁ బల్కి యీతఁ డతిదుష్టనిచేష్టితుఁ డైననేనియుం

గాలము సేయువేళ భవనాశకభస్మము మెక్కిపూయుటక్
దాలిచె శైవతేజ మిటఁ దా వసియింప ననర్ఘఁ డెమ్మెయిన్. 108
క. అని వైవస్వతుఁ డాతని, భవతరపుష్పకవిమానగతుఁ జేసి ముదం
బున సుర లచ్చెరువందఁగ, ధనదప్రియనగరి కతిహితంబుగ ననిచెక్.
క. కావున నిట్టిని త్రిజగ, త్పావనభసితప్రసిద్ధి పార్థివ! యిఁక స
ద్భావమునవినుము దెల్పెద, గేవలరుద్రాక్షఘనముక్కృతభవహారమున్.
ఉ. రాక్షసవంశనాయకపురంబులు గూల్పఁ బలంచి సూటిగా
వీక్షణ మొప్పఁ జేయుపృథివీరథులోచనకంకణోత్కరం
బీక్షితి రాలి భూజనుల నెల్లఁ బవిత్రుల జేయఁబూని రు
ద్రాక్షనగంబు లై జనన మందె మహామహిమంబు మీఱఁగన్. 111

రుద్రాక్షమహిమ.

చ. అకలుషసోమవహ్ని మిహిరాంశసమిద్ధశివాక్షసన్నిభుల్
శికితలచుట్టి కర్ణయుగళిక గళవక్షములందుఁ గట్టుబా
హుకరతలాంతికంబుల సమున్నతిచే ముఖసంఖ్య లేర్పడఁ
బ్రకటితభక్తి దాల్చిన నృపాలక! చంద్రధరుం డతం డగున్. 112
సీ. ఒకకిరాతకుఁడుమహాగ్రాటవికి వేఁటలాడంగఁజనిచనియందునొకస
రోవరతటమున రుద్రాక్షఁ గని దాని సారమేయముకంధరమునవేడ్క
గీలించి యాఖేటకృత్యతనుండంగ ఘనవసక్రోడంబు గాఁచి శునక
సహితంబుగా వానిఁ జంపిన నంతట నీశ్వరకింకరు లేగుదెంచి
తే. హస్తవారిరుహమున రుద్రాక్షముట్టి
నట్టిఫల మబ్బె నీకని యతనివాని
జాగిలంబునుజేర్చిరి శర్వపురికిఁ
గాన రుద్రాక్షఫలమిది మానవేంద్ర! 113
న. అని మఱియుఁ బంచాక్షరీమాహాత్మ్యం బిట్లని చెప్పందొడంగె. 114

పంచాక్షరీమహిమ.

ఉ. శ్రీతుహినాద్రిజాత్మసరసీజశిలీముఖుఁ డర్కపావకా
జ్ఞాతవిలోచనుండు సురసంయమిపూజితపాదపద్ముఁడు
ద్యోతితదేహుఁ డంగజసముద్ధతగర్వవిదారియై లస
ద్ఖ్యాతి వహించి మించె మనుజాధిప పంచముఖుండు లీలచేన్. 115

తే. అట్టి శ్రీమన్మహేశుపంచాననముల
వలనఁ బంచాక్షరము లుభ్భవంబు నొంది
వరుసఁ బంచాక్షరి యనంగ వన్నె గాంచె
నదియు వేర్వేఱవివరింతు నాలకింపు. 116

సీ. వరుస సద్యోజాత వామదేవాఘోరతత్పురుషేశానతత్ముఖముల
గలిత నకార మకార శికార వాకార యకారముల్ కమ్ర జనించె
నవిపోర్వుగూడిపంచాక్షరంబననొప్పెనమంత్రరాజమైయలరెజగతి
తన్మంత్రమాతసత్పుణవయుక్తంబుగాజపియించిననుపడక్షరియునవ్వ్యే
తే. సతతపంచాక్షరీమంత్రజపవిధాన
వేది యరయ సాక్షాత్పృథివీరథుండు
గాని కేవలుఁ డగుజనుఁ డనఁగవలదు
శంక యించుక లేక రసాతలేంద్ర! 117

క. పంచాక్షరి సురధేనువు, పంచాక్షరి కల్పకంబు పరికింపంగాఁ
బంచాక్షరి చింతామణి, పంచాక్షరిఁ బోలజగతి ఫలదము గలదే. 118

తే. మఱచియును నొకపూఁటు నమశ్శివాయ
యనినమాత్రాన బ్రహ్మహత్యాదిపాత
కావళులు దుర్గంగు ననిన నిత్యంబు సలుపు
జపఫలం బెన్న నలువకు శక్య మగునె? 119

వ. ఇప్పంచాక్షరీమాపత్త్యంబున నొకయితిహాసంబు గల దెట్లనిన దొల్లి
దాశార్ణమహీవల్లభాఖండలుండు కాశికాపురాజతనయయగు కళా
వతిం బెండిలియాడి ప్రథమసమాగమనినంబున నఖిలమంగళాభర
ణాలంకృతసౌందర్యగాత్ర.యగుచు విచిత్రం బయినకేళికామంది
రంబునఁ దనపజ్జ వసియించుదానిం గని మదనప్రవరవిదళితహృద
యుం డై యుపగూహనం బొనరింపంబోయిన నచ్చపలాక్షి మున్ను
కన్నియ యై పిన్నతనంబునఁ గన్నవారింట నున్నసమయంబునఁ బన
చేసినయుపచారంబునకు మెచ్చి భర్గసమానుం డగుగర్గుఁ డాసంగు
పంచాక్షరీమంత్రోపదేశప్రభావంబున బవిత్రం బైనగాత్రంబు గల
యదికావున నపరిగ్రహీతమంత్రుండగునిజనాథుం గదియనొల్లక శివ
మంత్రోపదేశంబు గసినషిష్టుఁ డవీయ సంభోగం బనుభవింపు

మని పెక్కుభంగుల వారించిన వినక పుడమిదేఁడు కామాతు
రుండై పయిం బడఁబోయిన నమ్ముద్దియమేను కాలినయినుపము
ద్దిన్నఁ దద్దయు వేఁడిమిన్నై పొడచూప వెఱచి దూరంబున నిలిచి
హారమంత్రప్రభావం బిట్టిప యని తలంచి యప్పు డప్పతి యనుమ
తంబున గర్భాశ్రమంబునకుఁ జని యతనిచే శైవపంచాక్షరీమంత్రో
పదేశంబుఁ గైకొనునంతలోనన పళ్వజ్జనులు విస్మయంబు నొంద
బూర్వజన్మఫలంబులు కాకంబు లై పటుంబులుగ మఱి నిజదేహాంబు
వలన వెడలి పడుటయు నారాజశేఖరుం డానందకందళితహృదయా
రవిందుం డై యాచార్యున కిష్టవస్తుప్ర లోసంగి వీడ్కొని తనకు
సద్గతి చూపుటకు భార్యఁ బెక్కుభంగుల నుపలాలించి తజ్జలదాలక
ఫలన సిష్టోపభోగంబు లనుభవింపుచు నుండెఁ గాపునఁ బంచాక్షరీ
మాహాత్మ్యం బిట్టిదని తెల్పి యోగిపుంగవుం డుద్ధరావరునితో మఱి
యు నిట్లనియె. 120

మ. అతిథీ! మద్గురుభావసంభవము వేదాతీత మత్యుత్తమం
బతులం బవ్యయ మప్రమేయ మగమం బానందకందంబు న
ఖిత మాద్యంతవిహీన మై పరగు లింగంబున్ మహాభక్తిసం
గతుఁ డై దాల్చినవాఁడు ముక్తివనితాకాముండు గాకుండునే! 121

ఉ. ఇట్టిపరాత్పరున్ శివు మహేశ్వరు నవ్యయు భావమందునన్
బుట్టుగఁ జేసి సంతతముఁ బూజ లొనర్పఁగ శిష్యచేతిలోఁ
బెట్టి షడక్షరం బనఁగ బెంపు వహించెడిమంత్రముం జెవిం
దొట్టుగఁ జేయుసద్గురునితో నొరులన్ సరిసేయవచ్చునే! 122

క. గురుఁడే తల్లియుఁ దండ్రియు
గురుఁడే దైవంబు దాత గురుఁడ సకలమున్
గురుఁ డనఁగ హరుఁ డనంగాఁ
బరికింపఁగ వేఱె కలదె? పార్థివతిలకా. 123

సీ. ఆచార్యసత్కరుణాలోకనము సేవ
కాజ్ఞానతిమిరం బడంచుజ్యోత్స్న
గురుహస్తదత్తభాసురభసిదాదాన
భక్తి మహారాజ్యపట్టకలన

యుపదేష్టృభవ్యసాదోదకంబులు శిష్య
కల్మషదావాగ్నికమలవృష్టి
వరదేశికేంద్రదివ్యప్రసాదామృతం
బాశ్రితజన్మరోగౌషధంబు
తే. ధ్యానమూలంబు గురుపురంధరునిమూర్తి
మూల మగుఁ బూజలకు గురుముఖ్యపదము
మత్రమూలంబు గురుచర్యామూట మఱియు
మూల మగు సద్గురునికృప ముక్తి కనఘ! 124

క. గురుపాదభక్తిపరులకుఁ, బరికింపఁగ నంబరాదిపదవులు గలవే!
నరవర తత్ప్రతిబింబిత, శరణమహత్త్వంబు నుడువ శక్యం బగునే.

చ. శరణుల కర్థి మ్రొక్కి నుపచారము సేయఁ బదీయసద్గుణో
త్కరము నుతింపఁ దత్పదముఁ గన్గొన వారలసచ్చరిత్రముల్
వరుస వినంగఁ బాల్పడినవాసివశీర్షకరాబ్జజిహ్వికా
వరనయనశ్రోతుల్ మనుజవల్లభ యిట్టుల గాని వేఱికిన్! 126

క. జంగమవర్య దయారస, సంగతమగునేని యట్టిజంతువును దినన్
గంగాధరకృపగనున్నృప,పుంగవయితిహాస మొకటిపొలుపుగవినుమా.

ఉ. ఆగమవేదియైన శరణాగ్రణి యొక్కఁడు భక్తియుక్తుఁ డై
శ్రీగిరిమల్లికార్జును భజింపఁగఁ బోవుచు నెండకాకచే
దాఁగఁ దలంగలేక యొకతావున నిల్పి జనాళి మించె నే
నేగతి నేగువాఁడఁ బరమేశ్వర యంచు. దలంచుచుండఁగన్. 128

మ. ఒకభేరుండము శాల్మలీస్తబక మయ్యుర్వీస్థలిన్ గాలిచే
శకలంబై పడియున్నఁ గాంచి యది మాంస మ్మంచు నెండేని బో
నక మింట న్నిల దానిచాయ మెయిఁ బర్వఁ బేగ నట్టెత్తి కాం
చి కడుం దెప్పిరి మస్త మూఁచి యతఁ డుష్ణప్రమోచంబునన్.

మ. అహహా! యీపతగాధినాథుఁడు మదీయంబైన తాపంబు పెం
పు హరించెఁ ఘటియించె నాకుఁ ద్రిజగత్ప్రీతాపగాదివ్యవా
ర్ధిహరీసంతతశీలనోత్సకరమారాజేక్షుకతోల్లసన్
ద్దృహృశ్యంగాగ్రవినూతనాంకపటదీప్యప్రభాలోకమున్. 130

చ. ఇతఁడు మదీయమిత్రుఁ డసి యెంచి కులాయజుఁ గన్గొనంగనో

పతగవరేణ్యా! మావయసుఁ బాత్రుఁడ వైతివి గాన మీఁదటఁ
ద్వితితలమందు సీపహిమ చేరమరాయుఁ డనంగ రాజసం
తతి వయి పుట్టి భూభరణసక్తుఁడ వై తుదిఁ జెందు మీశ్వరున్.

చ. అని యిటు లానతిచ్చి శరణాగ్రణి శ్రీగిరి కేగి మల్లికా
ర్జునపదముల్ భజింపుచు మరుల్లలనాకచామరౌఘవీ
జనభవవాతలోలవిలసద్ధ్వజమరకభ్రమరక సదా మనం
బున నిడి కొల్చుచుఁ భవనపూజితుఁ డచ్చట నుండె నంతటన్. 132

శా. భేరుం డాండజ మంతఁ గొన్ని సమముల్ పృథ్వీతలంబందు సం
చారం బొప్పఁగఁ జేసి యంతరమునఁ సత్పాలయాధీశపూ
జారాజం గని క్రమ్మఱం భువిని భాస్వద్రాజవంశంబునఁ
వీరాగ్రేసరి చేరమాధిపతి నా విఖ్యాతి సంజాతుఁ డై. 133

ఉ. వైరుల సంహరించి పరవాదులయే పఱఁగించి యిష్టలిం
గారవ మొప్పఁ జెంచి శితికంఠునిదేహమునఁ ధరించి ప్ర
జ్ఞారతి మించి లింగగురుజంగమభక్తి వహించి దిక్కులం
దోరపు కీర్తి నించి పరితోషమతిఁ ధర యేలె నెంచఁగన్. 134

శా. ఈరీతిఁ వివిధేష్టభోగములచే నేకాతపత్రానీ
భారం బొప్పఁగ దాల్చి దేవతలు సంభావింప నంతంబునఁ
శ్రీరాజాధికిరిటివీటి కరిగెఁ జెన్నొందుభక్తప్రభా
వాహ్వాఁ వినుతింప శక్య మగునే జ్యాలోకరక్షామణీ. 135

క. అని తెల్పినజంగమపఁ, దనజములకు జాగిమొక్కి వసుధావరుఁ డి
ట్లనియెన్న టులంగాదే, ననుముక్తునిజేయువనుచు నమ్మితిసిన్నన్.

క. కావునదీక్ష యెసంగుము, దేవాయనుటయుదదీయధృతిమతులకుఁ దా
భావమున నలరినీ కి,ష్టావాప్తి ఘటింతుననుచు హర్షముతోడన్.137

సీ. స్నానసంధ్యాదులు సల్పఁగా నియమించి
తతభూతిరుద్రాక్షధారిఁ జేసి
శ్రుతిహితంబుగ బరంజ్యోతిరాకారలిం
గము ధరియించి మోవమునఁ బ్రణవ
సహితపంచాక్షరీసస్త్రము పదేశ
మొనరించి శిక్షితున్నిగఁ జేసి

చరణాబ్జతీర్థప్రసాదములు కృపచేసి
నిజశిష్యుఁగాఁగ మన్నించి యుత
శై. వీరశైవరహస్యములు వెలయఁజెలిపి
తన్మహీవరుచేత సత్కార మంది
భూజనులు తన్నుఁ గొనియాడి నైజదేశ
మునకు నేంచేసె జంగమముఖ్యుఁ డంత. 138

క. ఘనముగ నచ్చున నొత్తిన
యనువున నాశరణుబోధ మాత్మ నహింపక్
జనపతి పతత్రము త్రివిధా
ర్చనములు సల్పుచును దనదుసౌఖ్యంతమునందున్. 139

క. నాయేలు భూమిలోపల, గాయజహారభక్తుఁడొకఁడుగానఁగఁబడుఁడ
య్యో! యెటులనై నపగుజను, లాయతదుష్కాపభాజులయ్యెదరుగదే!.

ఉ. హారొనరించుపాతక మవశ్యము నాకు ఘటించుఁ గాన నే
నూరక చూచుచుండ టది యుక్తము గా వని యెంచి యప్పుడే
చారుల నంపి యందఱి వెసం బనయొద్దికిఁ బిల్వఁబంచి యా
భూరమణుండు భక్తిరతి పుట్టుగ శైవమతాధికత్వమున్. 141

ఉ. గారవ మొప్పఁ దెల్పి తిరుగంబడువారి కమేయవస్తుసం
భారము లిచ్చి దృష్టములు భావము రంజిలఁ జూపి లింగసం
స్కారుఁడఁ జేసి పూర్ణముగ సౌష్ఠ్యము లచ్చెరువంద జేసినన్
వారలు సంతతప్రమదవారిధిఁ దేలి వచించి రీగతిన్. 142

ఉ. ఔర! యెంతటిభాగ్య మబ్బెఁ గడు మేలౌ నిత్యనుక్తక్రియా
పారీణత్వము సంభవించెఁ బటుదుష్కాపౌఘ మెల్లన్ మహా
దూరంబై చనె నిమ్మహీశువలనన్ ధ్రోపంబుగా బిడ్డలం
బేరు లెట్టైన వింత రాజుసరి రూపింపంగ లే రెచ్చటన్. 143

తే. కోరిలవలె నని చెంపలు గొట్టి తల్లి
బాలురకుఁ బాలు ద్రావించుపగిది మనలఁ
బెక్కుభంగుల శిక్షించి యక్కజముగఁ
బుణ్యమార్గంబుఁ జూపె నిప్పుడమి యేఁడు. 144

క. అని యొండొరులాడుచున, జ్జనపతియనుమతిని నాత్మసదనంబులకున్

జని సంతతభర్గారా, ధనరతి వసియించి రతిముదం బిగురొత్తన్.

వ. కావునఁ బ్రసాదమాహాత్మ్యం బిట్టి దని తెలిపి చూచి దేవాదిగణం బులతో సకలేశ్వరమూదిరాజయ్య యేతత్ప్రసాదమాహాత్మ్యం బిం కను వినుమని యి ట్లనియె. 146

సీ. రాజితకాంచనరత్నసీర్మితసౌధగోపురావరణసందీపితంబు
కమలినీహ్లారకుముదనిర్మలనీరకలితకాసారవికాసితంబు
నిర్జరకామినీదుర్జయశృంగారవిభ్రమాబ్జాననావిశ్రుతంబు
సంతతసముచితజాత్యనుగుణమార్గపథకచాతుర్వర్ణ్యసంచరంబు

తే. భవ్యచతురంగబలచయభ్రాజితంబు
నిరుపమోద్యానవాటికాసురుచిరంబు
దేవతాగారసందోహభావితంబు
పుణ్యనిలయంబు సింహాద్రిపురవరంబు. 147

వేదపితామహుని కథ.

ఉ. ఆనగరంబునందు ఫణిహారపదాంబుజభక్తుఁ డంతర
జ్ఞాని త్రిలోకపూజితుఁడు షట్ప్రతిపక్షవిదారణుండు భ
క్తానుగుణప్రబోధ యసహాయుఁడు వేదపితామహుండు నా
గా నొకభక్తపుంగవుఁ డఖండితశైవమతప్రచారుఁ డై. 148

క. నివసింప నతనిశిష్యుఁడు
ప్రవిమలతరభక్తిపరుఁడు బంధువిధూతం
డవితథవాక్యధురీణుఁడు
భువి వామనుఁ డనఁగ నొక్క పుణ్యుఁడు వెలయన్. 149

తే. ఆతఁ డనిశంబు గురుపదాబ్జాతములకు
సేవసేయుచుఁ దద్భక్తశేషసుఖ ము
దమునఁ గాంచుచు నొకసంయమున నతని
తోడ నొకనాఁడు వినయంబుతోడఁ బలికె. 150

తే. అమరగణములలో నెవ్వఁ డధికుఁ డెట్టి
చందమున మోక్ష మబ్బు నిజ్జగమునందు
నేమతం బుత్తమం బగు నెత్తెఱంగుఁ
దెలియ నానతి యిమ్ము సందియము దీఱ. 151

చ. అని యిటు పల్కుశిష్యవినయంబున కాత్మ ముపంబు నొంది యో
ఘనతరపుణ్య! నీదుమదిఁ గల్గినసంశయ మెల్లఁ దీర్తు నం
చనఘుఁడు లింగజంగమమహామహిమంబులు సత్ప్రసాదసే
వనఫలముగ వయూరసము పర్వఁగఁ జెప్పఁదొడంగె నత్తఱిన్.

సీ. బ్రహ్మాదిదేవతాభర్త జగత్కర్త
శంబరదానవశత్రుహర్త
యమితతాపసనేత యఖిలభక్తత్రాత
యత్యంతబలపురదైత్యజేత
ఫాలసంగతకీలి భవవిభంజనశీలి
భాసురానంతవిలాసశాలి
కుముదబాంధవధారి యమమపసంహారి
గ్రావరాజసుతామనోవిహారి

తే. యవ్యయుం డచ్యుతుండు సర్వాత్మకుండు
భావనాతీతుఁ డగుమహాదేవుఁ డెందు
దేవుఁ డగుఁగాని తక్కినదేవతలను
శైవ మని కొల్వవల దిది తథ్య మనఘ!. 153

ఉ. భూవిదితంబు లోకచయపూజితమాతతఘోరపాపసం
ధావనధుర్య మీశ్వరపదప్రతిపాదక ముత్తమోత్తమం
బావృతపాశబంధహరణాకరమై వెలుఁగొందునట్టి యీ
శైవమతంబుతోడ నెన సల్పఁగ వేఱెమతంబు గల్గునే. 154

ఉ. ఇట్టిది శైవ మిందుఁ గడు నెచ్చగునుత్తరశైవ మర్థిఁ జే
పట్టినపుణ్యమూర్తి సుమబాణవిరోధి యనంగవచ్చు నే
పట్టున సంశయింపకుము భర్గుఁడె భక్తుఁడు భక్తుఁ డీశుఁడో
గట్టిగ నీశభక్తులకుఁ గల్గదు భేద మొకించుకేనియున్. 155

తే. పుడమి నొక్కొకభక్తుఁడు నడుచుచర్య
లహహా! యెబ్భంగి లెక్కసేయంగవచ్చు
వారిమాహాత్మ్య మంబికాధారుఁ డెఱుఁగుఁ
గానఁ దదధీనుఁ డై యుండు మాన కెపుడు. 156

క. చరలింగార్చన సేయక, గురులింగార్చనలు సేయఁగూడదు విను త

ద్ధుయలింగంబులకం టెను, జరుఁడేయధికుఁడసి పల్కుసకలశ్రుతులున్.

శ్రీ. భక్తుండు గురుఁడుమాపతిశిష్యుఁ డనుటకు
గుఱుతుగా గణపాలకుండు సాక్షి
భక్తుండు తండ్రి శ్రీపతిబాణుఁ డాత్మజుఁ
డనుటకు భల్లాణఘనుఁడె సాక్షి
భక్తుండు దొర బంటు భవ్యుఁ డని యనుటకు
రూఢిగా బాణాసురుఁడె సాక్షి
భక్తుండు గెల్వారి పరమేశు డోటరి
యనుటకు శ్వేతవాహనుఁడె సాక్షి

తే. తాను గోరినవస్తు వేమైన గాని, భక్తులీయకగతిలేదు భవుని కెందు
శరణవర్యునిసత్కటాక్షంబు దేవ, భూజమాణిక్యధేనువుల్ పుట్టినిల్లు.

సీ. కాలారిగణపావధూళి మై సోకిన మర్త్యునిదురితముల్ మ్రుగ్గిచనవె
ధూర్జటిభక్తులుద్రోక్కినదొరపయిఁ బొరలువాఁడఘతతుల్ పోవనడఁచె
శర్వభృత్యులతనుచ్ఛాయమైబోలసిన నరుఁడు కల్మషములబొరిగొనండె
హరశరణస్మరనశరకుండతలపంఁ బడ్డదిన జనుఁడు నిర్మలుఁడుగాఁడె

తే. పరమపావనజంగమప్రతతితోడ
నమరకిన్నరయక్షవిద్యాధరాహి
సాధ్యగంధర్వమునిసిద్ధసారసాప్త
చంద్రముఖ్యగ్రహాదులు సాటియగునె? 159

తే. శ్వపచుఁ డైనను హరలింగసహితుఁడేని
యవనిలో నుత్తమోత్తము ఁడనఁగఁ బరగు
నట్లు గావున శరణనిష్ప్రసాద
సేవనము లేక ముక్తిసి ద్ధించ రాదె మే. 160

క. ఏవిధమునైనను మో, క్షావహశరణప్రసాద మానఁగవలయున్
భావనసద్భాంతస్థం, భావంతయుదొరకెనేని యమృతముఁ జెందున్.

క. అని తెల్పిన దేశికసత్, సనజములకుఁ జాఁగిమ్రొక్కి వామనుఁడుముదం
బునఁదేలైనన్నుఁగరుణం, గనుగురుఁడనియంతకొంతకాలముచనఁగన్.

ఉ. ఆపురిలోన నుండుగొనగవ్వ యనన్నొకభక్తురాలు రు
ద్రాపరమూర్తులైనశరణాధ్వ్యులపాలిటివాలుమేలు దు

ప్పాపవ్రఁగొండప్రోవునకుఁ బొకనిషూచనుచేతివాలు చి
ద్వ్యాపితవాక్యసంచయసుధారస మీనఁగ జాలు లేలనన్. 163
క. ఆవెలఁది ప్రసాదముగొన,గా వేఁడితొమ్మపఁచుండు కొంతుఁంచిమది
న్నేవిప్రకులుఁడ జననిం,దావాపుఁడ నగుదునచటికపగుదునేనిన్.
కి. నిందకు లోఁబడియుండిన,ఁ జెందదు తత్సాధిప్రసాదనేవ గొనక నే
నిందుధరుఁ జెందు టెటులీ,బొందివిడి విపేఁక్రొబొంబిపొందికొనియెఁగన్.
చ. అని యిటు లాత్మలోఁ దలఁచి యంతఁ శిష్యుఁడు దాను నిచ్చలం
జని మఱికొన్ననాళ్లకు సిశాకరశేఖరతుల్యఁ డైనయ
య్యనఘుఁడు గంగలో జలకమాడి వటంబున కేగుచుండిదా
శునకకళేబరం బొకటి చూచె మతంబున బ్రాణహీనమున్. 166
కే. చూచి దీనిశరీరంబుఁ జొచ్చి మఱుఁగు
దనర గొడగవ్యసత్పసాదంబు గొందు
ననుచు సంతోషపూరితుం డగుచు హృదయ
పంకజంబున నొక్కయుపాయ మపుడు. 167
చ. కనుఁగొని తత్సమీపమున క్రొజముఁ జెంతలఁ జేరి శిష్యతో
ననియె ముహూర్తమాత్ర మిట నాతపవహ్ని నివారణార్థమై
యనువుగ విశ్రమింత మని యాతఁడు దానును దానినీఁ జడ
ల్లనిపవమానమందున నిఱ్ఱ వసియించిరి మోదచిత్తులై. 168
ఉ. అటు వసియించి యాత్మకృత మాతని కేర్పడనీక శిష్య నే
నిట నిదురింపఁగావలయు నీ వతిజాగ్రతతోఁ నుండు మె
చ్చటికిఁ జనంగఁబోకు మని చాత్రునియూరుపు మేల్తలాడఁగాఁ
గుటిలపు నిద్రఁ జెందె మదిఁ గొంకక తద్గురువర్యఁ డత్తఱిన్. 169
కే. అసమ మైనట్టి యితరకాయప్రవేశ
విద్య తనయందుఁ గల్గుట చోద్య మలర
నాత్మదేహంబు వెడలి తదంతికస్థ
శునకదేహంబుఁ జొచ్చి గ్రక్కునను లేచి. 170
ఉ నాలుకఁ జాట వేయుచు ఘనంబుగ రోఁజుచు నాఘ్రలించుచుఁ
నేలనుమూరుకొంచుఁ గడునిక్కుచుఁ బోర్లుచుఁ జొంగ నాల్చుచుఁ
వాలముఁ ద్రిప్పుచుఁ శిగము వాల్చుచుఁ గర్ణముఁ వివల్చుచుఁ

మూలుగుచుఁ వెసం జనుచు మోఁకయొకించుక మీఁదికెత్తుచున్.

మ. చని తత్పట్టణబాహ్యదేశగతమా చండాలవాటిఁ బసిం
చినదానిం గొడగవ్వ భక్తసహితం జేరంగ నేతెంచి యా
వనితామాళికి భక్తి మ్రొక్కుచు బురోభాగంబునఁ నిల్చినం
గని దివ్యేక్షణసంగతిం దెలిసి యగ్రస్థాంతయై యిట్లనున్. 172

మ. స్వకులభ్రాంతిని వీడఁజాలక విశిష్టంబైన తజ్జంగమా
ధికవేషంబు పరిత్యజించి జుసి వై తే మేలు మే లౌర జీ
విక భావింపఁ గులం బొకండు గలదే! వింతయ్య నీమందబు
ద్ధికి సభ్యకులు నవ్వరే! తెలియరాదేభక్తిమార్గంబులన్. 173

క. ఎంపటియోనులఁబుట్టితి, వెంపటిచనుఁబాలుఁద్రావి తెన్నికులములం
బొందుగవసియించితివిభుఁడంద మె విప్రుండనియహంకృతిఁ జెందన్.

తే. పెద్ద లెల్లఁ బ్రతిష్ఠించుపిదప లింగ
మూర్తి యగుఁగాని శిల యనుమొఱకు గలఁడె?
యట్టిగతి దివ్యలింగాంగి యైనవాని
జాతిభేదంబు లెంచుట నీతి యగునె.? 175

క. అని పల్కి కుక్క! యిటు ర
మ్మని పెంచుకలోన సింత యన్నము వైవం
దనభాగ్య మింతె యహా నని
కొని యతివకు మ్రొక్కి యతఁడు గుందుచుఁ జనియెన్. 176

చ. చని యొకచోట నాశనకసంహాననంబును వీడి నిద్రమే
ల్కనుగతి లేచి కన్నులు కరంబుల నుల్చుచు బిట్టు నీల్గుచుఁ
దన ప్రియశిష్యుఁ జూచి సవనంబునకుం బదమా యటన్న వా
మనుఁడు గురుం డొనర్చు బలుమాయలెఱింగి సభక్తి యై యనెన్.

చ. నను విడనాడి మీరు సుహనాగతి నాగొడగవ్వమందిరం
బునను ప్రసాదముం గొనఁగఁ బోలునె? దేశిక తావకీనభా
జనగతసుప్రసాద మనిశంబు భుజింపుచు నేఁడు మిన్న కే
యనువున నుండువాఁడ నీక యబ్బుట లెట్లు భవత్ప్రసాదముఁ.

ఉ. ఇత్తఱియైన నాకు నెల వీఁదగు నచ్చటి కేగి వేగమే
పత్తు రనఁ గురూద్వహుఁడు వామన! లోకు లెఱుంగఁ బోవరా

వత్తరలాక్షి నన్నుఁ గనినట్టుల యాఁ గృతకాంగిఁనై న నీ
వెత్తెజుఁ గొప్పనేఁ గెవలో యేగిప్రసావము గొమ్ము నావుడున్. 179

చ. గురువరపాదపద్మములకుం బ్రణమిల్లి మహోత్త! జంగమో
త్కరకుల మెంచఁ గా వసి హితంబుగ మీకలు చెప్ప వించు నె
ప్పరసున లోకసంలకు భాగమునందు భయంబు నొంపనే
శరణవ ప్రసాదస్థలసౌఖ్యము గాంచుట లెట్టు లెంచఁగన్. 180

క. కావున సహజాకృతిచే, నావనితామాళియింటి కరిగెద నసి స
ద్భావమునగురుసియసుమతి, భూవిదితముగాగనతడుపోవగుచుండున్.

ఉ. శిష్యునిమేలిబుద్ధి నసుఁ జెంపటపోఁదెఁ స్మృతీతిహాసస
ద్భావ్యము లెన్ని యేని సతతంబు గ్రహించియు భక్తిమార్గపై
దుష్యము గాన నైతి మఁఁ దొట్టినమంచత లోకు లెల్ల నన్
దూష్యము సేతు రన్ భయముతోఁజరియించితి మీఁదెఱుంగవి న్.

క. అనిపగలనిగులఁబొగులుచుఁ, బనపటమున కేగెనంతచ్ఛిష్యుఁడుప్రా
క్తనసుకృతమహిమవలన, జనియాగొడగవ్వదివ్యసవనముగాంచెన్.

తే. కాంచి లోపలి కేగి యక్కాంతయడుగుఁ
దమ్ములకుఁ జాఁగి మ్రొక్కి యోయమ్మ! నీమ
హాప్రసాదంబు మద్గురుఁ డారగించు
పాత్రమం దిడి కరుణించి పంపు మనిన. 184

తే. ఎంతదాసోహపరుఁ డితం డెంతధీరుఁ
డెంతగురుభక్తిసిష్టాత్ముఁ డెంతధన్యుఁ
డెంతసాహసుఁ డసి యెంచి యింత యతఁడు
వేడుమూడ్కిఁ ప్రసాగంబు నెట్టుటయును. 185

క. పరమామృతమనివామనుఁ, డరుపందుచుగుడిచిలేచినంతట నెదుటన్
సులమానియతివిద్యా, ధరగరుడోరగులుగొలువదయమదిబొందన్.

శ్రీ. ఘనవృషభేంద్రుండుగాలిమేపరిపిండువాజిగాభూషణరాజిగాఁగ
నట్టులదొరచూలుకడిది బెబ్బులితోలు నాలుగాఁబలువన్నె శాలుగాగ
గడలిఁబుట్టువిషంబు కామునిభసితంబు మేఁతగానైమ్మేనిపూతగాఁగఁ
బావకజ్వాలంబుబలుపై నహూలంబు బొట్టుగాగడుపోటుముట్టుగాఁగ
రమ్యతరవసుంధరాధరాధరములు, తేరు గాఁగ వింటితీరు గాఁగ

వనరుహనట్టిశ్రీసుధాకరశేఖరుం, డభవ్యుఁడచట నిల్చె హర్ష మలర.
తే. ఇట్లు ప్రత్యక్షమైనసదాశివునకు, వామనుండట్లు సాష్టాంగవందనంబు
లాచరించియమందమోదాత్ముఁడగుచు, విమలసద్భక్తినిట్లనివినుతిచేసె.
నిరోష్ఠ్యస్వరఘుగీత.—
శరనిధిశయనశౌ!ఖరకరవహానన,జనకనయన! కరిదితిజహరణ! గర
గళ!సకలయతితతినతికలిశచరణ!, ధనదసఖ!స్తుతిరణ!రజితనగశరణ!
చ. అని నుతియించువామను ఏయాపతిఁ గన్గొని యోకుమార నీ
యనితరపుణ్యభావమున కిచ్చెరువందితిఁ గాన మానికే
తనమగు రౌప్యభూధరము దార్చెద రమ్మని పల్క నంత న
య్యనఘుఁడువిన్నవించె వినయంబునఁ గ్రమ్మఱభక్తి మ్రొక్కుచున్.
ఉ. ఓపరమేశ ! యోవరద ! యోబుధరత్నల ! యోమహేశ ! మీ
రీపగిదిన్ దచింపఁ దగునే నను ధన్యునిఁ జేయుమద్రియం
బాపవిదూర! మున్ను నికపాయభవత్పరిఁ జేర్చి వెన్క న
న్నీ పదమందఁజేయు టది మేలగునట్టుల చిత్తగింపవే. 141
న. అనిన విని పరమేశ్వరుం డాత్మగతంబున వేదపితామహుండు భక్తభు
క్తశేషోపభోగప్రభావంబున నిజపదప్రాప్తుండని యెఱింగియుఁ జంగ
మకులభేదనం బొనర్చుటఁలన హీనజన్మంబగునని లోకులకెఱుకపఱు
పను, శిష్యునిమనం బరయనుం దలంచి వామనుం గనుంగొని. 192
మ. అనఘుం డీతఁ డనంగ వన్నెగనుమీయాచార్యవర్యుండు పా
వనసద్భక్తిపథం బెఱుంగక జనవ్రాతంబులగ్గించునో
యని చిత్తంబునఁ గొంకి దా శునకదేహం బందఁ గాంక్షించె గా
వున నీమ్నాదిభవంబు కుక్కయగుచుం బుట్టంగ నర్హుం డనన్. 193
సీ. బిట్టుల్కి వామనుండిట్టులపల్కె మద్గురునిరాహీనకుక్కరభవంబు
జగములఁబుట్టింప నెగడింప నణగింప శక్తులౌమీరలీసమయమందు
వేదపితామహు వెల్తిసేయక భవత్పనంబుఁ జేర్పఁగఁ జాలవయ్య
యిదిగాకయేరూపమేనిపూనియు భక్తి భుక్తశేషముగాంచి పుణ్యఁ
తే. నతని విడనాడి యే వచ్చు టర్హమగునె? [డయ్యె
గాన నాతనితోఁ గూడ ఘనత మెఱయ

నన్నుఁ గొనిపొమ్ము నావుడు నంచివాహుఁ
డాత్మలోపల సంతోష మూనహిల్ల. 194

క. నీభక్తిబలనఁ జిక్కితి, శోభితగతి నీవు వేఁడుచొప్పున నమతుఁ
వైభవమున గురు దోడ్కొని, నాభవనమ్మునకుఁ రమ్ము నయగుణశీలా.

క. అసితద్రుమశిష్యుల నా, త్మనికేతనమునకు సురసమూహమువొగడఁ
ఘనపుష్పవిమానమునం, గొనిపోయెఁ బురందుఁ డిగురుకొనుభయతోడన్.

క. కావున బ్రసాదమాహాత్మ్యంబిట్టిదని తెల్పి మాచిదేవాదులతో మాది
రాజయ్య మఱియు నిట్లని చెప్పం దొడంగె. 197

బిళ్ళమరాజు కథ.

తే. రాజగురుబుధవరులచేదేజమెసఁగి, భాసమానసుధర్మాధివాసమగుచుఁ
బ్రబుద్ధిష్ణుప్రభూత్తమపాలితమయి, నాక మనఁ నొప్పు నరిగిరియను

ఉ. పుర మేలుచత్నకటకాంచితపాదుఁడు ఘోరపరిఘ్ధసు [ప్రచండు.
దీపితుఁ డాత్మగండతలనిర్మలరాంకసభాసమానుఁడ
ప్రాపపసాసురాగుఁడు విశంకటనర్తివాపినీచయ
వ్యాపితుఁ డౌర మేలన ధరాధిపుఁ డొక్కఁడు బిళ్ళమాఖ్యచేన్. 199

మ. అసమానోత్తరశైవతద్విదుఁ కు నుద్యద్దేశికాధీశప
ద్మసజాతాలయమానసుండు సతతార్థివ్రాతసంపోషకుం
డసమాస్త్రాంచితరూపనంతుఁడచలేంద్రాతీతధైర్యుండనఁ
వసుధామండలమేలె నాతఁడుజనానందంబుగా నెప్పుడున్. 200

క. జాతీశుఁ డనఁగధరబ్ర, ఖ్యాతినరదేశికాగ్రగణ్యుఁడుపావి
ద్యోతితశిరోలింగధరుం, డై తోరపుభక్తినలరియనిశముఁ బ్రీతిన్. 201

ఉ. భోజన లేప నాంచవ సిధూపణ వాహన నృత్త గీతికా
వాజి గజాధిరోహణ శివప్రవసత్కృతిముఖ్యముల్ హృగం
భోజ మెలర్ప సద్గురుఁడు సుంమగఁ గైకొన కేమ గో నటుం
గాజగశేఖరచంద్రుఁడు మహానియమం బొనరించె నించుగన్. 202

క. మఱియును బ్రాతర్గణకాలము, తఱిగురుదర్శనము సేయుతప్పక యని యే
ర్పఱిచినతముఁ బూనినయాగతి, జతిసెంగాలంబుకొంతసభక్తిమెయిన్.

సీ. అంతఁ బ్రజామయ్య యనుకొమ్మరీలమేఁతరితనీడసుఁ గాసుఁగవలి
మసకతిత్తులుతొంగకసవుచాపలుసగిగొయ్యలుజనపమో కులునులల

చిక్కములొల్లాలుమాసినచింపెబొంతలుదామెనతొళ్లుగోతములువెండ్రు
కలమోపులునుదువ్వెనలుగేదెకొమ్ములు ప్రాతకుండలుచిన్ని బాడితె
తే. రంపు గుడిసెలసామగ్రి దంపుతోళ్లు [లును
కుఱుచరోకండ్లు చిన్న దాగఱలు మొదలు
గాఁ గలుగువస్తుజాతంబు గార్దభములు
మోచితే వెంట సూకరములు చనంగ. 204

క. అరుదెంచితత్పురీవర, పరిసరమునవీడువిడిసిభావములలక్ష
ధరనీశుపన్మనోత్సుక, పరులై తగువారియుక్తిపద్ధతితోడన్. 205

చ. మురుగులు కాసినోకలును మువ్వలుగ్రుచ్చిన చల్లడాలు కం
ధరలు మెఱుంగుగుండ్లు పగడంబులు పెందలినంటుపోఁగులుక్ష
గరములు చెక్కడంపుఁజెవికమ్ములు కత్తులు తట్టుపాగ లీ
గరిమసువేషముల్ చనఁగాఁ గన నయ్యెను వీటివెడ్డలన్. 206

సీ. శతనాలకుప్పెసొరపుజడనుచ్చులు శశిపూలచందురుల్ సరిగెలుచెవు
లనుబవిరెలుకమ్ములునుముక్కుముక్కెర లడ్డికమ్ములుముత్తియంపుఁగమ్మ
లఁబరుసూక్తికహారములుభుజకీర్తులుకడియముల్ మొలనూళ్లుకాళ్లసజ్జ
జెలుగుపాపడలునుజీనాంబరంబులువన్నెకంచెలు హొంబట్టుమునుఁగు
తే. లమకమేనుల దీధితులతిశయిల్ల, నోరచూపులవిటులను జేరబిలువఁ
గలిరువిలుకాసిపట్టపుపంతులనఁగ, జతనమైనంత దోమ్మరిసాను లంత. 207

క. ఈచందంబున నిజన, ర్తోచితవేషములుదాల్చి యొండొరుగడనం
జూచుజనుల్ వెఱఁగంద, బ్రాకట్యం బొప్ప నగరిపద్ధతి నంతన్. 208

చ. అడికము లాసుగట్టి లసియంత్రములుక మరుగాళ్లు డోళ్లు సం
గడినలయంబులుక కంచము లభ్రితలోన్న తంబులౌ
గడలుగుడార్లు పగ్గములకత్తులబోనులు గడ్డపాఱలుక
గడిఁ గొని మేటివోమ్మరులు వచ్చిరి విళ్లమహీశుసాలికిన్. 209

ఆ. అరుగుదెంచితద్ధరాధిపుగృహబహి, రంగణమున నిల్చి యంబువాహ
నివహమట్లనినజనులకు జెప్పుడొంద, బెక్కుడోళ్లుగొట్టిరొక్కమొగిని.

ఉ. ఆరవ మాలకించి సభ నంపఱు బమ్మెరపోవునంతటం
భూరమణుం డడేమి యటుఁబోయి కినుంగొనుఁ డన్న వేత్రకుం
డారసివచ్చి సోఁచి వినయంబున నిట్లని విన్నవించె దే

వా రమణీయవేషముల వచ్చి వసించినవారు దొమ్మరుల్. 211

క. అనవుడు దరహసితానన,మునసచివునిఁగనిననతఁడు ముదమునవిద్యా
ఘనులగుటవారుదేవర,యనుకంపకుయోగ్యులగుదురనిననతనితోన్.

సీ. భూమీశుఁ డనుమంత్రిపుంగవ? యే విలా
సములైన నస్మదాచార్యుఁ డెలమి
మున్నుగాఁ గనకయే కన్నులఁ జూడ నే
వ్రతము పూనితిఁ గాన వారి నచటి
కనుపంగఁ దగునన నౌఁగాక యని చారు
చేన త్తెఱుంగెల్లఁ జెప్పి పనుప
వాఁడు సత్వరమున వచ్చి సంబడి పెను
బొబ్బలుడోళ్లు చప్పుడును నణఁపి

తే. పెద్దయగుచామ దేవరఁ బిలిచి మనుజ
పతినియోగంబు దెల్పినఁ బరమహర్ష
మెసఁగఁ దనవారు దాను జాతీశుఁ డున్న
రాజితోద్యాన మపుడు చేరంగఁబోయి. 218

మ. కనియెం దొమ్మరిమేపరీఁడు విలసత్కుంజాశుగాప్తానన
త్యనిశాంతాయితచూతభూజఫలసారాస్వాదనాశాలస
ద్ఘనకీలోద్భటరాజసంచరితపాంథవ్రాతశుశ్రూషనో
దనదక్షానిలసంచలత్కదళికాతండంబు నుద్యానమున్. 214

వ. కని యెండొరులతోడ. 215

మ. వనమెప్పెఁ ఘనమై స్వకీయసితభాస్వచ్ఛాయతో నేకమా
కనకాశోకతమాలముఖ్యసుమనఃకాంతీంద్రచాపంబుతో
జనితామోదలతాంతవిశ్రుతసుసారంబుతోఁ బన్నగా
శనశారీశుకముఖ్యనీడజరవాంచద్గర్జతో నెంతయున్. 216

క. అనియాతీరున్నఁ బల్కుచు, వనజాతాకరవిలాసవసతులు గనుచున్
సనఁలలకులుగోయుచులో,చనపర్వంబులుగవారుచనిచనియెదుటన్.

శా.హీరోదాగకవాటబంధురము రాత్రీస్నాశ్మకుడ్యంబు వై
త్యారాతీశ్వకనీలకుట్టిమము ముక్తాంచద్విశానంబు స

దూభరి స్తంభము రత్నతోరణమునై పొల్పొందుభాస్వచ్ఛతు
ర్ద్వారాగారము గాంచి రత్తఱి సముద్యన్మోదచేతస్కులై. 218

వ. తదీయమధ్యప్రదేశంబున. 219

సీ. కేవలశాంతిచేఁ గృష్ణాజినంబునఁ బద్మాసనస్థుఁడై పరగువాని
మస్తకముఖ్యసమస్తాంగముల భసితోగ్రాక్షధారియై యెప్పువాని
శమదమానూనసనిశ్చలచిత్తవృత్తి సదానందకలితుఁడై యలరువానిఁ
గరతలన్యస్తలింగధ్యానపరవశమతి నితరంబెల్ల మఱచువానిఁ

తే. గాంచి మ్రొక్కి పరాకు భూకాంతుఁ డనుప
వచ్చినారము దేవరవారిసముఖ
మందు మానేర్పువిన్న లింపొందఁ జూప
నవధరింపుము గురువర్య! యచలధైర్య!. 220

క. అనిపల్కుచుఁ దోడ్తోడన, వనధిధ్వానముగ డోళ్లువాయింపుచు ఘ
ల్లన బొబ్బలిడిభుజాస్ఫాలనములుగావించి మదిఁజెలంగుచు నంతన్.

ఆ. గడలునిల్పినాల్గుగడల పగ్గంబులు, గట్టిమ్రొక్కి పుడమి మట్టిదిగిచి
ఫాలములనలందిపైఁజల్లుకొనవిద్దె, లాడఁదొడఁగిరప్పుడతిముదమున.

క. పలువురు బిల్లమెరంబులు
తిరుగుడు లంతరమునందుఁ ద్రిమ్మరుటలు దు
ర్భరమత్స్యపుటము లొండొరు
లురుపడి సరిఁ బెనఁగుటలు జనోత్సవ మయ్యెన్. 223

క. కత్తులబోనులుదూరుచుఁ, గుత్తిగఁబెక్కండ్రనొకటిగొనిమోయుచును
వ్రేత్తునఁబంటనుదూలము, లెత్తుచుమఱికొంతయాడి రెలమివహింపన్.

ఉ. మూఁపునరాసభంబులను మోచుచు దండెపుఁదోలుమోకుపై
నేపున జంకులేక యెదురేగి శరీరము లంటనీక కాల్
చాఁపుచుఁ దప్పరించి పదిలంబుగ నొండొరు లీవలావలై
చూపఱు లాత్మ మెచ్చుఁ జనుచుఁ నటియించిరి కొందఱందులోన్.

క. వాయునిరోధముఁజేసివి, హాయసమధ్యంబునందు నసియంత్రముపైఁ
గాయమునిల్పెను జను లా, హాయన నందొకనరోరుహానన చులకన్.

సీ. తలఁ గొన్నిదొంతికుండలు నిల్పి తలఁకక
గడయెక్కి నటియించుఁ బడఁతి యొర్తు

నాభియం దమ్ముమొనను నాటి చక్రంబు
కైవడిఁ దిరిగెను గాంత యోర్తు
చివర వెన్నున మోపి యవలీల మొగ్గుగా
వ్రాలెఁ జలింపక బాల యోర్తు
కా లడ్డమైయున్న కట్టుకుఁ దవిలించి
తలక్రిందుగా వ్రేలెఁ దరుణి యోర్తు
ఆ. పదయుగంబునందుఁ బాదుకల్ దవిలించి
మోకువెంటఁ దిగియె ముదిత యోర్తు
మీఁదనుండి పిల్లి మెఱమలు వేయుచు
వచ్చి పుడమి నిల్చె వనిత యోర్తు. 227

ఉ. ఈపగిదిఁ సమస్తమనుజేక్షణపర్వముగా నటించి ని
ష్టాపరిపూర్ణుఁడై యలరు సద్గుణసన్నిధి నిల్చి మొక్కి దే
వా! పొలుపొందుమీదయకుఁ బాత్రుల మింతియెకాని యిట్టివి
ద్యా? పరికింపఁ గారణము థారుణి మిమ్ముల మెచ్చుఁజేయఁగన్?. 228

క. అనియంతలోక్కమొగిఁ ద, న్వినుతించినపల్కులతఁడువినక కనక పా
వనలింగలీనవీక్షా, జనితామోదమున నున్న చామయ వగచెన్. 229

చ. కటకట మీర లాడుపెనుకష్టప్రవిద్దెలు చూడఁడాయె ము
చ్చటకుఁ బనేమి పోద మని చామయ పల్కినఁ ద త్తనూజ మా
రట సురవేశ్యయో యనఁగ రాజిలుచుండెడిచెన్నసాని నీ
విటు వగఁజెంద నేమిటికి నే గుటఁజెప్పెద నంచు నిట్లనున్. 230

ఉ. ఉల్లములోన నుంచు సమయోచితభంగి దలిర్ప గట్టురా
జల్లుని జూచు నీగురుమహత్తుని నెవ్విధినైన దమ్మిచూ
డల్లునిబారిఁ ద్రోచి హృదయంబు గలంగ నొనర్చి రేపె నీ
యల్లుని జేసి తెచ్చెద రయంబున నేఁ గనుగీటి వీటికిన్. 231

క. అని పల్కి యవ్విలాసిని, జనకుని యొడఁబఱచి తిరుగఁజనుదెంచుతలం
పునఁ దనవారునుఁదానును, మునువిడిసినవీటికరిగి ముదమునలర్పన్.

సీ. చిత్రదుకూలంబు చెలుపుమీఱఁగఁగట్టి రవపైఁడిమొగ్గల రవికదొడిగి
సొగసుగా నుదుటఁ గస్తురిరేఖగీలించి పూలదండలు సిక వేలఁజుట్టి

కన్నుల సన్నముగాఁ గజ్జలముదీర్చి లీలాసరోజంబు కేలనుసిచి ల్పి
యగరుగంధముచెక్కులను బల్చగనలంది మొదలింగపేటికకుదురుకొ
తే. యాకుమడు పొకచిలి యివ్వ నండికొనుచు
పీణఁ గైకొని యొకసఖి వెంట రాఁగ
వీరమోహినికైవడి వీడు వెడలె
సిరుల వెదచల్లు వగఁ బూని చెన్నసాని. 283

క. ఇవ్విధమున నాజ్ఞ్వని, పువ్వ్వలవిలుకాసిదంతిపాలు పమరునడల్
నివ్వటిలమొగమునసుజీఱు,నవ్వోలయఁగగురునియుపవనస్థలిఁ జెందెన్.

సీ. అటు చని తద్దేశైకాంతికస్థలమున
నాసీనయై సరోజాయతాక్షి
చెలిచేతివీణియ చే నంది గవిసెన
సడలించి సారెలు చక్కనొత్తి
క్రొవ్వాఁడిగోళ్లఁ దంత్రులు మీటి యొండొంట
జత మేళవింపంగ శ్రుతు లమర్చి
విరచితాత్మీయకంఠరవమ్ము హ స్తవి
పంచికాస్వనములోపల మెలంగ

తే. రమ్యతరధృతమధ్యనిలంబితములఁ
దాళమానక్రమంబులు దప్పనీక
లలితమంచరమధ్యతారములు మెఱయఁ
గ్రమము మీఱంగ సప్తస్వరములు చెలఁగ. 285

ఉ. భైరవి నాట తోడి సిరిపాళి దిళాదిశి దేశి మారువా
గౌరి బిళాహరీ లలిత కన్నడ గౌళ ముఖారి దేవగాం
ధారి వరాళిమోహన ధనాసరి ఘూర్జరి పూరి బేగడా
యారభి రామఖల్లి మొదలై తగురాగము లింపుమీఱఁగన్. 286

క. మొరదులుచిగురింపఁగరా,ల్లరఁగఁగఁజిత్తురపుబొమ్మకడుఁదలలూఁచఁ
దెఱవలతలమానిక యే, ర్తఱఁబొడుచు వీణపై జతిం బలికించెఁ.

క. అంతట లింగగతధ్యా, నాంతం బగుటయును దేశికాగ్రణికరయు
క్కంతువిదారునిపేటిక,సంతనగాఁగుదురుకొల్వసమయమునందున్.

క. ప్రమదాళినీస్వనంబున, భ్రమదాత్మంబు పాడుపాటలు చెవికిఁ

బ్రమఁ జెనయింపవి, ప్రమకనహగమూ ర్తిచలితభావుండగుచున్.

మ. కనియెం గట్టెదుటఁ మనోజ్ఞశశభృత్ఖండాలికఁ మేఘువా
హనసీలోపలసీలకైశికసుమోద్యన్మాలికఁ భవ్యయా
వనగంధానిలధూతకామిజనభాస్వద్ధీరతాతూలికఁ
వనజాతాంబకహస్తకేలితమణీపాంచాలికఁ బాలికన్. 240

చ. కనుఁగొనునంతలోన సుమకార్ముకుఁ డాత్మవిరోధికల్పనిఁ
ఘనుని మదిం గలంచుఁ దఱి గన్నడె నంచుఁ గుతూహలాత్ముఁ డై
కనుగలవింటఁ దమ్మిసెలకట్టియ లెక్కిడి చక్కఁగా నుర
మ్మున గుఱిచేసి వేసిన సముత్కటమోహము నిల్పఁజాలవిన్. 241

సీ. ఘనపురాతనభక్తకథలు విస్వీనుల
వెలఁది లేఁబల్కులు వినఁగఁ గోరు
గురుచరేశ్వరుల మక్కువఁ బూన్పు కరముల
నంగనకుచయుగం బంటఁ దివురుఁ
గరతలన్యస్తలింగముఁ గనుకన్నుల
సుదతిచక్కఁదనంబుఁ జూడ నెంచుఁ
ద్రివిధప్రసాదముల్ చవిగొనుజిహ్వచే
నతివసుధారసం బానఁ దలఁచుఁ
తే. గలితనిర్వ్యాజవాసనల్ గాంచుఁ నాస
చెలియనెమ్మేనితావులుఁ జెంనఁగోరు
నట్లు పంచేంద్రియవ్యవహార మెల్ల
నుబుజాతాక్షియందున హత్తుకొల్పు. 242

క. ఇటులుండి కొంతవడి కా, కుటిలాలకపలుకు వినెడి కుతుకంబునఁ బె
జ్జటియిటులపల్కె నత్తఱిఁ, బటుతరమోహాతిరేకభావుం డగుచున్.

క. ఎవ్వారిదానవు? జవ్వని!, యివ్వనిఁ కేకతమ వచ్చు టెమని? మదిలో
నువ్విళ్ళులూరుచుఁబల్కిన, నవ్వాక్కణయానయట్టులసియెనతనితోన్.

ఉ. దేఁ! మహానుభావ! భవదీయపదాంబుజదర్శనేచ్ఛ థా
త్రీవరమౌళి యంప నరుదెంచితి దొమ్మరివీటిమేతరిఁ
బ్రవిలసిల్లుచామయకు నాత్మజఁ జెన్నకపేరుదాన వి
ద్యావిభవంబు గాంచి కరుణామృతదృష్టిఁ గృతార్థఁ జేయవే. 243

క. అన విని వనితాతనునూ,తనయాపనఘనతఁ గని ముదమునొందినయ
స్తునియప్పలుకులకెంతయు, ననురాగమునొందియిట్టులని యెవనితతోన్.

చ. కలితభవద్వియోగరిమ కన్నుల కింపుగఁ గాంచినంతనే
తలిరులవింటిజోదు బెడిదంబుగ నీకడగంటివాఁడిచూ
పుల బలునారసంబులుగఁ బూని యెవం గుతిచేసి యేయ నో
చిలుకలకొల్కి! నాహృదయసీమ చలింపఁగఁ జొచ్చె హెచ్చుగన్.

క. కలతెఱఁగుదాఁచనేటికిఁ, జెలియా! నీయెడలవాంఛ చెందినయదియ
ల్లగాజు బారిద్రోయం,వలఁపక రతినేలు మతిముపం బిగురొత్తన్.

ఉ. హరిమిశిష్యుఁడై వినుతిగొన్నమహాత్ముఁడు గాన వేడ్క నా
కోరిక దీర్పఁగాఁ బుడమికొమ్మమగం డిటు నిన్నుఁ బంపె నో
వారిజగంధి! నీచిగురువాతెర తేనియఁ గ్రోల నిచ్చి య
మ్మారునితాపవేదనలు మాన్పఁగదే యిదె నిన్ను వేఁడెదన్. 249

ఉ. నావుడుఁ జెన్నసాని వదనంబున లేనగ వంకురింపఁగా
నావలఁ జిక్కె మేటిదివిజనాయకుఁ డంచు మదిం దలంచుచుఁ
ధీవర! యిట్టు లాడఁదగునే? మిముబోఁటిమహాత్ము లైనవా
రీవిధి కిచ్చఁ జేతురె? గణింతురె? కంతుభవానురాగమున్. 250

ఉ. కామముఖారిసంచయముగం డడఁగించి మహేశదివ్యనా
మామృతపానతృప్తిఁ వనరారి కరస్థలలింగలీఢవీ
తామతి నాజపంబున సుఖం బెడఁ గోరక రాజయోగని
ష్ఠామయు లైనవారి కకటా! తగునే యిటువంటిమోహముల్. 251

చ. అని యిటు పల్కి విన్నఁదన మాననమందునఁ గానుపింప ని
ట్లను ననఁబోఁడి! నీ విటుల నారడిపెల్కులు పెక్కుపల్కి చు
ల్కన నను వీడనాడి చనఁగాఁ దగునే? సొగసైన నీదుచ
న్దోనల నురమ్మునం బిగియ నొత్తి కవుంగిటఁ జేర్చు మిత్తఱిన్. 252

తే. మును నొప్పయనంబిముఖ్యులు మోహావృత్తి
వాసి గోల్పోయిరే యెందు? వారికంటె
నేను ఘనుఁడనె యిరుమాట లేల లీలఁ
బూవ్రవిలుకానికేళి నన్నేలు బాల!. 253

చ. అనవ్రడుఁ గేలుమోడ్చి వినయంబున నిట్లని విన్నవించె స
జ్జననుత! తావకీనతనుసంగతి నేఁ గడు ధన్య నౌదు మీ
యనఘతపోబలంబునకు హాని ఘటించు నటంచుఁ గొంకి తిం
పెనయఁగ మీాయభీష్ట మిపు డెట్టుల యట్టుల చిత్తగింపవే. 254

తే. అసిన నమ్మాట కర్ణకసాయనముగఁ
జెవులు సోఁకినయంత దేశికవరేణ్యుఁ
డౌర కోరినకోర్కి చేకూఁ తె ననుచు
నాత్మసంతసమందు నయ్యవసరమున. 255

ఉ. వారిజమిత్రసింహాము దివస్పతిదిగ్గిరి నిర్గమించి డై
త్యారిపదాటవీస్థలి దినాఖ్యమదేభము వెంటనంటి త
త్సారమవంబునం జరమశైలతటంబునఁ జెంది స క్తర
క్తారుణదేహమై యరిగె నగ్గిరిమాటునకుఁ రయంబునఁ. 256

చ. వనరుహామిత్రుఁ డస్తగిరివాలులతఁ జిక్క గవ వీడుజక్కువఁ
ఘనతరశోక మందఁ గని కాంతుఁడు నఁ గవయంగరా మనం
బునఁ గడుసైఁపలేక నివి పొక్కఁ బనేమి యటంచు వారుణీ
ఘనకచవానిబల్కునకఁ గన్గొనె నా నెఱి దోఁచెఁ దద్దిశన్. 257

చ. పనిగొని కాలమాంత్రికుఁడు పాంథవిదారణ రాత్రిశక్తి నే
పున సృజియింపఁగాఁ జరమభూధరవేదిక సాంధ్యరాగవ
హ్ని నిలిపి పద్మబాంధవకృణిస్ఫుటపల్లవరాజి వేల్వ వో
చ్చినసితధూమముల్ దెసలఁ జెందె నినాదము నొప్పె నెల్లెడన్.

మ. చటులధ్వాంతగజాధినాథుపయి నాచ్ఛాదింపఁగా నొప్పు వి
స్ఫుటతారాపథనీలపట్టవసనాభోగంబునం జిత్రితో
త్కటపాండుప్రసరంబులో యనఁగ దిక్కాండంబులం గాంతి మి
క్కుటమై పర్వఁగ దారకావళులు గన్గొనయ్యె నప్పట్టునన్. 259

ఉ. ఖ్యాతమహీధ్రిసంగతవవాగ్నులు నారతిదీపముల్ చకో
రీతతి పేరటాండ్రు దివిరిక్కలు నీలపుఁబాత్ర సేసఁబ్రా
లాతతరాత్రి యక్షసరసిజాక్షి వరింప గజాధిరోహణుం
డై తనరారె నాఁగ నుదయాద్రిపయిఁ శశి దోఁచె వింతగన్. 260

చ. తొవ వికసించె వేటిగమి తోయజగేహములఁ న్వసించె బ

క్షితి సీడ సంయమునిఁ జేరి సుషుప్తి సుఖంబుఁ గాంచె న
ర్ణవములమ్రోఁత మించె వలరాజు ముదంబు వహించెఁ జక్రముల్
కవవిడి సంచరించె శశికాంతశిలల్ ప్రవహించె నీరమై. 261

ఉ. ఆసమయంబునఁ గుసలయాంబకభాణము లిందుపాదవి
న్యాసము లంగవేదన మొనర్పఁగఁ దాలిమి నిల్పలేక త
ద్వాసవరత్న వేణికరతామరసగ్రహణం బొనర్చి దా
భాసురసూనయుక్త మగుపాన్పునఁ దార్చి గురుండు వేడుకన్. 262

మ. సరసాలాపనఖక్షతాధరసుధాస్వాదాచ్ఛతాంబూలదో
ర్భరితాలింగనచుంబనాదికములఁ రంజిల్లుకంపర్వసం
గరకేళిఁ రసవార్ధిఁ దేలి మలయాగస్పర్శనాంకూరకో
త్కరముల్ పర్వఁగఁ గొంతప్రొద్దుసుఖనిద్రం జెందె నవ్వేకువన్.

చ. సతి గురునాథు మేల్కొలిపి స్వామి! భవత్కరుణాకటాక్షసం
గతిఁ గడుధన్య నైతిఁ జనఁగావలె వీటి కనుజ్ఞ సేయుఁ డీ
గతిఁ డెలవాఁటనన్నిచటఁ గన్గొని కిన్క వహింపకుండునే?
క్షితిపతి మీకు లాఘవముఁ జెందక పోవ దటన్న నిట్లనున్. 264

చ. ఘననిభవేణి! యొక్కత్రుటికాలము నిన్నెడఁబాసి నిల్వ నే
ర్తునె? వికహాంబురాశి ననుఁ ద్రోచి చనం జరణంబు లాడునే?
పనిగొని నీవు నావయినభాగ్యమునం జనుదెంచి తిప్పు డ
జ్ఞనపతి యాజ్ఞ సేయు నని సాధ్వస మేటికి? నేను గల్గఁగన్. 265

ఉ. నావుడు మీరు పల్కినచనంబులు సత్యము గాని నె వినఁ
భూవిభుఁ గానఁ బోవలయుఁ బొమ్మనినం జని రాజుచేత సం
భావన లంది వేగ యిట వచ్చెద నేఁ జననున్నఁ దండ్రిఁ
భావమునందు వేరె యొకపద్ధతి దోఁచు ననుజ్ఞ యీఁగదే!. 266

చ. అనవుడు దేశికుండు కమలాసన! భూపతిఁ గానఁ బోవుటల్
ధనమునకై కదా? వలయుద్రవ్యము లిచ్చెదఁ గొమ్మటంచుఁ గాం
చనమణిభూషణావళు లసంఖ్య మొసంగిన సంభ్రమంబునం
గొని వినయంబుతోఁ బలికెఁ గోకిలవాణి నమస్కరించుచున్. 267

ఉ. కన్నది యాది మజ్జననికన్నఁ బ్రియంబున గారవించు మా
యన్న యొకప్పుడుం దరియ నన్నముపాత్తున నాకు మొద్దలీ

కున్న భుజింపఁ డట్లగుట నొ ద్దికఁ బొద్దటిచద్దివేళ దా
రొక్కన్నది కాచియుండు జనకుం డిదె వేగమె పోయివచ్చెదన్.268

క. అనవుడు నెన్నివిధంబులఁ,జనవలెననువాంఛ నీదుస్వాంతములోనఁ
జననం బయ్యెను గావునఁ, జనివేగమ మరలి రమ్ము సరసిజనయనా!.

తే. ఈవు వచ్చినవనుక నాహృదయ మెందు
నొంప పని కన్నుఁగవబాష్పబిందు లురల
గబ్బిచనుగుబ్బ లెద నంటఁ గ్రొంగిలించి
నెల వొసఁగి పంప నంత నచ్చిగురుఁబోఁడి. 270

ఉ. అచ్చట వానియాత్మ ముద మందుచుఁ గ్రక్కున వీడుఁ జేరఁగా
వచ్చి నిజక్రమంబు తమవారల కంతయుఁ జెప్పి సద్గురుం
డిచ్చిన వస్తుభూషణము లెల్లను దండ్రి కొసంగ మెచ్చి లో
నచ్చెరువంది కూఁతుఁ గొనియాడుచు వేడుకనుండు నత్తఱిన్. 271

మ. ఘనమందేహనిశాచరు ల్బలసి బిగ్గం బట్టి నే మైంతురో
యని పూర్వాచలదుర్గసీమ జలజాధ్యక్షుఁడు దత్తూతనూ
తనసేనాపతి వెల్గుకై నిలుపుచంద్రజ్యోతియో నాఁగ మిం
చినతేజంబున వేగుచుక్క యుదయించెన్ జంద్రతో నుద్ధియై. 272

ఉ. వాసిగఁ గర్మసాక్షి యిదె వచ్చె నుషస్సమయోచితక్రియా
భ్యాసులు గాక యిప్పు డనయంబున సిద్ధునఁ జెంద నెల్ల దో
భూసురులార! మీ కనుచుఁ బోధ మొనర్చినమాడ్కి వేకువన్
గూసెఁ బదాయుధప్రతతి కో యని కాల మెఱుంగుఁగావునన్.273

చ. తెలతెలవాఱువచ్చె నలుదిక్కులు చీఁకటిఁ బుచ్చె నండజం
బులు రొద సేఁచ్చెఁ బన్నగసమూహము పుట్టలఁ జొచ్చెఁ గైవరం
బులమది నొచ్చె జక్కవలు భ్రాందుగ మెచ్చె మనోభవుండు పూ
విలు రతిచేతి కిచ్చె సరవింపవళంబులు విచ్చె నచ్చుగన్. 274

సీ. అంధకారాతి బలాపహారుఁడవౌట బద్ధాప్తసంజ్ఞచేఁ బరిఢవిలుట
జననుతంబగు త్రయ్యాతనుత వర్తిల్లుట సంతతనాకసంచారి వగుటఁ
గువలయోల్లాససంభవకీర్తియుతుఁడౌట చిత్రభానుఖ్యాతిధాత్రిఁగనుటఁ
బలుపలాశుల పెంపుభగ్నంబు సేయుటఁ బాకకాంచత్ప్రభావరివగుట

తే. నీవ శిష్యుఁడవు హరి విధు లీవ వజ్రి
వీవ చంద్రాగ్నులును వాయు వీవ గుహుఁడ
వీవ యని భక్తిచే జను లెల్ల మొక్కఁ
బూర్వదిగ్భాధరంబునఁ బొడిచె నినుఁడు. 275

తే. అపుడు చెన్నక నిత్యకృత్యములు దీర్చి
తండ్రి యనుమతిఁ గైకోని ధరణినాథ
చర్మనం బొనరింపఁగఁ దగినవేష
మొకటి నెమ్మది నూహించి యెరుపు దనర. 276

చ. పవ కటినేత్ర హస్త గళ ఫాల శిరంబుల నొప్పఁ బన్న గాం
గద కిరిచర్మ శూల గరగంధవ హస్త జటాళి యొక్కెడ
గుదురుగ నిల్పి మున్నె తనకుం గలయట్టి యలంక్రియల్ శుభా
స్పదముగ నొండువైపునఁ బొసంగ నెసంగువిలాస మేర్పడన్. 277

క. తరుణి యిటు లర్ధనారీశ్వరవేషము దాల్చి యాప్తజనములతో నా
గరికు లయదంద ధరణీ, వరునాస్థానంబుఁ జేరవచ్చి ముదమునన్.278

చ. ప్రకటిమృదంగతాళఘనరావము లుప్పతిలంగ నిల్వ నం
తకమును దేశికప్రవరదర్శనకృత్య మొనర్చి సింహపీ
ఠిక వసియించు భూపతి వడిం గని దిగ్గున లేచి నిల్చి హ
స్తకమలముల్ మొగిడ్చి మదిఁ దాల్చె శివాధ్వుఁ డన్న భావమున్.

తే. ఇటుల భావించి యపు డమ్మహీతలేంద్రుఁ
డీశ్వరాకృతిఁ దాల్చిన యింతిప్రజ్ఞ
కద్భుతం బంది మితి మీఱునట్టివస్తు
వాహనాంబరభూషణావళు లొసంగె. 280

ఉ. ఇచ్చిన వేడ్కఁ గైకొని మహీతలనాథుననుజ్ఞ గాంచి ము
న్నెచ్చట నెవ్వ రిప్పగిది నీప్సిత మిచ్చిరె! యంచు నాత్మలో
నచ్చెరువందుచుఁ మరలి యంబతితోఁ దమవీడు జేరఁగా
వచ్చి వినోదలీలలఁ బ్రవర్తిలుచుం జెలి యుండె నచ్చటన్. 281

మ. సతి తఁ జాల మొనర్చి చన్న మొద లాజాతీశుఁ డత్యంతమో
హితుఁడై వేగము వత్తు నంచుఁ జని యాయేణాంకబింబాస్య స
న్మతి సూహింపక యుండె నిప్పు డహహా! నాభాగ్య మిట్లుండెనే

గతి వేగింతు నటించుఁ గ్రమ్మినమహాకామాంధకారంబునన్. 282

సీ. కొమ్మకైచిగురాకుఁ గొరికి కోయిల గూయ
నబల పల్కా నటించు నాలకించుఁ
గొలఁకులకై యంచకొదమ రాఁ గనుఁగొని
ముదిత వచ్చెన యని కదియఁ దివురు
సుమగుచ్ఛముల వ్రాలి భ్రమరి ఝుంకారింపఁ
జెలివీణపల్కని చెవులఁ జొనుపుఁ
గలికిగంధపుగట్టుగాడ్పు మ్రోఁ బొలయంగ
సకిమేనివల పని సంతసించు

తే. నాత్మసంభవహస్తవిన్యస్తసూన, చాపనిర్ముక్తకోరకశరనికాయ
మాతరిశ్వాపకీలాసమాజకృచ్ఛ్ర, భాజనాత్మీయమానసాంభోజుఁడగుచు. 283

చ. కలవల మందుఁ గుందుఁ గడగన్నుల నీరము నించ్చు చెచ్చు లో
నలమటమారు దూరు! జెలియా! యిటు రమ్మని పిల్చు నిల్చు మి
క్కిలి వెత జిక్కు స్రుక్కు వలకేల నొసల్ గదియించు మించి వ
వలగొనుతాపవేదనల వాసి దొలంగి గురుండు వీనుఁడై. 284

చ. జలచరకేతనాబ్జపికచంచనశైలసమీరహంసముల్
వలగొని తన్ను నొంపఁ దల వంచుచు హా! శిఖినేత్ర! హా! సము
జ్జ్వలశశిభూష! హా! ధరణిజాధవసేవితపాద! హా! యధో
నిలయవిభూష! హా! శరదనీలగళా! యని పేర్కొనుఁ శివున్. 285

క. ఈరీతి వగలఁ బొగులుచు, నారీమణియందు మిగుల నాటినమదిచే
నీరము నన్నము ముట్టక, భారముగా నొక్కగతి దివసమెడలించున్.

ఆ. తరణిగ్రుంకెఱుఁగరతమమునల్దిక్కులఁ, గ్రమ్మెఁ జీకురాలరవము లెసఁగె
జారచోరనికరసంచారములుమీఱె, విరహిజనుఁ, నొంపవెడలెమరుఁడు.

క. అత్తఱి మత్తిలుచిత్తజు, కత్తులచే మొత్తఁబడి ప్రకంపితతనుఁ డై
హత్తిసయుత్తలమున నా, బిత్తరిఁ గనుతత్తరంబు పెంపెసలారన్

క. శివపూజోపకరణములు, భవనంబున నొక్కచోటఁ బదిలపఱచి శి
వ్యవితానమునకుఁ జెప్పక, శివమెత్తినవానిపగిది శ్రీగురుఁ డంతన్.

చ. జనపతి విన్న నొ మ్మనుచు జంగమభక్తు లెలుంగఁ జుల్కగాఁ
గసియె దన్నుకొంకు మదిఁ గానక పౌరులు చూచిరేనిఁ ద

న్వానుకొని గేలి సేతు రని వెల్వెలఁ బోవక లజ్జమాని ప
ర్వినతమి నేగె వీటికయి వేగమ తా మును విన్న జాడలన్. 290

క. ఈలీలఁ 'గామకన్య సు,తో లజ్జా' యనెడుమాట ధ్రువముగ నపుడ
బ్బాలామణినావాసపు,టాలయమవయంగఁజనుచునంధతమము చేన్.

సీ. దామెనమోసులు దగిలియించుక మొగ్గి
గడలుపగ్గము లూఁతగా నిలుదుచుఁ
గ్రొత్తయా తనుఁ గని కుక్కలు గురపెట్టి
కఱచునో యని దవ్వగా నరుగుచుఁ
జిరుగువెల్గుఁనుసు గొంచెము దారి గనుపింప
వెసఁ జను చది యాఁటి వెస లరయుచ
నెడనెడ గుడిసెలఁ బడఁతులనుడువులు
విని చెప్పినమాటలో యని తలఁచుచు |కుటిలఁగ

తే. నంధకారంబు గాఢమోహాంధకార, మొక్క మొగివెలిలోఁ గ్రమ్మిపి
రేవుడప్పి చరించెడి నావకరణి, వీడు కలయంగఁదిరుగుచువేసరిలఁగ.

క. ఇట్టిమహాత్ముని కాహా!, పుట్టెఁ గదా చెడ్డవెతలు పొలఁతుక నిఁక గ
న్నట్టగఁ జేయుదు నని దయఁ, జట్టుల పగవానిదెస సిగాపతిదోఁచెన్.

తే. అట్టితఱి బండువెన్నల పట్టపగటి
పరణి గాయంగ నందలిజనము లతని
గాంచి జాతీశుగా నిశ్చయించి పలికి
రొండొరులతోడ నగుచు హాస్యోక్తు లలర. 294

క. ఓహెహా! చూచితిరే యీ, మోహాదివికారదూరు మునిచర్యబుధ
స్నేహార్జనరతుయువతీ, వ్యూహావిముఖుస్థైర్యచిత్తును త్తమచరితున్.

తే. అతను గురుధర్మగుణకాండ యుక్తున కిప్పు
డతను గురుధర్మగుణకాండపాత్రులు నమరె
పీటిలో రాజముఖులు సేపింప సంక
వీటిలో రాజముఖులను వెడకవచ్చె.

ఉ. ఎక్కడ బోయెనో సియమ మెందున డాగెనో మౌనివృత్తి యే
దిక్కున నుండెనో తపము చేసెటఁ డన్నియు నుజ్జగించి మా

చక్కెరబొమ్మకై యిటు నిశాసమయంబున నేగుదెంచె న
మ్మక్క కనంగ నయ్యె నొరపై యిపు డీతని విద్దె యంతయున్. 297

చ. అనవుడు నొక్కచేడియ మహత్తుని మీ రిటు లాడఁ గూడునే?
యని యదలించి చెన్నక గృహం బిడె చూపెద రమ్మటంచుఁ దో
డ్కొని చని నిద్ర చెందుసుమకోమలి లేపి గురుండు వీఁడె వ
చ్చె నసిన నుల్కలేచి వెఱ జెన్నెదురేగి నమస్కరింపుచున్. 298

శా. సామీ! నాయెడ జాలతప్పు గల దేచందంబునఁ వచ్చెదో
యే మీ రంపిన వచ్చి చద్ది డిని భూమీశాధ్యుచే గామిత
స్తోమంబుల్ గొని వీడుఁ జేరి సిల నిచ్చోకార్య మే మన్యమా
సీమం జేరుప మంచు నయ్య యనినఁ సేవింప రాకుండితిన్. 299

చ. అనుచుఁ గరంబు పట్టి వినయంబునఁ దోడ్కొనిపోయి శయ్యపై
నునిచి మనోజకేళి ముచమొంద నొనర్చి నెలంత కొంతసే
పున కిటు వల్కె నాచయినపుణ్యమునం నిను గూడఁ గంటి ని
ట్లనిశము బాయకుండునటు లబ్బకపోయె నిఁకేమి సేయుదున్. 300

ఆ. వీడుపరలిపోవువేళయూ మాకిక, నెలవొసంగి మీరుశీఘ్రమేగుఁ
డవనిపతి ప్రభాతమైన మి మ్మర్చింప, వచ్చు నప్పుడుండవలయునచట.

క. నను జిత్తంబునమఱువకుఁ, డని తక్కడివగల లోచనాంబువ్రలురుల
స్వానితామణికాఁగిటజే, ర్చిన గుండెభిగుల్లుమనఁగ శ్రీగురుఁడనియెన్.

ఉ. కువలయపత్రనేత్ర! నిను గూడి సుఖింపక యున్న నాకు భూ
ధవునిసపర్య యేల? మణిధామము లేల? సమస్తభోగ్యవ
స్తువితతు లేల నీ వరుగఁ దోఁ జనుదెంచెద నీకటాక్షమే
యవిరళవాంఛితార్థముల కన్నిటికిం గురు కాదె నావుడున్. 302

క. దొమ్మరికొమ్మఁ దగుల్కొని, ద్రిమ్మరె నను లోకనింద ద్రెళ్లకు మిదెశీ
ఘ్ర మ్మేను మరలిపత్తుని, జమ్ముగనామాటనమ్మి చనుమనియనుడున్.

సీ. ఒలజాక్షి! పెక్కుమాటల పనియేమి సిందాస్తుతు లాత్మకుఁదగులనేర
వటుగావున ననిత్యమగుదేహమున నంటు సిందకు వెఱవసీవిఁదు దిరిగి
వచ్చునంతకు సిలువఁగనేర్తునే! నిను గలసి రా నీశుండు తలపుపుట్టఁ
జేసె నిక్కార్యము సిద్ధము వలపసి మూనిచితేని మాయాన సక్క

తే. మనుడు నేమియు నన నేర కయ్యగారి
చిత్త మని సమ్మతించి యా చిగురుబోడి
తండ్రిఁ బిలిపించి వార్త యంతయును దెలిపి
వీడు దరలింపు మిప్పుడ వీడ నసిన. 304

క. వీటిజనములకుఁ బయనము, చాటఁబసిచి సకలసస్తుసహితముగా న
చ్చోటు వెడలిరప్పుడ వే, హాటకనగచాపుభక్తుఁ డరుదేఁదోడఁగ. 305

మ. చని కాశీనగరంబుఁ జేర నచటఁ సర్వంసహాభర్త వే
గిన గాలోచితకృత్యముల్ సలిపి రక్తిఁ దేశికాధీశుద
ర్శనవాంఛం జనుదెంచి తన్మణిగృహాస్థానంబునం దాతసిం
గన కెచ్చో వసియించెనో యనుచు దా నల్దిక్కు లీక్షించుచుఁ. 306

ఉ. అచ్చటనచ్చటం దిరిగి యాతనిశిష్యులఁ గాంచి దేశికుం
డెచ్చట నున్నవాఁ? డన మహీధవ! సిన్నటనుండి కాన లే
దెచ్చటి కేగెనో యెఱుఁగ మే మని గుందుచుఁ బల్క వారితో
జెచ్చెర నవ్వనస్థల మశేషముగాఁ గని యందు లేమికిన్. 307

ఉ. నమ్మినచారులం బిలిచి నాగురుఁ డెచ్చట నున్నవాఁడొ శీ
ఘ్రమ్మున గాంచి రండు మణికాంచనవస్త్రము లిత్తు నన్న వా
రమ్మనుజేశ్వరాజ్ఞ బుధ మంతయు నారసి యంచ యొక్కటై
క్రమ్మఱ వచ్చి యం దతనిఁ గానఁగ లేదని తెల్ప నార్తుఁడై. 308

చ. హా! యను సన్మనోబ్జసుహిరా యను నఁట విడి పోవ నీకుఁ జ
న్నే యను నాయెడఁ మిగుల నేరము గల్గిన శిక్ష సేయరా
దే యను నింతవింత గలదే యను నేగతిఁ దాళు దింక స్వా
మీ! యను నెవ్వ రింక గృప సేఁగఁ జాలుదు రయ్య యో! యనుఁ

చ. ఇది గురులింగజంగమమహిష్ఠపదాంబుజసేవనాపథం
బిది నిరపాయము క్తిరజనీశముఖోపరిలబ్ధిసాధనం
బిది నగజామనోహరగణేశమహత్త్వ మటంచు నెప్పుడుఁ
విదితము గాఁగఁ దెల్పి కరుణించు గురేశ్వర! యెందు డాగెనో.

క. ఇటు లరుగుదు ఏని తెలిసిన, నెటుబోవక నీపదంబులే పూన్చుచు ని
చ్చటనిల్తు మోసమందితి, గటకటనను విడిచిపోవఁగాఁ జెల్లాటులాడెఁ.

ఉ. తల్లియుఁ దండ్రియుఁ సఖుఁడు దాతయు దైవము నీవె యంచు నా

యుల్లమునం దలంచి పరమోత్సుకవృత్తి భజింపుచుండు నా
కెల్లడ నైశ్వర్యం బడసియట్టి మనోవ్యథసంఘటించెఁ బో
చెల్లునె రాజసఖ్యము లిసీ యని రోసితివో? దయాకరా!. 312

క. అని పగలఁ బొగులు జననా
థునిఁ గని యొకమంత్రి పలుకుఁ దోఁచక దుఃఖం
ప నగునె తెలియనివాఁడవె
విను మొక్కయుపాయ మిపుడు వినుపింతు నృపా!. 313

క. గురులింగజంగమంబులు,వరికింపఁగ నొక్కఁ డగుటఁ బరమేశ్వరు ద
ద్గురుఁడని పూన్పము జాతీ,శ్వరునర్చించినఫలంబు సమకూరుననన్.

క. మఱి యొకఁడు పల్కు మున్నొక
యెఱుకఁ ముని యొసఁగుమంత్రమే కాదె తుదిఁ
బరిఁ జేర్చె? నతఁడు చెప్పిన
నెఱమంత్రముచేత ముక్తి నిత్యత గనుమా. 315

క. అనవుడు నానియమం బెఱుఁ
గనివారలువోలె పల్కఁగా వగునె? యా
ఘనునిఁ గనుఁగొనినతుది భో
జన మొనరుతు నంచు బల్కుసమయమునందున్. 316

తే. చారుఁ డొకఁ డేగుదెంచి జోహారు చేసి
నేటిప్రొద్దున దొమ్మకవీటితోడ
గాశికాపురి కరుగంగఁ గాంచినాఁడ
ననఘ! జాతీశు ననుడు నయ్యనివిభుఁడు. 317

ఉ. సంతస మంపెవాసికి నసంఖ్యధనంబు లొసంగి భూతలం
బంతయు మంత్రి శేఖరున కప్పనసేసి మితాప్తవర్గుఁడై
భ్రాంతదరీషురీసరిదరణ్యమ్మగంబుల నెన్న కాతఁ డ
త్యంతరయంబునం జనియె నార్తి గురూత్తముఁ డేగుజాడలన్. 318

క. చని కనియె నెదుటఁ గాశిక, ఘనకల్మషధ్వేకనికరగంధవహాశిక
మునిసేవ్యతీర్థరాశిక, వినతాశ్రితభక్తలోకవిబుధవరాశిన్. 319

క. చని పురలక్ష్మీహారం, బన దగుగంగానదీతటాంతికమున ని [న్.
ల్చినవీడుఁజూచ్చిజాతీ,శునిగానరె యనుచు నడుగుచుంజని యొకచో

ఉ. చామయయిుల్లు గన్గొని రసావరుఁ డచ్చట చెన్నసానితో
సామెత గాఁగ నొక్కతళియఁ భుజియించుచునున్న దేశిక
స్వామిని గాంచి మంటి భవసాగరమున్ దరియింపఁగంటి నీ
వే మహితప్రసావ మని యెంతయుభ క్తి నమస్కరింపుచున్. 321

క. డగ్గతి కర మెొగ్గిన నపు, డగ్గురుఁ డచ్చెరువు గదుర నవనతముఖుఁడై
సిగ్గున నూరకయుండిన, పగ్గని ధృతి సతియునని యె ధరణీపతితోన్.

ఉ. ఈయన నన్నుఁ గూడి వసియించుటకై చనుదెంచి నెమ్మదిం
బాయని ప్రేమ నేకమగు భాజనమందు భుజింపుచుండ నీ
వీ మెుడఁ గాంచియుం గొనెదవేని బ్రసావమునఁ గొమ్ము నావు డ
బ్జాయతనేత్ర కిట్లను ధరాధిపుఁ డెంతయు భ క్తి నెక్కుడన్. 323

క. లింగశరీరపుదేశిక, పుంగవుదివ్యప్రసావభోక్తృవి నీవీ
భంగిమదిసంశయించుట, కంగన గణియింపఁజాల! నచ్చెరువయ్యెన్.

క. నామదిఁ దెలియక పలికెదు, కానిత మిబ్బంగి దేశికస్వామిప్రసా
దామృతముకొనక చెననని, యామానవపతిగురునకు హాస్తముసాచెన్.

క. కరమొగ్గినధరణీశ్వరుఁ, గరుణామృతదృష్టిఁజూచి కైవల్యపదా[మిన్
కరసత్ప్రసావమొసఁగిన, బరమామృతమనుచుగొని యెఁబార్థివుఁడెల

క. ఆసమయంబున శైలశ, రాసనుఁ డవనీశుభ క్తి కత్యంతసము
ల్లాసంబు నొందినలినజ, వాసవముఖసురలఁగొలువవాత్సల్యమునన్.

చ. అరుణజటాలి పల్లవము లబ్జవిరోధి ఘటంబు పన్నగో
త్కరము లతావళుల్ గరళకాంతి శిలీముఖరాజి భూమిభృ
ద్వరసుత చేగ మానితతి పక్షిసమూజము గా ధరిత్రికిన్
సురతరుభాతి దోఁపఁ బొడఁజూపెఁ గదతికసీమ నయ్యెడన్. 328

తే. ఇట్లు ప్రత్యక్షమైన సర్వేశ్వరునకు
బుడమి జాఁగిలి మ్రొక్కి యాభూమిభర్త
ఫాలతలమున కెంగేలు కీలుగొల్పి
భ క్తి యొలుకంగ నిట్లని ప్రస్తుతించె. 329

లయగ్రాహి. చండధరదోర్దండవిఖండన! పయోజరిపు
ఖండధర! పక్షివిభుకాండనరకాండా!

కాండపరిశోషణ! కాండజశరాపహార
భండ! శిఖినేత్ర! ఫణికుండల! ధరిత్రీ
మండలశతాంగ! మునిమండలమనోనిలయ!
పాండురశరీర! గణకాండ! భవమేఘూో
ద్దండపవమాన! కరమండితకరోట! ఖిల
తుండిపలభాశిజయ! భంజనవిహారా!. 330

ఆ. అనుచు సన్నుతించుజనపతిఁ గని శర్వుఁ
డాదరించి సీప్రసాదనిష్ఠ
కలరినాఁడ దివ్యయూనమెక్కుమురాజి
తాచలమున కిప్పుఁడరుగవలయు. 331

ఉ. నాపుణు దేవదేవ! గురునాథుకతంబునఁగాదె? నీదుసం
భావన గాంచి తీయెడల భావ్యమె యీఘసుఁ బాసి రా ననక
భూవర! వీని నిన్నుఁ గొనిపోయెద నాఁగ గురుండు చెన్నకఁ
నే విడలే నటన్న నగి నీలగళుం డటు సమ్మతించినన్. 332

తే. ఆసతీమణి యిటు పల్కు నాస పూని
నన్నుఁ గనిపెట్టియున్న మాయన్న యమ్మ
మొదలయిన వీటిజనముల పదలివచ్చు
టుచితమే! యన దరహాస మొనర హరుఁడు. 333

క. గురు రాజ చెన్నకం ద, త్తనకసిజముఖవీటిజనుల స్వర్గవిమానో
త్కరములనిడికొని చనెనీ,శ్వరుఁడరుదుగరజతశైలసదనంబునకున్.

వ. కావునఁ బ్రసాదమాహాత్మ్యం బిట్టిదని మాచిదేవాదిగణంబులతో
సకలేశ్వరమాదిరాజయ్య వివరించుటయు నందఱు నత్యాశ్చర్యంబున!
నతనిఁ బెక్కుభంగులం గొనియాడి నాగమాంబికచే ననుజ్ఞాతులై!
తమతమనివాసంబులకుం జనిరని తెల్పిన నగస్త్యుం డవ్వలికథ యె
ట్లయ్యె నని యడిగిన. 335

శా. విశ్వత్పూర్వసుపర్వవైరిపురపృథ్వీజాతభాస్వన్నభ
స్వదావాహాంకకళాకిరీటపదపూజాశాలి! మూహేశ్వరో
ద్యదావాక్యశ్రవణానురంజితనిజాత్మాంభోజవిఖ్యాత! సిం
హదావారాంగణవేదికాఖిలనరేశామాత్యజాతాంచితా!, 336

క. ఉడ్వధిపముఖీమన్మథ!, రాడ్వల్లభ రాట్ప్రదుర్గరక్షణదక్షా!
పడ్వర్ణమంత్రవపన! సు, రేడ్వై ్యభవ! పద్మభూమహితవాగ్వైభవా!.

పంచచామరము. ప్రభాతిశంబరప్రభూతబంధుకల్పభాకరా!
శుభావహావ్రతప్రతాన! సూరిహృవ్యశీకరా!
విభావరీశఫేచరేంద్రవృక్షదానభూసురా!
ప్రభూతసమ్మదోరుచిత్తపాలితాప్తభాసురా!. 338

గద్యము. ఇది శ్రీమచ్చెన్నమల్లికార్జునకృపాకటాక్షలబ్ధ కవితామాధురీ ధురీణ కౌశికగోత్రపవిత్ర సుకవిజనస్తుత్య పాపయామాత్యప్రణీతం బైనచెన్నబసవపురాణం బనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.



మద్గౌరారాధ్యశి
ఖామణ్యుపదిష్టమంత్రగతపదవర్ణ
స్తోమజప్రకరణరసనా
సీమా! యమృతేశనామసేవితసోమా!. 1

వ. అవధరింపుము కుంభసంభవునకు రేణుకుండు తదనంతరవృత్తాంతం బిట్లని చెప్పందొడంగె. 2

ఉ. ఆగ్రహదూరుఁ డన్యసమయప్రవిదారణశూరుఁ డాత్మవిద్యా
గ్రహణప్రచారుఁ డఖిలామరలోకవిహారుఁ డంబికా
విగ్రహభక్త్యుదారుఁడు వివేకవిచారుఁడు సిద్ధరామయో
గ్యగ్రణి సొన్నలాపురమునందు విలాసగతిఁ వసించుచున్. 3

మ. ఫలకృద్దేశికపాచపంకరుహషట్పాదుండు వేదోక్తషట్
స్థలవిజ్ఞానవిశారదుండు శిఖిగంధర్వాహితారుండు ని
ర్మలకీర్తిద్యుతినిర్జితాద్రిరిపుసారంగాయుధుం డంచు భ
క్తులు సెప్పఁ వినిఁ నాగమాత్మజునిఁ గనోక్యక్ష్మదిం బర్వఁగాన్.

ఉ. ఆణిమమాదియష్టమలమున్నియడంచుచు శాతకుంభమున్
గాణవరాటకంబు సరిగాఁ గనుచుఁ జరియించు సింధురా
ట్త్రాణపదాబ్జసేవకులతోఁ నెడ మించుక లేకయుండు క
ల్యాణపురంబుఁ జేరి హృదయాద్భుతమొప్పఁగఁజూచి మెచ్చుచున్. 5

తే. అరిగి చెన్నవృషేశమందిరము గలిసి
ద్వారపాలకుచేఁ దనవార్తఁ జెప్పి
పనుపఁ జని సిద్ధరామయ్య యనునొకండు
పచ్చె దేవరదర్శనవాంఛ నినిన. 6

చ. అతఁడు మహత్కఁ ఠేశ్వరకృపాయుతుఁడో యఁగుఁగాని షట్స్థల
వ్రతసహితుండు గామి యిట రాఁ జన దచ్చట నుండఁ జెల్లఁ డో
గతి నని నెమ్మదిం దలఁచి గ్రక్కున వేఱొక భక్తుఁ బిల్చి మా
స్థితులను జెప్పి సమ్మతిలఁ జేయుము నే నిదె వత్తు నావుడున్. 7

క. చనియతఁడుసిద్ధరాముని, గనుఁగొనిమీరాకకతివికాసహృదయుఁడ
యై నను జెన్నబసవధీమణి, యనిక్రమ్మఅనిట్టులనియెనతినయమునన్.

చ. అనఘ! ప్రసాదభోగసదయం బిది తద్విశేఁ దీర్చి మిమ్ముఁ గ
న్గొన వీట వచ్చుఁ వచ్చరణకుం జనుఁ డన్న మఁది గలంగి హా
ఘనతరలింగసంగతుఁడఁ గామిఁ గదా యిటు లయ్యెఁ గాన నీ
తని గురుఁగా భజించి యమృతప్రవచిన్న యదీక్ష గాంచెవన్. 9

తే. ఎంతవిజ్ఞానయుతుఁ డైన నిష్టలింగ
ధారకుఁ డితోడ సరిపోల్పఁ దగదఁ టంచు
వేదశాస్త్రము లెఱిఁగింప వినియు నింత
కాల మూరక వృథ చేసి జేల నైతి. 10

తే. ఇపుడు నాభాగ్యవశమున సిందుజూటి
తుల్యుఁ డైనట్టిగురుమూర్తి దొరకె ననుచు
నాత్మ సంతస మందునయ్యవసరమున
భక్తతతితోడ శ్రీచెన్నబసవవిభుఁడు. 11

సీ. చనుదేర రామయ్య కని భక్తి జాగి మ్రొక్కి
కొన లేవనెత్తి కౌఁగిట సమర్చి
యనుభవమంటపంబునకుఁ దోడ్కొనిపోయి
యుచితాసనంబున నునిచి తాను
భక్తులతో మణిభర్మాసనస్థుఁ డై
రామయ్యఁ గని పల్కె రాజయోగ
నిష్ఠాగరిష్ఠత నిరతిశయానంద
పరిపూర్ణనిరుపమభావశుద్ధి
తే. నిన్నుఁ జేరొక్కనుచో నొరు లెన్నఁదగునె?
సదయ! మీరాక చే నేఁడు సుదిన మన్న

సింహధరభక్తలోచనానంగ మొదవె
నసఁగ ముకుళీకృతకరాబ్జుఁ డగుచుఁ బలికె. 12

ఉ. లౌల్యగుణప్రచారు నపిలక్షణయోగవిహారుఁ జారుసా
శీల్యనిదూరు నన్ను శశిశేఖరపాదపయోజభక్తులు
ల్యునిఁ గాఁగ మీ రిపుడు తూఁగి వచించుట దానునందు వా
త్సల్యము గాక నే నవయఁ దవ్రీతనిష్ఠులసాటి వత్తునే?. 13

ఉ. దేవ! మహానుభావ! భవదీయవచోగరిమంబు రిత్తయై
పోవఁగ నేర దట్లగుటఁ బూర్ణకృపావతి. వ్రత్వ్రీసాధసా
ధ్యావహుఁ జేయుమార్ద మిపుఁ డారసి యీరసికాగ్రగణ్యభ
క్తావళిలో నొకండ నగు నట్లగు నన్ను ననుగ్రహింపవే!. 14

చ. అనుడు ముదంబు నొంది దరహాసము మోమునఁ బర్వ సిద్ధరా
మునిఁ గని పల్కు నోకలుషమోచన! నీమది గంటి సంతతం
బును హృదయారవిందమునఁ బూని శివు న్నభజియించుచుండు పా
వనుఁడవు నీకు వేఱె యొకవాంఛిత మేటికి? దీక్షఁ గైకొనన్. 15

ఉ. నావుడుఁ బ్రాఁలింగభజనంబున నెంత సమర్థుఁడైన దీ
క్షావిధి నిష్టలింగధరకాయుఁడు గామి ననూనవీరశై
వావహుఁ డౌనె? కాఁచున దయాపరతఁ భవదీయశిష్యుఁగా
భావనచేసి యక్కొఱఁతఁ బాయఁగఁజేయుఁగదే రయంబునన్. 16

వ. అనిన జెన్న బసవేశ్వరుం డిట్లనియె. 17

క. నీకు గురుత్వము సేయఁగ
నాకొలఁదియె? నిష్ఠగా మనంబున దృఢమై
యీకోరికయే గలిగినఁ
గైకొను మొక్కరుని గురునిగా వీరలలోన్. 18

తే. అనుచుఁ బల్కిన సిద్ధరామయ్య భక్త
సంతతికిఁ జాఁగి మొగ్గిక్కి మత్తాన్వంత మెఱిఁగి
దీక్ష యొనరింపు మని కృపాదృష్టి మెఱయఁ
జెన్న బసవేశ్వరునితోడఁ జెప్పరయ్యా?. 19

వ. అనిన. 20

ఉ. అమ్మాటల్ విని యందు నున్నప్రమథాధ్యక్షవ్రజం బేకవా

ద్య మ్మింపొంద మహాత్మ! రామయకు మీాయండే గురుత్వంబు హృ
ద్యమ్మై యున్నది గాన మీాయనుమతిం దదాజ్ఞంచ చేకూర్చి నై
కొమ్మా యన్న గణాజ్ఞ మీాళి నిడియెం గోటీరభావంబునన్. 21

శా. ఈలీలన్ గణశేఖరాజ్ఞ గొని నీయిష్టంబు చేకూర్తు ర
మ్మా లింగార్చన నేయఁగావలయు లెమ్మా యంచు మున్నట్టు ల
వ్యోళం దీర్పనొనర్చి దీక్ష గొన రేపే మంచి దంచు స్నియో
గ్యాళిన్ గేహ మలంకరింపఁ బనుపన్ హర్షించి చోద్యంబుగాన్.

సీ. సౌరభం బీనుకస్తూరి గేహాములిక్కు త్తియంబుల దేలిమ్రిగ్గుదీర్చి
గోడలుసొగసుగాఁగుంకుమచేఁ బూసిబహువిధచిత్ర రూపములవ్రాసి
పొందుగా వెలిపట్టుచందు వాలమరించినపరత్న మయతోరణములుగట్టి
కవళికా స్తంభముల్ పొదిక్కొన్ననమరించి కేతువులందంద గీలుకొల్పి

తే. మఱియు నివ్విధమునఁ బెక్కు లెఱుఁగు లమర
మంగళప్రదలీలచే మండిరము ల
లంకరించినఁ గని మెచ్చి శాంకరేష్ట
గోష్ఠి నవ్వేళఁ గడపి వేగుటయు నంత. 23

వ. చెన్నబసవేశ్వరుం డరుణోదయంబున మేల్కాంచి నిత్యకృత్యంబులు
దీర్చి సమస్తభక్తసంఘపరివృతుం డై దీక్షాగేహంబునకుం జని తన్మ
ధ్యంబున శాతకుంభచతుస్స్తంభగుంభితంబును బ్రవాళప్రసూనమం
జరీఫలముక్తాదామాభిరామోల్లాభశోభితంబును నానావిధపరిమళో
పేతధూపధూపితంబును గర్పూరదీపదీపితంబును నగుమంటపంబు
గదియం జని యందుఁ బంచవర్ణచూర్ణంబులచే గౌరీతిలకం బనురంగ
వల్లి రచియింపం జేసి తచ్చతుర్దిక్కధ్యస్థలంబుల శాలితండులంబులఁబో
యించి వానియందుఁ బానీయపూర్ణకలశపంచకంబు నిలిపి తత్పశ్చి
మప్రదేశంబునఁ దానుదివ్యసింహాసనంబున నాసీనుండై చతుర్దేశికులఁ
జతుష్కలశంబులయొద్ద నధికారు లయియుండునట్లుగా నియమించి
తక్కినభక్తానీకంబుల నుచితాసనంబుల నునిచి మధ్యకలశంబుగాఁ
గొని వారునుం దానును దత్కలశంబుల గంధపుష్పోదకంబులం
బూజించి తదుపరి నూతనవస్త్రావరణంబుగావించి కాంచనరత్నంబు
లు వానియం దిడి చూతప్రవాళతాంబూలీదళంబులు తన్ముఖంబున

నిలిపి మైదుకలశంబులకుఁ జుట్టి తంతువేష్టనం బొనరించి తత్కలశం
బులుపంచాక్షరిపంచబ్రహ్మమంత్రంబులనభిమంత్రించిధూపదీపాదు
లొసంగి యచ్చటనున్న భక్తపుంగవుల విభూతితాంబూలపూర్వకం
బుగానారాధించి వారిచేదీక్ష యొనరింప ననుజ్ఞాతుండై భేరీవేణువీణా
దిరావంబులు చెలంగ నగ్నికమున్న సుస్నాతుండై భస్మరుద్రాక్షధా
రణం బొనరించి మంటపపూజానంతరంబునవచ్చి యచ్చటవసియించి
సిద్ధరామయ్య డాయం బిలిచిన నతండు పరమోత్సవంబున నరుగు
దెంచి భక్తసమూహంబునకు సాష్టాంగదండప్రణామంబు లాచ
రించి తదనుజ్ఞఁగాంచి గురుపదంబుల కెదురుగా ముకుళీకృతకరుండైయు
న్నఁగృపావలోకనమాత్రదత్తాభిక్తనకర్మంబణంచి మంటపప్రదేశం
బున శిష్యాంబూరాభిముఖుంగాఁగూర్చుండఁజేసి, తాను నుత్తరా
భిముఖుండై తత్కలశోదకంబుల నభిషేచనం బొనరించి శైవసం
స్కారంజేసి వీరశైవదీక్షావిధానంబునఁ దప్పనీక ఫాలసంగతదుల్లేఖ
లణంగునట్లుగా భూతిపట్టంబు గట్టి నిజహస్తస్పర్శనంబునఁ దత్తనుగ
తపంచభూతవికారం బుడిపి పంచాక్షరీమంత్రోపదేశంబుఁ గావించి
మాయామాథ్యాంతాహంకారాదిగుణశిక్షితుం జేసి బ్రహ్మంబును
బ్రహ్మేంద్రాదిలోచనాగోచరుండును సర్వగతుండును నగుపరశివ
మూర్తి నవయవరహితంబును జ్యోతిర్మయాకారంబును సకలమూ
ర్త్యతీతంబును నగులింగమూర్తిగా నియమించి షడ్వర్ణపూరకంబు
గాఁగాంచి యాలింగంబునకుఁ బంచామృతస్నపనంబుగావించిసర్వో
పచారంబులనర్చించి శిష్యమస్తకస్థితకళభావానుగతంబుగాఁగనియా
కర్షించి లింగంబునందు మంత్రోక్తంబుగాఁ బ్రతిష్ఠించి యాలింగం
బాత్మచ్ఛత్రనికరంబునం దుంచి వీని నెడఁబాయకుండుమని యద్దే
వుం బ్రార్థించి శిష్యుం గాంచి లింగమూర్తిం బ్రాణపదంబుగా ధరి
యింపుము ప్రమాదంబుఁజెందెనేని దేహపరిత్యాగం బర్హం బని
తెలిపి లింగాంగైక్యక్రియానిపుణుం గావించి ప్రసాదాంగుంజేసి వా
యుప్రాణసంబంధంబెడలించి లింగప్రాణుఁ గావించి జీవన్ముక్తిహేతు
వీరశైవరహస్యంబు లన్నియుంజెలిపి తీర్థప్రసాదోపభోగుం గావిం
చిన సిద్ధరామవిభుండు పరమానందకందళితహృదయారవిందుం డై

నిత్యనిర్గుణానుపమానంద మయాద్వ్యంతరహిత బ్రహ్మంబగు లింగ
మూర్తినొసంగు గురుమూర్తి యైన చెన్నబసవేశ్వరపదంబులఁ
గెరఁగి దేవ! భవదీయ రుణాపశంబున గురుచరేశ్వరులసపర్య
లొనరింపం గంటి మీప్రసాదంబున కర్మాంశ నైతి భక్తగణంబుల
లో నన్నియ కెక్కితి నని పెక్కుభంగులం గొనియాడుచుండు
సమయంబున నచ్చటిగణంబులు. 24

క. జలజాసనాదిసురలకుఁ, దెలియంగానల గాని దివ్యామృతముం
జలపట్టి కాంచి తౌరా!, భళిరా! శ్రీసిద్ధరామ! పావననామా!. [నఁ

ఆ. మలయజమునఁబువ్వమానికంబునదీప, మమృతమందు జేగహాటకము
బరిమళము చెఱుకునఁ బండుచి త్తరువున, జీవమట్లునిన్నుఁ జెందెదీకు.

చ. అని వినుతింప వారు బసవాధిపుఁ డి ట్లను నయ్యలార! యీ
యనఘుఁడు పిన్ననాఁడె మది కంపని శ్రీగిరినాథు మల్లికా
ర్జునుఁ గొనితెచ్చి యాత్మపురిఁ జోద్యతరంబుగ నిల్వఁగాదె యీ
తనిచరితంబు లెక్కయిడఁ దామరచూలికి నైన శక్యమే?. 27

క. అనవుడు నత్యాశ్చర్యం, బున వారలు చెన్నబసవపుంగవుఁ గని యే
యనువునశ్రీగిరినాథుని, గొనితెచ్చెనువినఁగమాకుఁగోర్కిజనించెన్.

ఉ. ఆవిధ మానతీవలయు నన్నఁ గరంబులుమోడ్చి పల్కి నో
ధీవరులార! తత్క్రమము దెల్పెద నెప్పుడు సొన్నలాపురిం
దా విహరించు నుద్దయ యనఁ భవపాపవపయోజభక్తుఁ డా
పావనుఁ డీతనిం గనియె భర్గజయాప్తి శుభాంగి యందనన్. 29

తే. కాంచి యల్లారుముద్దుగాఁ బెంచుచున్న
నాఁడునాటికిఁ దనయీడుజోడువారిఁ
గూడి వేడుక నాడుచుఁ గొన్ని నాళ్లు
శైశవక్రీడ లెల్లను జఱుపు చుండి. [ముం

క. తలిదండ్రులయనుమతి దూ, డలఁగాయఁగఁ బూనిగొరుపడము చల్లడ
దలకీరకోలకిఱుచె, ప్పలుపిల్లనగ్రోవి యమరఁబోలము దిరుగుచున్.

ఉ. శ్రీగిరినాథుదర్శనము సేయఁగ నేగెదునట్టి సర్వదే
శాగతమర్త్యకోటిఁ గని యచ్చెరువందుచు నంద లీగతిం

బ్రోగులు గూడి యచ్చటికిఁ బోయెదరో యని యెంచి యందు వే
దాగమవేదివైన శరణాగ్రణి నొక్కరిఁ జేరి యిట్లనున్. 83

ఉ. కావటిబొట్టె లేఁడు సొరకాయలు బుట్టలు కంట్లపెద్దులు
న్నోవఁగ వెక్కసం బయినమూటలు మున్నగువానిఁ గొంచు మీ
రీవిధి నెందుఁ బోయెదరో యేర్పడ నా కెఱుఁగంగఁ దెల్పవే
నావుడు మందహాసవదనంబున సిట్లని పల్కె వానితోన్. 84

చ. మునులకుఁ డెంకి భక్తులకు ముంగిటిపెన్నిధి తీర్థకోటికిఁ
జననపుఠావు సర్వసురసంతతినిల్కడపట్టు ముక్తిభా
మినికి నివాసభూమి ఘనమేచకకంఠువిహారదేశమై
ఘనత వహించు శ్రీనగముఁ గన్గొనఁ బోయెద మన్న నిట్లనున్. 85

ఉ. అంబఱు గుంపులై చనఁగ నచ్చట నెప్పని గల్లెఁ బెండ్లికో
బందుగు లున్న వారొ తెల. బల్కుము నావుడు వత్స! తన్నగం
బందు సమస్తదేవనిచయాధిపుఁడై తగుమల్లికార్జునా
ఖ్యేందుకిరీటిఁ గన్గొనుట కేగెద మంచు వచింపఁ గ్రమ్మఱన్. 86

తే. అనియె గిరిమల్లి కార్జునుఁ డనఁగ మునియె
దెవ్వఁడో నేలఱేఁడో యత్తెఱఁగు దెలియఁ
జెప్పవే యని పల్కినఁ జిఱుతవాని
మాటఁ బోఁ ద్రోయఁజాలక మగుడ ననియె. 87

తే. తాపసుండును గాఁడు భూధవుఁడుఁ గాఁడు
దేవతాధీశుఁ డగు మహాదేవుఁ డనిన
సామి! యాసామిరూప మేచంద మొక్కొ
యెఱుఁగుదేఁ దేటపడఁ జెప్పు మిప్పు డనిన. 88

ఉ. కేలను బోటువాలు దులకింపఁ దలం దొగమేలు మేనిసాఁ
బాలున నాలు కెంజెడలపట్టునఁ దొన్కసలాడుచుండుపె
న్జాలు పిఱుంద గబ్బిపొడచాలవన్నె మెకంబుతోలు డా
కాలున గండపెండెపుఁజొకారపుడాలును గల్గు సామికిన్. 89

ఆ. నంది యెక్కుగిత్త నాగులు సొమ్ములు
చేదు మెడను బుసుక చేరు బూది

నుదుట సరులుగొన్న రుద్రాక్ష లెడఁ గల్గు
నయ్య యొరపు డెలుప నలవి యగునె?. 39

క. అనుటయు నాజేజేదొరఁ, గనుఁగొనఁగామనసుపుట్టఁ గావున సీప
జ్ఞనరుగు దెంతుసనుఁదో,డొక్కనిచని కాన్పింపుమనినఁగుట్టునికనియెన్.

చ. అడవులఁ గొండల న్నడిచి యన్నము వేళకు లేక యెండలఁ
బడలికఁ జెందలేవు పసిబాలుఁడ వాపులఁ దల్లిదండ్రులఁ
విడి చనుదేర నీ కగునె? వీఱేఁడిబుద్ధులు మాను మీఁడ నే
దడవు వసించినఁ వరుస దవ్వగు నేగెద నన్న ని ట్లనున్. 41

ఉ. కూడదు దారి కష్ట మని కొంకు జనింపఁగఁ జెప్పకయ్య నా
యీడగుకుట్టి లీవరుస నెంపఱు లే రటు చూడు వారితో
జోడుగ నీపిఱుంద నగుచుం జనుదెంచెదఁ దల్లిదండ్రులఁ
వీడఁగఁజాలు దంతబలువేలువుఁ గన్గొనుభాగ్య మబ్బినన్. 43

చ. అన విని వీని రమ్మనుట కర్హ్యము గా దిది మాన్పఁ గూడ దె
ట్లని మది సంశయించి శరణాగ్రణి యూరక పోవుచుండి ద
న్వినుకొని వచ్చుబాలుఁ గని వీఁ డెటుల న్వీడఁ డంచు నెంచి దో
డ్డొక్కని యలయంగనీక సిరికొండకు వేడుకఁ బోయి యచ్చటన్. 43

వ. తదీయమహిమవిశేషంబు లిట్లని చెప్పందొడంగె. 44

సీ. ఇది తీర్థసందోహ మిదికుండసంఘాత మిదిమంటపవ్రాత మిది వనాళి
యిది గోపురానీక మివినందు లివి భృంగు లికి శిఖావళి యివినంబు
లిది నదీనదజాల మిదిసాల మిటిగంగ యిదిమూలికోత్కరంబివిసరంబు
లివిమునిస్థానంబు లిది పరిషూవార మివి చిత్రకంబులు నివి రథంబు
తే. లివి మహాశక్తు లివి జోతు లివి మఠంబు
లివియ మణిమయపుందంతు లివి కుళంబు
లివి సువర్ణాశ్మసముదయం బివి తటంబు
లనుచు వేర్వేఱఁ జూపుచు నరిగి యంత. 45

సీ. కలితవజ్రోపలకల్పితకుడ్యంబు శాతకుంభ స్తంభసంభృతంబు
వైడూర్యరజతకవాటసందీప్తంబు శక్రాశ్మజాలకసముదయంబు
ఘనధూపపరిమళాక్రాంతదిగంతంబు ప్రాజ్యకర్పూరదీపావృతంబు
నానాదిశాగతమానవాకీర్ణంబు వేత్రహస్తారభటీవిశ్రుతంబు

తే. పటుచతుర్విధవాద్యవి భ్రాజితంబు, వేదవేదాంతపాఠక విలసితంబు
రమ్యవారాంగనాబాహ్యరంజితంబు, నైనశ్రీమల్లికార్జునాలయముగదిసి.

చ. పదిలము గాఁగ రమ్మనుచు బాలకుహస్తము పట్టి యబ్జభృ
త్సదనము జొచ్చి యందుఁ గలసంపడి మెల్లన యోసరింపుచు
న్నుదమున నేగి యీశ్వరునిముంగట మ్రొక్కుచు నిల్చి యీతఁడో
సదయుఁడు మల్లికార్జునుఁడు చక్కగఁ జూపుకుమాఁక! నాప్రభున్.

మ. ఇతఁడా? శ్రీగిరిమల్లికార్జునుఁడు! సామీ! లెస్స బాగాయె నీ
మతిలో నేమి తలంచి దైవమని సంభావించి కాన్పింపఁ జూ
చితి? నే వెట్టిని గాను వేలుపు నిదర్శింపంగ; నాతోడనా
చతురత్వంబులు? చాలు దేవు నిఁక దాఁచంబోక కాన్పింపవే. 48.

వ. అనిన. 49

శా. ఏమేమీకి వెడమాట లాడెదవు వారిచ్చ స్వీకారించ కే
స్వామీ! స్వామి యితండు గాఁ డనుట యేచందంబు? గాకున్న చో
నీమర్త్యావళు లెల్ల భక్తిరతు లై యే తెంచి వాంఛాఫల
స్తోమాపేక్షులఁ గొల్వ నేమిటికి? నీతోఁ జేతునా? మేలమున్. 50

తే. అనినఁ జిఱునవ్వు నవ్వి యో యయ్య! తలఁప
కేరడంబున కీక వేఱె దారి గలదె
బెల్ల మని చోళపిండి చేఁ బెట్టినట్టి
చంద మయ్యెను నీవాఁడు చూడఁజూడ. 51

తే. ఏది? వినుజాలు మొనవాలు నిట్టి కేలు
నేది? తోల్చిన మెడచాఱ యెముకకోర
యేది? నెలకూన సామేన నిడినచాన
యితఁడు జేజేలదొర యని యెటుల నందు?. 52

చ. అనవు డితండు సావయవుఁ డైనతఱిఁ ధరియించుచిన్నె లీ
యనవున నన్ను నీ వడుగినట్లు విభావనఁ గాని కర్మభృ
ష్టిని గనరాదు గాన మదిఁ జేర్పకు సంశయ మీశుఁ డీతఁడే
వినుతి యొనర్పు మ్రొక్కు పద వెట్టితనంబులు మాని క్రమ్మఱన్.

వ. అనిన నచ్చిఱుతం డి ట్లనియె. 54

చ. హరుఁడు మదిం దలంప నొకయాకృతిఁ గన్పడుఁ గర్మభృష్టిచే 54

నసిన వేఱొరితిఁ దగునంచు వచించితిఁగయ్య మున్న యా
దరమున మీఁగ లాడునుడి దప్పగఁ గూడునె? నన్ను మీఁక లి
వ్వారునునఁ బిన్న గాఁ దలఁచి పల్మఱుఁ జిక్కులఁ బెట్టఁ బాడియే?.
వ. నావుడుఁ దజ్జంగమవరుం డతనితోడ. 56
చ. హరుఁ డెటువంటి వాఁడనిన నాకృతిఁ జెప్పితిఁ జెప్పనట్లు యా
స్మరహరుఁ గానుపింపఁ దరమా? మముబోఁటికిఁ ధ్యానగమ్యుఁడై
పరగు నతండె యాత్మ దయ పర్వఁగ సన్నిధియైనఁ గాక యీ
ధరజను లెల్లఁ గొల్చుపరతత్త్వ మిదే యిఁక లేదు కావునన్. 57
ఆ. భక్తితోడ మొక్కుపరస క్రమ్మఱిపోవ, చున్న దీడ నింకనునికిగాదు
పోదమూరికిపుడు వాదులేఁటికిర, మ్మనినసిద్ధరాముఁ డతనికనియె.
చ. దయ జనియించి యాతని కతం డిటు రావలె గాని నీవు ని
ర్ణయముగఁ జూపలేవు గద? నా కట రాఁ బని యేమి? మీరు పొం
డయినను నేను వచ్చి జను లారడి నేయఁగ సిగ్గుఁ జెంపనా?
యయుతసమంబు లైన శివు నారసి క్రమ్మఱి వత్తు నావుడున్. 59
చ. కలఁగుచు జంగమయ్య కనుగందును దుర్గమసీమ డించి యే
కొలఁదిఁ జనంగవచ్చు? ననుకూరిమి మీఱఁగ బుజ్జగించి య
గ్గలముగ మంచలించి కొఱగా దని బిట్టవలంచి యెన్నిభం
గులఁ దనతోడ రామికి నెగు లొక్కును నంచని యేగె నంతటన్. 60
చ. ఇటు తనుఁ బాసి యాశరణుఁ డేగినపిమ్మట సిద్ధరాముఁ డు
త్కటముగ మూర్ఛఁజెంది బెడిదంబుగఁ గన్నుల నశ్రిబిందువుల్
పొటపొట కాఁగనేలపయిఁ బొర్లుచు లేచుచు నుస్సు రంచు ది
క్కటములు చూచి బెగ్గిలుచుఁ గ్రమ్మినశోకముతోడ నాత్మలోన్. 61
ఉ. శర్వునిఁ గానుపింతు ననిజంగమవర్యుఁడు నన్నుఁ దెచ్చి యీ
యుర్వర డించిపోయె నయయో! యిఁక నెవ్వరు? దిక్కటంచులోఁ
బర్వినచింత రాముఁ డటఁబాసి గనుంగొనువారి నెల్ల వే
చార్వునిఁ జూపలేరుగద? యీదరణంబున నంచు నార్తుఁడై. 62
ఆ. గిరులఁ జలుల రుధిరులపీరులఁదగు,తరుల సిరులవలులుదరులఁ బరుల
హరులఁ గరులసరులఁబరగినవనముల, శరధిశరధి వరుస నరసియరసి.
సీ. శారద! కానవే? శారదాంబుదవర్ణ మన్మథ! కానవే? మన్మథారి

శాండిల్య! కానవే? శాండిల్యసుతపాదు బాటల! కానవే? పాటలజటి
వారణ! కానవే? వారణాజినచేలు నమృతంబ! కానవే? యమృతదేహ
స్యందన! కానవే? స్యందనాయితధరు నభయంబ! కానవే? యభయ
తే. రాజవృక్షమ! కానవే? రాజధరుని [హస్తు
బాణభూజమ! కానవే? బాణవరదు
నందిపర్థన! కానవే? నందితురగు
ననుచుఁ గుజముల శివ్రజాడ లరసి మ్రొక్కియు. 64

తే. ఘనుని శ్రీగిరిమల్లి కార్జునుని మీపు
గనరె? శ్రీగిరిమల్లి కార్జునముఁ జూర!
యతులఖర్జూరశిఖరిప్రియాళుఁ గనరె?
యతులఖర్జూరశిఖరిప్రియాళులార!. 65

వ. అని యడుగుచు. 66

క. తిరిగినచోటులెతిరుగుచు,నరసినతృణగుల్మలతలెయరయఁగఁజనుచుఁ
జూరఁబాఱుగుహలె చొచ్చుచు,సిరిగిరిపతిఁ గానలేకచింతిలియంతన్.

ఆ. నడవలేక చిక్కువడి మేనఁ జమటలు
గ్రమ్మఁ బెచవు లెండఁ గంప మడర
నాదరించి జడియ కను వారిసిం గాన
కుండి యొక్కచోటఁ గూరుచుండి. 68

ఉ. అక్కట! జంగమయ్య యరు దందఁగఁ జెల్వినసీదురూప మే
నెక్కడఁ గానునైతిఁ బరమేశ్వర! న న్నలయింపఁ బూని యే
దిక్కున డాఁగితో యడవి ద్రిమ్మరి వేసరినాఁడ నాఁకటం
జిక్కితి దప్పి స్రుక్కితిని నే నొకప ల్కిఁక నైనఁ బల్కవే!. 69

చ. కరుణ దలిర్ప సీవె పొడగట్టెద వందు వచించె మున్న యా
శరణుఁడు నేను జాలిఁబడి సందుల గొందులఁ జట్టు మెట్టులం
దిరిగియు నెల్ల చోటులను దేవరరూపము గాన నైతి నీ
వరవుడ నయ్యెదన్ నెనరు పాటుగ నీ విఁకనైన రాఁగదే!. 70

చ. కటికితనంబునం బసులకాఁపరికట్టుఁడు వీఁ డటంచు న
న్నిటువలె గాసిఁ జెట్టుఁజనునే? తలిదండ్రులఁ బాసి నన్ను మ
న్నుటకు గురుండ వీవె యని చొచ్చితి నీయిలు గాన నింక వే

సట పడసీక నాకనులు చల్లఁగ ని న్నగఁజేయు మ్రొక్కెదన్. 71

చ. నను వెతఁ బెట్ట కిప్పుడ కనంబడి తేని భయంబు మాఱి నే
నినుఁ గొనిపోయి మాకుఁ గలనెయ్యల బంధులఁ దల్లిదండ్రులం
బనుపడవేఁకటాల సిరిఁ బాయనియిందులదొడ్డిమంచలం
దనియఁగఁ జూచెద న్నుడువు దప్ప బిరాలున నీవు రాఁగదే. 72

చ. తడయక రమ్ము ని న్నతిముదంబునఁ దోడ్కొనిపోయి పాలు మీఁ
గడ నెయి వెన్న జున్ను పులఖండము గొబ్బరిపప్పు నానఁబ్రా
లడుకులు తేనె పండు లొడియంబులు పానక మూఁయగాయ ల
ప్పడములు జీటిలా పెరుఁగు పాశము కజ్జము నీ కొసంగెదన్. 73

తే. అనుచు నీరీతి సిద్ధరామయ్య తన్నుఁ
దలఁచి ముగ్ధానులాపముల్ పలుకునట్టి
సమయమున మల్లికార్జునస్వామి నెనరు
దవుల నొకజంగమై వానిఁ దఱియ వచ్చి. 74

ఉ. ఎవ్వఁడ వీవు? కాడుపడి యేకత మేటికి సంచరించె? దీ
వివ్వనసింహగండకమదేభము లాదిమృగంబు లెల్లెడం
గ్రొవ్వి యనేకముల్ తఱుచుఁ గ్రమ్మఱు ని న్నిట డించి పోవుమా
రెవ్వరు? మాకుఁ దెల్పు మిపు డేర్పడ బాలక! యన్న నిట్లనున్.

ఉ. సొన్నలయూరు ముద్దయకు సూనుఁడ దూడలఁ గాయుచుండఁగా
న నొకజంగమయ్య గిరినాథుని జూపెద నంచుఁ దెచ్చి ము
న్నెన్నినవానిఁ జూపిడక యిచ్చట నన్వడనాడి యేగె నే
తెన్నున గాంతు సామి నని ద్రిమ్మరి డస్సితి నెందుఁ గానమిన్. 76

తే. అయ్య! సీవైన నెఱిఁగిన నాతఁ డుండు
చోటుఁ జూపింపు వేలుపుఁ జూపినపుడె
యేలమి నాపయిగోర్పడ మిత్తు సీకు
నమ్ము మనుటయుఁ జిఱునవ్వు నవ్వి హరుఁడు. 77

చ. జడియకు మేల యేడ్చెదవు? జంగమవర్యుఁడు చెప్పినట్టి యా
మృడునిఁ గనంగఁ జేతుఁ గడు మేలగు రాగ కుమార! యన్న న
బ్బుడుతఁడు నెన్నొసల్పుడమిఁ బొంచఁగఁజూఁగిలిమ్రొక్కి వేడుకల్
వడసితివయ్య! మిమ్ముఁ నెడ బాయక వచ్చెద సామిఁ జూపవే!. 78

క. అను డబ్బాలునిఁ దోడ్కొని, చని మల్లేశ్వరమనోజ్ఞసదనసమీపం
బున నిలిచి లోన వసియిం, చినవాఁ డదె చూడు రాజశేఖరుఁడనినన్

క. మును జంగమవర్యుఁడు చూ, పినతలమే యిచట లేఁడు వేల్పాతనిలా
గున ననున్నఁ గాసిఁ బెట్టక, చెనమల్లేశ్వరుని మ్రొంకఁ జెప్పంగదవే! 80

ఉ. నావు డల్లీకజంగమము నమ్ముము నావచనంబు తప్ప దీ
తావున నే పసించుఁ కసుఁదమ్ము లొకించుక మూసి విప్పు మా
దేవుఁడు కానుపించు నని తెల్పి యదృశ్యతఁ బెంద బాలకుం డా
విధ మాచరించి ప్రియ మందుచుఁ గ్రమ్మఱఁ దేఱి చూచినన్. 81

మ. అనఘుం డవ్యయుఁ డప్రమేయుఁ డచలుం డాద్యంతశూన్యుం డనూ
తనుఁ డానందమయుం డగమ్యుఁ డఖిలాధ్యక్షుం డచింత్యుం డవా
మనుఁ డద్వంద్వుఁ డనామఁ డచ్యుతుఁ డసూక్ష్మజ్యోతిరాకారుఁ డా
ఘనుఁ డాభక్తుఁడు చెప్పినట్ల సగుణాకారంబు సంధిల్లఁగాన్. 82

క. కనుపట్టు సిద్ధరామయ, యనుపమమోదమున నీతఁడయ్య! యెఱుఁగఁజె
ప్పినవే ల్పని సాఁగిలి వం, దన మొనరిచి యిట్టులనియెఁ దద్దేవునితోనిన్.

ఉ. ఎక్కడ డాఁగి? తింతపడ వెయ్యెడ నారసి కానవైతి నీ
విక్కడి కింతలో మరలి యెప్పుడు వచ్చితివయ్య! కానలోఁ
జిక్కి యొకండ నే వెతలఁ జెందఁగ నాదగుపుణ్యమూర్తివై
యిక్కరుణాకరుం డభయ మిచ్చుట రమ్మని చూపె మిమ్ములన్. 84

క. కాకున్న నేమి గతి యగు, నో కదయని తిరిగి యటఁగనుంగొన గణవ
ర్యాకృతి యచ్చటనగాఁగ, రాకుండినతఁడుతత్తఱంబగుమదితోన్.

చ. కటకట! మోసపోతిఁ గడె! కన్నులు మూయు మటన్న మూసిన
న్నిట దరిఁ జేర్చు భక్తవరుఁ డిచ్చటి కేగెనొ యేమి సేతు నే
నెటు గనుఁగొందు నింక భ్రమియించి వెసం జనసీక గట్టిగాఁ
జిటుకునఁ బట్టనైతి నని చింతిలుచుండఁ దయానురక్తిచేన్. 86

సీ. చిఱుతనిఁ జేరంగఁ జీరి కౌఁగిట్టఁ జేర్చి
తొడలపై నిడుకొని యొడలు నిమిరి
కూఁకటి పుడికి వైకుంఠాస్త్రఁ డిట్లనుఁ
దనయుని ముగ్ధత్వమునకు మెచ్చు

వచ్చె ని న్నిట దోడి తెచ్చుట కై యల
భక్తు సీకడకు నే బంపినాఁడ
నతఁ డగపడఁ డని యడలకు మని వాని
పైఁ గప్పుకొనుగోరుపటము వజ్ర
తే. కవచముగఁ జేసి యోగవేగములు ఘాల
నయనమును మఱి స్వర్మవేదియు నొసంగి
యింటి కేగుదు గాని నీ యీప్సితార్థ
మింక వలసినయది గోరు మిత్తు ననిన. 87

శా. గౌరీవల్లభ! వాంఛితం బొకటి నే గాంక్షించెద న్నిన్ను నీ
వీరూపంబున నీశుభాలయముతో నీవేళ నావెంబడిన్
మావా రందఱు సంతసంబునఁ గన న్యాయూరి కేతెంచి బ
ల్కారుణ్యంబున నెల్లకాల మట సౌఖ్యం బొప్పఁగా నిల్వవే!. 88

క. ఇది దప్ప వేఱె వాంఛిత, మది లేవన నీశుఁ డనియె నాగతి నీ విం
పొదవఁగఁగోరినకోరిక, లొదవఁగఁజేయఁదగుఁగాననొక్కటివినుమా.

తే. లోకమునకుఁ జూడ నీకు ముఖజంగమ, వరుఁడుచూపినట్టిపగిది నిల్తు
నీకుఁ జూడనట్టి యాకృతి నుంచెద, నసిన సమ్మితించి యర్భకుండు.

వ. గౌరీశ్వరానుగ్రహంబున నసాధారణమేధాయుతుం డై యద్దేవు ని
ట్లని స్తుతియించె. 91

ఉ. ఘాలకృతానుకూల! భవపాశవిమోచనశీల! మహానిహ్మ
ల్లోల! దయాలవాల! హితలోకసుధాశనసాల! కంఠకా
కోల! విధూతకాల! శతకోటిధరాదిసురాళిపాల! స
ల్లీల! శివానుకూల! వినుతించెద నిన్ను దె మల్లికార్జునా!. 92

ఉ. హారదకంద కాదప తుషార పటీర మృగేంద్ర కుంద ఖ
ర్జూర మరాళ వారిజ మరుద్గజ పారద హార హీర మం
దార సమీక జేమన సుధాకర చంద్ర సురేశ్వరరాశ్వ భా
షాగమణీశరాభనిజసంహాననాంచిత! మల్లికార్జునా! 93

చ. అని వినుతించునాతనిఁ బ్రియంబునఁ గన్గొని చెన్నమల్లికా
ర్జునుఁ డను వత్స! నీ కెదురుచూతురు సీతలిచంద్ర లాఘ్ర లొ
క్కనిముష మెండఁ గాఁగ నటు గావున బోవ మటించుఁ దత్క్షణం

బున సిజపాపసేవకసమూహవిహారిణి సొన్నలాపురిన్. 94

చ. కనకమణీమయాలయము కల్పనచేసి తిదంతరోర్వి నూ
తనఘనలింగరూపమునఁ దా వసియించి యమేయభ క్తిభా
జనమగు సిద్ధరామవరు సన్నిధి నుంచి జగజ్జనానురం
జన మొనరింపుచు న్నిలిచె శర్వుఁడు శ్రీగిరినుండు వాడ్పునన్. 95

చ. అటు కనిపెట్టి పౌరజను లంబరు గన్గొని యబ్భ తాత్ములై
యిటు మును పెన్నఁ డిప్పగిది నీమణిదామము గాన లేదు మి
క్కుటమగు కాంతి నల్దెసలఁ గప్పుచు నున్నది చూడుఁ డంచు నో
క్కుట ప్రమదం బెలర్ప గుమిగా గుడిఁ జేరఁగ నేగి యందునన్.

చ. అనుపమలింగమూ ర్తిఁ గని యందలిభ క్తి వసించు సిద్ధరా
మునిఁ దిలకించి యద్భుతము మోదము స్వాంతములందు నొక్కటం
బెనఁగొన నందుఁ గొంత అతివేగమ ముద్దయుఁ జేరఁ బోయి నీ
తనయుఁడు వచ్చినాఁ డనినఁ దత్క్షణమాత్ర వధూసమేతుఁడై. 97

క. భవనము వెలువడి తజ్జన,నివహముఁ జూపించుదారినేసనియెదుటన్
నవరత్నఖచితమైతగు,భవగేహముఁ గాంచిచొచ్చి ప్రబలితమిచేన్.

క. రెండవరుద్రునికైవడి,నుండుతనయుఁ జేర జపమహోత్సుకుఁడై యా
తండు జనసీజనకపద,కొండజముల కెరఁగి నిలువఁ గదుసేడుకతోన్.

సీ. జనకుఁడు గూరిమితనయుఁ గౌఁగిటఁ జేర్చి
నాకులపావనా! నాయశంబ!
నావెన్నిధానమ! నాతండ్రి! నాపట్టి!
నాతపఃఫలమ! యిన్నాళ్లు నన్ను
నెడఁబాసి యెచ్చటి కేగితి? విచ్చటి
కెప్పుడు వచ్చితి? వీఁగు డేమి?
యాలింగ మెక్కడి? దింతయు నేర్పడ
నెఱిఁగింపు మనుటయుఁ జిలుత తాను

తే. వరుసతోఁ గూడి శ్రీగిరి కరుగునాఁడు
మొగలు నగరప్రవేశంబు తుదిగ జరుగు
తనవృత్తాంత మంతయు వినఁగఁ దెల్ప
నెల్లవారలు సంతోషహృదయు లగుచు. 100

తే. భళిర! జితకామ! శాంభవభక్తిధామ!
కమలసుఖధామ! సమదృష్టకాచహేమ!
భువననుతనామ! పరిపంథిసివహాభీమ!
సేవకావలిరామ! శ్రీసిద్ధరామ!. 101

క. బొలుఁడవై యుండియు నీ
లీల మహామహుఁడ వగుట లేశము జెలియం
జాల మయితి మీఁక నీ సరి
యేలోకమునందు నైన నెన్నం గలదే?. 102

వ. అసి యత్తెఱంగునఁ గొసియాడి యేతల్లింగమూర్త్యభిధానం బెద్ది? యసి యంబఱు విచారించి సిద్ధరాముని చేఁ గొని తేఁబడు మల్లికార్జు నమూర్తి గావున సిద్ధమల్లేశ్వరాభిధానం బిడి పోడశోపచారంబులం బూజించి గీతవాద్యాదులఁ గొంతపొద్దు వినోదంబు సలిపి తదనం తరంబ యబ్బాలుం దోడ్కొని తదీయనివాసంబునకుం జని ముద్దా ఖ్యదత్తోచితాసనంబుల నాసీనులై భూతివీడ్యంబులు గైకొని యొం డొరులు తమలోన. 103

మ. ఘనగిరిమల్లికార్జునుని గన్గొని తత్కృపఁ గాంచి యిందుఁ దో డ్కొనిచనుదెంచు వీనిజనకుం డగుముద్దయభాగ్యపుత్తి చె ప్పనగునె? సొన్నలాపురి శుభంబు వహించెఁ బురంబులోని యీ జనులు నిరంతరం బతులసౌఖ్యముఁ జెందుదు రింకమీఁదటన్. 104

తే. ధీరుఁ డై నట్టిపోడ్డల దేవుబాచి
రాజు సౌరాష్ట్రమునను౦డి రాజమాళి
వచ్చెఁ గళ్యాణమున కు మందిరముతోడ
వచ్చె సీతనిభక్తికి మెచ్చి హరుఁడు. 105

వ. అదియునుంగాక. 106

క. శ్రీ మెఱయ మున్ను మైధున, రాముఁడు సిటులాక్షిపాదరాజీవార్చా
కామఁడునగపతినిటుతన, ధామమునకుఁ దెచ్చెఁదద్విధం బెటులన్నన్.

మైధునరాముని కథ.

క. హైమప్రాసాపచర, తోన్నమాస్యాకచవిరాజనుమనస్సుమన
స్త్రోన్నమాయితనక్షత్ర, భీమావతి యనఁ నెడుపురముపృథివీదనర్చున్.

ప. తత్పురంబున. 109

ఉ. ప్రాకటనైజవంశజలరాశివిధుం డోకసోమయాజి ని
ష్టాకలితాత్ముఁ డై తపము సల్పి కులాంగనయందుఁ బుత్రశో
భాకరుఁ గాంచె నీశ్వకృపారతి మైఘునరామనామము మై
నాకుని దోల్లి శీతనగనాథుఁడు గాంచినరీతిఁ బ్రీతిగాన్. 110

తే. కని మనోరథ మీడేరె ననుచు సతియుఁ
దాను సంతోషకలనచేఁ దనరి బంధు
రాజి కొనియాడఁ బతోన్నమయాజి భూత
లస్థసౌఖ్యాప్తి కొంతకాలంబు జరిపె. 111

ఉ. అక్షయు నవ్యయాత్ముఁ బ్రమథాధిపు ధ్యానతఁ గంటిఁ గాని ప్ర
త్యక్షము గాఁగ దివ్యవిమలాకృతిఁ గాంచఁగ నైతి నింకఁ ద
త్ప్రత్యక్షుని జూడఁగావలె నటంచు మునంబున నేగి యాసహా
స్రాక్షిముఖామరాభినుతమౌ శివలోకము జెంవె నంతటన్. 112

క. జనకుఁడు పరమేశ్వరుఁ జెం, దినఫిమ్మటఁ దల్లిఁ బెనుప దినదినమును మై
ధునరాముఁడు ప్రబలుచు హా, యనసక్తక మైనపెపప నంబపసుపునన్.

మ. ఒకనాఁ డాటలకుల్లం గలిసి తా నుద్దండకాంతారభూ
మికిఁ బర్ణేంధనసంగ్రహార్థమయి తాల్మిం బోయి యింవొక్కచో
సకలాండోద్భవసన్నివేశవటవృక్షచ్ఛాయయం దాత్మ ను
త్సుకలీలన్ వసియించువేళ సహవర్తుల్ వేడుకల్ మీఱఁగాన్.114

క. ఒండొరులతోడ దివ్వెల
పండుగ యిదె వచ్చె నింకఁ బదిదినములకున్
వండుదు రరిసెలు గజ్జపు
టుండలు మాయింట ననుచు నొక్కఁడు పలికెన్. 115

క. మఱియొకఁడు పలుకుసన్నపు, నేఱుపగుదుప్పటులుపూలు నేసినయంగీ
లొఱపుగలుగుతలపాగలు, నటవముఱిగొసి తెచ్చునాటికయ్యయటంచున్.

క. మాయక్కలమాబావల, దోయంబులవారినెల్లఁ దోడ్తోరఁగ నే
నాయత్తపడఁగవలెఁ జుం, డో యని వేఱొకఁడు పల్కెఁ నుత్సుకలీలన్.

ఉ. అప్పుడు రాముఁ డిట్టు లను నంగజుఁ గాంచి కుమారులార! మా
యప్పను బావనుం బిలిచి యవ్వెనుపండుపునాఁడు పోవమం

బప్పులు కుప్పతెప్పలుగ బంతిని వారలతో భుజింతుఁ బై
గప్పఁగఁ గట్టి నిత్తు నెసకంబున వారికి సన్నపుట్టముల్. 118

మ. అనినం బక్కన నవ్వి బాలకులు చోద్యం బయ్యె రామయ్య! నీ
వనువాక్యంబులు నూఁయలేని పొలిమే రన్నట్లు సబ్బిహ్మా
రిని నా కింవలు బిడ్డ లన్నగతి నోరీ! నీకుఁ దోఁబుట్టువే
విన మేకైవడి బావ గల్లెఁ? జెపుమా! విందాము నిక్కంబుగాన్. 119

ఉ. అందఱితోడ వంతుకొఱ కక్కను బావను దెత్తు నంటి వీ
రింవలు నమ్మియుండి రిపు డెక్కడనుం డిట వచ్చినారు! మీ
చందము మున్నె యుంగరు మృషావచనంబులు వింతవారికిఁ
బొందెడుఁ గాక మాకు విన యోగ్యముగా దటులైనఁ దెల్పుమా. 120

సీ. మీయక్క యెవ్వరు! మీ బావపే రేమి? వారిదే యూరు? దవ్వు సమీప
మా? కలిగినవారొ? లేక దరిద్రులో? వారిచుట్టంబు లెవ్వారు? వారి
కెంవలు సంతానమేపృత్తిఁజరియింతు? రెన్నఁడుమీ యింటికేగుదెంచి
రెవ్వరు మీ బావ కీష్టు? లాత్మఁడుచదువే పాటిచదివె? నీవిపుడుమాకు
తే. నెలుఁగఁ జెప్పుమటంచు నంవలును నవ్వు
లెసఁగ గుమిగూడి డాయంగ నేగుదెంచి
మాటమీఁదనె మాటగా మఱియు మఱియు
నుడుగ కత్తఱిఁ దటిమి తన్నడుగుటయును. 121

చ. వెలవెలఁబోవ బాలకుఁడు వీఱిడి యై మఱుమాట లేమియుం
బలుకక వారి నెల్ల నెడఁబాసి కనుంగవ బాష్పబిందువుల్
దొలుకఁగ నింటి కేగుచు నెదుర్కొను తల్లిని గాంచి శోక మ
గ్గలముగ నేడ్చినం బెదరి గ్రక్కున నాత్మజుఁ గౌఁగిలించుచున్. 122

ఆ. వీఁపు చఱచి రసుల వెడలునీరము తన
పైటకొంగుచేతఁ బాయఁ దుడిచి
నాకుమార! యన్న! నాతండ్రి! నాకుట్టి!
యేల యేడ్చెదయ్య? యింత వెక్కి. 123

క. అడవిసిమృగములఁగనుఁగొని, జడిసితివో యయ్య! లేక సహచరులటనిన్
స్వాడిచి తమరేగు వెంచితొ!, పడుచుల్లతో నేలసిన్నఁ బంపితిఁదండ్రీ!.

క. ఒడలెఱుఁగక మార్గంబునఁ, జెడుగులు నిన్నివ్వరేనిఁ జెనకిరో! వారిం
దడయకనేశిక్షించెదఁ, గొడుకా!కలతెఱఁగునాకుఁ గొంకక చెపుమా.

చ. అనినఁ గుమారుఁ డిట్లనియె నమ్మ! సహాయులు నే నరణ్యమే
దిని గుమిగూడి యాడుఁనెడ ఁవ్వేల కక్కల బావగార్లర
మ్మనియెద మంచు నంచ ఱన నట్లన నేఁ ఁబలుకంగ లేసివా
రి నెటులఁ చెత్తు వంచుఁ జెలరేఁగి వికావిక నవ్వి రత్తఱిన్. 126

క. అని యతఁ డాడినమాటలు
విని నెమ్మదిఁ బంత నొంది వీని నెటుల రో
దన ముడుపుదు నని యపు డొక
యనుపు విచారించి పలికె నాత్మజుతోడన్. 127

తే. అన్న! ప్రేరితనమున నడవి వడుగు
లాడుమాటల కీవింత యడలె దేల!
తెలియ కాఱడి యైన సందియము దీఱి
వార లడిగినక్రమ మెల్ల నేరుపఱతు. 128

కే. మీాయక్క భ్రమరాంబ మీాబావ మల్లన్న
వారలయునికి శ్రీపర్వతమున
నతిదూర మించటి కష్టైశ్వర్యసంపత్తి
గలవారు బంధువర్గంబు హీమవ
దాదులు సుతులు గణాధిపప్రముఖులు
సకలలోకాధ్యులై జరుగు వృత్తి
లేఱుచేఁ బిలుచుటలే దెన్నఁ డిటు వారి
శ్రీదుఁడు మీాబావచెలిమికాఁడు [చుట్ట

తే. ప్రజ్ఞ వివరింప నేల? సర్వజ్ఞమూర్తి, యరయ నాయల్లునంత వేత్రైన
మేఁడినిను గేలిచేసినహీనవిప్ర, బాలకులకన్న సంతోషభరితుఁడగుచు.

ఉ. బాలకుఁ డిట్లు పల్కి నిదె పండువు డాయఁగ వచ్చెఁ దల్లి! నీ
వేల తనూజ దానిహ్వయవేశ్యలఁ బిల్వఁగఁ బంప! విట్టులం
బోలునె? క్రిందటిం బిలువఁ బోవనియే కడుఁ బప్పు పంపినన్
వీలను నేను వారిఁ బరిలించుకవచ్చెద సత్వరంబుగాన్. 130

తే. వసుమతిని నల్లుఁ దోడ్కొని వచ్చినట్టి
పండుగ శుభాస్పదం బయి పరగు నెందు
నట్లు నేయకయున్న హీ యనుచు నగరె?
పలుచఁగాఁ జూచి మనసాటిబంధుకోటి. 131

చ. అనవుడుఁ దల్లి యి ట్లనియె నన్న! కుమారక! నిన్నుఁ గాంచి నీ
జనకుఁడు చన్నపిమ్మట విచారము చే నిరతంబుఁ దోఁచ కె
వ్వాని నటఁ బంపలే వతఁడు వచ్చుట లేదు తొలంగి నిన్నుఁ బో
వ్మని యెటు నైతు? స్త్రీలు చనునట్టిని గావుగదా? పరాపనుల్. 132

సీ. అది గాక మీ బావ కతులితసంపదల్
గల వట నిట కేల కదలివచ్చు?
నొకవేళ వచ్చినా యొంటిరాఁ డతనితోఁ
బరివార మరుదెంచు బహుళ మగుచు
నంతటి కేరీతి విందు సేయఁగఁ గల
మిప్పూటఁ గుడుచుట కింట లేదు
సాటికిఁ జెప్పులు పెంపఁగవచ్చుఁగాని పో
గులు పెట్టఁగలరె? భూవలయమందుఁ

తే. బూని మున్నూటయఱువదిపుట్ల తండు
లములు పానికిఁ దగువ్యంజనములు గూర్చి
పాక మొనరించి పెట్టి మీ బావచేత
మెప్పుగనే గరికాలుండు మిగులఁ దొల్లి. 133

ఆ. కాన భాగ్యవంతు లైనవాకలతోడ, నెట్లు సాటివత్తు? మీపు పెద్ద
వాఁడవైగణించువచ్చినప్పుడువారిఁ, దోడి తెత్తుగానికూడదిపుడు. 134

వ. అని పల్కిన జననిపల్కులు వెడవెడఁబూఁకొని తన్ను గేలిసేయువిప్ర
కుమారులమాటలుమనంబునఁనాటుటయు నేగతినైనభగినీభావులఁ
దోడితెచ్చి పండువు సేయదుంగాక యని తలంచి యొకతీరున నద్దినం
బు గడపి మఱునాఁ డరుణోదయంబున లేచి యెవ్వరితోడం జెప్పక
మరు లెత్తినకై వడిఁ బురంబు వెలువడి. 135

చ. కరి చమరీ తరక్షు వృక గండక భల్లుక పుండరీక కే

సరి కిటి భూరిమాయు శశ శల్య వలీముఖ కృష్ణసార కా
సర శర భాఖుభు గ్గవయ శాక్వ రాహిష రామ ముఖ్య శం
బరముఖసర్వసుష్టమృగబంధురకాననభూమి ధీరుడై. 136

క. ఒక్కరుఁ డవరక బెవరక, యొక్కడుపైనములుచనుచు నెంతటివవో
యిక్కడికి శ్రీనగంబని, యక్కడియక్కడిజనాళి నడుగుచుఁజని యెన్.

మ. చని కాంచెన్ ధరణీసురాత్మజుఁడు భాస్వన్నభస్థ్రీ శ్రీశైలముఁ
ఘనపాపాటవిలీలముఁ వరదివ్యౌకస్కకామినీక్షేలముఁ
మునిగేయాఖిలతీర్థజాలము సదామోక్షోత్సవైకాలముఁ
జనితాభీష్టవికల్పసాలము మనోజాతారిమున్మూలమున్. 138

తే. కాంచి సంతోషపులకితగాత్రుఁ డగుచు
నమ్మహీధరశిఖరాగ్ర మధిగమించి
యెచట నుంచునో మాబావ యిపుడె వెనకి
వెంటఁ గొనిపోదుఁగాక మాయింటి కనుచు. 139

సీ. రాజతశిఖరేశ్వరంబందు వీక్షించి సూటకేశ్వరునిఁ జేహాంబుఁ గాంచి
గణపతిస్థానంబుఁ గలయంగఁ దిలకించి పంచమతంబులపజ్జ వెనకి
కలితపాతాళగంగాప్రతీరమునఁ జూచి కుండికానిసహాఁబుపండ నెమకి
కోటిలింగాకారకుంభినిఁ గనుఁగొని చంద్రగుప్తనగంబుచాయ నరసి

తే. రమ్యతరశంఖ చక్ర వరాహ బిందు
నారసింహ సరస్వతీ నామతీర్థ
రాజిఁ బరికించి కాంచనరత్నసాల
గోపురంబులు గ్రుమ్మరి పాపఁ డంత. 140

స. మఱియుఁ ద్రిపురాంత కాలంపురీబాలబ్రహ్మేశ్వర సిద్ధమాహేశ్వర
వీరేశ్వర స్కంధసోమేశ్వరప్రసూనాచలసంగమేశ్వరంబు లనుచతు
ర్ద్వారోపదాశ్వమధ్యంబునం గలతీర్థంబులం బరామర్శించి ప్రాకారం
బుం దటీయం జొచ్చి యంతటం గలయం దిరిగి మల్లికార్జునుండెచ్చ
ట నున్నవాఁ డని కనుపడుజనంబుల నడిగి వారిచలన సిక్కువంబు
దెలిసి తదీయాలయంబు చేరంబోయి యచ్చట లింగాకారంబు గాంచి
యస్మదాభవుకాగారం బిదియ యని చెప్పి రిచ్చట లేఁడిదేమొకో

యని చింతించి దూరపథశ్రమంబు నొందినవాఁడు గావున నొక్క-
యెడఁ గూరుచుండి యద్దేవు నుద్దేశించి. 141

ఉ. నిండినవేడ్క దివ్వెలను నిన్గొనిపోవఁగ బుద్ధి పుట్టి నే
నెండకు వానకుం దలఁక కెచ్చట నీవు తోడుగూడి నా
దండ వసించుబాలునకు దవ్వయి తల్లినిఁ గన్గొఱంగి యీ
కొండకు వచ్చి నల్దెసలు గ్రుమ్మరితిఁ నినుఁ గాంచువాంఛచేన్. 142

ఉ. ప్రొద్దునఁ జద్దిబువ్వ దిని పుస్తుకముల్ పడకింటఁ జాటుగా
మిద్దియమీఁద డాఁచి కడినిఁ బడి కేగక యొక్కఁగుండ నే
నిద్దెస కేగుదెంచితి నిఁ కేమియుఁ బల్కక యప్ప నీవు నఁ
బుద్ధొనరించి రం డిపుడ మోదముతోడుత మల్లికార్జునా!. 143

ఉ. మాసరివారు దివ్వెలయమాసకు నల్లుర నాఁడుబిడ్డలఁ
వాసి యెసంగఁ దోకొనుచు వచ్చుచునుండిరి గాన నీవు ను
ల్లాసముతోడ రమ్ము పదిలక్షలొసంగుట నీవు రాక న
న్నాసి యొనర్పఁబోకు కసుగం దని చూడకు మల్లికార్జునా! 144

ఉ. తాను వసించునట్టి పురిదండకు దూరపుఁజుట్టమైన రా
వారఁ దోడితెచ్చి కుడువంగ నొసర్చి బహూకరింతు రె
వ్వారలు నట్లు గాదు ప్రియఁబంధుఁడ నింటికి వచ్చినాఁడ నఁ
గూరిమిఁ గాంచి పల్క వినుఁ గూడునె? శ్రీగిరిమల్లికార్జునా!. 145

క. ఇన్నాళ్లనుండి పిలువక, న న్నిప్పుడు పిలువ వచ్చినాఁడని నాపైఁ
గ న్నెఱ్ఱిసేసినాఁడవొ, గున్నలపైఁ గినుక సేయఁగూడునె? బావా!.

క. మాతల్లి కూఁతు నల్లుని, నే తెఱఁగునఁజూతుననుచు నెప్పుడుగడువాం
ఛాతత్పరయై యున్నది, ప్రీతి యొలంపంగ రమ్ము ప్రియులకు బావా!.

చ. ప్రియమె గణింతు గాని నినుఁబేవ లటంచుఁ దలంచఁబోకు నీ
దయను సమస్తవస్తువులు తక్కువ గావు మదాలయంబునఁ
రయమున రమ్ము నీ వటకు రాకకుఁ దీఱు దటంటివేని ని
శ్చయముగ నిన్ను నే వదల జాగుప నేమని పెక్కుభంగులన్.

ఉ. భూసురవర్యనందనుఁడు బుద్ధికిఁ దోఁచినయట్లు పల్క ది
గ్వాసుఁడు కానరావినీని గాడ్పడి దిక్కులు చూచి బావ నా

వాసి యుఱుంగఁడాయుఁ వనవాసముఁ జేరినఁ జూడఁ డాయి నేఁ
జేసిన నేర మేమి! యని చింతిలి యంబఁ గలంచి యిట్లనున్. 149

ఉ. తల్లిసి నన్ను బంధుల ముదంబునఁ జూడఁగవచ్చు కోర్కి నీ
యుల్లములో జనింపఁ దే? ప్రియుం డెటు లట్టుల నీశ్వ చేయఁగాఁ
జెల్లునె? యత్తవారిగృహసీమలసంపద లెన్ని గల్గినఁ
ఫుల్లసరోజలోచనలు పుట్టినయిండ్ల కాసఁ జెందరే?. 150

క. పేయప్ప! నీశ్వ బావయుఁ, బాయుక నాతోడ దివెలపండువ కీటు ర
మ్మా యనుచుఁ బెక్కుభంగులఁ, దానోడకపిలిచిపిలిచివారలుపనకున్.

క. పొడ్డచూపయుండిన న, బ్బుడుతఁడునే నింటి కెటుల పోఁగగు వీరిం
దొడుకొని యేగక నాసరి, పడుచులు నను గేలిచేసి పకపకనగఁగాన్.

క. సరివారు తన్నుఁగనుఁగొని, పరిహాసము చేయువారిపలుపురినమవఁ
ధరబ్రదికియుండుకం టెఁ, మరణం బేమేలటంచుమది నిశ్చలుఁడై. 153

చ. అలశిఖరాగ్ర మెక్కి తనయప్పను బావను నెమ్మనంబులో
నిలిపి సహాయబంధుజననీగృహపట్టణవాంఛ లేని-యుం
వలఁపక నిల్చి యొక్కబెడికంపుజఱాం బరికించి చూచి ని
శ్చలమతి చానిలో నురుగ శంకరుఁ డంబయు నంతలోపలన్. 154

క. ఇరుగెడల నిలిచి పంఁటలు, కరములుఁ బట్టుటయుఁ దిరిగికమలాంకముఖీ
పురుషులనిరువురఁగనుఁగొని, పరమాశ్చర్యంబునొంది బాలకుఁడనియెన్.

ఉ. ఎక్కడనుండి వచ్చితిరి? యెవ్వరు మీరలు నన్నుఁ బట్టి? మా
యక్కయు బావయే కరుణ యాత్మఁ దలంచినవారు కాదు వెం
టెక్కినకూర్మి మీకు జనియింపఁ బనేమి? విడుండు ప్రాణముల్
దక్కగొనంగనేని నిటు తప్పక నే నన నవ్వి వానితోన్. 156

క. పరమాదరంబున గిరిజ యిట్లనియె పల్కె
మామముద్దుతమ్ముఁడ! మేము నీకుఁ
బరులమా? నీయక్క భర్గుఁ డాంబ నేను మీ
బావ యాతం డిదె తాఁవు మాకుఁ

బృథిఁ నీవు జనించుటిదప ని న్నెన్నఁడుఁ
గాఁడలే కటు గాన నేఁడు గనుటు

తెలియంగఁజాలమైతిమి సోమయాజిపు
త్రుండు భీమాశతినుండి వచ్చి
తే. నాఁడు నేఁ డన విని చిన్న వాఁడు బ్రీమసి
యెంటి నెక్కుడఁ దిరుగుచు నున్న వాఁడో
యనుచు నీకొఱ కందంద నరసికొనుచు
వచ్చి కనుఁగొంటి మిచ్చట వత్స! నిన్ను. 157

చ. అన వినునంతలోనఁ బ్రమదాంబుధిఁ దేలి కుమారుఁ డంబప
ద్మనజయుగంబుమీఁదఁ దనఫాలము సోఁకఁగ వ్రాల నవ్వుచుఁ
నెనరున గ్రుచ్చి యెత్తి ధరణీధరసంభవ నీదుబావకుఁ
వినుతి యెనర్పు తంబి! యన నీలగళుం గని సాఁగి మ్రొక్కినన్.
ఉ. నవ్వుచుఁ గౌఁగిలించి కరుణారస ముప్పతిలంగఁ గూఁకటిం
దువ్వుచు జెక్కు గీటుచుఁ గుతూహల మొప్పఁగఁ బల్కి నన్న మీ
యవ్వకుఁ దెల్పి వచ్చితివొ యూఁగ నెలుంగఁగనీక వచ్చితో
యెవ్వరుఁ దోడు లేక భయమేది యొకండపు రాఁగ జెల్లునే? 159
ఉ. వచ్చితి మేలు చేసితివి వారె కనుంగొను మేనయల్లు రా
వచ్చుచు నున్న వారు గణపాలకముఖ్యులు వారిదండలఁ
వచ్చెదుమూఁక పారిషవవర్గము మత్ప్రియనోటి వీవు మ
మ్మిచ్చ వలిన్వఁ బూచితిగదే! మనిలోనికొఱంత తీఱఁగాన్. 160
క. దుర్గమకంటకకర్కశ, మార్గశ్రమ నీఱఁ నిల్వుమా మత్సుతసం
సర్గుండవై యిచ్చట సుఖ, పర్గంబులఁ జెందికొన్ని వాసరము లనన్. 161
చ. చిఱుతఁడు పల్కఁ సిచ్చట వసింపఁగ వచ్చితినయ్య? నిమ్ము నం
దఱ మనివేడ్కఁ బండుపటినంబునకుం గొనిపోవ వచ్చితిఁ
గుఱుచగ నన్నుఁ గన్కొనక కోమలి నీవు దనూజు లాప్తు లి
త్తఱిఁ బయనంబు గంటు ప్రమదంబున. మామకరాజధానికిన్. 162
క. మాదాయాదులు బంధువు, లాదివ్వెల కాత్మసుతల నల్లుండ్రను స
మ్మోదమునఁ దోడితెత్తురు, కావన కటుమీరురండు గ్రక్కునననినన్.
క. ఎడలేదు దివెల నడుమనె, గడుచు నిమిషమునఁ జేరఁగాలే మీయేఁ
డుడుగుమునఁ చ్చెదుపండున, కెడపక యాటకేగు వెంతు మింపఱిపనినన్.
చ. విని చెగ డొంది బాలకుఁడు వీడలఁ దోడ్కొని వత్తు నంచు నే

బనిగొనివచ్చి రా మనిన బంధువు లెల్లను గేలి సేయఁగాఁ
జను టుచితంబె? యంచు హరిసాయకపాదములందు వ్రాలి మి
మ్ము నెటులన్నెనఁ దోడికొని పోవకమాన నటన్న నవ్వుచున్. 165

ఆ. అట్టులైన నీమహావాంఛ యీరీతిక, చెఱుప నేల నిమ్ము చిఱుత! ప్రమథ
సమితిమత్కు-మారకసము డయు మేనును, వత్తుమని యేఁగరుణవఱలనిచట.

చ. తనసుతు లోగిట నెవ్వకి తల్లి దిగుల్కొని పల్లికూటమం
దునఁ దిలకించి బాలకుఁ డితోఁ డఁ యీడుచు నుండెనేమొ రాఁ
డసి చని వాడవాడల భయాకుల యై కనుఁగొన్న వారి నా
తనయుని గానరే? యసుచుఁ బప్పక వేఁడుచుఁ గాన కార్తయై. 167

చ. కనుఁగవ నశ్రుబిందువులు గ్రమ్మగఁ బొంపయుఁ బంబు వోట్రిలం
బనువునఁ జెమ్మట లొవ్వఁగ దారిఁ దూలఁగ వ్రాలి లేచి నా
ఘనధనరాశి! పుత్ర! చనఁ గారణ మేఁ? మసి పెట్టి పల్చి మా
నిని దనయింటి కేగి మది సిండినదుఃఖముతోడ నెంతయున్. 168

వ. అన్న పానంబులు విసర్జించి దినదినం బొక యుగంబుగాఁ గడుపుచు
నుండి యొక్క-నాఁడు తనమనంబున గిరీశ్వరుం దలంచి. 169

ఉ. పో రుడుపంగ నేఁ బలుకుబూటక మెల్ల సిబద్ధిఁ జేసి యే
దారిని బోయెనో సుతుఁడు దాఁ చగ నాఁకట నెంత సోలెనో
ఘోరవనీ మృగాళిఁ గని కుట్టిడు నెమ్మది నెంత జంకెనో
నేరక మోసపోతిఁ గరుణింపుము శ్రీగిరిమల్లికార్జునా! 170

చ. నినుఁ దనబావఁగాఁ దలఁచి నేస్తులతోఁ గడుఁ బంతగించి నా
తనయుఁ డమాసపండువకు దంపతుల న్మముఁ దోడిదెత్తు నం
చనుకొని వచ్చెనేమొ కరుణాకర! శ్రీగిరినాథ! వాఁడె సీ
యనుఁగుమఱంది వానికి దయామతితోఁ బొడచూపవే వెసన్. 171

ఆ. ప్రియునిఁ బాసి చాలపేవఱికంబునఁ, దగిలి వీఁడె వెన్ని థాన మనుచు
సంతసించియుంటి సకలదుఃఖంబులు, మఱచి నేఁడు వెతలమఱుగపడసె.

ఉ దీనశరణ్య! నాదువులదీపసుఁ గ్రమ్మఱఁ గానుపించి నా
మానసశోకవేదనలు మానపవే యని కన్ను మోడ్చి లో
ధ్యానము సేయఁ దత్క్షణతి కత్తఱి స్వప్నమువోలె భ్రాంతిమరీ
మానినితోడఁ గూడి గిరిమందిరుఁ డద్భుతజంగమాకృతిన్. 173

క. సాక్షాత్కరించి సతి నీ, విక్షేపము మాన్పుకొఱకు విచ్చేసితి నే
దక్షమఖశిక్షకుఁడ నీ, బుక్షేశ్వకవదన భ్రామరీరమణి సుమీ. 174

చ. పొలఁతుక! నీవు పుత్రునకుఁ బూర్వము చెప్పినరీతి నప్ప బా
వల మని యేము గన్నడినవారము వానికి నేతదాకృతిఁ
వలనుగ వాసితో నిటకు పత్తుము రేపె యటంచుఁ బల్కఁ గ
న్నలువలు విచ్చి వారి నట గానక విస్మయమంది యాత్మలోన్. 175

ఉ. ఎంతకృతార్థనైతిఁ బరమేశ్వకవర్మన ముబ్బె నేఁడు నా
చింతలు దీఱె నింక శశిశేఖరుఁ డెప్పుడు వచ్చునంచుఁ ద
ద్భాఖ్యంతిన యుండె నచ్చట ధరాధరచాపుఁడు బాలుఁ గాంచి య
త్యంతకుతూహలంబునఁ గరంబునఁ జేర్చి చెచ్చెరన్. 176

క. మాపగుపట్టణమున కిదె,పోద మనుచుఁ బలికి ప్రమథపుంగవసుతభా
ర్యాదులతోనప్పుడుకా,కోదరభూషణుఁడు సత్కృపోన్నతమతియై.

ఆ. మాయనియ్యకొలిమదిలోనసంశయం, బొవవనీకవానియూరుఁజేర్చి
కన్ను గలిపి మీరలున్న తావిదెకదా,యన్ననిదియెనాపుడభ్రుఁడలరి.

క. పదపద ముంవర నని చే, వదలిన వేగమున నేగి బాలకుఁ డంబా
పదయుగమునకెరఁగినన,మ్మదవతియాశ్చర్యమోదమానసయగుచున్.

చ. కనుఁగొని గ్రుచ్చియెత్తి సుగంధక ! నాకులదీప! వచ్చితే
యన గుడిలోనఁ జూడు మదె యప్పయు బాయు వచ్చిరంచుఁ బ
ల్కిన సుతుమాట కర్ణములఁ గీలొక్కనునంతనె మేను పొంగ నే
గనుకల సిక్క మచ్చోఁ గటకంటుఁ జూచెప నంచుఁ జెచ్చెరన్.

చ. ఎదుకుగ నేగి శంకరగిరీంద్రసుతాదులఁ గాంచి భక్తి నెం
పొదవఁగ నాత్మ మ్రొక్కి వినయోక్తు లెలర్పఁగఁ దోడితెచ్చి త
త్పదమలదృష్టిఁ బ్రభునసంపద లచ్చెరు వందఁ జేయ న
మ్మదవతి నైజభర్తృమణిమందిరమం దొకచక్కఁ మక్కువన్. 181

సీ. అందఱు సుచితాసనా ీనులుగఁ జేసియర్ఘ్యపాద్యములిచ్చియంబికేశ్వ
రాదుల కతిభక్తి సభ్యంజనమొనర్చి నలుగులు నలిపించి జలకమార్చి
ధౌతవస్త్రంబు లాదటుఁ గట్టఁగా నిచ్చిరాజవదుపచారరాజఁబూన్చి
పంచభక్ష్యంబులుపాయసాన్నాదికంబులుపద్రసోపేతముగనుభర్తృ
తే. పాత్రములఁ నించి యూరగింపఁగ నొనర్చి

గంధ కర్పూర తాంబూల కనకరత్న
భూషణాంబరముఖస్తుపుండ మొసఁగి
సంతసం బందుచుండు నాసమయమందు. 182

ఉ. తొల్లి కాననంబున రాముని గేలిసేయువిప్ర బాలకు లవ్వేళ యతం
డింటికరు వెంచుట కర్ణాకర్ణికగా విని నేఁడు పండువకు మాయక్కఁ
బాలఁ దోడితెచ్చితివే? యని మంచిం త మని యంకటు గుసిగూ
డివారియింటి కరుదెంచి కమనీయకనకరత్న మయసౌధతోరణవితర్ది
కాదుల నవలోకించి లోపల నసేకజనకేళికలం బొకర్ణించి బహిర్ద్వా
రకవాటంబులు మూసియుంట నవ్వలి కరుగునుపాయంబు లేకతిమ
గం జనుదెంచి తవ్వృత్తాంతం బంతయు నిజపిత్యబంధుసఖాదులకె
ఱింగించిన వా రచ్చటికి వచ్చి సిజంబుగాఁ గని యిది యెవ్వికతం
బో కేవలపరిద్రుల కట్టిభాగ్యం బబ్బెనని సందేహాంబు నొందుచుండు
నవసరంబునఁ ద్రికాలవేది యగునొక్కయోగిపుంగవుఁ డారామ
య్య బాలునతోఁ బంతగించి భ్రమరాంబామల్లికార్జునుల నప్పబా
వలనుదోడితెచ్చి విందువెట్టుటయుఁ బ్రమథసుతాదులతో నప్పుడు
వారియింట నీశ్వరుం డుండుటయుం జెప్పిన నత్యాశ్చర్యప్రమోద
మానసు లై యయ్యుమామహేశ్వరులకు థ్యానపూర్వకంబుగా
నమస్కరించి సిజనివాసంబులకుం జనిరి తదనంతరంబ 183

ఉ. అత్తకలాక్షి గాఢపులకాంకురసమ్మదబాష్పనేత్రయై
చిత్తజవైరిపాపసరసీజములం బ్రణమిల్లి యాత్మలో
జూత్తిలుభక్తిచే మృదుసచోగరిమం బమరంగఁ బల్కె లో
కోత్తర! వామదేవ! శివ! యోగిహృదాలయ! మల్లికార్జునా!. 184

చ. పురహర! యెంతభక్తసులభుండవు బాలుఁడు గోరునంత నా
కరయఁగ నేఁడు నీ వనుఁగుపట్లుఁడ వైతివి లోకమాత భ్రా
మరి వరపుత్రి యయ్యఁ దరమా యిఁక మత్సృతంబు లెన్నఁగా
సురలసునైన నిట్టు పొటచూపుట చోద్యము గాదె! శంకరా! 185

చ. అని వినుతించుచున్నఁగమలారిశిఖామణి యాప్మృతిక్ష పయ
వననిధిఁ దేల్చి భక్తగణవర్యుఁడు మైధునరా మనాఁ దుక్ష
జననుతశీల వీవు దివిజవ్రజ మక్కజ మంది చూడ నీ

తనువులతోడ నండు సుఖదాయమత్వమందుఁ జేరఁగాన్. 186

క. జా గింక నేల పుష్పక, మాగతమై యున్న దెక్కుఁ డని వారి న్నే
వేగ గొనిచనియెఁ దత్పురి, కాగమవేద్యుండుజగములచ్చెరువందన్.

తే.పరికటితంబగు మైధునరాముచరిత, మెలనిఁజదివినవిసినవారలకుమల్లి
కార్జునస్వామికరుణాకటాక్షకలన, నైహికాముష్మికఫలంబులంబడఁగలు

తే. అనుచు మైధునరాముని యద్భుతంపుఁ [గు.
జరిత చెప్పఁగ వినఁబడు సకలమనుజ
రాజి తిలకింప నీసిద్ధరాముఁ డిపుడు
మల్లికార్జును దేఁ గంటి ముల్ల మఱర. 189

వ. అని యతనిప్రభావంబు గొనియాడి ముద్దయ్యచేత ననుజ్ఞాతులై భక్తపుంగవులు నిజనివాసంబుల కరిగిరి గావున సిద్ధరామయ్య మహత్త్వం బిట్టిదని చెన్నబసవేశ్వరుండు చెప్పినఁ బత్నభాసదులత్యంత సంతోషాబ్ధిఁ దేలుచుండి కయ్యవసరంబున రామయ్య నీజదేశికపాదపద్మంబులకుఁ గ్రిమ్మఱఁ జాఁగిమ్రొక్కి దేవా! యిష్టలింగప్రభావం బానతీవలయు నని వేఁడిన యచ్చటిశరణులయనుమతిం గాంచి శిష్యునకు నాగమాంబాత్మజుం డిట్లని చెప్పందొడంగె. 190

మడివాలు మాచయ్యకథ.

సీ. భూరమణీశిరోభూషణం బన ఖ్యాతిఁ
బరగు నొప్పరిగె యస్పవరంబు
నప్పురంబునఁ గళాధరజూటపదలగ్న
మానసుం డతులసన్మార్గవర్తి
యూఢవీరభద్రశివతారుం డయో
నిజాఁ డింద్రియవ్రజనిగ్రహుండు
భవిజనదూరుండు పండితనుతభక్తి
మహితుండు మడివాలుమాచిదేవుఁ

తే. డతులలింగధారణావాప్తికోరి, కొన్ననాథుఁ డనెడుఘనునిఁ జేరి
భక్తితోడమ్రొక్కి పరమాత్మ! మద్గురు,స్వామి! దీక్ష నేయవలయునాకు.

ఆ. అనిన నతనిభక్తి కలరి దేశికవర్యు, డట్లసేతుఁగాక యసన మ్రొక్కి
స్వామిమూలమైన శాంభవలింగంబు, నిమ్మునావు డతఁడు సమ్మతించి.

ఉ. ఒకొ్కకలింగమూర్తి సిది యోగ్యమె? నీ కని చూప సీతఁ డం
దొక్కటియైనఁ దాలుచుట కొప్పకయుండిన వేసరిల్లి పెం
పెక్కుఘరట్టు మొక్కటి మహీజను లక్కజ మందఁ జూపి యా
యక్కజమైనలింగము ప్రియం బగునే? కొన నీకు నావుడున్. 193

క. క్రమ్మఱ మొక్కెద గురువర!, యుమ్మహనీయమగులింగ మిట్టిం బగు నీ
విమ్మనిన నవ్వి వేదో, క్తమ్ముగఁ దల్లింగ మపుడు ధరియించుటయున్.

చ. ప్రకటితభ క్తిఁ గైకొని యురమ్మునఁ దాల్చి సమస్తభ క్తరా
ణ్ణికరపదాంబుజాతములు సెన్నుదు రంటఁగ మ్రొక్కి సిల్చి కా
యక మొక టేను గోరితి మహోత్సల సన్నిధి నెట్లనఁ గదా
ధికులమలీమసాంబరతతిఁ బరిశుద్ధిసిఁ జెంప జేయఁగాన్. 195

క. అని పల్కి భ క్తసమ్మతిఁ, దనగురుచేనపుడు భస్మధారణమై నిం
చినవీరభ క్తిఁ దత్పర, మునఁ గొన్నిదినంబు లుండిమునమున నంతన్.

ము. బసవాధీశ్వరుఁ జూచువేడ్క మదిలోఁ బర్వంగ నేతెంచి భ
క్తసమూహంబున కర్చ లిచ్చుచు నమాత్యశ్రేష్ఠుఁ డర్చించుచుం
త్యసపూజారాధనఁ గాంచుచుఁ శరణజాతం బెన్నఁ గళ్యాణమం
పసపూస్తాపింబకసన్నిధిం దతులచర్యస్థాపనం బర్తించుచున్.

క. లేపకమున్ను మేలుకొని వేఱొక రేవున కేగి భ క్తవ
త్రస్తాపతి గుంజుచో నతనికా? మెయరాపిడి యంచు నొక్కెడ
నెవుని నుంచి సూత్ర మెడఁ ద్రివ్వకయుండ ధరించి పూర్ణస
ద్భావ మనుతత్పరం బగుచు వాలుచు మ్రొమ్మునసీసుఁ గ్రమ్మఱన్.

చ. అటు ధరియించి యాటుపసనావళు లన్నియు నేర్చి హర్చి యొ
క్కటి బలుమాట వీఁకమెయిఁ గట్టుక మూఁపున వాల్చి వచ్చుచో
గటకపువీథులందు భవికాండము ముట్టినఁ ద్రుంతు నంచు ను
త్కటముగ ఘంట వేయుచు నకంపనుఁడై మఱి మేగి యచ్చటన్.

తే. లీల మహుఁగులు గట్టించువేళ జంగ
మంబు లడిగిన నిష్టాంబరంబు లిచ్చు
నెడప కాస్త్రములవార లడుగ వారి
బట్ట లర్పించు లింగసంపద దలిర్ప. 201

గ. అటు లుండి యొకనాఁడు హరభ క్తవస్త్రముల్

గొసతెచ్చుచో భవిమనుజుఁ డొక్కఁ
డంట నెరము గుమ్మి యాకసంబునఁ గెగఁ
జిమ్మిన నవ్వార్ధ క్షితితలేశ్వ
రుఁడు విని కోపంబు వొడమ వాని వధింపుఁ
డని మావతులఁ బంప నరిగి మత్త
కరి దీకొలుప దాని ఖండించి యాదోర
ణులఁ జంప భీతి బిజ్జలుఁడు బసవ
తే. సచివుప్రేరేపణంబున శరణ మడుగఁ
గరిని భవి మానతులఁ బ్రదుకంగఁజేసి
చాల దృష్టాంతములు చెల్పి సచివవర్య
విమలమానసయుతునిఁ గావించి యంత. 201
తే. అలఘుఁ డొకనాఁడు హొల్లిట్టియట్ల యేగి
లింగ మెప్పటిపాద నుంచి లీలఁ గాయ
కంబు సేయుచునుండంగఁ గష్టకర్మ
చిత్తు లొకకొంద అది చూచి చెలఁగి నగుచు. 202
చ. తిరుగటిచాయి ప్రాణమగు దేవుఁ డటంచు ధరించి మోయఁగా
బరుఁని వేత యుంచి సరిబత్తులు గాంచిరయేని యెగ్గుసే
తు రనుచుఁ ద్రాడు గట్టి నివి దున్నిన నేమగునొక్కొ? చాకి యి
ప్పరసున నంచు హేళనపుఁబల్కులు వల్కి దురాత్ములత్తఱిన్.
చ. మఱుఁగుగ గుంజపుంజములమాఁటునఁ దారి స్వకార్య మోఘనుం
డెఱుఁగక యుండ సూత్రమున యేతరలై తెగఁ గోయ నెత్తురు
ల్వొరగలువాఱె నీశరణులల్లభుఁ డప్పుడ చాకిబండపై
నోఱగి గతాసుఁడై శివనియోజితమానసుఁ డయ్యె లీలచేన్. 204
ఉ. అట్లగుటన్ దురాత్ములు భయాకులులై వెసఁ బాఱ నప్పు డా
చుట్టిన నాల మేపుపడుచుల్ గని యమ్మత మంది యిచ్చటం
బుట్టనివింత పుట్టె నని బోరన నేగి నృపేశుసన్నిధిం
గట్టులు గాఁగ నిల్చి యనుకంప జనింప వచించి రీగతిన్. 205
గీ. అయ్య! మడినాలు మాచిదేవయ్య యిపుడు
బట్ట లుదుకుచు నున్నచో బాము గాము

తెవులొ యేమాయమో మదిఁ దెలియ దహహా!
యేమి సోఁకెనో జీవంబు నోటుపడియె. 206

చ. అని విసిపింప బిట్టులికి హా! మడివాలుమహాప్రతాప! స
జ్జనుత! భక్తిసంచరణ! సంయమదేవ! భవత్పదార్చకత్వ
మను విడనాడ నీకుఁ దగునా? కఱకంఠునిఁ జెంప నంచు లో
చనముల బాష్పముల్ దొరుఁగఁజాలవగ స్వ్రిలపించుచుఁ బడిన్. 207

ఉ. అచ్చట లేచి భక్తనివహంబులు దుఃఖము నొంది తోడ రా
జెచ్చెర నేగుదెంచి గతడీవితుఁడౌ మడివాలుఁ గాంచి యా
సచ్చరితాఢ్యుఁ డిట్లు గతసంజ్ఞవహింపఁగ నేమి హేతువో
యిచ్చుఁ దలంపరా దనుచు నీపల నావలఁ జూడ నొక్కచోన్. 208

తే. తెగినసూత్రంబు పోవ లింగదేహ వఱిద
బాఱురక్తప్రవాహంబుఁ జేటి చూచి
యద్భుతం బంచి యచట నున్నట్టిభక్త
వరులతోఁ నిట్టు లనియె నబ్బసవవిభుఁడు. 209

ఉ. జీవము లింగమందుఁ దనుచేష్టలు భక్తసపర్యలందు సం
భావన చేసి యంశుకసమాజము భావన మాచరించుచో
నూ వినయంత నాత్మకతినోన్న తఃక్షమ దాఁకి నొచ్చునో
దేవర యంచు గుల్మవసతిఁ దనరించి వృథాంతరంగుఁ డై. 210

క. గాత్రమునకులింగమునకు,సూత్రమువగిలించియున్న చోఁటులఁ జేఁ స్వం
డోత్రైవ్యనడచేఁదచ్చివ,సూత్రంబటుగాన నితఁడసుప్రకుఁబొనెన్.

క. దేహము లింగము సూత్రం
బూహింపఁగ నొక్క టగుట యురి త్రైవ్యటయున్
దేహం బాక్తంబు ప్ర

వాహంబుగ వెడలెఁ ద్రాఁటిలన భయదమై. 212

ఆ. ఇట్టులుండవలయునిష్టలింగానుసం,ధాన మనుచు మరల పద్ధుణంబు.
గలయఁబోఁచి మనసుస్మరభక్తాంఘ్రి, జలముభూతిసైనిఁడల్లునంత.

క. బిట్టుల్క నిదుర తెప్పిఱి, నట్టులవడి లేచి దెసదుటిహారణములలోఁ
దొట్టినమునమునగనుఁగొని,చట్టనమాచయ్యనతులుపలుస్రచుపనలోఁ.

క. దివమున నెన్నఁడునిద్దుర, పవులుటనే నిటులుఁగనిట్టితఁడస్మృతిచెడి యి

బ్బువినొరుగు లేవిహేతువొ, శివశివయనితలఁచివారిఁజేరివచించెన్.

క. మీరంపతిచ్చటికిరాఁ, గారణమే? మెచటికైన గమనోన్ముఖులై
కారుణ్యంబున నసుఁ గన, నీరేవున కీపుడు పూసి యేలెంచితిరో!. 216

సీ. అనవుడు బసవేశుఁ డాదియా సభ్భక్తు లేకవాక్యంబుగా నిట్టులనిరి
మాచయ్య! ఫలులునీమహిమగానకలింగసూత్రంబుగోసినధాత్రినీవు
ద్రెల్లుట విని వచ్చి ధీరభక్తులకృపాగ్రమ్మఱు బ్రతుకుని న్గంటిమనఘు!
నీకు నీవే సరి గాక లోకంబున మాబోఁటిభక్తుల మహిమ యెంత

ఆ. యనుచుఁ బెక్కువిధులఁ గొనియాడి యవనత
వదనుఁ డైనమాచకరుఁడు దారు
సకలసంభ్రమముల సదనంబులకు వచ్చి
యుక్తభక్తిరక్తి నుండి రెలమి. 217

క. మడివాలుమాచిదేవుని, సడిసన్న చరిత్ర మినిన చదివినవారల్
జడజాతసంభవాదులుఁ, బడయంగా రానిముక్తిఁబడయుదు రెలమిన్. 219

వ అదెయునుంగాక. 219

హొళికమారన్న కథ.

మ. అకలంకోజ్జ్వలలింగమూర్చనరతుం డంహోవిదూరుండు శ
ర్వ్యాకథాసారనిమగ్నచిత్తుఁ డచలేంద్రాతీతధైర్యుండు స
ర్వ్యాకళాపారగుఁ డాత్మలింగగురుచర్యాయుక్తుఁ డార్యుండు హొ
ళికమారన్న యనంగ భక్తహితసల్లీలాఢ్యుఁ డొప్పున్ రహిన్. 220

శా. ఆసిష్టానిషి భక్తిమార్గరతిఁ గల్యాణంబునం దుండి లిం
గానందంబుగ దండనాథకృషి కధ్యక్షత్వముం బూని స
ర్వ్యానీకంబు ఫలింపఁజేయు చొకనాఁ డంభోజబంధూదయం
బైనవ్వేళఁ బొలంబుఁ జేరి చతురాశాన్వేషియై యత్తఱిన్. 221

ఆ. నడిమిమంచె మెక్కి యెడిసెలఁ దోల్గొని, చుట్టువాలునట్టిపట్టగముల
విసఁగవేయబాహువిన్యస్తలింగమ్ము, వస్త్రయుతముగాఁగవదలిపడియె.

క. శివలింగము ధరఁదొరఁగిన, భవిమారుం డతఁడు మున్నె ప్రాణంబులుత
ద్ధువనంక చేర్చెఁ గాపున, బవిహతగిరివోలె మంచెపైఁబడెనంతన్.

చ. తనపతికాక జాగయినఁ దర్వ్యమదామణి చింతచే శివా
ర్చనసమయంబు వచ్చెఁ బతిజాడ కనంబడ దయ్యె నంచు వే

చసి పొలిమేరచేనినడుచక్కఁ వసించినమంచెపై గతా
సునిఁ బతిఁ గాంచి యప్పుడె వసుంధరఁ ద్రెళ్లి విహీనజీవ యై. 224
వ. అంత. 225
ఉ. అచ్చటిచేనికాఁపరులయం దొకఁ డంతయుఁ గాంచి చెచ్చెరఁ
వచ్చి విలాసగోష్ఠి గణవర్యులతోఁ గొలువిచ్చియున్న భా
స్వచ్చరితుం గృతజ్ఞు బసవప్రభుఁ గాంచి నమస్కరించి వా
క్రుచ్చఁగలేక కొంతవడిఁ గొంకుచుఁ గొంకుచు నెట్టకేలకున్. 226
ఉ. ఇట్టుల పల్కఁ దేవ! బసవేశ్వర! మారన నేఁటిపొద్దునఁ
బిట్టులఁ దోల మంచెపయి నిల్చిన నిల్వునఁ ద్రెళ్లిచచ్చి న
ప్పట్టున వాసియా లటకు వచ్చి కనుంగొని ధాత్రిఁ గూలె నే
ష్టిమహాద్భుతం బెచట నెన్నఁడుఁ జూడఁగలేదు నావుడున్. 227
చ. విని బసవేశ్వరుండు కడు విహ్వలతన్ సభ నున్నభక్తులం
గనుఁగొని యెన్నఁ డిట్టిగతిఁ గంటిమె? వింటిమె? యంచు వారితోఁ
జని పడియున్న దంపతులచంపముఁ గాంచి మదిం గలంగి లో
చనముల బాష్పముల్ దొరుఁగ సంగయదేవుని సంస్మరించుచున్.
క. తనతోడం జనుదెంచిన, ఘనభక్తులయాననములు గని వీరలు తి
ట్టినఁబడుచాడ్పునమృతిఁ జెం, దినకత మేమొకొయటన్నఁ దెలియకవారల్.
క. గా మడఁచలేదు పాపపుఁ
బా మంటెను గాదు కాదు పటురోగగుణం
బీమాడ్కిఁ జంపె ననియెడు
సాములఁ గని యపుడు మిండసంగయ యసియెన్. [నునే?
క. ఈమహితలింగదేహులఁ, గామంటునె? దుష్టపన్నగము మూర్కా
యామయముఁ జెంపనేర్చునె?, యేమియుఁగాదింకనొక్కటేప్పఁడవిన్నఁడీ!.
సీ. అనఘుఁ డీతండు పార్శ్వనాథలింగంబునందుఁ గూరిచి శివానందలీల
గాయకం బీరీతిఁ గల్పించుకొనియుండె సిప్పుడీతనిలింగమెడలిపోయె
దానితోఁ బ్రాణముల్ దలఁగెదత్సతితనజీవంబు ప్రియునంటఁ జేర్చిపడియె
నింతయు నిజ మని యేర్పడ సంగయ్య పలికిన నచ్చటిభక్తుఁ డొకఁడు
తే. కడియ నేతెంచి మారన్న కంఠమందు
లింగమూర్తిని గాన కబ్బంగి భక్తి

వరులతోఁ జెప్పి తానును వారు మంచె
చుట్టి వెనకిన నందొక్కచోట నంత. 232
తే. ముడిపచలువస్త్రమున లింగమూర్తిఁ గాంచి
బసవదండేశముఖులు సమ్మదము దొలుకఁ
దెచ్చి పూజన్న గారిసంపిటిని గట్ట
నంతలో నిద్ర తెప్పిఱిసినట్లు లేచె. 233
క. లేన సతి లేచె లేచి గణాసీకముఁ గాంచి యిరువు రద్భుతమతులై
యీసెలపున కింపఱు నిట, రా నే? మని తలఁచి బసవరాజున కంతన్.
ఉ. మారన మ్రొక్కి యిట్టు లను మాయెడఁ గూరిమిఁ జేనుఁజూడఁగా
మీ రిట వచ్చుట న్మదికి నిక్కిలి సంతస మయ్యె సామి! నా
నేరిచినట్టు గాచితి వనీమృగ చోర పతంగబాధలం
జేరఁగ నీక యన్నఁ బ్రహసించి యమాత్యవరేణ్యుఁ డి ట్లనున్. 235
చ. వరతపపుణ్య! యిచ్చటికి వచ్చుట చే నరయంగఁ గాదు నీ
తపనియు నీవుఁ ద్రెళ్లినసథం బిపుడే విని వచ్చి చూచి యీ
శ్వాకగతజీవుఁ డీతఁ డని సంగయ తెల్పిన జాతిపడ్డశం
కపని భవచ్ఛరీరమునఁ గట్టి సజీవుఁడ వైతి నంతటన్. 236
తే. ఇన్ని దినములు నీసత్త్వ మెఱుఁగ నైతి
శరణసంతతిలో వన్నెఁ బరగి తౌర!
యనుచు వినుతించి యఖిలభక్తాలిఁ గాంచి
బసవనామాత్యచంద్రుండుఁ బ్రమద మెసఁగ. 237
మ. పలికెఁ బొపురె! మారయాఖ్యునిమహత్త్వ మ్మాతఁ డిష్టంబుగఁ
దొలఁగఁ జీవముతోన పాసె మరల న్నాలొక్కల్ప జీవించె భూ
తలమం దెచ్చటఁ గల్గునే? యిటుల తత్తన్నీవ్రతంసంబు ని
శ్చలభక్తానుగచర్య లెక్కయిడ శక్యం బౌనె? హాగ్గానికిన్. 238
సీ. అనవుడు మాపిరాజయ్య యిట్లను బసే
శాధిప! లింగంబునందుఁ బ్రాణ
ములు చేర్చు టఖిలభక్తులకు నైజమె వీసి
భామినీచర్య చెప్ప నగుఁ గాక
విగతజీవుం డైనమగనిఁ గాంచినమాత్ర

నిద్రయో రోగమో కాద్రవేయ
వంశమో యని మదిఁ దా నించుకేసియు
సంశయింపక యసుసమితి విభుని
తే. యందు సంధించి వేమృతిఁ జెందె నహహా!
యట్టిపరమపవిత్ర యిం కెందుఁ గలుగు!
నన్న బసవన్న యీశ మాచన్న బుద్ధి
నన్న నీశన్న మహిమాఢ్య లున్న వారె?. 239
తే. అసిన నమ్మాట మంచనసంగయ్యగారు
విని బసవని దొడఁ గసి యిట్టు లనియె మాది
రాజు పల్కినపల్కుల రాజ! ధరఁ బ
తివ్రతాధర్మ మిందు సందియము లేదు. 240
క. ఈమ్మార్గ మిష్టలింగులు, క్రమ్ముదు రెటులన్న మారగణ్యుం డి
ష్టమ్మునకై పార్థివ్మరె, యిమ్మానినియేలచ చ్చెఁ?సిష్టము గలుగన్. 241
తే. అసిన బసవయ్య విస్మయం బంది ధర్మ
సూక్ష్ములఁ దెల్ప సంగ! నీసోమ్మ యయ్యె
నాగురుస్వామి సంగయ్య వే గణింప
నిన్నుఁ గొనియాడ నేజాడ నేర్చువాఁడ. 242
క. అని యాతని వినుతింపఁగ, ఘనిమాచయ భక్తవరుల వీక్షించుచు నూ
తనమేయాతనిచరితం, బనిశముబసవేశుఁ డెఱుఁగఁడాయెనెమునులాన్.
తే. నాపు డందొకకారణుండు దేవ! సంగ
మయ్యచరిత మ దెట్టిది? యానతీయ
వలయు ననవుడుఁ దద్భక్తవరుని గాంచి
చిత్రముగ మాచిదేవయ్య చెప్పఁదొడఁగె. 244
ఉ. శ్రీతుహినాద్రిజారమణసేవకపాపవసమగ్రసారతుం
డీతఁడు యీశ్వరంబున మహిష్మమహేశ్వరభక్తి సల్పుచుఁ
భూతలమందు భక్తిగతిపోషణ మొప్పఁగఁ బుట్టి లోకవి
ఖ్యాతి నెసంగునట్టి బసవాధిపుఁ గన్గొనువాంఛ చెందినన్. 245
తే. అనఘ! కల్యాణపురిఁ జేర నరుగునంత
సంగమేశ్వరునందు నా సంగమేశు

రాక బసవేశ్వరుండు చర్మన మొనర్చి
యెదురుగాఁ జని యడుగుల కెరఁగి భక్తి. 246

ఉ. ఇంటికిఁ దోడి తెచ్చి మణిహేమమయాసనమందు నుంచి ము
క్కంటినిబోలెఁ బూన్చి సుమకార్ముకసంహరతుల్య! నేఁడు నీ
వంటిమహాత్ముఁ డిచ్చటికి వచ్చుటచే శుభముల్ ఘటిల్లెఁ నే
మంటి నటించుఁ బల్క వినిమానసమందు ముపంబెలర్పఁగాన్. 247

తే. ఖ్యాతియో లేక భక్తిసమేతుఁడో ప
రీక్ష సేయంగవలె నసి వృషభమూర్తి
గాంచి దరహసితాననకమిలుఁ డగుచు
సంభమును విన మిండసంగయ్య యనియె. 248

చ. బసవమహాప్రధాన! శివభక్తినిధాన! కళావధాన! సం
తసమున వారకుంచరవనాసురతానుభవాప్తిఁ గోర మా
నస మటు నిష్టలింగభజనం బొనరించుచు నున్నప్రొద్దు లే
దెసకము మీఱఁ గేళి నటియింపఁగ మా కటుఁగానఁ జెచ్చెరన్. 249

శా. నాలింగం బిపు డీవు చేకొన మహానందంబు మీఱంగ ష
ట్కాలం బర్చన లిచ్చి యేమఱక వెంటం దత్పరిసావంబు త
ర్కాలాతీతము గాకయుండ నతిసౌఖ్యం బొప్ప మా కన్నవే
పౌలోమీవరముఖ్యదేవసుతచిద్వ్యాపారపారంగతా !. 250

చ. అనిశము లింగమూర్తిఁ దనువందు ధరించుట గాక వీడఁగాఁ
జనునె? యటంచు నీమదిని సంశయ ముంచకు మేడ నున్న నా
మనసు మదీశు నేమఱదు మర్కట మెందు నటించు చుండనట్లు
దనుఁ దనపట్టి వీడనివిధంబున నాశ్రితలోకపాలకా !. 251

తే. కనుఁగొనఁగ నింద్రియములకుఁ గారణంబు
మానసం బింద్రియము లెటు మఱియు నేమి?
మనసు లింగమునందుఁ జెందనిసపర్య
యోటిభాండంబులో వారియోజఁ గాదె?. 252

చ. అన బసవండు మొక్కి వినయంబున ధీనిధి! మీయభీష్ట మే
యనువున నుండు నట్లు యగు నన్న గళస్థితలింగమూర్తి నా
తనిగళమందు నుంచి ప్రమదంబున సంగయ యేగునంతఁ దా

దిన మతఁ డాజ్ఞ యిచ్చినగతిఁ శివలింగము బూజసేయుచున్. 253

తే. తత్ప్రసాదంబు వెలకొమ్మఁ దగిలియున్న
భక్తవర్యుని కతిభక్తిఁ బంపుచుండె
నంత నొకనాఁడు శివకథాసాక్ష్యగోష్ఠి
మహితగణవర్యులను భవనమంటపమున. 254

క. వసియించినవారలతో, బసఁడు గూర్చుండి పిదపఁబట్టిన మధ్యా
హ్నసమయమగుడాచరలిం, గనపర్యలొనప్పలేచి గ్రక్కునఁజనియెన్.

చ. చని కడువేడ్కఁ దత్క్రియము సర్వము దీఱిచి వేగవచ్చి యా
ఘనులకు మ్రొక్కి సిల్వ గణకాండము కన్గొన నెమ్మనంబునం
గినుక వహించి యిట్టిశఠ నీ వెటు పోయితి వన్నఁ గొంకుచున్
వినయము మీఱ ని ట్లనియె వేదహరాపరమూర్తి వారితోన్.

ఉ. సంగయదేవుఁడై పరగు సంగయదేవుసిలింగమూర్తిక్రి
సంగతిఁ బూజనావిధు లొసంగఁగఁ బోయితి నన్న నంబికా
సంగగణాళి హాసము లెసంగఁగ హా! వెలయాలిఁ గూడునా
సం గమనించువారికిఁ బొసంగఁగ నేర్చునె? లింగలీనతల్. 257

తే. హరుఁ బ్రమాదశంబున నైన నపుఁడు
వాసెనేనియుఁ బ్రాణముల్ వదలఁగలయు
ననుచు శ్రుత్యాగమంబుల వినుచుఁ బ్రాణ
లింగముల వేఱుసేయుట లెస్స యగునె?, 258

క. అని యాతని నిరసించుట, విని బసవామాత్యవరుఁడు విహ్వలభావం
బున నేమియు నన నేరక, మనమునఁనొచ్చుకొనెవారిమాటలకంతన్.

సీ. ఖరకరుం డుపరదిగ్గిరిఁ జేరుతఱి భక్త
కథితతత్త్వప్రసంగంబు వినుచు
నుండి యమాత్యుండు నిండసంగయలింగ
పూజాసర మప్పుడే బోవఁగలయు
మున్నేగుటకుఁ గోపమున నొందు భక్తాజ్ఞ
మీఱుట భక్తికి మెచ్చు నెంచ
దనుచుఁ గొంత విచార మొనరించి యాయుద్య
వృషభక్తి వీరికిఁ దెలియుఁగాక

తే. యసి తలఁచి యొక్కపరిచారు నపుడు వీలిచి
పాసఁగ దిప్పుము లింగంబు పూజసేయఁ
బంచభక్ష్యాన్నములు వేగ కొంచుఁబోయి
యిట్లు దెల్పకి సంగయ్య కిచ్చి రమ్ము. 260

క. అసి యచటిభక్తకార్యులు, వినఁ బల్కినతఁడు నగుచు వేగమెదోరచె
ప్పినగతిననర్పితాన్నము, గొనిచనిసంగయ్య యదుఁగొంకకిలువన్.

చ. కని తల యూఁచి యాతఁడు మొగం బటు త్రిప్పి యనర్పితాన్నమున్
దిను మని పంచెనే? బసవధీమణి యంచు వచించి తోన మే
దిని గతజీవుఁడై పడఁ బది క్షేఁగందుచు వేగ గ్రమ్మఱం
జని పరిచారుఁ డాక్రమము సర్వమమాత్యునితోడఁ దెల్పినన్.

శా. ఆమాట ల్విని మున్ను తద్భనుసి నిందాలాపముల్ పల్కు వా
రేమీ? యింతటిమాట పుట్టె ననుచుఁ హృష్థులఁ విస్మయో
ద్దామవీక్షలు గ్రమ్మ శ్రీబసవరడ్డండాధిపుం గాంచి భ
క్తామర్త్యాగమసంగమేశ్వకునిమాహాత్మ్యంబు నిం తయ్యెనిన్. 263

క. కాలము చప్పఁగ నియ్యక
నీలగళుప్రసాద మూను నియమము గానఁ
వాలె దినకరుఁడు నియమం
బాలన యగునో యటంచు నసున్నలఁ బాసెన్. 264

చ. ఇంతమహాత్ముఁ డౌట మును నెన్నఁ డెఱుంగమిఁజేసి యింద్రియ
భ్రాంతుఁ డటంచు సింక్యముగఁ బల్కితి మీకలుషంబు వాయ దా
నంతయుఁ బాయ దేమి గతి యీ నికమా కిసి మ్రొక్కి గంగమా
కాంతుఁడు పల్కెఁ దద్గణనికాయముతో వినయం బెలర్పఁగాన్.265

చ. అలఘుకృపాత్ములార! వినుఁ డాతనిభావము తేట తెల్లగాఁ
దెలిసియు నన్ను వంచనకుఁ దెచ్చుటకై యిటులంటి రైన సి
ప్పలుకుల కేమి యిప్ప డలభక్తులలింగముఁ బూన్చి కాలమ
గ్గల మరుగంగనీక కటకంబు బసాపమునఁ గొంచు భక్తిచేన్. 266

ఉ. అంకజు మాతఁ డున్న వెఱయాలిగృహంబున కేగి వేఁడినం
బొంచిసి బ్రాణము ల్నిలుచు భోగ్యశరంబుగఁ బత్ప్రసాద మిం
పొంక గ్రహించు నంచు శరణౌఘము సమ్మతి నొంచఁజేసి యా

చండమునకా సభక్తుఁడయి సంగయలింగముపూని చెచ్చెరన్. 267

తే. తత్ప్రసాదంబు భర్మపాత్రమునఁ గొంచు
భక్తసంఘుంబు దానును బసవవర్యుఁ
డరిగి గతజీవుఁ డైనసంగయ్యఁ గాంచి
విస్మయానందములు మది వెలయుచుండ. 268

శా. ఓరా! యెంత మహాత్ముఁడీతఁ డని డాయం బోయి నేలోడ్చి చే
వా! రక్షింపుము సంగమేశ్వర! కృపావర్ధిష్ణుభావంబుచే
నేకంబుల్ సయిరించుమంచుఁ బసుఁ దా నిందించుకొంచుఁ సుధా
ధారం బైనమహాప్రసాదము గణాధ్యక్షాజి చే నత్తటిన్. 269

ఉ. ఆతనియంకమం దునుచునంతనె చెప్పరి లేచి భక్తరా
జ్ఞాతము గాంచి యచ్చెరువు సంభ్రమ మొప్ప నమస్కరించి కా
లాతిగమంబు గాక మును పొందుప్రసాదసుఖంబు నొంది వా
క్పాతురిఁ బల్కెఁ బత్కసుమసాయకసంహరభక్తరాజితోన్. 270

చ. అనఘతరాత్ములార! వెలయాలికృహమ్మున కిట్లు మిమ్ముఁ బో
లినఘను లేగుదెంచు టిది లెస్సగునే? మముబోఁటిదౌష్ట్యభా
జనులకుఁగాక యంచు నెకసక్కెము లాడిన లజ్జ నొంది భ
క్తనిచయ మెల్ల నొక్కనుడిగాఁ బలికెఁ గురుభక్తియుక్తమై. 271

ఉ. సంగ! దయాంతరంగ! విలసద్గురుసాధపయోజభృంగ! మా
తంగనిశాటనాహితమతక్రమవర్ధనచంగ! సత్ప్రసా
దాంగ! సభానుషంగ! సమదాదితిభంగ! సమస్తభక్తరా
ట్తుంగ! యశోవినిర్జితవిధుత్రిదశాగభుజంగ! పుంగవా!. 272

క. త్రైకాలికవిజ్ఞప్తియుఁ, బ్రాకటలింగానుయోగపద్ధతి గణనీ
షాకలన యెంచిచూడఁగ, మీకే తగుమింతసంగ! మృడుగుణసంగా!.

ఉ. సీమహిమావళుల్ వెలియఁనేరక నోరుకొలందిఁ బల్కఁ మా
తామసవాక్యముల్ సయిఁచి దాపునఁ జేర్చి కృపాబ్ధిఁ బేల్చి నే
కామవికారదూర! యని కమ్మినవేడ్కఁ నుతింపఁ దద్గణ
స్తోమముఁ గాంచి భక్తి మఱిఁ దొల్కఁగ సంగయ పల్కెఁ మెల్లనన్.

ఉ. పావనులార! మీచరణభక్తుఁ న న్నొఁ చెడ్డఁ జేసి మీ
రీవిధిఁ బల్కఁగాఁ దగునె? యెందును భృత్యులు తప్పఁ ద్రొక్కినం

గోవిదు లైనవార లిది కూడనిత్రో యని శిక్ష చేసి త
ద్భావము భక్తికిం జూసిపి దాపుగఁ దీయుట ధర్మమేకదా!. 275

వ. కావున భవదీయపాదసేవకుండ నైనన్నుఁ గరుణాకటాక్షవీక్షణంబు
లంగాంచి కృతార్థుం జేయుం డని నమస్కారపూర్వకంబుగా విభూతి
తాంబూలంబు లొసంగి బసవేశ్వరునిభక్తినిష్ఠల కలరి యతనిం బె
క్కుభంగులం గొనియాడి యంబఁజూపీడ్కొల్పి తొల్లిటియట్ల యను
పమ విలాసంబున నుండెఁ గావున మిండసంగయ్యమహిమం బిట్టి దని
మాచిదేవుండు వినుపించుటయు నచ్చట నున్న శరణపుంగవు ల
త్యంత సంతోషితస్వాంతు లై యతనిం బేర్కొని యగ్గింపుచు
మాకన్న చే ననుజ్ఞాతు లై బసవేశ్వరసహితంబుగా నిజనివాసంబుల
కరిగి యెప్పటియట్ల సుఖం బుండిరి. 276

క. హాలికమారనచరిత త్రి, కాలము పరియించునట్టిఘనుఁడు వహానదృ
గ్ఫాలునికృప గనుఁ గాలం, గాలునిరూపమున బొమ్మగట్టి ధరిత్రిన్.

కమలవ్వ కథ.

వ. అదియునుంగాక.

278

శ్రీ. కడు నొప్పునీపురిఁ గమలవ్వ యన లింగ
సన్నిహితప్రాణ సదయహృదయ
భవిపరాఙ్ముఖ భక్తపాదార్చనాసక్త
సదయ నిర్మలశీల సరసవచన
నేశ్యాకులోద్భవ విజ్ఞాననిధి రూప
లావణ్యసీమ యం హోవిరామ
యనుచు నన్నియ కెక్కు ననిశంబు బసవేశ్వ
రాదులతోఁ బ్రసాదామృతాబ్ధిఁ
తే. దేలుచును దత్త్వగోష్ఠిఁ బ్రార్థించి దినుచు:
ద్రివిధలింగార్చనాసక్తిఁ దేజరిలుచు .
నతత మంగవికారదూరత వెలయుచు
యుక్తవర్తనఁ జరియించుచుండె నంత.

279

శ్రీ. ఆర్యనుత మైనయాయింతిచర్య లెల్ల
నరసి కొండెదమంచయ యవనినాథుఁ

జేరి బిజ్జలభూపాల! చిత్తగింపు
మనుచు నేకాంతమునఁ దెలియంగఁ బలికె. 280

మ. ఒకవేశ్యాంగన బత్తి నెత్తుకొని యాయూరందు లింగాంగియై
యొకమోదం దనకెవ్వ రీ డనుచు దండేశాదిభక్తాలితో
నొకటై యున్నది తద్గణాధిపులు జాత్యానంబు నావంత యుం
చక యబ్బాలికతోడఁ బంక్తిని భుజించఁ సాగి రేకాలమున్. 281

ఆ. జాతినీతు లెన్నఁజాల రించుక యెట్టి
జాతు లైన లింగసహితులేని
కలయ రోయ రవనిఁ గడు నింపకొడరును
దా మె ఘనుల మనుచుఁ బలఁతు రెపుడు. 282

చ. అని తెలుపఁ విభుండు కుపితాత్మకుఁ డై బసనేశుఁ బల్వానం
పినఁ జని యాత్మయోగ్యమణిపీఠి వసించినఁ గాంచి బిజ్జలుం
డనఁ గను లెఱ్ఱఁజేసి సచివాగ్రణి! తావకభక్తి లోకముల్
ఘనముగ నిండె మిమ్ము ననఁగాఁ బనిలే దిఁక మాటిమాటికిన్. 283

చ. కులము జలంబులం గలిపి మూడినసవ్యశ మెల్ల దూరమై
తొలఁగఁగ లజ్జఁ బోవిడిచి తోరపునిందల కాలయాబవై
నలుగురు నవ్వ నొక్కవెలనాతికి లింగము గట్టి దానితోఁ
గలిసి భుజించి మీకు సరిగా బహుమానము సేయఁ బాడియే!. 284

సీ. ఎడపక యాపుపా లెంత పోసిన నైన
విడుచునే? సర్పంబు విస మొకింత
పుల్ల తేనియ యెంతపోసి నూరిన వేప
నారకుఁ దియ్యఁదనంబు గలదె?
తేటసీరున నెన్ని తెఱఁగుల నుడికిన
నెలుఁగుచర్మమునకుఁ దెలుపు గలదె!
లోఁతుజలంబులలోపల నానిన
బలుగుజాతికి మెత్తఁ బడుట గలదె?

ఆ. యవయ లింగదేహ మైనంత వెలనాతి
పూతభావ మెట్లు పొందనేర్చు?
తెలసియుండి యిట్లు ద్రిమ్మరఁ గూడునె?

యనిన బసవఁ డాగ్రహంబు నొంది. 285

చ. ధరణితలేంద్ర! యిట్టు లన ధర్మ మె? శైవమతప్రవర్తనం
బరయక వార్ధిఁ జొచ్చునదు లస్మయ మేఱయి యుంట గల్గునే ?
గురుకరజాతులో నరుల గోత్రకులంబుల నెంచఁగూడునే?
హరమత ముత్తమంబు సమయంబుల కస్మటి కం చెఱుంగవే.? 286

ఆ. పూలిభక్తిలేని సోమయాజియు హీన
జనుఁడు గాని చూడ ఘనుఁడుగాఁడు
పూలిభక్తిగల్గు మాలవాఁ డైనను
పూలిసముఁడు గాని మాల గాఁడు. 287

చ. హరపదభక్తియుక్తకమలవ్యప్రభావ మెఱుంగ లేక యి
ప్పరుసున దూష్యభావమునఁ బలుకఁగఁగూడునె? తన్మహత్త్వమీ
వరయఁగఁ గోరి లేని వెస నారయ మెవ్విధి నైన నన్న నా
ధరణిపుఁ డట్లు కాక యని తామస మించుక మాని యత్తఱిన్. 288

చ. బసవని బోవఁగాఁ బనిచి పార్థివవల్లభుఁ డొక్కయుక్తి మా
నసమున నెంచి తస్కరజనంబులఁ బిల్వఁగఁ బంచి పల్కెఁ దు
ర్వ్యసనము మీఱు మీరు కమలవ్యగృహంబున కేగి తచ్ఛవ
వెసఁ గొనితెండు పొం డనుచు వీడియముల్ దయచేసి క్రమ్మఱన్.

తే. ఎప్పగిది నైన భ్రమయించి యింతిలింగ
మూర్తి గొనితెండు మీ కతిముద మొనర్తు
ననిన జోహారు లొనరించి యవనిభర్త
యాజ్ఞ నైకొని తస్కరు లరిగి రంత. 290

క. హరభక్తులమాహాత్మ్యం, బరయకదుష్కృత మొనర్చెనవనిపుఁడిఁకనీ
దురితాత్మఁజూడఁగాదని, యరిగినగతినినుఁడు పశ్చిమాద్రినిజేరెన్.

క. శైవమతద్వేషుం డగు, భూవల్లభుఘోరకలుషపుంజము బ్రహ్మాం
డావళినిండినగతి ధ్వాం, తావృతమై తనరె దశదిశాంతర మంతన్.

వ. ఆసమయంబున. 293

ఉ. కత్తియు నీలిచీరయును గంకటిరజ్జువు నారసంబు ముల్
గత్తియు వాటురా లిసుము గొంకియు నడ్డత లొల్కిబ్బాదియుం
గత్తెరకావికప్పడము కొటుకయుక్తి సెలగోల చీరయుం

గుత్తపుటట్టి నంబువ్రలు కుక్కలకట్టును బిండిబల్పమున్. 294

క. మొదలగుసాధనములుగొని, మదిఁగొంకకగాఢతరతమంబునఁజోరుల్
గుదికొనికమలవ్యామణీ, సదనముఁ జేరంగ నరిగి సైఁగల నంతన్. 295

ఉ. కన్నము ద్రవ్వి క్రోవి నిడి వైకొనివచ్చిన తెక్కపుష్పలక్
మున్నగ దీపమార్చి యొకమ్రుచ్చుపదంబులు మున్ను సాఁచి యా
కన్నము చొచ్చి యెయ్యఁ దదగారములోపలి కేగి తెల్విగాఁ
గన్నుల సర్వవస్తుఫలు గన్పడుకాటుకఁ బూసి యత్తఱిన్. 296

తే. కనకమయసూత్రపేటికాకలితలింగ
మూర్తి విద్రుమఖట్వాంగమునఁ దగిల్చి
యోగనిద్రాసమాసక్తి నొడలు మఱిచి
పవ్వళించిన యాకమలవ్వఁ గాంచి. 297

సీ. దరి కేగి నిల్చి యాతెఱవలింగము గొనఁ
జేతులాడక కొంతనేపు నిలిచి
నరపతియాజ్ఞ నొనర్పక గాదని
నప్పుడు జ్యోతిర్మయంపులింగ
మూర్తి యున్నట్టి తత్కార్తస్వరపుఁబెట్టిఁ
గొని తాను జతవారు గూడి పోయి
పృథివీశుచేతిలో నిడి తారు దెచ్చిన
గతియెల్లఁ దెలుప నద్భుతము నొంది

తే. దొంగలను వీడుకొలిపి యాలింగమూర్తి
జతనముగ డాఁచి యంత బిజ్జలుఁడు దీన
సేమి పుట్టునో యని భీతహృదయుఁ డగుచుఁ
గడపె నారాత్రి నిద్దుర గానలేక. 298

వ. అంత. 299

క. హరపూజాకుసుమంబుల, కరిగెడుభక్తులకుఁగాలమనుభృత్యుఁడుదాఁ
గరమునఁబట్టినదీపిక, కరణి నపుడువేగుచుక్క గానఁగ నయ్యెన్. 300

క. కమలవ్యభక్తిగతి లో, కములఁబ్రకాశంబునొందుక్రమమున నాశా
సమువయమున నెల్లెడలం, గ్రమమున స్వచ్ఛతనఁ జెరాజితలీలన్.

తే. అత్మసఖ్యభిధానరా జకట! యంత

చేసె నని కోపమున మోము జేవురింప
వచ్చెనో యన లోహితవర్ణయుక్తుఁ
డగుచు నుదయించె నినుఁడు పూర్వాద్రియందు. 302

ఉ. అంతకమున్న బిజ్జలుఁ డహార్ముఖకృత్యము లెల్లఁ దీర్చి య
భ్యంతరకేళి వెల్వడి నిజాప్తులతోఁ సభఁ జేరఁబోవఁగా
నంతటిలోనఁ జారుఁ డొకఁ డయ్యెడ కల్లన నేగుదెంచి భూ
కాంతుని గాంచి పల్కెఁ గటకంబునఁ బుట్టినవార్త నమ్రుఁడై. 303

చ. అవనిప! యొక్కపేశ్య కమలవ్య యనం గల దిప్పురంబునఁ
శివపదభక్తియుక్త యలచేడియలింగము దొంగబంట్లు త
చ్ఛనమున కన్న మేసి దురితంబున కోడక కొంచుఁబోవఁ దో
నె విడిచె జీవముల్ సుదతి నిన్నటిరేయి మహత్త్వ మేర్పడన్. 304

ఉ. ఇంత మహత్తురాలి కిటు లెగ్గొనరించినకర్మ యెవ్వఁడో
యంతకుఁ జూచు వేగ మని యంతట నంతటఁ బ్రోలిలో జనం
బంతయు నాడుచుండె నిది యద్భుతకార్య మటంచుఁ దెల్పినఁ
స్వాంతము చంచలింప జనవల్లభుఁ డేమియుఁ దోఁచ కత్తఱిన్.

చ. ఘనుఁ డగుమంత్రిసభ్య నొక కంచుకిచేఁ బిలిపించి పల్కె నో
యనఘ! మహత్తమైన కమలవ్యదిటం బరయంగఁ గోరి నే
ననియతిఁ జోరులం బనిచి యాసతిలింగము దెమ్మటన్న వా
రు నటుల సేయ బిట్టపుడె గ్రుంకె లతాంగి యిఁకేమి సేయుదున్?

తే. కుడిచి కూర్చుండి యిపు డిట్టి బెడద దెచ్చు
కొంటి స్త్రీహత్యయును జనకోటివలన
నింపయును రాజ్యదూరత నొందవలసె
నింత పచ్చాట మున్ను నే నెఱుఁగనైతి. [గంధి

తే. ఇంతకాలంబు గాపాడితిపుడు నన్నుఁ, బాప మొందక యుండ నప్పద్మ
జీవసంగతిఁ జేసి రక్షింపవయ్య, యనినన్నృపుతోడఁ బసవేశుఁడనియెనిట్లు.

ఉ. అక్కట! యిట్లు సేయుఁ దగునయ్య! నసర్వాతరప్రయోజనం
బక్కమలవ్యనిర్మలమహత్త్వముల న్నెఱుఁగంగఁ జెప్పెనం
దెక్కలిచాడిమాటలె మదిం బదిలంబుగ నమ్మి మిత్తిచేఁ
జిక్కితి వేమి సేయుదగుఁ జెందినదుర్దశ మాన్పవచ్చునే?. 309

తే. చోళరాయండు వేగినసుందరావి
భుండు నుదయేశుఁ డాదియా భూమిపతులు
కొంద ఱీశ్వరభక్తులఁ గొదువచేసి
తాన చెడుట మెఱుంగవే? ధరణినాథ! 310

క. నీ వెఱుఁగఁగ మిాజైనులు, శైవుల కపకారు లగుచు సమసిరికాదే?
కావున నెంత దిగులొఁకనఁ, గాఁపలఁచిన కార్య మెల్లఁగాకలఁ లగునే? 311

చ. అనవుడు బిజ్జలుండు బసవాధిప! నే సిను నమ్మియుంట చా
పనునిగఁ జేసి కల్మషముఁ బాపి యశం బొనఁగూర్చి సద్గతిం
గనుపడఁజేయువాఁడ వని కావె? దయానిధి! యట్లు గాన నీ
యనువ్రన మంపబుద్ధి నగునట్టినసుఁ బుధమాన్యఁ జేయవే! 312

సీ. అనుచు దీనతదోఁపనాడినబసవండుమోమునఁజిఱునవ్వమొలకఁ లెత్త
నాలింగమూర్తిఁ డెమ్మని కేల నిడికొని భక్తులు దానుబార్థివుండు
కమలవ్వగారిగేహామునకుఁ జని గతజీవయైపడియున్న చెలియఁగాంచి
యచ్చెరువందిపూర్వాచార్యచేభక్తపుంగవాజ్ఞఁదదీయలింగమూర్తి

తే. నపుడు ధరియింపఁగాఁ జేయునంతలోన
నిద్ర తెప్పిఱినటు లేచి నిఖిలభక్త
సమితిఁ గని మ్రొక్కి నిలిచిన సచివుఁ డువిద
పాదపద్మములకు మ్రొక్కిఁ బ్రస్తుతించె. 313

క. బిజ్జలుఁ డంతట సాధ్వస, లజ్జాభరభక్తిమూర్ధలంపటుఁ డగుచుక్
వజ్జలదాలకపదముల, పజ్జం ఫర జాఁగిమ్రొక్కిఁబడివినుతించెన్ 314

క. కమలవ్వ! నీదువిలస, త్కమలాంకకలాపభక్తిగతి యిజ్జగతిక్
గమలాధవ కమలోద్భవ, కమలాధిపముఖుల కైనఁ గానఁగవశమే?

క. నే నజ్ఞానమనస్కుఁడఁ, నై నీ కెగ్గించినాఁడ నటు గావున నా
హీనగుణంబులునీమది, సూనకుమని వేఁడుకొన్నపోత్తముఁడంతన్.

క. హృత్కమలకర్ణికాస్థిత, సత్కాంతకళావతంసచరణాంబుజయా
తత్కాంతకరుణఁగనిసం, పత్కమసీయాత్మగృహాముపటుగతిఁ జెందెన్.

క. తద్భక్తతతియు బసవఁడు, హృద్భరితానందు లగుచు నేగిరి నిజభా
స్వద్భవనములకు సతి లో, కాద్భుతసద్భక్తిఁ దొంటియట్లువసించెన్.

టంగుటూరి మాచయ్యగారి కథ.

వ. అదియునుంగాక. 319

తే. మఱియుడంగుటూరిమాచయ్యనానొక, భక్తప్రంగవ్రంమపాదదాహి
రాజరాజరాజరాజేష్టసత్స్థా, రాజవమలకీర్తిరాజితుండు. 320

శా. అవ్యంద్యాంబురుహద్విషచ్ఛకలభూపార్చసమాసక్తుడు
వ్యదావ్యాపేపముఖాది తేయసికురుంబాలభ్యముక్త్యంగనా
హృద్యాంచాపరిపూర్తికృద్గణకటాక్షేక్షావృతాంగుండు కృ
ష్ణద్వైపాయనముఖ్యయోగినుతనిష్ఠాశాలి యెప్పుడు భువిన్. 321

క. ఆలింగభక్తవర్యుం, డాలియు సుతయుగముఁ దాను నగచాపగుణా
ర్చాలి స్నిర్వంచకస్థితిఁ, జాలఁగనొనరింపుచునురసాస్థలివెలసెన్. 322

వ. అంత నొక్కనాఁడు. 333

చ. చిఱుతకుమారుఁ డాటతమిచేఁ దనయీ డగుదారిఁ గూడి మే
నెఱుఁగక యాడుచుండఁగ మహీస్థలి లింగము జాఱిపడ్డయ
త్తఱిఁ గని బాలుఁ డొక్కఁ డడి తాఁ ఒదిలంబుగడాఁచి వానిముం
దఱ కరుదెంచి నీగళమునఁ శివుఁడోఁడి? యటంచుఁ బల్కినన్. 324

చ. కరమున రొమ్ము పుణ్కి శివుఁ గానక తోసె గతాసుడై ధరం
దొరఁగిన గాంచి భీతిలుచుఁ దోడికుమారకు లెల్ల నొండొరుల్
పరు లెవరైన మీఁదఁబడి పట్టుట కొట్టుట గాన మూరకే
మరణమునుఁ జెందె నీతఁడు ప్రమాదము దెచ్చెను మూఁకకంతకున్.

మ. తలిదండ్రుల్ పిని యీడ నున్నమనవైఁ దప్పించి భూమీశుతోఁ
దెలియం జెప్పకపోరు చెప్పినపుడే తెప్పించి చూపంగఁ గో
ట్లుల వేయించకపోవఁ డింపలి నిఁ కేతోర్వి వంచు నాడంగ వా
ఱిరలతో లింగము డాఁచువాఁడు వెఱి వూరం బల్కి నప్పట్టునన్.

మ. వినుఁడీ బాలకులార! యాటతమిచే వీఁ డుండుచో లింగ ము
ర్వినిజాఱం గని యేను డాఁచి తెలుప నీసాసుఁడై కూలెఁ గా
వునఁ బల్లింగము గ్రమ్మఱం దనువునం బొందింపఁ బ్రాణంబు వ
చ్చునొయం చంపలి చోద్య మంద నపు డీశు న్నినసంధించినన్.

ఉ. తోడనె మేనఁ బ్రాణములు తొల్లిటియట్లున చేరఁ గాంచి తోఁ
గూడి వసించుబాలకులు కో యసి యార్చుచు నెంత వింతరా

చూడుఁ డటంచు నిందజొనిఁ జుట్టినగండము దప్పి నంచుఁ జె
ల్లాడుచు నాతనిం గదిసి యక్కునఁ జేర్చుచు నుండునత్తఱిన్. 328

తే. అతనియగ్రజుఁ డరుదెంచి యచటివారి
వలనఁ దవ్వృత్త మరసి శైవప్రవర్త
నం బెఱుంగునె? వీఁడు లింగంబు జాఱు
నంతనే ప్రాణములు వీడఁ డాయెఁ గాన. 329

చ. శరణులు విన్న సీగతికి నైతురె యంచుఁ గ్రుధాత్ముఁ డై నిజా
వరజునిఁ జాలఁగాఁ బదరి పా పప మంచుఁ జనంగఁబోవున
ప్పరుసును గాంచి బాలకులు బొపురె! యీగతిఁబల్కువీనిపెం
పరయుప మంచు నొక్కమొగి నంపఱుఁ బైఁబడి వానిలింగమున్.

క. బలిమినిదెంచినఁబ్రాణము,దలఁగును వెఱఁగంది మగుడఁ దల్లింగముగై
నిలుపుటయుఁదోనెబ్రదికిన:, జెలరేఁగికుమారకులుకుఁజేష్టితులగుచున్.

తే. పెక్కువరుస లింగంబులఁ బెరుగఁ దీయు
చును రయంబునఁ గ్రమ్మఱఁ దనువునందు
నొందఁ జేయుచుఁ బ్రాణవియోగయోగ
కలన కద్భుత మందుచుఁ గాంచి యంత. 332

క. చిఱుతలము మీమహత్త్వం, బెఱుఁగకయిటు చేసినారమీపసిదయచే
మఱువదగుస్వామియనున, త్తఱిఁదద్గురుఁడైనమూచధన్యుఁడువచ్చెన్.

ఉ. వచ్చి కుమారులం గని శివాధవభక్తిపదం బెఱుంగఁగా
వచ్చె శివుండు దేహ మెడఁబాయుట గల్గునె? భక్తకోటి కీ
యెచ్చెము సల్పనచ్చునె?యయో!యని చింత యెనర్చుచున్న భా
స్వచ్చరితాఢ్యుఁ గన్గొని హసన్ముఖు లై గుమిగూడి బాలకుల్. 334

ఆ. అంగమందుఁ బాయ దటఁ పీసిలింగంబు
చోద్య మిప్పు డిదియుఁ జూత మనుచుఁ
దొంటిపగిదిఁ గదిసె దూసినఁ దల్లింగ
మెప బెనంగి యంటి నదలకున్న. 335

చ. కనుఁగొని బాలు రిట్టిగతి గంటిమె వింటిమె యెందునైన నీ
యనఘులు శంకరాంశజు లటంచు నుతించుచు మ్రొక్కుచున్న యం
త నగరవాసభక్తతతి తన్మహిమఁ వినివారిఁ జూచు వే

డక్కనరుగఁ గాంచి యాత్మ జయుగంబునుదాను నమస్కరించుచున్.

క ఉన్నెడ మాచయఁ గనుఁగొని, యన్నాగకలాపభక్తులద్భుతమతులై
యెన్నఁగలవారిలోఁబడి, సన్నమహామహులువీరె జగతి నయారే!.

ఆ. చెడసిభక్తియుక్తి గొడగూచి తిరునాళ్ల
పోవ నరియమయును బావకాక్షు
గర్భవాసు లైరి గాని యీగతి లింగ
మంగమందు విడమి యవనిఁ గలదె?. 338

క. అని వినుతించిన నందొక, యనఘుండిట్లని యోఁదొల్లియనిమిషుఁడనఁగ
ల్గునతనిచరితము వెల్వెద, వినుమని తెలుపంగదొడఁగెవిస్పష్టముగాన్.

అనిమిషుని కథ.

సీ. అతివేడ్కఁజిన్న వయసునాఁడుశ్రీగిరికేగుచోనాతఁడొక్కెడ స్వలింగ
మవనిపైఁ బడి తన కగపడకున్నంత నచ్చోటనిచిదేహాంబుదొరఁగ
గమకించునెడ వయాకలితాత్ముఁడై నందికేశ్వరుఁడేతెంచియిటులజీవ
మెడసేయఁగారణంబేమి? నానమ్రుఁడైయిట్లునాలింగమెచటఁగాన
ఆ. రాకయుండెఁ గానఁ బ్రాణంబు వీడనే, ననఁగఁ జేయనలసె ననిన నంది
నగవుతోడ ననియెఁ బెగువచే నీగతి, దారుణంబు సేఁత ధరణిఁగలదె?
ఉ. డూగక భవముల్ విడువ నొప్పునె? యెవ్వరిచేతఁ జిక్కెనో
యారయ మెచ్చటం బడెనో యంతట నంతటఁ జూడు ప్రాతరా
ర్యాభమణార్చనం బెచట నయ్యెనో యచ్చటఁ గాంచఁ బంపుమా
దారి విమర్శసేయమను తప్పక లింగము గాన నయ్యెడిన్. 341

వ. అనినఁ బద్మక్షవరుండిట్లను నయ్య! రెపకడ నొక్కసరోవరతీరంబునఁ
బ్రాతర్గకాలశివార్చనం బొనరించి పయనంబు దరలి యొండుచోట
నిలువక వచ్చివచ్చి యిచ్చట మహీయాంగంబున నీశ్వరుండు లేమిఁ
గంటిం గావున నిచ్చట మల్లింగంబు దొరకవలయుఁగాక యిచ్చోటు
నవలి వేఱె యొక్కచక్కి వెదకం బోన నిది నానియమంబు నియ
మవర్తనులైనవారల నీశ్వరుండు కరుణించి కృతార్థులం గావించు
నది యెట్లనిన వినుండు. 342

పగల్తాండారి కథ

క. అండబనాయకవాహన, కాండాలయితాత్మహృదయకమలజుఁ డఘువే

దండహారివసుమతీబగ,ల్లాండారియనంగనొక్కభన్యుఁడు వెలయున్.

తే. విశ్వాసన్నుతుఁ డతఁ డగస్త్యేశ్వరునకుఁ
బ్రతిదినంబును శతఘటపరిమళోద
కంబు లభిషేకమొనరించి కాని కుడువ
ననుచు వ్రత మూని యట్లుసేయంగ నంత. 344

సీ. విశ్వాదిగంతరావృతిరజఃపటలంబు పవమానతోశనదగ్ధతరుచయంబు
వ్యాఘ్రశార్దూలకరాభితప్తావనితలంబు వారిసరోన్వేషివనమృగంబు
ఛాయాప్రదేశవాంఛాసక్తపథికంబు పానీయవారికాబంధురంబు
శైత్యగంధవహార్థసంచరద్భుజగంబు నీలమరీచికాసముదయంబు
తే. సిర్జలతటాకవాపికాని ర్ఝరంబు, జనభయంకరపశ్చిమస్పర్శనంబు
శాల్మలీతూలకీర్ణనిర్జరపథంబు,నగుచుఁగనుగొననయ్యగస్త్యాగమంబు.
వ. ఆసమయంబున. 346

చ. తనపురి సీరు లేమి వసుధారథువజ్ఞ మంతరించునో
యని పరిచారవర్గముల నన్యపురంబుల కన్పి వారిఁ దే
బనిచి దినంబు నేమ మెడఁబాయక సల్పుచునుండి యొక్కనాఁ
డనఘుఁడు తొంటియట్ల గిరిజాధిపవజ్ఞ మాచరింపఁగాన్. 347

క. చేదప్పి నూఁబవఘటము, మేదిసిఁ బడి భిన్నమగుడు మృగధరభక్తుం
డీదివసవ్రతసాంగము, గాఁదయ్యె నిఁకేమి సేతు గౌరీరమణా! 348

క. చేరుఁ నీరముపుట్టదు, దూరముఁబంపుటకు నెడము దోఁపదిపుడు నే
నేరీతి వ్రతము గడుపఁగ, నేరుతునని మూర్ఛచే ముసింగినయంతన్.

చ. సరసిజవైరిజూటుఁ డొకజంగమరూపము దాల్చి వచ్చి యా
శరణవరేణ్యకట్టెదుట స్పర్శఘటంబు జలాభియుక్తముం
దిరముగ నిల్పి నీవ్రతము దీర్పుము సాంగము గాఁగ నంచుఁ దె
ల్పి రయము మీఱ నేగుటయు లేచి దిశల్ పరికించి యచ్చటన్.

చ. ఘటమును జంగమంబుఁ బొడగానక చింతిలి యాత్మ నక్కటా!
యిటు కల గంటిఁ గాక నిజమేమని కనుంగవ కబ్బకుండునే
యెటుల చరింతు నానియమ మేగతి సాంగముఁ జెందుఁ నంచు ను
త్కటపరితాపవేదనలు గ్రమ్మఁగ గన్నులు మూసి తా వెసన్. 351

ఉ. తొల్లిటిపైఁడికుండ నిజతుంబమునందునఁ గాంచి పూలి నా

యుల్లముఁ జూడఁగోరి జలయుక్కలశంబు మదీమగర్భమం
దల్లన నిల్పె మేలిక భయంపడనేల కుఠారధార నే
నెల్లరుఁ జూడ గర్భగత హేమఘటంబు పెగల్తు నిత్తఱిన్. 352

క. అని వాఁడిసురియ చేకొని
తనయుపరము చించుదలఁపఁ దత్క్షణమున హృ
ద్వనజమున దయ దలిర్పఁగ
మనసిజహరుఁ డిటుల వలదు మానుమటంచున్. 353

తే. కట్టెదుట నిల్చి యాతనికరము వట్టి
మేలు గణవర్య! నీచర్య మెచ్చువచ్చె
రమ్ము కైలాసమునకు శీఘ్రమ్ము గాఁగ
ననిన శివునకు మ్రొక్కి యి ట్లని నుతించె. 354

పంచచామరము. అంబుజాతసాయకా! యుజాండభాండనాయకా!
శంబరారిమారణా! నిషాదవేషధారణా!
కంబువర్ణనిగ్రహా! వికారికాలనిగ్రహా!
శంబరాంకభూషణా! నిశాచరాళిశోషణా! [పిదప

ఆ. అనుచు సన్నుతించి యార్యమనోనాథ, వూనువ్రతముసాంగమైన
రాకయెప్పుఁగాక లేకన్న సిచ్చట, వదలివచ్చు టుచితవర్తనంబె?
వ. అనిన శర్వుం డి ట్లనియె. 357

తే. అంజనఖనిత్రధూపదీపాదికములు
ధరణి నేవధి దొరకు నంతకునుగాదె ?
తద్ధనం బబ్బు పిదప సాధనచయంబు
లెన్ని యేనియుఁ బనిగొనునే? తలంప. 358

ఉ. కాన మదీయమ్మనము గల్గెడునంతకుఁ గాదె? నీ వటుల్
వూని యెనర్చునట్టివ్రతపుంజము భక్తసమూహిలోనఁ బెం
వూసితి వింక సంశయము నొంపకు సీనియమంబు నిండె నీ
సూనవిమాన మెక్కు పద శోభనరౌప్యధరంబుఁ జేరఁగాన్. 359

సీ అనఁ బగల్తాండారి యనియెఁ గ్రమ్మలి మ్రొక్కి
స్వామి! మీ రనుమాటయే మదిష్ట
మగుఁగాని వ్రతలోప మగుటకు సమ్మతిం

పదు మది యావెల్తిఁ బాపవలయు
నాపృదుఁ గరుణించి యావారికుంభ మా
తసిచేతి కొసఁగ మోపంబు నొంచి
హారమజ్జన మొనర్చి యయ్య! యీలింగాల
యములతో ననుఁ నీప్రమునఁ జేర్పు
తే. మనిన నాతఁడు కోరినయటుల నిజని
వాసమునఁ జేర్చె నపు డద్రివాసుఁ డట్టు
లగుఁబ పట్టినసియమంబు దిగువ యగునె!
యని మఱియు నిట్టు లనియె నయ్యనిమిషుండు. 360

మ. అతిభక్తిం బన యుత్తుగుగ్గులను నిత్యం బిమ్ముధర్మాపహా
ర్పితముం జేయఁగఁ గౌళకూట మది దుష్ప్రత్యూహులై యొక్కనాఁ
డతనిం గానఁగ నీక డాఁచ నిజదేహం బగ్గిలో గుగ్గులా
యితమై యొప్ప నొనర్చి హీనత నరుం డీశాను నొప్పింపఁ జేసెన్. 361

చ. జడధిశయానబాణునకు సంతతముఁ బెట్టు దీపముల్ వెలుం
గిడుచుఁ బదార్థ మెల్ల నటె హేతువుగా వ్యయ మొంద ధీరుఁడై
జడముడి విచ్చి దీపములచంపమునఁ బెలిగించి తోడనే
కడమలనంబె శంకరునికాయముఁ జెందఁడె బొందితోడుతన్. 362

తే. ఎండ వెన్నెలఁ బనుపంటసీనివ్రతముఁ
బూసి గుహానుండి రవిసుపుంజ మాత్మ
గాత్రమునఁ జొన్న నాతనిఁ గని శపించి
యీశుదయఁ గనెఁ దొల్లిసురేశ్వరుండు. 363

తే. చంపనము మూఁడుసంజెల శర్వమూర్తి
కిచ్చువ్రత మూని నిజధన మెల్ల సమయఁ
జెయ్య గంధముగాఁ దీసి శివునికరుణ
వలన ననుమూర్తి కైలాసవాసి గాఁడె?. 364

తే. మఱియు నడిభక్త గుగ్గుల మూచిదేవుఁ
డాది యగుభక్తకార్యలు సాంగసియమ
కలనచేఁ గాదె శివుకృప గాంచి రట్టు
లగుట వ్రత మరయఁగ నిట నగునె? యనఘ!. 365

వ. అనిన నందికేశ్వరుం డనిమిషనిష్ఠాగరిష్ఠత్వంబున కచ్చెరువందుచు చరహాసితాననుండై యిదె కొమ్మని తల్లింగం బతనిచేతి కొసంగి లిం గాంగైక్యమార్గం బుపదేశించి నేటంగోలె సీమూర్తి నీదేహంబున నంటు వదలకుండు నని యనుగ్రహించి దండప్రణామయుతుండగు నతని హితవాక్యంబుల గారవించి ప్రమథాధ్యక్షుండు నిజేచ్ఛం జనియె నాటంగోలె నయ్యనిమిషుండు నిజకరతలన్యస్తలింగలీనదీక్షా తత్పరత్వంబున నిరంతరంబు దన్ను మఱచి చిదానందాబ్ధి నోలలాడు చుండె నని తొల్లిటిభక్తవర్యుల చర్యల విందుము నేడమ్మహాత్ములం గన్నులం గంటి మని సన్నుతించు నపసరంబున నమ్మాచిదేవ్రభార్య యే తెంచి యచ్చటిభక్తులకు మ్రొక్కి సిజపతిసుతులం గనుంగొని గూఢతరయగు మనభక్తి నేటికి గచ్ఛ కెక్కె నింక మర్త్యంబు చాలు రండురండు పోద మని కుమారుల నిరువురఁ జంకల నిడికొని ప్రాణే శ్వరు మూఁపుపై నెక్కించుకొని సకలజనంబులు ఘే యని జయ వెట్టి వైహాయసగమనంబునఁ గైలాసకుధరంబున కరిగె నంత నచ్చటి భక్తులు నత్యాశ్చర్యంబు నొంది తమలోన. 376

సీ. విలసితచతురంగబలసమేతుండయి చెన్నయాఖ్యుండు శర్వుఁజేరనరిగె
సకలతంత్రముదానుశమనారిసతిచేరగుమారపాలగూర్జరుండుచనియెఁ
దొమ్మిపురములతోఁగూడ శివపురి డాయంగ నేగె హలాయుధుండు
గురునకై దొమ్మరకులమెల్లఁగొనితారపృథ్వీశ్వరముఁజేరెబిళ్లమాఖ్యుఁ
డేఁడనుచువిందుమాదోక్తులయందుదొల్లి,కంటమిత్తఱిగన్నులఁ బువుదీఅ
దేహమలతోడఁ గైలాసదేశమునకు, థారుణీజనులంచవీరలైసఁగ.
ఆ. పలికినట్లు నడఁచు భక్తులు వీర కా, కవసిలోన నెవ్వరైనఁ గలరె?
యసిన నొక్కజంగమయ్య యిట్లనిపల్కి,వినరెతొంటిభక్తవితతిలోన. 377

ఘటాలయ్య కథ.

శా. కామక్రోధమదాదిశత్రుబలవద్దర్వాపహాయం డింద్రియ
స్తోమోద్దామవికారదూరుఁడు విసిర్ధూతాఖిలాఘుండు దీ
నామర్త్యస్తుతిబంబు భక్తగణపాదాంభోజసేవ్యాత్మచ
న్నేమాత్మండు వనర్చు నివ్వసుమతీసీమఘటాలయ్య నాన్. 378

ఉ. ఆయనఘాత్మభార్య విమలాంగి యనంగ విలాసవిభ్రమ

ప్రియకళాభిరామ సితపంకజపత్రవిశాలనేత్ర స్వ
ప్నాయకరత్నవేణి యుమరాజసిభానన భద్రకుంభిరుం
భాయతసత్పయోధర మృగాధిపమధ్య తనర్చు నెంతయున్. 370

శ్రీ. ఆయింతి పతి మెచ్చఁ బాయక నిత్యంబు కేలభక్తి గల్గినదివోలె
నుచితోపచారంబులొనరఁజేయుచువన్నథాయత్తమానసయైవిటాలి:
గూడిచరింప నకోకవిముఁడెఱిఁగియు లెక్కసేయక లింగలీల ధరణిఁ
దిరుగుచు భక్తమందిరములకేగి తరంగణవజము పొసంగ నూడ్చి
తే. తెచ్చి యొకభాండ మొనరించి గృహిణి నూత్న
లబ్ధభక్తు ల కొసఁగి తల్లబ్ధి జంగ
మాళ్ళ లొనరించుచు దురంతరాజవంజ
నభ్రమాతీతమార్గుఁడై వఱలుచుండె. 371
వ అంత నొక్కనాఁడు. 372

చ. శరణులు కొంద ఱాకాశమునిసద్మముఁ జేరఁగ నేగి వానిచేఁ
జిరతరపూజనావిధులు చేకొని మున్న తరంగనాగుణం
బరయుటచే స్వమూనసములందు నసహ్యత దోఁపఁ గిన్కమై
హరగణు లెల్ల ని ట్లనిరి యాతనితోడుత నేకవాక్యులై. 373

తే. జ్ఞానవైరాగ్యసిద్ధుల శ్లాఘితులమున
వన్నె కెక్కిన యోభక్తవర్య! నీదు
తపణి కొఱఁగాని త్రిమ్మట దిరుగఁజూచ్చుఁ
జక్కఁగాఁ దీర్చు మనుటయుఁ జూఁగి మ్రొక్కి. 374

క. తనకాంతఁ బిలిచి యీభ, క్తునికాయము నీవు చక్కఁగాఁదిరుగఁగలే
వనియె నటుగాన నీకల, కనుఁగవకట్టెదుట మెచ్చుఁ గ్రమ్మఱుమనినన్.

తే. అంతఁ బతిమాట జనడాఁటు కజ్జలాట
లాత్మీ మడమలు భువి మోపి యసుదు కుంభ
కారచక్రంబు దిరిగెనుతీరు దోఁపఁ
దిరుగఁ గని భక్తు లిటుల పల్కిరి హసించి. 376

తే. మేలు మే ల్ముగ్ధ! నీచర్య మెచ్చువచ్చుఁ
దిరుగుటలు నాఁగ నిటు గాదు దెలియ వినుము
కాంత నడవడి చక్కన గా వటున్న

నతివవై గోపగించి యి ట్లనియె నతఁడు. 377

క. సీనడక చక్కఁగావఁట, యీనాగకలాపభక్తు లెల్లను మెచ్చన్
బూని నడు మనినవగ్గజ, యాన విలాసముగహంసయటులనడచినన్.

క. కని తబ్బ్బ్బనికాయము, విసుము ఘటాలయ్య! యెంతవెట్టోవిమేమా
డినమాట్లు తెలియునేనవు, ఘనచ్చేతలు సాసంగుగాసవనుటయున్.

క. కొఱఁగానిసేతలని యీ, తెఱవయనుచునాకుఁదెపుడు తెలియదునేనె
త్తెఱఁగునఁ జెప్పిన నట్లుల, యరసేయక సేయు నిట్టులాడంబగునే?

చ. అనుడితఁడింత తెల్వఁ దెలియఁ బని యంచొకభక్తపుంగవుం
డనియె రహస్యవృత్తి సదయాత్మక! నీప్రియ కామచారవై
తనకులశీలవర్తనలు తప్పి చనం గడుమిండగీటతో
నెనసి చరించు నీ కిటుల యేటికి నూరక చూచుచుండఁగాన్. 381

వ. అనిన వరహాసితాననుం డై ఘటాలయ్య యి ట్లనియె. 382

చ. హరగణవర్య! మీ రిటుల యాడుట ధర్మమె! యన్యునింపచే
దురితము వచ్చునంచు మదిఁ దోఁపదె? పామవృత్తిఁ జెంపినన్
గిరిశుఁడు వానిఁ జేకొనునె? కేవలభక్తిపదానువర్తలౌ
శరణులు మెత్తురే? యెఱుఁగఁబొలక మాయలఁ జిక్కువారలన్. 383

చ. ధరణిపరాన్నాయకులతర్జనకున్ జనకోటినింపకున్
బరమునఁ గాలుచేఁ బడెడుబాధలకున్ భయమంది కొంద ఱా
స్మరకువికారవర్తనలు మాని వసింతురు కొంద ఱిచ్ఛమై
బరగుదు రంగనామణులు వారలఁ బోల్కొన నేల? మాటికిన్. 384

క. ఒకయేటినీరు వాడరు, సకలమహీజనము లొక్కసరణి నడువరే
ప్రకటముగఁ బెక్కుమానవు, లొకరొక్కరిసొమ్మటంటయోగ్యంబగునే.

తే.నకలఫలములలోబీజసమితి యట్లు, మునిగియుండిరిసంసారమునమునుగొన్ద
ఱాజవంశమునంగొంద ఱంటియంట, రరయ భల్లాతకీబీజమట్లుధరణి.

వ. కావున నెవ్వరెవ్వరిప్రకృతివిశేషంబు లె ట్లట్ల వారలుచరియింతురు
తద్గుణంబులు లెక్కింపం బనియేమి? సమస్తధర్మాభిజ్ఞుల రగు మిము
బోంటిమహాత్ము లన్యగుణదోషనిరూపణం బొనర్చుట కత్యాశ్చ
ర్యంబయ్యె నొకఁడుచనుతోఁగవచేతొకంచుచనునే? సకలజనంబులకు
భక్తి యొక్కటియై యుండుఁ దచ్ఛక్తియుక్తులుకొందఱుస్వీకరింబు

లతోఁ గైలాసంబునొందెదరు మఱికొందఱు తనుత్యాగులై చనియె
వరు కొంద ఱాత్మలింగవిలీనత్వంబు నొందెద రవి యెల్ల నాశాస్పదం
బులైన మార్గంబుల యనినఁ దదభక్తవరు లొండొరుల యాననంబు
లాలోకించుచు నితం డాత్మప్రియానుసక్తుండై మనల నొడంబఱుప
సిట్లాడుట యో లేక యితనిమార్గం బిట్టిదియో యదియునుంగాక
యీశ్వరుం గలయు తెఱంగులు కొన్ని యుగ్గడించి యివి యెల్ల నాశా
స్పదంబు లనియె నిమ్మార్గంబులుఁ దప్ప నితం డెప్పగిది నంబికాధీశుఁ
గలయునో నెఱుఁగవలయు నని ఘటూలయ్య నుద్దేశించి యంబఱు
నేకకంఠంబుగా ని ట్లనిరి. 387

ఉ. లోకములోన భక్తులు త్రిలోచనుఁ గూడెడునట్టిమార్గముల్
చేకొన కాడి తీ వెటుల చెందెదవో పరమేశుఁ డెల్లుమా
మా కిపు డన్నఁ దద్గణసమూజనచశ్నివణానుమోదుఁ డై
యాకరుణాకరుండు వినయంబున నిట్లని పల్కెమొక్కుచున్. 388

చ. అనఘతరాత్మకార! జగదంతరవర్తన లెల్ల నెమ్మదిం
గనుఁగొనఁజాలు జ్ఞానగుణగణ్యులు నామది మీ రెఱుంగరే?
ఘనభయ లోకసన్నుతుని గా నొనరించుట గాక నాపయిం
గినియుట గా దయాఁ చై! ధరణిక్ర నైన రిట్టుల యుండఁ జెల్లదే 389

గ. అయిన మీరిట్లానతిచ్చినపు డే నూగగండుఁడఁట చన దస్మదర్వ్యనంబు
చెల్వొప వినుం డసి యి ట్లనియె. 390

క. కాయం బిది పగ్ధపటు, న్యాయంబుగఁ జంద్రధరుసియందునఁ గూర్చు
న్యాయినిబల్కుటతద్గతి, సేయుట యొకొక్కనాఁడు చెల్లునెతలఁపన్.
క. అని యంతఁ బాసి తత్పభ, క్తసిక్తాయంబునకు మొక్కి కడువడిపద్మా
సనమున నాశీనుండై, ధనదాప్తుంగలయఁబలఁచితత్క్షణమాత్రిన్.
సీ. తనరునాథాపపద్మము మెట్టి దిగనాడి కనువృష్టియిష్టలింగమునఁగూర్చి
తలవంపుతమ్ము లూర్ధ్వముఖంబులుగఁ జేసి వెస జీవనగ్నికవేరు నెట్టికి
తఱిపఘానిలబంధతతులూడఁగాఁదన్ని తగుపంచభూతసద్మములుమూసి
విలసితాంతర్జ్యోతి వెలిఁగించితను లెల్లఁగలయలోఁగాల్చిచిత్కళవెలిఁగిచి
తే. బ్రహ్మరంధ్రంబు భేదింపఁ బ్రణవనాద
మెల్లదిక్కులఁ గడుఁ బిక్కటిల్ల సకల

జనులు చూడ్కులు మిటుమిట్లు గొనఁగఁజేసి
తత్క్షణంబున శ్రీపరంధామముఁ గలయ. 393

ఉ. ధారుణి దిర్దిరం దిరిగెఁ దారలు డుల్లె నభంబు హాలె ది
గ్వారము గ్రుంగె సప్తకులపర్వతముల్ చలనంబు నొందెఁ జం
ద్రారుణకాంతు లింకె సకలాంబుధిసర్గము దొంకె నాదిభూ
దారము బొబ్బరించె బెడిదంబగు తత్ప్రిణవారవంబునన్. 394

వ. తదనంతరంబ. 395

క. కురిసెఁబువ్వులసోనలు, మొరసెఁసురదుందుభులతిముదమునరంభా
దిరమణు లాడిరి చల్లని,మరుదంకురపంక్తి వీచె మాంగల్యముగాన్. 396

ఉ. అట్టిమహాద్భుతంబు గని యచ్చటికాంభవు లెల్ల లేచి మే
నిట్టివిచిత్ర నిర్వసుధ నెన్నఁడుఁ జూడఁగ లే వటంచు లో
దొట్టినమోదసంసద సుతు ల్పచరింప నితండు రూఢిగా
గట్టులనేలుపే యటుల గానియెడఁ నడి నిట్లు సేయునే?. 397

ఉ. ఎంతమహత్తుఁ డెంతఘనుఁ డెంతతపోధనచక్రవర్తి వీఁ
డెంతకృతార్థుఁ డెంతగుణి యెంతసమస్తసమానపర్తనుం
డెంతవిరక్తుఁ! డంచు వచియించుచు డగ్గతి తద్గణాధిపుల్
స్వాంతములఁ బ్రమోద మొసఁగ గనుచున్న తఱిఁ రయంబునన్. 398

ఉ. అం దొకభక్తుఁ డీతనిక్రియాపరిపూర్తి యొనర్ప మంచు బా
లేందుకిరీటభావుఁ డయి నెగాచ్చినయాతనిఫాలపట్టికం
బొందుగ భూతిపుండ్ర మిడఁబోవఁ బవంగము భస్మమైన నా
చందము సర్వశర్వగణసంతతి గన్గొ నియద్భుతాత్ము లై. 399

తే. ఒండొరుల మాఱు యేమియు నుండనీక
యవ్విభూతి నిజాంగములందు నలఁది
కొని మహాము క్తి చేకొంటి మనుచుఁ జనిరి
సంతసము నందుచును నిజసదనములకు. 400

క. కావునఁ బలికినగతి శివ, దేవు ఘటాలయ్య గలసె ధృతి నిత్తఱి మ
క్ష్యావళియద్భుత మొందను,మావల్లభుఁడంగుటూరిమాచయకలసెన్. 401

వ. అని తెల్పిన జంగమవర్యవాక్యములకుఁ బ్రమోదమానచేతస్కులై
సమస్తభక్తజనులు యథేచ్ఛం జనిరి. 402

తే. ధీరుఁ డైనట్టి శ్రీటంగుటూరిమాచ
యాఖ్యచరితంబు చదివిన నర్థి వినిన
నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధిఁ
జెంది తుది మోక్షసామ్రాజ్య మొందు నరుఁడు. 403

ప. అని తెల్పి సిద్ధరామునితోఁ జెన్నబసవేశ్వరుండు మఱియు ని ట్లని
చెప్పందొడంగె. 404

క. శంబరభవజాతశ్రీ, కంబుగిరివాధిపాదిఖచరార్చితపా
దాంబుజభవకనదాత్మం, డంబికచౌడయ్యయనమహామహుఁడొప్పున్.

ఆంబిక చౌడయ్య కథ.

సీ. అతఁడు భక్తానీక మౌనన భక్తిఁ బాయక సూపకారకాయకము వూని
సలుపుచుఁ దల్లభి జంగమార్చనము లొనర్చుచు నిరుపమానందలీల
నిష్టలింగార్చల నేపారిద్దుఁ జేయుచు నిష్టలింగులమైత్రియే బలఁపుచు
నిష్టలింగాధిక్య మిలఁ బ్రతిష్ఠించుచు నిష్టపూజావిధు లెఱుఁగ నట్టి
తే. నరుల నెమ్మది మెచ్చుక తిరుగుచుండు
నంత నొకనాఁడు గుమిగూడి కంతుదళన
భక్తు లొకకొంద ఱొకమెడ భాసురేష్ట
గోష్ఠిమై సమ్మదంబునఁ గూరుచుండి. 406

చ. ఘనతరవేదవేద్య త్రిజగజ్జనసేవ్య సమస్తదేవతా
వినుతమహత్త్వ పాపపదవీహరణాద్భుతశీల మానసం
జనన ధరిత్రి ఘోరభవసాగరతారిణి యోగవిద్యఁ బో
ల నొకఁడు గల్గునే యమృతలత్మని గైకొనుమార్గ మేరికిన్. 407

తే. హృత్కమలకర్ణికామధ్య సీశు సిల్పి
మానసార్చన లొనరించు మానవులకుఁ
గరతలామలకము మోక్షసరణి యనుచు
నొండొరులతోఁ బ్రసంగించు చుండువేళ. 408

ఉ. అక్కడి కేగి చౌడయ గణావళిఁ గన్గొని మ్రొక్కి నిల్చి యా
ముచ్చట లాలకించి యిది మొక్కుల మిష్టసమర్చనాధ్వ మి
ట్లొచ్చెము చేసి యోగవిధి యోగ్య మటంచు వచింతు రయ్య యో
మెచ్చునె కోకకంధరుఁడు మేలిమి చెందునె! యేవిధంబునన్. 409

క. ధారాధరంబులోపలి, నీరము మది నమ్మకుండ నీ రెడలించే
వీరిడిగతి నన్యపథము, గోరి కరస్థలశివార్చ గూడునె? విడుమిన్. 410

సీ. కరమున జ్యోతిరాకారలింగము గల్గనణుమాత్రకళ గననలతయేల?
ఖ్యాతపురాతనగీతారవము గల్గ దశరవస్రుతిచింత పవుల నేల?
యటుయంబైన పంచాక్షరి యుండంగ షట్చక్రచింతనశ్రమ మదేల?
సారమాత్రివిధప్రసాదామృతముగల్గనమృతకుంభేక్షణాయాసమేల?

తే. కలితసచ్ఛక్తి యనియెడు కన్య గలుగఁ
బాపకన్నియ మేల్కొల్పుబాధ యేల?
సులభముగ ముక్తి గాంచెడుచొప్పు గలుగఁ
జాల వెత నొంద నేటికి? శరణతతికి. 411

క. అనియిటులయతఁడుపల్కిన, వినియన్దొకశరణుఁడనియె వెలుపలిపూజల్
తనువలయ నెన్ని చేసిన, ఘనమానసపూజఁ బోలఁగలవే? యెందున్.

తే. మహితచిద్బ్రహ్మమునఁ దనమానసంబు
లీయ మగుదాఁకఁ జను నిష్టలింగపూజ
సలుప నారూఢుఁ డైనచో సాధనముల
పలనఁ బని యేమి గలుగు? భూతలమునందు. 413

క. వేదాంతవేద్యమార్గము, గా దనఁగా నీకుఁ దగునె? కలితాత్మజ్ఞా
నాదరులగు బుధవర్యులు, మోదంబునఁ దొల్లినిత్యముక్తింగనరే.

ఆత్మదేవుని కథ.

ఉ. ధారుణి నాత్మదేవుఁ డనుధన్యుఁ డొకండు త్రికాల మంబికా
ధారుని మానసార్చన ముదం బొనరించుచుఁ గొంతకాల మా
తీరునఁ బుచ్చి సానులు నుతింపఁగఁ దా నొకనాఁడు కూలికై
దూరము వోయి తోడిప్రజతో వరి గోయుచు నుండునత్తఱిన్. 415

చ. జలజసఖుండు మింటినడుచక్కికి రాఁ గని భర్గపూజనల్
సలుపఁగ వేళ యయ్యె నని సయ్యన వచ్చట గూరుచుండి కం
గలువ లొకింత మూసి వెలి గన్నొనఁబోక తదేకనిష్ఠుఁడై
యలరినఁ దోడికూలిజను లాతనిచందము గాంచి నవ్వుచున్. 416

ఉ. కూలికి వచ్చి యీడ వరిగోయుచుఁ గూరుకు చెందవచ్చెనే?
మూలుగుఁబోతు వీని కనుమానము లే దిఁకఁ జేసి పెద్దచే

దోలుఁడి యీఁదినంబు మనతో సరిగాఁ బడి ముట్టఁబోదు వే
యేల వినుండు వీసఁ బని కెప్పరుఁ బిల్వరు నేఁటినుండియున్. 417

ఉ. కూటికి లేకొ యాఁకటనొ పూలి యెనర్చి గడించుకాసు లే
చాటున నైన డాఁచి కనఁజాలకయో కుడువంగఁ గట్టి లే
కాటిది వీనితోడఁ గలహం బొనరించెనొ రాత్రి యిప్పు డీ
ప్పా టొనరించుచుఁ గుసికిపాటును జెందెడు నిద్ర చాఁపినన్. 418

వ. అని కేరుచు. 419

క. కనుమూసెదేమి? లేరా!, యని వారలలోన నొక్కఁ డాతనిప్రక్కం
దనవ్రేలఁ బొడువ బిట్టుగఁ,దనుపల్కఁగలేచివానిఁదార్కొనియలుకన్.

క. ఓరీ మూఢ! దురత్మక!, గౌరీశున కర్పితంబు గాఁ జేయునెడ
దోరంబగుపధిభాండం, బేరా పడద్రోచితంచు నెంచ్చినకినుకన్.

క. చేతికొడవంటఁ గొంకక,భూతలమున వానిశిర మపుడ యేయుఁగఁ జే
భీతి గొని తోడిపనివాం,డ్రాతఱిఁబరు గెత్తినృపునకంతయుఁదెలుపన్.

మ. విని కోపంబున నమ్మహాత్ము నిపుడే పిల్పించి యీరా! మను
ష్యుని నిష్కారణ మేల? చంపితివి నీచుం డైన నీరీతి ని
ప్పసి గావించునె? నిన్నుఁ గొట్టినఁ బడం బాల్వెట్టినం గిన్క వో
వునె? యున్నట్లు నిజంబు పల్క మనినఁ భూభర్తతో ని ట్లనున్.

క. పుడమిదొర! నిర్మిత్తం,బడఁచఁగ నే వెట్టినయ్య? యాకర్ముఁడు నా
యెడనడిచిననడుఁడియే,ర్పడఁదెల్పెదవినుమటుంచుఁబలికెనభయుఁడై.

క. జీవేశార్పితదధిఘట, మీవంచకుఁ డొరఁగఁద్రోయ నేఁ జంపితి నే
నీవిధము దెలియకూరక,నావలనం దప్పు లెన్న న్యాయమె?యధిపా!

వ. అని యమ్మహాత్ముసినేరంబు దెల్పిన వారలదిక్కమొగం బై నృప
వరుండు. 426

క. ఊరకఁ జంపె నితం డని, మీ రంటిరి చంద్రధరసమీపదధిఘటం
బారయకలోలఁగఁద్రోయఁగఁ, గారణమేమనుచువారిగద్దించుటయున్.

వ. ఈతఁ డనెడుమాట లెల్లబూటకములు
కూలిసేయుచుండి కున్కఁ జెందె
నింతె కాని పూజ లేమియు మే మటఁ
గానలేదు ఏమరె యాఁన యసిన. 428

చ. వినినృపవర్యుఁ డా గడుసువే కద! ధాత్రియె దాపులింగమో!
మును మిడి కోయునట్టి పరిమోపులె పూజ యొనగ్వఁ గోరి తె
చ్చినకుసుమాదివస్తువులొ! చెంగటిదాహపునీలముంత క
మ్మనివధిభాండమో! తెలుపుమా విన వేడుక యయ్యె నిత్తఱిన్.

ఉ. నావుడు నమ్మహాత్ముఁ డను నాహృదయాంతరవాసియౌ మహా
దేవుని మానసార్చనగతిన్ భజియించితిఁ గాని బాహ్యపూ
జావిధి గాదు హేళనము సల్పఁగఁ గూడ దటన్న నవ్వచున్
భూవరుఁ డార! పొంకముగ బొంకితి విట్టుల నేర రెవ్వరున్. 430

తే. కోలభాతి భూమిఁ గొలిచి కొం డిదె నడు
మనెడుమాటవోలె నహహా! నీదు
పలుకుమార్గ మెంచఁ బ్రౌఢుఁడ విమ్మాట
వలన నీకు నింద వలఁగఁబోదు. 431

చ. అనినఁ భూపతిదిక్కు గాంచి జనవర్యా! నీదుచిత్తంబులో
ననుమానం బఱఁ జూడు నాహృదయమధ్యస్థాద్రిజా లేశ్వరా
ర్చన లంచున్ గొడవంట నాతనిసువఱుం బప్పుడే చీల్చి యొ
య్యన హస్తంబుల రెండుపాయలుగఁ జేయం దోఁచె నాలోపలన్.

శా. శ్రీరమ్యం బగురత్నపీఠముపయిం జెల్వొందు జ్యోతిర్మయా
కారం బౌ శివలింగ మాశివునికై కావించు పూజావళుల్
భూరిభ్రాజితభాజనాంతరమునన్ బొల్పారునైవేద్యముల్
సారంబౌ దధిభాండ మాపెరుఁగు పెల్చం జిందుతీ రత్తఱిన్, 433

మ. కనుపట్టన్ సభవారలున్ వసుమతీకాంతుఁడు వీక్షించి హృ
ద్వనజాతంబుల భీతి సమ్మదము చిత్రంబున్ ద్రపాభక్తిభా
వన లొక్కమ్మడిఁ దోఁపఁ గేల్గఱి శిరోభాగంబులం దాల్చి ని
ల్చి 'నమో నీలగళాయ తే' యనుచు హాళి న్మ్రొక్కి రిట్లందఱున్.

ఉ. మ్రొక్కి మహీతలేశుఁడు ప్రమోదముఁ జెందితి నిమ్మహాత్మునెం
పెక్కినమానసం బెఱుఁగ కీతఁడే బ్రేఁరిమాట లాడి తిం
కెక్కడి సత్య? మేటి బ్రదు? కెక్కడి సత్పథ? మేటి కీర్తి'నా
కక్కట! పాపభంజన! శివా! దురితాత్ముల నెట్లు బ్రోచెదో. 435

ఆ. కొడవ లనెడుకుంచెకోలచే వక్షిగ
వాట మిపుడు తెఱచి వామదేవు
గర్భగేహమందు: గానంగఁ జేసితి
వౌర! యెంతఘనుఁడ వాత్మదేవ!. 436

చ. అని వినుతించుచున్న సమయంబున నద్భుత మొప్ప నంతలో
మునుపటిరీతి నక్ష మటుమాసుకిపోయె ధరానరుండు వేఁ
డినఁ దనచే మృతుం డయినయర్భకుఁ గ్రమ్మఱ జీవయుక్తుఁగా
నొనరించి యాత్మదేవుఁడు మహోన్నతుఁడై చనియెన్ని జేచ్ఛలన్. 437

వ. అదియునుంగాక. [బూ

క. తొలియట్టులహృదయంబున,మలహరుఁబూజించిముక్తిమార్గముగనెఁ
సలనయనాకటుగావున, నిలమానసపూజసాటి యేదియునగునే. 439

చ. అనవుడు మానసార్చనమహత్త్వము నెక్కుడటంచుఁ బల్మరుఁ
వినుతి యొనర్చి పల్కిరి విశ్వమునఁ సత శ్రేష్ఠులింపుగా
జన లొనరించువారిఘనసత్వము వర్ణనసేయ శక్యమే?
పనజభవాద్రిభిన్నముఖసుపర్వులకైన నటన్న నుగ్రులై. 440

ఉ. గర్భము చించి శూలిఁ బొడగానఁగఁ జేసి గతాసుఁ డైనయా
యర్భకుఁ గ్రమ్మఱ బ్రదుకున లొనరించి బుధు ల్మ్నుతింపఁగా
స్వయ్భుజగాలయాననుల సాహయశోవిభవంబు సిల్వ నా
విర్భవదుగ్రుఁడై యతఁడు వేఱొకఁ డిట్టుల సేయ నేర్చునే! 441

క. నాచుదుఁ జోడయ నవ్వుచుఁ, గోవిదవరులార! గర్భగోళముఁ జేఁగా
దీవిద్యామృతఘనభూ, యావస్త్రముచించివింటిహారుఁ జూపింతున్.

తే. అనుచు మొలసున్న దర్వీచే నంబరంబుఁ
జిమ్మునంతనె నోటిరాజీవమిత్ర
తేజమునఁ దోఁచె నత్నభాస్థలి సమస్త
జనులకన్నులు మిటుమిట్లుగొనఁగ నపుడు. 443

శా. కైలాసంబును దానిమీఁదఁ గనకాగారంబు నం దొప్పుర
త్నాలీఢోస్నతపీఠ మాపయి సమున్యజ్యోతిరాకారుఁ డౌ
బాలార్కాహితమౌళి యాశివువరిఁ భాసిల్లుశీతాద్రిరా
డ్బాలారత్నము తత్సభం బ్రమథతండం బాది తేయావళుల్, 444

వ. మఱియును. 445

ఉ. మౌనసూత్రవచోవిలాసములు రంభానాట్యసంరంభముల్
నానాగాయకగానములు పటహావీణావేణుభేరీముఖ
ధ్వానంబుల్ వరవందిమాగధుల కైవారంబులుఁ నేత్రహా
స్తానూనాశ్చటులుఁ సమస్తజనహృద్యం బై దిశల్ నిండఁగాన్. 446

శా. మింటం దోఁచినఁ దత్సభాజనులు పేర్మిం గాంచి వే లేచి శ్రే
ష్ఠంట ల్శాలములందు నిల్పి నతపాలా! దేవచూడామణీ!
కంటిం గంగ తరింపఁజేయుగతి మాకుం గోర్కి లీఁగోరి యీ
వెంటం గన్పడి తీవు మాసుకృత మిర్విం జెప్పఁగా శక్యమే? 447

క. అని సన్నుతించుసమయం, బునఁజౌడాచార్యవిభుఁడుపూర్వపురీతిన్
ఘనమాయాంబరమాచ్ఛా, దనమొనరించుటయు రజతధరణీధరమున్.

వ. అందున్న యశేషవిశేషంబులు నాక్షణంబ. 446

చ కొలుపున నున్నవారల కగోచరమై చనఁ జౌడరాయప
జ్జలజయుగప్రదేశమునఁ జాఁగిలి వందన మాచరించి వా
రలు వినుతించి రి ట్లనుచు రాజకళాధరభక్తఖర్వ! నీ
వలన మదాత్మసంజనితవాంఛలు నేఁడు ఫలించె మించుగన్. 450

ఆ. హృదయములను దావకేష్టలింగార్చన
మహిమ లెఱుఁగలేక మందమతుల
మైన మమ్ము శివునిచూకృతిఁ జూపించి
మసిచి తీవు కరుణ పెనఁగొనంగ. 451

వ. అని యతనింగొనియాడి తద్భక్తు లందఱు తమతమనివాసంబులకరిగి
రమ్మహాత్ముండు తొంటిచందంబున యథేచ్ఛ విహరించుచుండెం
గావున నిష్టలింగపదార్థం బిట్టి దని యానతిచ్చి చెన్నబసవేశ్వరుని
యడుగుల కెరఁగి సిద్ధరామవర్యుండు దేవా! భవదీయకరుణాకటాక్ష
వీక్షణమ్మువలనఁ గృతార్థుండ నైతి ననిపెక్కుభంగులం గొనియాడి
యద్దేశికసాన్నిధ్యాభిమానుజ్ఞాతుండై నిజపురంబున కరిగి నిరంతరేష్టలిం
గార్చనం బొనరించుచు నిర్వ్యాచకంబుగా జంగమారాధనం బొనరిం
చుచు సుఖంబున విహరించుచుండె. 452

క. ఈసిద్ధరాముచరితము, భాసురముగ జనులు వినినఁబఠియించిన ది

గావ్యసునికృపఘోరాఘని, రాసంబొనరించిము క్తిరమఁగాంతురొగిన్.

వ. అని యి ట్లానతిచ్చి రేణుకునితో లోపాముద్రావరుండు తదనంతర వృత్తాంతం బె ట్లయ్యె నని యడిగిన. 454

మ. ఘనకీ ర్తిద్యుతిసిద్ధతాహిపమరుత్కాండాంబుభూభూజ భూ
జనసేత్రోత్పలరాజ! రాజవరపూజాయుక్పదాంభోజ! భో
జనరాధీశసమానకావ్యరచనాసంతోషితాత్యంతపా
వనశాస్త్రజ్ఞసమాజ! మాజనకభాస్వత్పూణభక్తావనా!. 455

క. సత్యజితహరిశ్చంద్రా!, సత్యాలలనేశసదృశసాత్వికగుణ! నా
సత్యజయంతాకారా!, సత్యాశ్లేశ్వరతనూజసమశౌర్యనిధీ!. 456

ఉత్సాహ. పుండరీకవైరిఖండభూపభక్తపోషణా!
కాండసంచయప్రపూరితాచ్ఛకీర్తిభూషణా!
మండలేశమంత్రివర్యమానితోరుభాషణా!
భండనష్టలాఖిలారిపంక్తిచిత్తభీషణా!. 457

గద్యము. ఇది శ్రీమచ్చెన్నమల్లికార్జునకరుణాకటాక్షలబ్ధకవితామాధురీ ధురీణ కౌశికగోత్రపవిత్ర సుకవిజనస్తుత్య పాపయామాత్యప్రణీతం బైనచెన్నబసవపురాణం బనుమహాప్రబంధంబునందుఁ గృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.



కూకదమారయ్య కథ.

శ్రీలోలదృగ్వరాగ్రభ
వైలబిలసభార్యచంద్రహరిహరివాణీ
లోలజసమాఖ్య! వాగ్జిత
లేలేహానముఖ్య! యమృతలింగసమాఖ్యా !. 1

వ. అవధరింపుము కుంభసంభవునకు రేణుకుండు తరువాతికథ యిట్లని చెప్పందొడంగె. 2

క. ఒకనాఁడు చెన్నబసవం, డకలంకగణాలితోడ నాస్థానమునన్
సుకరేష్టగోష్ఠి సలుపుచుఁ, బ్రకటితగతి నున్న యవసరంబున నెలమిన్. 3

మ. సుదతీరత్నముఁ దాను చెన్నబసవేశుం జూడఁగాఁ గోరి కూ
కదమారాఖ్యగణాధినాథుఁ డరుదేఁ గొల్వున్న భక్తాలితో
నెదురై మ్రొక్కుచుఁ దోడితెచ్చి సభలో హేమాసనాఖ్యాదిదీ
వ్యదనూనార్చనకృత్యముల్ సలిపి నాగాంబాత్మజుం డత్తఱిన్. 4

శా. స్వామీ! యెచ్చటనుండి వచ్చితిరొకో సంపత్ప్రభం జెండె మ
ద్ధామం బిప్పుడు తావకాంఘ్రిజలజాతవ్యంప్వసంస్పృష్టి చే
నామోదంబు వహించె నీనిఖిలభక్తాసీకచిత్తంబు లా
హా! మాభాగ్యవిశేష మింత యని శక్యంబౌనె? వాక్రుచ్చఁగన్. 5

క. అని సన్నుతించుచెన్న, య్యనుఁ గన్గొని మాదిరాజు హర్షముతో ని
ట్లనియెవినుమీమహాత్ముని, యనఘచరిత్రంబు వెలుపుడంతయువరుసన్.

తే. ఆత్మశ్యంగారకలనచే నలక నలకఁ, జేసి శ్రీనాగులూరు ప్రసిద్ధి గాంచె
నప్పురంబునకధిపతియైయితండు, పెంపుమీఱఁగభూమిపాలించుచుండి,

క. అష్టోత్తరశతభార్యా
హృష్టుండై తన్ను భక్తి లేమడిగిన సం
తుష్టిగ నొసఁగెడు నియమము
కష్టతరం బనక యిత్తఱిం గైకొనియుండెన్. 8

వ. ఇట్లుండి. 9

చ. ఎడసెడ పంగమోత్కటము లంతయు వేఁడిన నూఁపు యేఁడిన్నారం
బడఁతుల నివ్వఁడొక్కొ నొకభూపుని డానిని గండ నిచ్చునో
పుడమిమగం డటుంచు హితపుంజము రాజు సెటుంగనీక యే
ల్లెడ ధర భూమిభర్త కిఁక నింతులు లే రనిపించె నంతటన్. 10

క. నారదుఁడు గానశాస్త్రవి
శారదుఁడు సమస్తవిబుధజాలశిఖాభృ
న్మౌరదుఁ డీశ్వరచింతా
పారదుఁ డొకనాఁడు శర్వభజనోత్సుకుఁ డై. 11

శా. కైలాసంబున కేగి పారిషద వాక్కాం తాచ్యు తాదిత్య ది
క్పా లాంభోజహి తామృతాంశు ఖగరా ట్గంధర్వ విద్యాధర
వ్యాళాధీశ్వర సిద్ధ సాధ్య నిగమవ్రాతంబులుఁ గొల్వఁగా
బ్రాలేయాచలకన్యకాసహితుఁడై భాసిల్లుసర్వేశ్వరున్. 12

ఉ. చూచి నమస్కరించి శ్రుతిసూక్తుల సన్నుతిసేయ వానితో
బూచులతోఁడు పల్కె మునిపుంగవ! లోకములోనిచర్య లె
ట్లై చనుచున్న వే! భువన మారసి వచ్చితి విప్పు డన్న నో
మేచకకంఠ! యొక్కగతి మేదిని గాంచితిఁ జిత్తగింపవే. 13

ఉ. రాజితనాగలూరినగరంబున గూకచ మారయాఖ్య గో
త్రాజనపాలుఁ డాత్మవనితాతిలకంబుల నూటయేడ్వురఁ
వ్యాజము లేక భక్తినివహంబుల కిచ్చినఁ జిక్కె నొక్కయం
భోజదళాక్షి వేఁడుగణపుంజము రాకయె రాజుకూర్మినో. 14

క. అని యిట్లు చెలిపి కలహా
శనమునియొకకొంతవడికిఁ జంద్రార్ధకిరీ
టుని వీడుకొని నిజేచ్ఛం
జనియెం దదనంతరమున సర్వంసహుఁ డై. 15

సీ. కలకంఠములు నోరుకాయకఁగ వడిఁ గుయ్యఁ
బమ్మినయిలమోఁదితెమ్మ దియ్యఁ
బరిమళసుమఫలభరముచేఁ దరు లొప్పఁ
దేటుదాఁటులమోఁత దెసలఁ గప్పఁ
గుసుమాయుధుఁడు పుష్పకోదండము ధరింప
వలిగాపుపుబ్బాడి వసుధ నింప
శారికాశుకహంససంచారములు మీఱఁ
బూఁదేనిసోనలు పొంగిజాఱ
తే. జాతి గడుఁ గుంపఁ బొంథులు శీతి నొంప
జీర్ణపర్ణాళి రాల లేఁజిగురు గ్రాల
మంచు తెఱవీడ శృంగారమహిమతోడ
జగతిఁ బగిఁ గాంతవాసంతసమయ మంత. 16

వ. అట్టి మధుమాసదివసంబులయం దొక్కనాఁడు. 17

క. ఆరాజు భక్తిఁ జూడఁగఁ, గోరి మహావృద్ధభక్తకుంజరతనుఁడై
శ్రీరమ్యంబగుతత్పురిఁ, జేరఁగ నేతెంచి రాజశేఖరుఁ డంతన్. 18

సీ. చని యప్పురముఁ జొచ్చి తనమది మేర్పడఁ
గోల చేబిగఁ బూని తూలికొనుచు
గోడనీడలఁ జేరి కూర్చుండఁ గోరుచు
నకట! మహాదేవ! యని పలుకుచు
బోరేఁడు చనువెను బడలికచే వంగి
మోఁకాళ్లపైఁ గేలు మోపికొనుచుఁ
బితాదెస నెవరైనఁ బిలిచిరో యని నిల్చి
బయ లాలకించి విభ్రాంతి గొనుచుఁ
తే. జుట్టుకొని నవ్వచిఱుతలఁ దిట్టుకొనుచు
నెండ కడ్డముగాఁ దాళవృంత మిడుచుఁ
బనికిమాలినజీవితమునకు విసిగి
నృపునిసభఁ జేర నరిగి తన్నికటమునను. 19

చ. దలముగ వేఁడియూర్పు లెగఁదట్టుగఁ జెమ్మట లూర భూమిపై
నలసతఁ గూరుచున్న శరణాగ్రణిఁ గన్గొని రాజమౌళి చె

గ్గిలి భయ మంది లేచి చని కేవలభ_క్తి నమస్కరించి యీ
యలఘుఁడు చాల డస్సెగద నా!యని నెమ్మదినా_ర్తి నొందుచున్.
సీ. ఆతపహరణార్థమప్పుడప్పటువితానము లేయఁబంచివెంట నెసుమాంబు
ప్రులు సైనఁ జిలికి కప్పురమునీనులనూఁది మేలిచందన మెఱమేగి తాళ
వృంతంబు చేఁ బూని విసర జంబీరనాగరమిశ్రతక్రంబు హరసమర్ప
ణముచేసి యింతింత నాలుక ద్రవ మూరఁ బట్టినకొంత సేపటికి నేద
తే. దేవ! చరమూ_ర్తి కన్నులు డెఱిచి వినయ
భరితుఁ డగురాజుఁ గనుఁగొని భళిర! పార్థి
వేంద్ర! నీభ_క్తి వన్నియ కెక్కి మమ్ముఁ
బోలుబడుగులఁ బ్రోవంగఁ బుట్టి తౌర!. 21
తే. బాపురే! యౌర! విమలసద్భ_క్తిపూర!
నిన్నుఁ బోలంగఁ గలరె? యేనృపతులైన
సకలజగములు నిండెఁ దావకసమాఖ్య
యనినఁ గ్రమ్మఱ మ్రొక్కి యయ్యవనివిభుఁడు. 22
చ. చపలుఁడ దుష్టనర్తనుఁడ శౌర్యగతోత్సుఁడ దుర్మదాంధుఁడఁ గా
గుపితుఁడ లోభదూషితుఁడఁ గ్రూరుఁడ పంథుఁడ భ_క్తిహీనుఁడఁ గా
వ్యపగతసత్యవాక్యుఁడ పయూషహితాత్ముఁ డనైననన్ను నీ
విపు డిటు సన్నుతింప నగునే? శరణాగ్రణి! యన్న నన్వ్రుచున్. 23
ఉ. కూకదమాక! యాత్మనుతి సూడదు భక్తుల కన్ననీతిచే
నీకరణి న్వచించి తిపు డింతియె కాని భవత్సమానుఁ డే
లోకమునందు నెంచినఁ గలుంగఁగనేర్చునె? దీనలోకర
క్షాకర! నిన్నుఁ గాంచితి హృదబ్జము సంతస మందె నెంతయున్.
ఉ. మారవిరోధిభ క్తులకు మాటున దాఁచక యగ్నిసాక్షిగాఁ
గోరి వరించుభామినులఁ గొంకక కొమ్మని యిచ్చువార లీ
ధారుణి లేరు నీ వొకఁడు దిప్ప నహా! యిటు లుండఁ జెల్లదే!
సారవివేకధైర్యగుణసాహసముల్ శివభ క్తకోటికిన్. 25
ఉ. ఇంతుల నిచ్చుమూరఁ డని యే మును చాలఁగ విన్నవాఁడనై
సంతస మంది వృద్ధసభ సంభవ మైనది గాన సిట్టిచో
జెంతల సేవసేయుటకుఁ జేడియ యొక్కతె యొప్ప నంచు నే

నెంతయుఁ గోరి వచ్చి తిట నింతులు లేరని వింటి నీ కిఁకన్. 26

క. వినియును భక్తిగుణాఢ్యుఁడ
పని నినుఁ గనువాంఛ నిచటి కరుదెంచితి నా
కనుఁదమ్ము లలరె నే నిఁకఁ
బనివిని యెవ నన్ను జడిసి పార్థివుఁ డనియెన్. 27

తే. అనఘ! జంగమవర్య! మదాలయమున
కరుగుదెంచి శివార్చన మాచరింప
కెటులఁ బోవచ్చు నీవేళ నిందు నిలుపుఁ
డన్నిపనులు విచారింత మవల ననిన. 28

శ. భార్యారహితుఁడు సేయుస,పర్యానివహంబు గొనఁగవలదని ధరలో
నార్యులుపలుకఁగవినియును,మర్యాదయెపూజగొనఁగమాకిటనీచేన్.
వ. అనిన భూవరుం డిట్లనియె. 30

క. స్వామీ! యున్నది యింకొక
కామిని మీదాసి కరుణఁ గాంచి సపర్యా
స్తోమము గైకొని మామక
ధామము పూతంబు సేయ ధన్యుఁడ నగుదున్. 31

క. నాపుడు మును భక్తాలికి, నీవెలఁదుల నిచ్చియుండ నెలఁతుక గలదం
చీవనిన నెట్లు నమ్ముదు, భూవర!మిథ్యోక్తులాడఁబోసఁగునెయనినన్.

ఉ. శరణవరేణ్య! నాపలుకు సత్యముగా నొకయింతిమాత్రమే
యెరు లడుగంగ రాకునికి నున్నది కామిని లేనియట్టియా
పురుషుఁడు చేయునట్టి చరపూజ యనర్హమటంచుఁ జిత్తమం
దరయక రమ్ము మామకగృహాంతరశీమకు వేగ నాపుడున్. 33

ఉ. పక్కున నవ్వి యాకిపటభక్తవరుండును నీదుభక్తి పెం
పెక్క జగంబు మెచ్చుఁ జరియించితి వింతియె కాని లోపలం
జిక్కినయాసపెంపు విడిచేయఁగఁజాలవు లోభవృత్తి నీ
కెక్కడ సంభవించెఁ బరమేశ్వరుఁ డీగతి కిచ్చ మెచ్చునే?. 34

ఆ. అసిమిలోనిదొకటి యమ్మెడుదొక్కటి,యనినచంచమయ్యె నవనినాథ!
భార్యదాఁచి యింకఁ బడఁతులు లేరని,చాటఁబనిచితౌర జగతియందు.

క. గుతియిడి పరువెత్తుదు నని, పఱిఁజేరఁగ వ్రేలెఁడంత తక్కువ యైనం

గొఱతయకాదేయించుక,తతోఁగినసియమంబుమోక్షదంబగునె?నృపా!
క. భూమిని మునుపాటయువది,నోములునొకరంకువలనసూన్యనంబగు నో
సోమాన్వయదీపక! నీ,భార్యిమిక మిఁకఁ దెలిసెవేయుఁ బలుకఁగనేలా?
వ. అసిన మానవేంద్రుండయ్యా! తొయ్యలిం డాఁచియుంచితినని పెక్కు
భంగు లానతిచ్చితి రీవాక్యంబు లస్తద్బుద్ధిసంపాదనహేతుకంబులు
గాని నన్ను నిరాకరించుట గాదు భవత్సన్నిధానంబున నాగుణదో
షంబు లున్నట్లు విన్నవించెద మన్ననచే నవధరింపవలయు నాకుఁ గల
లలనాజనంబు లందఱు మహేశ్వరాధీను లైనకతంబున నియ్యింతి
యుండు టెఱుంగక లోకంబునజనంబులు రాజునకిఁక భార్యలు లేరను
కొని రింతియె కాని గణాధీశ్వరు లరుదెంచి చంచలాక్షి నర్థించుటయు
నేను నాయెడ లేదని యసిచిపుచ్చుటయు లేదిప్పుడు మీ రేగుదెంచి
కాంక్షించితిరి గావున సమర్పించెద దానిం గైకొని నన్నుఁ గృతా
ర్థునిం జేయు మనిన నక్కుహానాజంగముం డిట్లనియెఁ. 38

సీ. అను వైనసతు లెల్ల నయ్యలపాలుగాఁ
గొఱమాలి చిక్కినకుటిలమతియె
మాటసూ టెఱుఁగదో నోటిగయ్యాళియో
యాచారహీనయో యేసురాలో
పనివంజయో యింటిబాససబిడ్డయో
వెఱ్ఱిచెయ్యినులదో చిఱుగొట్టో
తెవులు గొట్టియె వైసుదీఱినమేనిదో
యోజమాలినదియో బీజుగొట్టో
తే. యెవ్వరికి నక్కఱకురాని యిగురుఁబోఁడి
బోర మల్లన్న పాలన్న పోల్కి మా కొ
సంగఁ బలఁచితివో జాలుఁ జాలు నీప్ర
సంగ మటు లుండనిమ్ము రసాతలేశ! 39

ఉ. నాపుడు స్వామి! యీ యవగుణంబులలో నొకటైన లేదు త
జ్జీనదాభవేణియెడ శ్రీకర సర్వగుణాభిరామ దీ
నావనశీల జంగమపదాంబుజభక్తివినిశ్చలాత్మ దే
వావలి కైన దానిఁ గొనియాడఁదరంబె? యటండు లోకముల్. 40

క. జంగముఁ డిట్లను వర్తకుఁ, డంగడి సమ్మంగఁ జిక్కినది యిద్దేపో
రంగైనవస్తు వన్న, ట్లంగన బల్మంచివనుట కిక్కజ మయ్యెన్. 41
క. నెలఁతుక యిలఁ గల చెలువల,తలపొమ్మని మన్ననలఁదగిలింపకు మీ
పలుకులువలవలీవేణుల,కులమెక్కడభక్తియెచటఁ?గువలయనాథా.
వ. అనిన రా జిట్లనియె. 43
ఉ. ఏల నిరాకరించెద? రహీనగుణాకర యైనబాలికా
మాళిని వేడునట్టిచరమాన్యున కాత్మశరీరకృత్తికిఁ
వాలున నొల్చి తీసి చెలువంబుగఁ జెప్పులు మల్చి యిత్తునో
కాలగళస్వరూప! సముఖంబున నేటికి? రాయబారముల్. 44
చ. అటు గొనిపోయి యొక్కమణిహర్మ్యతలంబున హీరరత్నసం
ఘటితసువర్ణపీఠమునఁ గాయజసంహారుమూర్తి నుంచి హృ
త్పుటగతసమ్మదంబు వెలిఁ బొంగఁగ నాత్మసతీలలామ న
చ్చటి కొకచేడెచేతను వెసం బిలిపించెను దత్క్షణంబునన్. 45
ఉ. అందెలు మ్రోయ లేతనగ వచ్చపువెన్నెల గాయ మోమునడాల్
చందురు సింకసేయ బిగిచన్నవ యద్రులతోడ రాయ మై
మంచనమింపు రోయ జడకూటి చీకటిచాయ మూయ నా
చందనగంధి వచ్చె విభుచక్కికి సిబ్బితి యామతింపఁగాన్. 45
క. చనుదెంచి విభునిభానము, కనుసన్నం దెలిసి శరణకంఠీరవస
ద్వానజాతములను వందన,మొనరిచి భయభక్తులమన నుగ్మలిపలికెన్.
ఉ. ఓమహిత ప్రభావగుణ! యోకరుణాపరాశి! యోగురు
స్వామి! యజాదిదేవత సన్నుతి సేయ గలేనియట్టి మీ
కోమలపాదపద్మము గుశిభక్తి నుతింప గా వరం
బే? మముఁబోలువారి కని భీతమ్మగాయతనేత్ర క్రమ్మఱన్. 48
తే. నీకువెలుఁగుబొక్కి చెలుకనఁ గరుచి
మూఁగ శబ్దవిగ్రము గ్రహింప
లేనిపరిదిఁ బా దేనప్రభోక్తి
భక్తి నెలియ నాకు శక్తి గలదె. 49
చ. నినుఁ బొడగంటి హృత్ప్రియనినీగధిఁ దేలఁగఁ గంటిఁ క్రమ్మఱ
జననము వీడఁ గంటి సరసంబుగ ముక్తికిఁ ద్రోవఁ గంటిఁ బా

వనతరజంగమావలిక్రపాపరిపూర్ణతఁ గంటిఁ దొల్లి చే
సినసుకృతంబు లీయెడలఁ జేకురఁ గంటిని మంటి నెంతయున్. 50

వ. అనిన జంగమపర్యం డి ట్లనియె. 51

ఉ. పోయెడివాని నన్ను నట పోవఁగనీక భవదవ్వరుండు తాఁ
దీయనిమాట లొప్ప ననుఁ దెచ్చె మదంబుజపాణి వేడినం
గాయజవైరిభక్తునకుఁ గాయము చర్మము నొల్చి సంబవ్రల్
సేయఁగఁ జాలుదయ్య యిఁకఁ జెచ్చెర రమ్మనియంచుఁ జెప్పుచున్. 52

చ. జనవరుఁ డాత్మమోహావిపశత్వమునందున భార్య నింతగా
ఘనతరఁ జేసి గాక మును గంటిమె? వింటిమె? యిట్టిధైర్యవ
ర్తనల నటంచు నెంచియును దభ్యము గాంచఁ దలంచి పచ్చితిఁ
గనరుహపాణి! నీవినయవైఖరిఁ జూడఁగఁ జాలు దంతకున్. 53

వ. అనిన నవ్యధూవతంసం బి ట్లనియె. 54

సీ. వాదించి గురువింట వైచునారిదె కాక కలుగునే? యమ్మున కలఘుశక్తి
సూటిగానాడించుసూత్రధారిదె కాక జంత్రంబునకు నాట్యశక్తిగలదె?
త్రిప్పుకులాలునిదేకాక దారుచక్రమునకుఁ గలుగునే? భ్రమణశక్తి
గిరిదరిఁ బల్కించువారిదెకాక గుహాలకుఁ గల్గునే? కూయుశక్తి

తే. యటులఁ దానకకరుణ నాయందు నిలిచి
త్రిప్పినట్టివిధంబునఁ దిరుగుదానఁ
గాన సద్భక్తి నడుచుమార్గం బెఱుంగఁ
బరమశరణాగ్రగణ్య! యోగురువరేణ్య!. 55

వ. అని మతియును. 56

చ. కటకట! యిట్టివేసవిని గాల్నడఁ గంటకశర్కరాహ్మతో
త్కటపథదూరభూమిఁ దిరుగం బని యంతటి దేమి వచ్చె? మి
క్కుటముగఁ గానుపించె నరకోళ్ళను బొక్కలు బాదరక్షలే
మిటికిఁ దొడంగరైతి? రని మీనవిలోచన పల్కఁ బల్కినన్. 57

చ. అలికులసీలవేణి! భవి నంటని నేమము మాకు భూమిలో
పలిపశుజాల మెల్ల భవివర్గము కానఁ బదీయకృత్తిచే
మలచినయట్టిసంబవ్రలు మెట్టుదు మేసరణిఁ? శ్రమంబు మొ
క్కలముగ నెంత దోఁచినను గాయసుఖంబున కంతమున్నదే!. 58

ఉ. చిక్కినవారికే బగలఁ జెందుదు నింతియె కాని మున్ను మా
కెక్కడ నెవ్వరు న్వగవ రెన్నఁడు నీ విపు డార్తి నొంది మా
పొక్కులు గాంచి పొక్కెదవు భూతదయారస మేమి చెప్ప నో
చక్కెరబొమ్మ! నీపలుకుచంపము డెంపముకుందుఁ బాపెడున్. 59

తే. పలికితివి చాల చల్లనిభాషణములు
వింటి మిప్పుడ చెవులకు విందు లయ్యెఁ
బలికినట్లున యుండునో భావశుద్ధి
కలన వేఱయి యుండునో తెలియబయ్యె. 60

వ. అనిన నయ్యతిన యిట్లనియె. 61

సీ. నిర్వంచకస్థితి శర్వభక్తాళికిఁ బనుమనోధనములు దాఁచఁబోక
యెసఁగుచు సద్భక్తి నుండెడువారికి శీతలకరమాళి చిక్కుఁగాక
తక్కులు విద్దెలుదంభంబుపామరత్వముకామకపటవర్తనము లొదవు
వారిచేఁ జిక్కకవాఙ్మనఃకాయకర్మములువేఱుగఁజేసి యమ్మృతపవముఁ
తే. బాయఁజాలుదు నయ్య! యిప్పట్టునందుఁ
దెలిసి యుండియు నాడంగవలసి యిట్టు
లాడితిరి నామసి పరీక్షఁ జూడఁబలయు
నని తలంచినఁ జూడుఁ డోయకలుషాత్మ!. 62

చ. అనఘుడతండు పల్కు 'వసితా! ఘనకూపముఁ గాంచి యెంత లోఁ?
తన దగుదాసిలో నడిగి యంచలిమ న్నొకముద్దేఁ జైనఁ దేఁ
జన;' డనుమాడ్కి భాక్తికవచస్సముదాయముఁ జూపవచ్చుఁ గా
ని నడుప శక్యమే? యనిన నీరజలోచన ధీరచిత్త యై. 63

క. తనపతిఁ గని యాషనుప, వ్వనజాతముఖులకు మదీయతనుచర్మము గొ
బ్బున నొల్చిమల్చి సంబ్ర, మొనరిచి యిమ్మనిన సమ్మదోన్నతమతియై.

క. సాహసము మీఱి సతియై, మోహంబించుకయులేక ముఖమునధైర్యో
త్సాహములుదోఁపఖిద్గము, బాహుపునమర్పశరణవల్లభుఁ డనియెన్.

ఉ. మందున కాకు డెమ్మనిన మ్రాసిమొవల్ దెగఁజూచి నట్లు గో
రం దగఁ జీరుదాసిని గరంబున గొడ్డలి గొన్నయట్లు నీ
వందితి కత్తి సంబ్రమునకై సతిఁ జంపఁ దలంచినాఁడవో!
యెందున దుర్మదాంధులు మహీపతు లన్నవిధంబు గన్పడెన్. 66

తే ఇంతద్రోహుల మైతిమే యింతిఁ జంపఁ
బంపఁ బెండ్లికుమారుఁడు వఱవపోఁప
గౌరికళ్యాణములు పాడుకరణి యయ్యె
మేము సుఖ మంప దలఁచుట మేదినీశ!. 67

చ. జనవర! మాకు సంబవు లొసంగెడుహాఁడవయేని నీగతిఁ
ఘనముగ రద్ది గానియక కొమిసిఁ జేకఁగసీక మమ్ములం
గనుఁగొనసీక చాటునకుఁ గైకొనిపోయి తవంగకృత్తి మె
ల్లన వఱలించి మల్చి యకలంకమతిం గొనితెమ్ము పూనెదన్. 68

మ. అనినఁ భూపతి మ్రొక్కి చేన! భవదీయాభీష్ట మెట్లైన నే
నొనగం జేయుదు యామమాత్ర మిట మీ రుండుండు పూనెజ్జపై
నని యట్లాతని నుంచి కాంతయును దా నభ్యంతరావాస మొ
య్యనఁ జేరం జని హస్తకల్పితకృపాణాగ్రంబున స్నేర్పునన్. 69

క. అక్కాంతవీఁపుచర్మము, గ్రక్కున నాజంగమయ్య కొల్లాదికి రా
నొక్కింత దిగిచి సంబవు, లక్కజము గఁదర్చిపైఁడిహారివారణమున్.

క. జతనముగ నుంచి భస్మస, హితతాంబూలంబుగొనుచు నెంతయుభక్తిం
గుతలపతిమ్రొళ్ళినిడియది, యతిరయమున జెచ్చియుంచెనాతనియెదుటన్.

మ. ఉనిచినఁ గాంచి యోనృపకులో త్తమ! మా కనుమానమయ్యె నీ
పనిజనుఁ డైన నింతవడిఁ బన్నఁగ నేర్పఁడె? ముస్ను నీగృహం
బున నివి యున్న వేమొ మసిబూ సివి నేరెఁడుకాయ లన్న భూ
జనములు మెత్తురే? కొనుము సంబవ లే లిఁక బోయివచ్చెదన్. 72

ఉ. నావుడు భీతి నొంది నరనాథుఁడు పల్కు మహోత్త్మ! నేఁడు నీ
సేవకురాలిచర్మమునఁ జేసితి నింతియు కాని మున్ను మా
తావున మీ కొసంగుటకుఁ దాఁచినవాఁడను గాను సర్వభూ
తావలి సాక్షి నమ్ము విడనాడకు నన్నను నాతఁ డుగ్రుఁడై. 73

చ. పుడమిమగండ నీసుడవు పొంచయినన్నిజకాంతచర్మ మే
కడఁ దెగఁగోసినావొ యది కన్గొనెవం దరుణీలలామ యు
న్నెడ కిటు రమ్ము పోవ మని యెంతయు సర్వప్రకృత్తిఁ బల్కినం
దడయక యయ్యఁ దోడితొని తాఁ జని మూర్ఛ మునుంగుకాంచినన్.

సీ.అతనికిజూపియోయంగన! చరమూర్తియరుదెంచినాడు లెమ్మనినయంత
గనువిచ్చితెప్పిఱి కరములు మోడ్కాళ్ళపైనూనితనుభరమూనివెన్ను
వెనుకకు విఱిచి యా ఘనునిగటాక్షవీక్షణమునమునుపటికరణిఁజర్మ
మలరిసొంపెక్కు దేహముగల్గిలేచియాత్మాంఘ్రిలకెఱఁగినయతివఁగాంచి
తే. పార్థివునితోడనని యెనీపద్మగంధి, మేనుగోసినజాడయేమియునుగాన
రాకయున్నదినీమాటమాకుఁదెలిసె, నెన్ని విధములనీనైజమేలమాను?
క. కోకిలతో సరి యగునే? కాకము? వజ్రంబుసాటి గనునే పటికం
బాకరణి భక్తవర్యా, నీకముతో నీపు పోలఁ నేర్తువె? యధిపా!. ౮
చ. పొలఁతులమిన్న సర్వగుణపూర్ణ యటం చనురక్తి నొంది నీ
జలజవళాక్షి నయ్యల కొసంగక డాఁచినవాఁడ విప్పు డె
ట్టులఁ దవనూనచర్మము కటుక్కునఁ గోసెద వింతమాత్రముం
దెలియనివాఁడఁగాఁ దలఁచితే ననుఁ జాలు మహీశ! నాపుడున్. 77
ఉ. నాతిని డాఁచినాఁడ వని నాయెడ నేరము పూన్పఁబోకుఁడీ
యీతఱి నీపు చూడ రచియించెదఁ జర్మముఁ గోసి సంబ్రమ్
భూతపతిస్వరూప యని బోటిని డగ్గఱి కృత్తి యొల్వఁగాఁ
జేత నిళాతహేతి నతిశీఘ్రముగాఁ గొనినంతలోపలన్. 78
ప. ఆజంగమరూపంబు విడనాడి మహాదేవుండు. 79
సీ. ఒకకేల మొనవాలు సికపట్టి వినుజాలు
మొలతోలు నెమ్మేనఁ దెలుపుడాలు
చేతఁ గంకటితుండు చెంప జాబిలిచెండు
గడల జేజేపిండు జడలదిండు
గుదిగొన్న మెడఁ గప్పు నుదుట వ్రేలెడునిప్పు
కసికరంబునునొప్పు కనులమెప్పు
చెలువైనసామేన నలరెడుగసుచాన
పలుకు తేనియసోన నలుపులీన
తే. వెండికొండఁ బోలువెలగిత్తపైనెక్కి, బాసవాలుగములుబలసికొలువ
నాకసంబుపుడమి నలమినవెలుఁగునఁ, గాన నయ్యె బేసికంటివేల్పు.
తే. ఇట్లుప్రత్యక్షమైనసర్వేశ్వరునకు, బుడమిసాష్టాఙ్గమెరగియాభూమిభర్త
ఫాలతలమునఁ గెంగేలుగీలుకొల్పి, యధికసభ్క్తియుక్తినిట్లనినుతించె.

ద్విపదగర్భసీసము.—

శ్రీపార్వతిలోల! శ్రీజనపాల పాపాబ్ధివాతూల! భక్తానుకూల!
పన్నగాధిపహార! పాండుశరీర! సన్నుతసురవార! జననవిదూర!
నందీశకంఖాణ! నాట్యధురీణ! పందానుసంత్రాణ! వసనిధితూణ!
భర్మాద్రికోవండ! పాలితాజాండ! నిర్మలగుణకాండ! నిర్భావదండ!
తే.యక్షనాయక!మిత్రహవ్యాసినేత్ర!,శిక్షితాసురగోత్ర!చిన్మోక్షసత్ర!
మేశసంభవభంగ! పృథ్వీశతాంగ!, పాశమోచనచెంగ! పద్మేశసంగ!

వ. అని యిట్లు సన్నుతించు భూవల్లభుం గనుగొని వయారసభరితాం
తరంగుం డై యాలతాకుంతాంతకుం డిట్లనియె. 83

ఉ. రాజకులావతంస! యపురా! దృశచిత్తుడ వీవె యెన్నఁగా
నీజగమందు నీకు సరి యెవ్వరు? నీరమణిలలామ యీ
నీజలజాక్షి భైర్యగతి యేమసి చెప్పఁగ వచ్చు? మాహృదం
భోజము విప్పనం వనరె భూనుత! తావకభక్తి కెంతయున్. 84

తే. ఐన నొకమాట దెలిపెద నవనినాథ!
కామభోగానుభవములఁ గాంత నీవ్ర
పేర్మిఁ గొన్నాళ్లుపవర్తించి పెదప నాగ
మాంబికాసుతుఁ డుండుకళ్యాణమునకు. 85

మ. చని యీ శైవధురీణుఁ గాంచి సకలాశాసంతతాయాతభ
క్తనికాయాభవతత్త్వగోష్ఠి మది నుత్సాహంబుతో నెప్పుడు
న్వానుచుం బద్మామలప్రసాద మచట శ్రేమారు సంతృప్తిగాఁ
గొనుచుం గొండొకకాల ముండి తుది నన్గూడంగ రమ్మావెసన్. 86

శా. ఆరీతి న్నిరిజాధినాథుఁడు నదృశ్యాకారుఁ డైనంతటన్
నారీరత్నముతోడ నద్భుతమనోనాళీకుఁడై సాభుసా
కారుండై పొడచూపె మోక్ష మెడఁ గాఁగం గొంతకాలంబు సం
సారభ్రాంతి దగిల్చెఁగా యని జగుప్సం జెంది రా జత్తఱిన్. 87

చ. నిజగురుమూర్తి కేవలనీలగళాపరమూర్తి చక్రిపం
కజభవముఖ్యనిర్జరనికాయనుతామల కీర్తిసేవక
ప్రజహృదయానువర్తి ఘనభక్తసముచ్చయచక్రవర్తి శి
ష్యజనమనుప్రదానవిలసద్గుణపూర్తి విలాస మొప్పఁగన్. 88

మ. చనుదేరం బొడగాంచి భక్తి నెదురై సర్వంసహానాథుఁ డం
గనయుం దాను నమస్కరించి కడువేడ్కం బ్రేమఁ దోడ్తెచ్చి యొ
య్యన కత్తోన్నతపీఠమై నునిచి యర్ఘ్యప్రపూజావిధుల్
చనరం జేయుచు స్వాగతం బరసి చిత్తం బూనఁగా నిట్లనున్. 89

ఉ. దేవ! మహానుభావ! భవదీయమహామహిమం బడెట్టిదో
భావజవైరివృద్ధతరభక్తవరాకృతి దాల్చి వచ్చి మ
ద్భావపరీక్ష చేసి పరివారముతోఁ దనరూపు చూపి సో
ద్యావహయూవనంబు ద్విషదంతకఖడ్గము నిచ్చె మెచ్చుగాన్. 90

తే. ఇచ్చి నిజపక్షసంప్రాప్తి కెడమ యిట్టి
చనియె గురుసార్వభౌమ! యీచంద్రవదన
ధైర్యవిస్ఫూర్తివలన నహార్యచాప
దర్శనం బయ్యెఁడు నాతపము పండె. [రుదా?

క.అనఘుడు గురుఁడనునది యొక, ఘనమా? భక్తులకు శివుఁడుగనుపడుట
మనుకమ్మరగుండయ్యకు, తనరూపముచూపివయసుదయసేయఁడొకో?
క మానినిధైర్యము పెద్దగఁ, బూని పచించెదవుతొంటిపొలఁతులలోని
చానసరియగునెభక్తిని, ధానంబున కనిన జడిసిభరణీపుఁడనియెన్.23
క. ఎఱుఁగక యిటుగొనియాడితిఁ, దెఱవనునాతప్పుసైఁచిదేహమ్మును బెం
పఱుముగఁ దరుణులుభక్తిం, జఱపినవిధమానతిమ్ము సంశయ మెడలన్.
వ. అనినఁ దద్దేశికశ్రేష్ఠుం డి ట్లనియె. 95

ఉ. శంబరవైరివైరిపదసారసభక్తగణార్చనక్రమా
లంబనితాంతకల్మషకలాపమహాన్నతభూతధాత్రిభృ
చ్ఛంబ సమస్తలోకనుతసత్యవచోనికురంబ వీరసం
గాంబ యనంగ నొక్కసతి యంచితస్ఫూర్తిఁ దనర్చు నెంతయున్.96
ఉ. ఆతరుణీలలామ పతి యంబర కేశుఁడఁ జెందుపెమ్మటన్
• బాతకదూరసద్గురుకృపాకలనంబున భక్తిచిత్తయై
ఖ్యాతి జనింపఁగా కదురు కాయక మూని తదీయలబ్ధిచే
బ్రీతిగ నేవుఁదయ్యలకుఁ బెట్టు నిరంతర మొప్పినాన్నముల్. 97

-ఇది వీరసంగాంబ కథ.-

చ. ఇది వ్రత మూని సల్పుతపలేఖణభావవివేచనార్థమై

మదనవిరోధి యామగువమందిరసీమకు జంగమాకృతిన్
గదిసినఁ గాంచి మొక్కి కుతుకంబునఁ బూజ లొనర్చి పద్మసా
స్వదమగుభోజనం బిడిన సంతస మొప్ప భుజించి యంతటన్. 98

చ. పడఁతిరో! నిత్య మైదుగురు భక్తుల కన్న మొసంగి కాని వే
కుడువవు నీగృహంబునను గుమ్ములు గాదెలు లేవు నీకడం
గొడుకులు లేరు తెచ్చియిడఁ గూలి యొనర్చిన నీదుపొట్ట కే
గడుచుట దుర్లభంబు దినకాయక మెట్టిదో మాకుఁ జెల్పుమా. 99

వ. అనిన నాసతి యి ట్లనియె. 100

క. కలిమికిఁగారణంబు బలుగాడెలుగుమ్ములు గావు నీదుస
జ్జలరుహభక్తి గాని యివి చాలఁగ గల్గినఁగల్మి లేనిచో
బలితఫ్రలేనిచూడ క్షణభంగుర మై చనుమేటిభాగ్యముం
దలఁతురె దొడ్డుగా జగతిఁ దావకభక్తులు మానసంబునన్. 101

వ. అని మఱియును. 102

చ. అనుపమమైన మద్గురునియానతి భక్తిగణార్చనార్థమై
ఘనతరభక్తి నీదురు కాయక మొక్కుట పూని దీసిచే
ననుదిన మస్మదీయనియమాచరణం బొనఁగూడఁ జేతు నో
యనఘతరాత్మ! యుంచు వినయంబునఁ బల్కిన నాతఁడిట్లనున్. 103

క. కాయకము దలఁప గొంచెము, పాయకనీ సేయుచున్న భక్తార్చలకా
దాయముచాల దుదినగతి, మేయనవ్రనజరుగునసనసంతియతనితోన్.

చ. ఉరుతరపుణ్య! మీ రెఱిగియుండియుఁ బల్కుటచోద్యమ యెయ్యము
న్నరణులు కొద్దికాయకమున న్బహుజంగమపూజ సల్పరే!
ధరణి నటన్న నప్పగిదిఁ బప్పక చేసినవార లెవ్వరో
తరుణి వచింపుమా యనినఁ దచ్చరణాగ్రణి కాఁ యి ట్లనున్. 105

[illegible] చక్రిమోచయ్య కథ. [illegible]

క. ము న్నొక్కండు పయోజగర్భబలభిన్మధ్యామ నీఁను
తొన్నన్న త్యాశ్రయపావచంద్రధర గేహా స్థాంతపద్మండు వి
చ్ఛిన్నాఘుండు సమస్తలోకజనతాసేవ్యాంఘ్రి నెచ్చోటమూ
దన్నాఖ్యుండు గలండు జంగమపదార్చాసక్తుఁ డిద్ధారుణిన్. 106

ఉ. ఆతఁడు భక్తి నిత్యము గణాలయసీమలి క్రేగి తన్నతి

జాతము దంప ఓోళ్లకడ జాజీనబియ్యము చేరెఁ డేరి సం
ప్రీతి దలిర్పఁ దెచ్చి తనప్రేయసి కిచ్చిన నాపె వానిపై
భూతి విదల్చి యొక్కబలుపుట్టిక లో నిడి యాతుణంబునన్. 107

క. గురుకృపచే నటియమై, పగిలినబియ్యంబు వండి భవభక్తసము
త్కరమునకు నన్న మొసఁగుచు,వరతరకల్యాణపురిని భాసిలునంతన్.

చ. బసవఁడు తత్క్రమం బెఱిఁగి భక్తుల నంపఁగఁ బిల్వ బంచి మా
బసలకు వచ్చి యొక్కశివభక్తుఁ డులూఖల మున్న భూస్థలి
న్దసఁవికీర్ణ ధాన్యకణము ల్గొనిపోవు నతండు రాకము
న్నె సకలమందిరస్థలులు నింపుఁడు దంపెడుచోఁ బియ్యము ల్.109

ఉ. ఆపెనుపేదభక్తునకు నంపఁడు ముంగలభంగి నీగతిం
బ్రాపొనరింప మే లనుచుఁ బల్కిన వారలు సమ్మతించి త
ద్రూపిత మట్ల సేయ భవదూరుఁడు మాకఁడు తొంటిశీతనా
రేపకడం బిరానఁ జని శ్రీదళుకొ త్తఁ దదంగణంబులన్. 110

క. మెండుగ నుండిన సన్నపు, దండులములు గాంచి బసవదండాధీశా
ఖండకృపామతి నేఁడిటు, పండువుగా దొరికెనుచు భావంబలరన్.

ఆ.అచటనున్న జూచియాతండులంబులు,మోయుకొలఁ దిపెద్దమూటగట్టి
మోచితెచ్చియింటిముంగిటనిలిచిని,జాంబుజాక్షిబిలువనతిరయమున.

చ. ఎదురుగ వచ్చి బోటి హృదయేశ్వరుమూఁపున మూట గాంచి లో
నొదవినభూతిమై నసియె నోగుణభూషణ! నిత్యచర్య చే
వదలితి వేల? చూచి గణవర్గము నవ్వరె? బియ్య మట్ల నేఁ
డొదులుగ నబ్బె నంచుఁగొనుటొప్పునే?తప్పనిదోఁచదా యెనే?113

క. జీవము శీలము రెంటను, గావఁటిలోఁ గుండలట్లు గావున ధరపై
జీవము గలుగఁ శీలముఁ, బోవిడఁ తగు నే?యింతయాసపొందుట మేలే?

వ. అనిన నతం డి ట్లనియె. 115

ఉ. కామిని నిత్యమై పరగు కాయకలబ్ధియే కాని వారి నే
నేమియు వేఁడి తెచ్చు టొకయింతయు లేదు శివుం డెఱుంగు నా
నేమము ఓోళ్ల చుట్టు కడు నిండుగ నుండఁగ నాలితండుల
స్తోమము దండనాథుకృప దొర్లుటగాయని జంగమార్చకై. 116

క. కొనితెచ్చినాఁడ ననవ్వుడు, వనితామణివలికె వారివసతుల లోన

న్మును పెన్నఁడిట్లుచిలికినె, యనుకొనఁగావలదె? బియ్యమధికముగనినన్.

చ. చిఱుతలు దంప ఱోళ్లకడఁ జిందెనె చూ డిది యేమి వింత యి
త్తెఱఁగున నొల్కఁబోసిరి గదే యని తల్లులఁ బిల్చి వారితో
నెఱుఁగఁగఁ జెప్పఁగావలదె? యేటికిఁ దెచ్చితి విట్టిసేఁతకున్
గఱమెడవేల్పు తాఁ గరుణ గాంచునొ కాంచఁడొ సీవ యంచుమా. 118

మ. అనవుడు నేమియుం బలుక కాతఁడు క్రమ్మఱ వేగ నేగి తా
మునుకొని తెచ్చుచోటుల సమూలముగా నని చల్లి తొంటిలా
గునఁ బనచారెఁ డోరికొని గొబ్బునఁ దే నవి గాంచి మెచ్చి చే
కొని సతి పండి భక్తవరకోటికిఁ బెట్టె మనోహరాన్నముల్. 119

వ. అంత. 120

క. చారునివలనం బసవఁడు, మారనిసతి వల్కునట్టిమాటలు విని నే
నేరనిపని చేసితి నేఁ, డీగతిమై హారిమహిమ మెఱుఁగక యకటా!.

చ. అని మదిలోన నెంచి రయమార గణావలితోడ మారయా
ఖ్యునిగృహ సీమ కేగి వినయోన్నతి మారునిఁ గాంచి మ్రొక్కినం
త నతఁడు భీతిమై సతియుఁ దానునుఁ జాగిలి మ్రొక్కి వేనవే
ల్విినతు లొనర్ప భక్తిసమవేశుఁడు శ్రీబసవేశుఁ డిట్లనన్. 122

చ. అనుపమమైన మీవ్రతమహత్త్వమెఱుంగక పేద లంచుఁ జే
సినయపరాధ మొక్కటి వచించెన భక్తులయిండ్లఱోళ్లదా
పున మునుపంటికంటెఁ బరిపూర్తిగ బియ్యము లబ్బినట్లుగా
నొనరిచినాఁడ మీకరుణ కొయ్యనఁ బాత్రునిఁ జేసి కావరే. 123

చ. అని యిటు వల్కుచున్న బసవాధిపువాక్యము లాలకించి మా
రనిసతి విన్నవించెఁ బ్రభురాయ! దయామతి మీరు మమ్ము సా
క నెనరు పుట్టిచేసితిరి గాని తలంపఁగ నట్లు మేము చే
కొనుటకుఁ జాలునారమె? యికుంతితమస్నియమంబు దక్కఁగాన్.

ఆ. సద్గతిప్రదాత మద్గురుఁ డిచ్చిన, నియమవృత్తి దప్ప నేఁడు చాల
దొరకె నంచు కొసిన ధూర్జటి మెచ్చునే? పరగ నేగిరాఁగ బట్టఁజనునె.

క. మీ రెఱుఁగని దేమున్నది, సారదయాహృదయ! దేవసంగన బసవే
శారాధననిరతుం డై, వా రనుపఁగ బసవఁ డాత్మవాసముఁ జెందెన్.

క. ఎప్పటియట్టుల మారఁడు, గప్పురగంధియును దాను గాయకవృత్తిం

దప్పక జంగమపూజన,లొప్పుగఁగావించుచుండెనొడయలుమెచ్చన్.

వ. అది గావునఁ గాయకంబు లధికంబు లని స్వల్పం బని యెన్నంబని లేదు సద్గురుకటాక్షంబునఁ గొంచెంబైన నధికం బవు ననిన దరహాసిత వదనుండై యతం డవ్వా! నీగురుఁ డిచ్చినకదుపు గనుంగొన వేడు కయ్యెడు నది యెట్టిదియొ చూతము తె మ్మనుటయు నట్లు కాక యని యాసంగమాంబ సత్కారంబునం జని రాత్రంబున థార మూ థారంబుగా నున్న కదురు దివియునంతలోనె పెళక్కున నడిమికిఁ దునకలైయుండినం గని గుండియ ఝల్లు రన బెండుపడి మూర్ఛ మునింగి కొంతసేపటికిఁ దెలిసి తత్ఖండంబులు హస్తతలంబున నిడి కొని శోకవ్యాకులితచిత్తయై బాష్పజలంబు లురుల నిట్లని విలపించె.

ఆ. ఎదురు లేనిభక్తి చిదురుప గానీక
యదరు బెదరు మదిని గుదురనీక
ముదురకరుణ నన్ను చదురుగాఁ బెనిచెడు
గదుర మవ్వ్రితంబు గాచు కుదుర. 129

ఉ. హా! సుగుణాఢ్యదేశికపరాంచితహస్తపయోజదత్త! యా
హా! సతతాంబికావరపదార్చనబృంవసమర్చనాకరా!
హా! సుతమిత్రబాంధవధరాధిపదాత్మజనోపమేయ యా
హా! సుపభూజకల్ప వృధయైతివి యే నిఁక నేమిసేయుదున్. 130

క. అని నగలమిగులఁ బొగిలెడు,వనితామణిగాంచి కపటభక్తుండను నో
వినుతార్థుతశీలా నీ, ఘనమోహాభ్రాంతి నేడుఁ గానఁగనయ్యెన్.131

చ. మునుకొని పెక్కుగా నినుపమక్కకు వెక్కుచు నేడ్చువారి నెం
దున గన నిట్టి భ్రామికము త్రోవయె భక్తికి నాసమూలి చే
సిన గణవ్యూజ బాలశశిశేఖరుఁ డెంతయు మెచ్చుఁ గాక యీ
యనఘున నాజపంజవమహార్ణవమగ్నతఁ జెందవచ్చునే. 132

తే. కదురుమీఁద నెంతకాంక్ష నీకుండిన
దెరవ రెండు మూఁడు వెచ్చి యిత్తు
వగన కుండు మనిన వనిత యాతనిఁ గాంచి
యెల్లుఁగు మంద మొంప నిట్టు లనియె. 133

చ. శరణవరేణ్య నాప్రియుఁడు శర్వపథంబునఁ జెందుఁ బిమ్మటఁ

కరుణ చలిర్ప మద్గురుఁ డఖిండితజంగమపర్యపూజనో
త్కరము లొనర్ప మీకదుపు కాయకలబ్ధి నటంచు నిచ్చె నా
కరుదుగఁ దీనిభక్తి నది యాదిగ తత్క్రిమ మొప్ప జర్పితిన్. 134

తే. ఇపుడు నాజీవ మగునది యిట్టు లయ్యె
నయ్య? నావ్రత మీడేర నానతిండు
గురుపథంబునఁ జెందెవఁ గొదువపడక
యసిన దరహాసపదనుఁ డై యతఁడు పలికె. 135

శా. కాయము వీడెదే కదుపు కాడకుఁగా మది నాసపీడఁగాఁ
జేయవు బాగురే? యినుపస్తీలకు సౌధము గాల్పఁ గూడునే
మాయలఁ జెల్లియంత పెనుమక్కువఁగల్గిన చెండిపైడులం
జేయఁగ బంచి యిచ్చెదము చేకొను మీకదు రట్లు గాసిచోన్. 136

శా. యావజ్జీవోపాధికి, నేవెర వొనరింతు కొమ్ము నెలఁత కదురుగై
చావకు మని తనజోలిం, దేవి పసిఁడిజాతియొకటిఁ గిచిరయమునన్.

శా. ముందరవైచినసతియది, యందకనామది గ్రహింప కయ్యయొమాయం
జెందంజేయఁగఁ దగదే, కందర్పారాతిమూర్తి కరుణింపు మీకన్.

తే. ఇంక నిమ్మాటికిఁ బలికితివేని దేవ!
నీకు నీయాన సెలవిమ్ము నీలగళుని
గూడ నరిగెద ననుమదిఁ గొంకులేక
తతశివాప్తనవేదికా స్థలమునందు. 139

శా. భావం బలరఁగ యొకగుహ, గావింపఁగఁ బంచికదురు ఖండంబులతో
నావివరముజొరఁబోవఁగ, భానుజహారుఁడింత మెచ్చిప్రమథులతోడన్.

క. ప్రత్యక్షుంబై నిలిచిన, నత్యంతకుతూహలమున నయ్యంగన స
న్నత్యభినుతు లొనరించిన, కాత్యాయనివిభుఁడు కరుణ గడలుకొనం

తే. కామినీమణిఁ గైకొని కమలసంభ [గన్.
వామరాధిపనుతిపాత్ర మైనరాజ్య
ధారుణీధరరాజ్యంబుఁ జేరి ప్రమథ
కాండలీలావినోదుఁ డై యుండె నంత. 142

ఉ. అదియునుం గాక. 143

క. అజనిరధనిబలశేరద, వ్రజగిరిరుసింహసమధురాసురనవపో

రుజశూద్రకరిరథాశ్వభటజనాలయ మెప్పుఁబురి పుడమిజంబురనన్.
వ. అప్పురంబునందు. 145

రౌద్రస్తక్క కథ.

ఉ. చొక్కపుసూన్నృతోక్తపురసూదనపాదపయోజభక్తి పెం
పెక్కుగుణానుశక్తి గిరిశేఖరనామవిరక్తి సేవక
ప్రాక్కరినాశనంచయవిపాటనశక్తి వహించి రౌద్రస
స్తక్క ధరాతలంబున మహామహిమాయతి నొప్పు నెంతయున్.

ఉ. పంచశిలీముఖారిపనభక్తుల కెప్పుడు తద్గుణాఢ్య ని
ర్వంచకవృత్తిబూజ లనురాగముతో నొనరింపుచుం జగం
బెంచక నన్యదైవముల నెప్పుడు పల్కక మ్రొక్కల నెవ్వరం
కించి వచించిన న్వినినకేవలనిష్ఠఁ జరించుచుండఁగన్. [డై

క. తరుణిదృఢభక్తిధైర్యము, లరయఁగధర కెల్లఁదెలుపహారుఁడొకచరుఁ
యరుదెంచి తద్గృహాంగణ, పరిసరమున నిల్చిఘంటవాయించి వెసన్:
క. భిక్షాందేహియనఁగ విని, యాక్షణమునదర్వివేడియన్నముగొని యా
ప్రక్షాళితకల్మష చసి, భిక్షకునకుఁ బట్టు మనుచుఁ బెట్టుం బోవన్. 149
క. మెతుకొకటి క్రింపజాఱిన, నతఁడక్కటికంబునొందిహరిహరియనదా
నితఁ డేటి జంగమని సతి, యతికుపితమనస్కయగుచు నడచెం దర్విన్.
చ. అడచిన భీతినొంది యతఁ డడుగులనీరము నించి తూలుచుం
బుడమిని వ్రాలి కోలఁ బిగఁబూని హరీ యని లేవఁబోవ నీ
నుడు విఁకమాను మంచు మది నూల్కొను నాగ్రహవృత్తిఁ గ్రమ్మఱుం
బెడతలవ్రేయ నొమ్మసిలి పెక్కుగ దుఃఖము పిక్కటిల్లఁగాన్. 151
చ. తగిలిన దిక్కుఁ జేనడిమి తామసి రక్కసి దోసకారి న
న్నగపడనీక మ్రింగు తృణమైన నిలం దగ దీడ నన్నుఁ గా
వగ నిఁక నెవ్వరో గరుడవాహనయంచుఁ జనంగ వెంబడిం
బెగఁబరువెత్తి చేకొలఁది తెడ్డున వెస్సెదరంట మోదినన్. 152
చ. పెనుదెసఁ జూడఁబోక తలవీడఁ గటిచ్ఛదమూడ గంట మే
పునిఁ బడవ్రేయ మోము కళదియ్యనియూర్పులు మీఱ బొంతజా
నధర మెండఁ బెట్టుగ నురస్థున జెమ్మట నిండ నొక్కప
ర్వునఁ జనె తత్పురీశ్వరణపుంగవకోటి వసింపుచక్కినన్.

చ. చని గణకోటిఁ గాంచి మదిసాధ్వస మందఁగ నిల్చి వారితో
ననియె మహాత్ములార! యొకయంగన యిప్పరి దుర్మథాంధవ
ర్తన బలుసత్తజంగమవిదారణశీల యటంచు మున్ను నే
వినసికతంబున న్మది వివేకవిహీనత భిక్షు కేఁగితిన్. 154

గీ. ఏఁగి దేహి యన్న నింతి చిట్టిడచూచు, తెడ్డుతోడ కూడుఁదెచ్చి పెట్టి
దానితోన వీఁపుతాటయె త్తఁగమోదె,నన్నలారమిన్న కనుచుఁజూపి,
గీ. దిక్కులేనివాఁడు తిరిపెమె త్తెడువాఁడు,వీఁ డటంచు జారవిడువఁబోక
పాడి నెఱపలయు భక్తాభిమానులై,కావరయ్య నన్ను గరుణతోడ.
క. పాడి విచారించియె ము,న్నోడధరానాథుఁ డాత్మసూనునియసువుల్
దూడకయిదొలఁగఁజేయఁడె, వేడుకవినుఁడా క్రమంబువివరింతుఁబగఱ్.

చోడరాజు కథ.

చ. వసుమతి సింగరనగరవల్లభుఁడైచను చోడఁ డన్యభూ
పసమితినొంచుచుఱ్ హితులఁ బాలనసేయుచు వీరశైవగో
ష్ఠిసలుపుచుఱ్ శివాధ్వనిసేవయెనర్చుచు సత్యసంధుఁడై
దెసలయశంబునిల్పి జగతీతలమేలుచునుండు నంతటన్. 158

ఉత్సాహము. ఆరసాధినాథసూనుఁ డంత నొక్కనాఁడు ర
త్నారమైతనర్చుస్యందనాధిరాజ మెక్కిస
ద్ధేరికాహళారవాళిపెంపు సొంపు నింపఁ ద
త్పురవీథి నేగుచుండ దైవయోగ మొందుటన్. 159

చ. గురుగృహధేనుతర్ణకము గొబ్బున నడ్డమువచ్చి ఘాతిచే
నరుగఁగ లేక తద్రథసమాయతచక్రవిషట్టనంబున
స్మరణము నొందఁ గాంచి నృపనందనుఁడెంతయుఁ జింతనొంది హా
హరహర! యంచు నేగె నగరాంతికపుష్పసనీధరిత్రికిఱ్. 160

సీ. అంతటఁ దద్ధేను వటవీస్థలంబునఁ
బోపుమేయుచుఁ బోలు చేపువచ్చి
వత్సంబుఁ దలఁచి యంబారవం బిచ్చుచు
రయమునఁ జనుదెంచి రభ్యుఁజచ్చి
పడియున్న పృథుకంబుఁ బొడగాంచి మోము మో
మునదువ్వుచును జనుమొనలు మూతి

మై నంటఁజేయుచు మేను నాఁకుచుఁ జుట్టుఁ
దిరుగుచు గన్నీరుఁ దెచ్చుకొనుచుఁ
ఉ. దోక్కసీఁగలువిసరుచుదుమ్మునోరఁ,గరచి మెత్తుచునిలచినల్లడలుగనుచు
బండ్లుకాళ్లువిదల్చుచుఁబంచితంబు,నొయ్యనొయ్యనవిడుచుచునుస్సు
ర్రనుచు.
ఉ. పట్టగరాసిదుగిఖమున బజ్జజనంబులు విస్మయాత్ములై
చుట్టునురాఁగ నేగి మొరసుద్దివినఁ నృపతోరణంబునం
గట్టినగంట గొమ్మునను ఖంగనఁ జిమ్మిన నాలకించి యా
బెట్టగునాప మేమనుచుఁ బృథ్వీవరుం డరుదెంచి యచ్చటఁ. 162
చ. కన్నులనీరుజార మనుగ్రమ్మిననోరను జొంగలూర వా
ల్జన్నులఁబాలు గార మొగసాల రవం బొనరించు నైచికీ
న్నన్న పనంబుదోఁపఁ బృథివీపతి డగ్గరిచూచి యేటికో
సన్న యెనర్చి కూయిడుట శంకర యంచు విచారమగ్నుఁడై. 163
క. ఉన్నెడను నాత్మతనయుఁడు, చెన్నుగ రథమెక్కి పురవిశిఖినేగఁగ నా
సన్నమటుగురునివత్సం,బున్నతరథచక్రనిహతి నొందుటఁ దనతోఁ.
చ. పురజనులెల్లఁ జెప్ప విని పుత్రునిశత్రునిరీతిఁ జూచి స
త్వరమునఁ జంపఁగావలయుఁదర్ణకసూదను నంచు పౌరపా
మరగురుబంధుమిత్రబుధమంత్రిసమాజముఁగాంచి ధైర్యవి
స్ఫురణఁదలిర్పఁ బల్కి నృపపుంగవుఁ డత్తరి మధ్యవర్తి యై. 165
క. తనయేలుభూమిలోపలి, జనములు గావించుపాపసంచయ మెల్లం
దనుఁజెందుననఁగ తనయుం,డొనరించినపాపఫలము లొందకచనునే.
క. కొంచెము గాదిది యెంచఁగఁ, బంచమహాపాతకములపాటి దఖలు నే
వంచనచే సుతమోహాం, బుంచిన నిందాఘఫలము లొందకచనునే.
క. నామదిఁ దోచినచందం,బీమెయిమీకెటులఁదోఁచు నేర్పడఁ జెపుడా
యోమహితులారా! యనవుం,డామాటులకేమిదోఁచ కంచటనొకటై.
ఉ. సన్నుతకీర్తిసంభరిత సర్వదిగంతరసత్యసంధ్యలో
కోన్నత! ధర్మశాస్త్రనిధు లొప్పుగ మీరె వచించినారు మే
మెన్నడిదేమిగల్గు పరమేశ్వరుఁ డీగతిఁ దెచ్చె నింక మీ
కన్నదికాను పంచు తము గ్రమ్మినదుగ్ఖము నాఁగిపల్కినఁ. 169
శ. విని నృపుఁ డడదియేవారల, యనుమతిగా నిశ్చయించి యావత్సమునై

దన తనయుసే దెగప్రేయుం,డని తలవరిజనులతోడ నాజ్ఞాపించెన్.

వ. ఇట్లాజ్ఞనొసంగిన. 171

ఉ. అంతకముస్నె వచ్చి భగనాంతరమందువసించి యయ్యయో!
యెంతటికర్మినైతి పరమేశ్వరద్రోహము సంభవించె నీ
చింతదొలంగుమార్గ మిఁక చెంపదు వేఱొకరీతి నాత్మదే
హాంతమునప్ప దంచు వివశాకృతినున్న నృపాలనందనున్. 172

చ. కని తలవర్లు మ్రొక్కు-లిడి కన్నుల నీ రొలుకంగ దేవ! మీ
జనకుఁడు సాహసించి సినుఁ జంపు మటంచు ననుజ్ఞ నిచ్చె న
ప్పనిమెయి వచ్చినార మని పల్కిన సంతసమంది యూర? నా
తనుపుక్కృతార్థతం దనరె తప్పె మహోగ్రము లోకనిందయున్. 173

చ. జనకుఁ డనుజ్ఞనిచ్చుగతి సల్పుఁడు మీరలు సత్వరంబ యా
ఘనుఁడు జలాభిషేచనముఁ గైకొని చల్వలు గట్టి పల్చగాఁ
దనువున భూతిఁబూసి యటుత నృదురాకసరంబులేసి హ్యా
వ్యనజనునందు దేనికపదంబులునిల్పి విలాసధుర్యుఁ డై. 174

క. ఇలువెడలి ఖడ్గకరులగు, తలవరులును దాను నేగుతనుజన్ముని ని
శ్చలధైర్యకలనవిని భూ, తలనాథుఁడు మెచ్చి చూచుతలపుననంతన్.

చ. పరకవిబంధుమిత్రనృపవర్గము మున్నుఁగవత్సభాగృహాం
తరజనుఁ డెల్లఁ దో నడువఁ వర్ణకమిళ్లినచక్కి కేగి ని
బ్బరమునుగ ముస్నవచ్చి యట భాసిలుపుత్రుని గాంచునంత న
స్వరగుణశాలి తండ్రి కనివారితభక్తిని మ్రొక్కి నిల్చినన్. 176

వ. ఆ మ్యుఁడఁ బౌరజనంబు లత్తెఱంగంతయుం గనుంగొని యత్యంతదుఃఖాక్రాంతులై యొండొంఁడలతో నక్కటక్కటా! యీభూపాలుం డసమానశౌర్యధైర్యగాంభీర్యచాతుర్యసత్కార్యధార్యసౌందర్యసౌనుమార్యాదివిశేషంబులు గొనియాడఁ దగుప్రోడలదూడ లై తెగంబాడఁ దలంచెనే యనువారును గట్టిపితనంబున కోడక కడుపునం బుట్టినపట్టి నిట్టు చేసె నింక నీపట్టణంబున నెవ్వరి నెట్టుసేయఁ డను వారును మోహంబులలోఁ బుత్రమోహం బధికం బని యూహిం చక సాహసంబున నితనిదేహంబు దునుమఁ బంచె నాసఁ! యనువా రును నొక్కఁ డైనుతుఁడీక పెక్కు లే రని యిక్కమారుని దక్కించు

కోలేక మీఁద దుఃఖంబునం జిక్కి ననువారును నంగడివీథి తురంగం
బులు శతాంగంబు సీడ్చికొనిపోవ ముంగిలికివచ్చి మగుడిపోవం గా
ల్లాడక యావత్సం బడంగెంగాక యిక్కి మారపుంగవుండు చేజేత
ఘాతయొనర్చెనే యనువారును నిత్యలోకస్తుత్యసత్యసంధుండు
గావున నీభూవరుండు నావారు లాతివా రనుమాటఁ దక్కి యిట్లుగా
వించి నిందాహత్య లెడఁబాపికొని కీర్తిమంతుం డయ్యె నింతవాఁ
డేలోకంబునైనఁ గలఁడే యనువారును ధర్మంబుదప్పక నిర్మలాంతఃక
రణుండై పుత్రుని శత్రునిగా విచారించిన దైవం బాదుకొనవలదేయను
వారును బ్రాణంబుమీఁదవచ్చిన నాత్మత్రాణపరాయణుండై తొలం
గిపోవక జనకాజ్ఞోల్లంఘనంబు సేయక యెప్పె యీతం డెంత సుపు
త్రుం డనువారును మాకుం జూడ నిట్టిసాహసుల కిత్తరి నీశ్వరుండు
ప్రత్యక్షుండై శాశ్వతైశ్వర్యంబు లొసంగి దయసేయకపోఁడని తోఁ
చుచున్న జనువారును నై గుంపులు గూడి చూచుచున్న సమయంబున.

చ. శరణులకెల్లమ్రొక్కి యతిసాహసమాత్మ నలంకరింప భూ
వరతనయుండు మేటితలవర్లను గన్గొని జాగుమాని మ
ద్గురుఁ డెటులానతిచ్చె నటు గొబ్బునసేయుఁ డటన్న వారు భీ
కరగతి నాతనిం దనుమ ఖడ్గమొక న్వేఁటలించి వ్రేయఁగాన్. 178

తే. వాలు పువ్వుమాలయై ధరావరునిపట్టి
యఱుతదవిలిన దలవరు లధికవిస్మ
యాత్ములై యేమి దోఁచక యూగి రప్పుఁ
డొకనిమొగ మొక్కఁడేఱీంపు చున్న నంత. 179

చ. నిరుపముఁడై నగోపతి ఘణిల్లనిరావ మొనర్ప మేదినీ
వరునకుఁ దక్కుమారునకు భక్తసమూహికి గాఢసమ్మదో
త్కరమునలిర్పఁ బౌరిషదతండవిలాసముఁ బ్రీతిఁగూర్ప స
త్వరగతివచ్చినిల్చె వసుధాధరచాపుఁ డుమాసమేతుఁడై. 180

చ. నిలిచిన: గాంచి యాధరణినేత వినూతనకౌతుకంబునఁ
జలిమలతేనియల్లునకు జాగిలి వందన మాచరించి ని
శ్చలు నిరుపాయ నిర్గుణ నిశాకరశేఖర నీలకంఠ ని
ర్ధళితపలాశి నిత్యశుభదాయక సీరధితూణ నిర్మలా. 181

చ. అని విసుతించురాజుఁగని యబ్జభరుఁడను నీదుసాహసం
బునకు భవత్తనూజునియపూర్వపుభక్తికి మెచ్చువచ్చు నేఁ
డని తరలభ్యమోక్షపద మంచఁగ రం డని వానితద్గురుం
బనయుని ధేనువత్సముల దారనగేంద్రముఁ జేర్చెఁ గావునన్. 182

ఉ. నామొఱనాలకించి కరుణామతిఁ బోళసృపాలురీతి న
* మృనుడుతండ్రుబార విని యూరకయుండకురయ్య యన్నచా
సాములుచెప్పి రావెలఁది శౌంతివయూరసభక్తు లిట్టిఁ
చేముగణింపఁ జాలము మహేశ్వరుఁ డైన శిక్రుంపుబక్కఁగాన్. 183

ఉ. ఇత్తరి నన్ను మోవె నని యిచ్చు వచించితిగాని యాపె దు
శ్చిత్తయటంచు నెఱిగియు జెప్పఁగ ము న్నివలేదుగాన నీ
యుత్తలపాటుఁ జూచిన మృదోక్తుల నంగనరాదు గాన న
య్యుత్తమశీలఁ బిల్వనిటు యుక్తమటంచుఁ జెల్ల నారయన్. 184

చ. అనవిని భిక్షుకుం డనియె నక్కట! యిక్కడి కేల బిల్వఁగా
బనిచెద? రాపె వేరువలఁప న్మది తల్లడిలంగఁ జొచ్చె మీ
మనమున గ్రమ్మఱంగ ననుమోహగఁగఁ జూచెడువేడ్క పుట్టినం
బనుపునకాసఁ జెంద విహితంబని తోచినఁ బిల్వనంపరే. 185

క. నాపుడు బిక్షుక! యూరక, నీనేర్పరికి బెదరె కట్లు నిలు మిచ్చుటనిఁ
గావఁగ మాభారఁ బని, పానమతో సారె నమ్మపలుకుచు వారల్. 186

చ. అనుపమ భక్తిశీలయగునంగన నీక్షకుఁ బిల్వబంపఁగాఁ
జనదు తబాలయంబునకు జాగున నంచఱి మేగి యిమ్మహా
త్మునివచనంబులెల్ల నిజమో మృషయో పరికించివత్తమం
చనఘతరాత్మ లేగి రపు డయ్యకు దోడ్కొని యాపె యింటికిన్. 187

మ. చని యమ్మానినిబూజలంది యని రోసాధ్వీతనంబ నీ
ఘనసద్భక్తికి నీయుదారతకు నీకారుణ్యసంశీలవ
ర్తనకుం బొడిమె భిక్షుకుం డయిన నేతచ్ఛక్తుని న్మోవ నీ
వినయంబెల్లను గానుపించె శరణు వ్విన్న భళీ యందురే. 188

వ. అనిన నయ్యంగన యిట్లనియె 189

ఉ. ఒప్పున నన్ను మీరెఱిఁగియుండియు నిట్లు వచింప నెందు వా
తప్పులు వల్కువారలను దండముదప్పునె నాదుమ్రొల నే

చొప్పునఁ బల్కెనో యడిగిచూడుఁడు ము న్నిట నీతఁ డన్న వా
రప్పుడు భిక్షుఁ గాంచి యని రంచలు మోములఁ గిన్నుదోఁపఁగాన్.
ఆ. అడచె నిర్మిత్త మంగన యని సభా,మధ్యమందు కల్లమాటలాడఁ
బగునె మించ నాదుతప్పు నీవొడఁగల్గి,యెంతకైనదగుదు వెన్న ననిన.
క. నారాయణనారాయణ, నేరం బేమియును లేదు నెలఁతుక నాపై
నూరక నాడె ననంగా, నేర మని మహాగ్రహంబు నిగుడఁగ నడచెన్.
చ. అడచిన శ్రీహరీయనుచు నయ్యలదిక్కుఁ గనంగ నంతలో
నుడువకు మన్న శబ్దమని నూల్కొని క్రమ్మఱ నంత యాతఁడ
ప్పుడుతుకమ్రోల నిల్చె జరభావముమాని వృషేంద్రవాహుఁడై
జడలు కపాలమాలికలు చంద్రకిరీటము శూల మొప్పఁగాన్. 193
తే. ఇట్లు సన్నిధిచేసి సర్వేశ్వరుండు
మెలఁత! నీభక్తికెంతయు మెచ్చువచ్చె
రమ్మనుచుఁ బుష్పమయవిమానమ్మునందు
నునిచికొని పోయెఁ గైలాసమునకు నంత. 194
ఉ. అచ్చట నున్నభక్తవరులందఱు నందఱు విస్మితాత్ములై
యెచ్చటనైన జూచితిమె యిట్టిమహత్త్వము కాంతదర్శనే
చిచ్చులకంటి దేవరను జేకొలఁదిం బ్రహరించి లోకముల్
మెచ్చుగఁ జెండెఁ బత్కృప నుమేశశుభాకరతారశైలమున్. 195
క. అనిపలుకుచున్న వాకలఁ,గనుగొనియెకభక్తుఁడనియెఁగమలాంభకరుం
దనువలయమోదికనెనొక,యనఘుఁడు తత్పదము తొల్లియదియెట్టిద
మ. అసమానోత్తరశైవతత్త్వనిధి సిద్ధాచారుఁ డీశానభ [నన్.
క్తిసముత్సాహుఁడు నిత్యభక్తగణతతీర్థప్రసాదోపభో
గి సమస్తేంద్రియసిగ్రహుండు విలసత్కీర్తి ప్రభావుండు ర
క్కసిబ్రహ్మయ్య యనంగ భక్తవరుఁ డొక్కం డొప్పు నిద్ధారుణిన్.

+ఈ రక్కసి బ్రహ్మయ కథ, ఈ+

సీ. అతనిమహత్త్వ మత్యద్భుతం బెట్లన్న నింటికి చరమూర్తు లేగుదేర
నైదుదినములుంచియనుపువారుండెఁ దనిన నెన్నండింటికఱుగనీను
సమ్మతించి రేనిసరసాన్న పానము ల్గొనుచునుండుండనియునుచుగొంత
కాలంబు చనె నని చాలయపేక్షులై పోవఁగఁ దలఁచిన బాప నీక

తే.బలిమి చెరఁబట్టియప్పటిపగిదివారి,పూజసల్పుచునుండుముప్పూటలిట్టి
లతఁడు వ్రతమూనిచరియింపనవనిజనము,లందఁజూవిధమూరసియచట
తే. సంతతము వీరి యింటికిఁ జనిన నంబి [నచట.
కామనోహర భక్తలోకంబులోన
నయ్య లొకకొందఱే మొకో యాగ్రహంబు
వెడలి క్రమ్మఱిపోవరేవిధము బలఁప. 129
తే. బొమ్మరక్కసి యొక్కటి భూతలమున
శరణతతిమ్రింగ భక్తవేష మనిపేరు
తీరుగావించుకొను వారిఁ దినుచునుండఁ
బోలుగాకున్న నిట్టియద్భుతము గలదె. 200
క. అనిసంశయించుధరణీ, జనముల యనుమాన మెల్ల నడలించుటకై
మనసిజ సంహారుఁడపుడ,త్యనుపమ సంతోషపూరితాత్ముండగుచున్.
సీ. చలిపోరువాసికమెఱయంగఁబైఁగట్టెభసితత్రిపుండ్రంబునొసఁలఁబెట్టి
పృథుసూత్రగతలింగపేటిప్రక్కకుద్రిప్పిచెంగుజారహారంగుచేలగప్పి
సీలిచల్లాడంబుమేలికాసెబిగించి వాలుముమ్మొనవాలుకేలనుంచి
సన్నపురుదురాక సరములుమెడఁబూని గండపెండెరమొకకాలనూని
తే. వంకి మొలఁజెక్కి చంతపుపావలెక్కి
తమ్ములమువేసి మేన గంధంబుఁబూసి
వితతయౌవనసౌందర్యవిభ్రమంబు
లలర నొకచరమూర్తియై యద్భుతముగ. 202
తే. రక్కసి బ్రహ్మావరమందిరమున కప్పు
డరుగుదేఁగాంచి యతఁడు సాష్టాంగ మెరఁగి
కలితరాజవదుపచార కలనఁబూన్చి
వినయమున నున్నబ్రహ్మయ్యఁ గని యతండు. 203
మ. భళిరా! రక్కసి బ్రహ్మ యీవ్యసుమతీభారస్థభక్తావళిం
గలయం జూచితిగాని నీమువిలసత్కారుణ్యగాంభీర్య ని
శ్చలభక్తార్చనశీలదానగుణముల్ చర్చింపలే దెందు నే
డెలమిం జెందెమదీయమానసము సిన్నీఱింప శైవోత్తమా! 204
ఉ. ఎప్పుడు నిన్నుఁగూడి చరియింపఁగ వేడుకవుట్టె మాకు నీ

విప్పని కియ్యకొమ్మనిన నెంతయు సంతసమంది దేవ! నే
నొప్పితి నట్లు మీరిచటనుండుఁడు పల్కినమాటఁ గ్రమ్మఱం
దప్పినఁ బోవనీయ నని దాని కొడంబడి సిచ్ఛయార్థమై. 205
తే. తా నతం డిచ్చు భూతిహస్తమునఁ బట్టి
యతని నుదుట ధరించి నీవనిన యట్లు
నిలుతు మని పల్కి మఱియొక్కనిమిషమునకు
మాకు పనియున్న దిఁక పోదుమా యటన్న! 206
చ. గడుసుపనంబొ! కోడిగమొ! కల్లియొ! చూడఁగ నీస్వభావమో!
గడెగడెకొక్కమాట పలుకం దగవే? మును నీకు నీవ యి
క్కడ వసియింప భూతిఁగొని క్రమ్మఱఁబోయెద నన్న సిన్న నే
విడుతునే యేల నీభక్తిమలు విశ్వము మెచ్చునె బొసదప్పినన్. 207
తే. ఇటకు రానేది పోనేది యింతవింత
గలుగునే లగ్నమపుడె 'నాగబలి' యనెడు
సామిత నిబద్ధియయ్యె నీజాడఁజూడ
ననిన దరహాసవదనుఁడై యతఁడు పల్కె. 208
ఉ. మాగుణముల్ పలంప బహుమార్గము లెన్నఁగనేల? నీకు నే
చ్చాగతుఁ డైనజంగముఁడు స్థావరమై యొకచోటనిల్చునే
సాగి చనం, నీకఁ జెరసాలను నన్నిడఁజూచినాఁడ లో
నాగమఁబట్టలో సిముడునా యిదె పోయెద నడ్డగింపుమా! 209
చ. అనవు డతండు పల్కె శరణాగ్రణి మీర లెలుంగనట్టి శా
స్త్రనిగమచోదితంబు లగుధర్మము లెందున నైనఁ గల్గునే
మునుపొనరించునా నియమము స్వీడి యిచ్చటనుండి నేఁడు నా
తనువునఁ బ్రాణము ల్గలఁగ తర్లగనిత్తునె నిన్ను నావుడున్. 210
ఉ. ధారుణి వేదచోదితఫలంబుల భక్తిసపర్యసల్పువా
రాయ వారియిష్టమటు లాగి యొనర్చిరి గాని నీక్రియం
గారియఁ జెట్టి బూన్చుటలు గానముబాలిక నీసపర్య యే
తీరున నీడనుండుటకుఁ దీరదు పోయెద నన్ను నుగ్రుడై. 211
క. వలఁజిక్క నెక్కలార్చినఁ, బులుదెగసి చనంగఁగలడె పొమ్మెటుబోవం
గలవే యని పెట్టిదముగఁ, బలికినచరమూర్తిప్రభయదాకృతియై.

ఉ. బెబ్బులియాఁగునే నెఱులబిల్లలఁ బత్రిక వ్రాసి ముస్ను నీ
యబ్బకు నీరు నేమయిన నిచ్చితినే చన నీకపట్టి నీ
బొబ్బల కేమి వేరు సరిపో? నటియించితికాక తోల్లి నీ
రబ్బినఁబో లె డంగమిటయంపరితో సను సాటిచేసితే. 213

ఉ. వచ్చినభక్తకోటి బలవాకిలి వెల్లఁగనీకపట్టి నీ
యిచ్చగ బండిపుంచు ఫలమెల్లఁ గనంబడఁజేతు నన్ను నీ
విచ్చట నడ్డగించ కీక నేటికిచూచెదు రమ్ము పట్టుమం
చచ్చటబాసి సాఁగ నతఁ డడ్డమురా నవలించి తెచ్చెదన్. 214

క. మొలసురియుఁ దినగఁబోవఁగఁ
దొలఁగక బ్రహ్మాయ్య యతనిఁ ద్రోచి యటకు పోఁ
గలవో పొమ్మని డగ్గరి
కలయంబడి పట్టిమోడి కలకలనగుచున్. 215

ఉ. పట్టినపట్టునీడనన పౌరుషమా యిఁక నెట్లుపట్టెదో
పట్టుము నీవటంచతఁడు వైలగుడు న్మదినేమిదోచ క
ప్పట్టునఁ జితనొంది వ్రతపద్ధతిమానుము వచ్చె నింక న
న్నెట్టుల మెచ్చు శంకరుఁ డిహీ యని భక్తులు నవ్వకుందురే. 216

క. శీలముదోఁచగిన మ్మట, నేలా కాయంబు దీని నెడ నేయుటయే
మేలని హ్రీవయా బ్జంబున, కాలాంతకుసిల్వ గండగత్తెఱఁగొనఁగాన్.

ఉ. అంతటిలోన నీశుఁడు బయామతి సన్నిధిచేసి బ్రహ్మ నీ
యంతటి శీవంతుఁ డిఁక నాపయల్లునె పల్లవించె మ
త్కాంతమునేడు నీవయినవాంఛిత మిచ్చెద నన్న నాతఁ డ
త్యంతక తూహాలంబున వదఘుశీలకుం బ్రణమిల్లి వేడుకన్. 218

చతుర్విధకందము:—

గౌరీశ వరహృణాకర, పూరా కామారినేష భూషణసోమా!
వారాశి సుజనసోవహా, థంర హేమాద్రిచాప తారకరామా.

వ. అని ఇట్లు నన్నుతించి దేవా! భవదీయదర్శనంబుకంటె వాంఛితం
బొం డెద్దియైన నొక్కటివేడెద వదియనిశ్చేతనస్థానేకభక్తసహి
తంబుగా నన్ను భవత్సదనంబుఁ జేర్పవలయు ననని విన్నవించిన నట్ల
కాక యని శంకరుం డంవఱబుప్పకారూఢులంగావించి నిజధామ

బునకుం గొంపోయె నట్లు గావున నిప్పడతియు నారకక్రిసి బ్రహ్మ
య్యవిధంబున నీశ్వరునకుఁ దిరుగంబడి తత్పదంబు గాంచె నని చెప్పిన
నచ్చటిభక్తవరులందఱు నత్యాశ్చర్యంబు నొంది రౌద్రసత్తకక్రం
బెక్కువిధంబులం గొనియాడి నిజనివాసంబులకుం జని రదియునుం
గాక. 220

శాంతసత్తక్క కథ.

తే. సంతతాత్మీయభక్తినిశాంతకుసుమ
మంతమాయాపహరణవిక్రాంతశర్వ
చింతనామృతపూరిత స్వాంతయగుచు
శాంత సత్తక్క వెలయును సంతతంబు. 221

సీ. ఆయింతియొక్కనాఁడాత్మవల్లభునకుఁ దలయంటినలుగిడిజలకమార్చి
వేళదోసెఁడునీరు వెలిఁజల్ల నాతఁడు గని యిదియేమినిష్కారణంబ
నీరుఁజల్లితి వన నెలఁతుక వినియును వినట్లయుండిన విభుఁడు గినిసి
నామాట నీచెవి నాటదో గర్వమో యన నెమ్మొగమ్మున నల్లనల్ల

తే. చిఱునగవుతోంగలింప నోజీవితేశ !
మీమదికిఁ దోచియుండియు నాముఖమున
వినఁగ వేడుకయైన దద్విధము తాన
మాడు పిమ్మటఁ దెలిపెద ననిన నతఁడు. 222

చ. అటులగునంచు వే జలకమాడి మడుంగులుగట్టి భూమిపె
న్నిటలముఖాంగదేశముల నిల్పి శివాక్షమణుల్ ధరించి ధూ
ర్జటిభజనాంతమందునఁ బ్రసాదము భక్తులతోడఁగూడి యా
దట భుజియించి లేచి ప్రమదం బెసఁగంగ సుఖోపవిష్టుఁ డై. 223

మ. తనభార్యామణి దగ్గఱుం బిలిచి కాంతా ! నింగిలై నీరుచ
ల్లినవృత్తాంతము దెల్పుమా! యనిన వల్లేయంచుఁ గేల్మోడ్చి యి
ట్లను మత్పోన్నతరి శర్వనాత్మవశుఁ జేయఁ యోగసత్తక్కనా
వనితామౌళి మహోటవిందపము దుర్వారంబుగాఁ జేయఁగాన్. 224

ఆ. తత్తపోగ్ని వెడలి ధరణీ గ్రమ్ముచు నిటు
కాఁగఁ గాంచి డాసి రాకయుండ
జలముఁ జల్లి దాని మలఁగఁజేసితి నన

నింతితోడ నాథుఁ డిట్టులనియె. 225

ఉ. ఎక్కడిచెల్లెలే లేటితప మెక్కడి కానన మేటిమంట లే
దిక్కునఁ బుట్టెఁ గాంచి తెటు తేకువనార్చితి వెట్టివింతయుం
బుక్కిటఁ బట్టినావొ ననబోఁడిరొ బొంకులు చాలు నన్నఁబెం
పెక్కిన భక్తితోనని యె నిందునిభానన తాల్మి మాఱఁగన్. 226

తే. ఎచటనోనున్న దాని నీవిటులఁగాంచి
తనఁగ నేటికి భూతలమందు నెందుఁ
దెలియ దూరశ్రవణదూరదృష్టు లీశ్వ
రార్చకులు కబ్బుటరుదె యెట్లనిన వినుము. 227

క. శ్రీవసుపాదభక్తుఁడు! వేదాగమకథితనియమవిభూతుఁ డఘవి
చ్ఛేదుఁడు కళ్యాణమున, నైవరకేతాఖ్యుఁడొక్కమేదరి యెప్పున్.

కేతయ్య కథ.

ఉ. ఆతఁడు సంతతంబు గగనాంతరసీమల కేగి వేణుసం
పాత మొనర్చి తెచ్చి నిజపత్నియుఁ దానును జీరి వావిచే
జేతికొలంది జల్లెడలు సిబ్బులు చేటలు చూచువారికిం
బ్రీతి జనింప నల్లిపురవీథుల నమ్మి తదీయలబ్ధిచేన్. 229

చ. శరణపరేణ్య! బూజనలు సల్పుచుఁ దానొకనాఁడు వేకువం
బురహరుమాన్చి కత్తిఁగొని భూరికుటంటకకోవిదారకే
సరపిచుమంచచూతఘనసారకపిత్థశిరీషశింశుపా
గరుముఖభూజరాజిగలకాననసీమల కేగి యచ్చటన్. 230

చ. అరిమురివంశగుల్మముల నారసి యందొక గట్టిబొంగులే
నలుకుచు నుండఁగాఁ బ్రమథనాథుఁడు కేతన నైమ్మనంబుఁ దా
నెఱుఁగ సువర్ణబీజతతి యేర్పడ దానిఘటింపఁ గాంచి తో
తెరపిసిపుప్పివుట్టె నిది తెంచిన నేమనిరోసియవ్వలన్. 231

క. మఱి యొక్క కల్పాగ్రమ్మున, నటికిన నారీతినే కనంబడఁగానే
నెఱుఁగకవచ్చితినిటకని, తెరచోటికిఁబోయి యొక్కపృథుగుల్మమునన్.

చ. చొరఁబడ నొక్క గట్టిపెనుసోక గనుంగొని వాఁడికత్తిచే
ధరఁబడ దానినేయ నడిదంబు కరంబున జారి యిర్ల్లచేఁ
బరఁగిన కుంజమధ్యమున భవ్యతపంబొనరించు తాపసిం

భక్తముగ దాకి యొక్కబరిప్రయ్యోగఁజేసిన నంతలోపలన్. 233
తే. హరనమశ్శివాయయనుచు నాతఁడుగూల, కేతఁడదరియతనిఁజేల బట్టి
తెచ్చిబైటనుంచి తెగినచందముఁబరీక్షించి శోతప్తచిత్తుఁడగుచు.
ఉ. అక్కట! యెంతపాపమున కాస్పదమైతి? ప్రభాతవేళనే
నిక్కడిఁకేలవచ్చితి? మునీశ్వరుఁ డీపొనసుంబగానకే
మొక్కిన మైలకృత్యమున మోసముఁజెంతి నెట్లుబాయు నీ
మిక్కుటమైన హత్య ఘనమేచకకంధర! యంచు నుండఁగన్. 235
ఉ. అచ్చట కేతనార్యసతి యత్తరి భక్తగణార్చనాలయం
బిచ్చ నలంకరింపఁగ మునీశ్వరునా ర్తరవంబు వీనులం
జొచ్చ స్వదేశికప్రవరశుద్ధదయం బెనుపొందు జ్ఞప్తిచే
నెచ్చటి పల్కులైన దనకేర్పడఁ దెల్లమియూచునుండుటన్. 236
చ. అటు విని మోనిచచ్చుటయు నాతనికై పతిదుఃఖమొందుటల్
పటుమతిగాంచి మందికవాటము తాళమువైచి చెచ్చెరం
జటులభుజంగపక్షిమృగశైలముల న్వెసఁ బంతలేక య
య్యటవికి నీలకుంతల యకుంఠితధైర్యము వెంబడింపుగాన్. 237
చ. విపినముఁ జొచ్చి యొక్కయెడ విచ్చ నవిష్ణుఁడైన మోనికై
విపులవిషాదవేదనల వేగెడునాథునిగాంచి నొచ్చికొన
వ్యపగతదుఃఖుఁడై యతఁ డసూ! యిటఁ కేగతిఁబొంది రొంటినీ
విపు డిటు రాఁబనేమి మనకెంతయు నద్భుతమవ్వో మోనినీ! 238
ఉ. కానుగుచెట్లపంటి పలుగాకులు సన్నొరలొవ్వరేని యే
మైనను మించనాడిరో గణార్చనకాలము దప్పునంచనో
కానక నేయు నాదయినకర్మము చెల్పిరో యెవ్వరైననో
మానిని' నీదురాక కనుమానముఁజెందెడు మూకుఁ డెల్వుమా!. 239
చ. అనవ్రతు కేలుమోడ్చి వినయంబున నిట్లనునించ మీరలి
వ్వనతలమందు శోకమున వందురుచుండఁగనిన్నుఁబాసి నే
నసుచిత మింటనుండు టని యూరయఁబచ్చితిఁ గాని యెండులే
దనిన లతొంగి నాపయిన యాపద నీకెటువోఁచె దెల్వునూ. 240
ఉ. నాపుడు మీయనుగ్రహము నాయెడఁగల్గుట మోనిరూల్గుచో
వాపిరిఁబల్కఁగా వినియు వచ్చితి నెమ్మదిఁగాంచి యిట్లహో

దైవము తప్పఁజూచె నని తాలిమివీడఁగఁబుచ్చి యేమియు
న్నాభవమునందుఁ దోఁచక విపన్న తవచ్చితి నిన్నుఁజూడఁగాన్. 251

వ. అని పల్కిన నిజప్రేయసిదూరశ్రవణజ్ఞానంబుల కత్యాశ్చర్యంబు
నొంది సద్గురుకటాక్షపాత్రం బగునిప్పయోజానన బుద్ధివలన మెలం
గుట యిహపరసాధనం బని తలంచి యాసెతో నిట్లనియె. 252

చ. కమలదళాక్షి! యీ యెడలఁ గానక నే నొనరించుహత్య యే
క్రమములఁబాయు దైవత ధరాధిపచాపుఁడు మెచ్చునట్లు లో
కము సరిదీరు నెప్పగిదిఁ గ్రక్కున నొక్క యుపాయమెంచి న
న్నిమలునిఁజేయుమీ? యనిన నీలపయోధరవేణి యిట్లనున్. 253

తే. ఖిలప్రమాదవశంబున నైనయహత్య
లైన దేహాంతముఖవిధులందుఁ బాయు
ననుచు నార్యులచే నీవు వినుచునుండి
నన్నడుగనేల యనినఁ గేతన్న యనియె. 254

మ. మునిసంస్తుత్య తపోధనుండగు మహాత్ముం జంపి వేఱొక్కతీ
రున దత్పాపనివృత్తిఁజేసికొన నారూఢంబుగా బుద్ధి నూ
ల్కొన దిప్పట్టున నియ్యతిప్రవరుతోఁగూడ న్మదీయాసువుల్
చనఁగాజేసెద నెంతగాలమునకుం జాకుండ జీవింతునే. 255

తే. అనిన సతి దృఢనిశ్చయం బాత్మ నెఱిఁగి
సతి యతనికన్న మున్నుగాఁ జనఁగవలయు
ననుచు మునీంద్రుందు కత్తిచేఁగొని గళంబు
ద్రుంచికొనఁబోవ నంతలో నంచితముగ. 256

సీ. ఉంచినాఁడే దేవుఁ డుర్వీధరేశ్వరా త్మజనర్ధదేహాంబు నందు నెలమి
మించినాఁడే వేల్పుపంచభూతాదివ్య చంద్రాత్మమూర్తియై జగములఁదు
త్రుంచినాఁడే స్వామితో యజాసనవర ప్రబల దైతేయపురత్రయంబు
కాంచినాడే దైవమంచితసాధ రే ఱుణమున నాత్మభక్తవ్రజంబు

తే. నించి నాఁ డేమహాత్ముండు కాంచనోద
రాండ భాండంబు లెల్ల, గర్భాంతరమున
నట్టి పరమేశ్వరుండు కళ్యాణమూర్తి
యమరమునిపంక్తి గొలువ ప్రత్యక్ష మయ్యె. 257

క. ఆరీతి నెదుటనిలిచిన, గౌరీశ్వరు మోమమలరఁ గన్గొని కేతం
డారూఢ భక్తితత్పర, సారసములకెఱఁగి యిటులసన్నుతిఁ జేసెన్.

సీ. ప్రాలేయశైలేంద్ర బాలికా ధీశాయ మదనాంతకాయ నమశ్శివాయ
శారద సీరద చారుదేహాయ శ మనహరణాయ నమశ్శివాయ
ద్వాదశాత్మాగ్ని సుధాధామనేత్రాయ మఖవిదూరాయనమశ్శివాయ
గంగాతరంగసంగత జటాభాగాయ త్ర్యంశతాంగాయనమశ్శివాయ

తే. యంబుజాతాసనత్రిదివాది నాథ
ముఖ్యదైతేయ విధ్వంస మూహామకుట
ఘటితకాంచన నవరత్న కాంతిపూర
మహితపాదాయ తుభ్యం నమశ్శివాయ. 259

వ. అని యిట్లు సన్నుతించు కేతనార్యుం గనుంగొని మందస్మితాననుండ
గుచు, సర్వేశ్వరుండు భక్తవర! మీవృద్ధ భక్తిజ్ఞానంబులకు మెచ్చు
వచ్చె రండని వారినిరువుర పుష్పకారూఢులం గావించి తత్తపస్వం
బునర్జీవితుఁ గావించి, యాతనితో వారలనిజధామంబునకుఁ గొని
పోయెం గావున దూరశ్రవణంబునంగలయంగన మహిమంబిట్టి
దింక దూరదృష్టిపదంబు దెల్పెద నని కొంతసత్తక్క నిజనాథునితో
నిట్లనియె. 260

నారదబ్రహ్మయ్య కథ.

సీ. కలఁడొకభక్తుండు కళ్యాణపురమున నారదబ్రహ్మసమాహ్వాయుండు
నలజయంత వసంతనలకూబరాకారుఁ డతులితశ్రైవహాస్యవేది
సంగీతసాహిత్య సరసకళాసూర్తి సత్యవ్రతుఁడు గణార్చనవినోది
యాతనికాయకం బద్భుతం బెట్లన్నఁ దనసోయగంబు గన్గొనిన జార

తే. కామినీతిలకులు రతిఁగలయఁగోరి
పిలిచిననువర్ణటంకమే నెలఁత యెసఁగు
దానితోఁగూడి యస్ఖలితప్రభావ
మునఁ వాంఛిత మీడేర్చు మోదమందు. 261

క. ఈసరణిఁదెచ్చుద్రవ్యము, వాసుకి యజ్ఞోపవీతభక్తార్చల కై
కాసైననుమఱునాటికి, మూసియిడఁకన్యయొనర్చు మోదంబలరన్.

వ. అట్లుండి యొక్కనాఁడు. 263

సీ. బొట్టుకస్తురినీటు పట్టుబల్వలెవాటు
దొట్టి గంధపుగాటి దొంగలింప
గోరమీసముతీరు నోరవీడెపుకారు
నోరుచూపులసోరు నొరపుఁబనర
సికతాయతలకాంతి యొకకేలఁబూబంతి
సికబనగ్రాంతి నీటు మెఱయ
నగపువెన్నెలజాలు మొగరాలపిపాలు
సొగసుసొమ్ములడాలు సొలపువెలయ [కొనుచు

తే. నేలఁబాడుచు నంచసీలలిడుచు,నంగమెగదిగఁజూచి యుప్పొంగి
సిందుబింబాస్య లచ్చెరువందికనఁగ, రాజవీథినినేగె నారసికవరుఁడు.

ఉ. అత్తరి నొక్కభర్మ మణిహర్మ్యతలంబున గ్రీడసల్పుచుం
బిత్తరియోర్తు బల్ఫనికు ప్రేయసి సోరణగండ్ల వెంటఁ ద
చ్చిత్తజపస్నభుంగని విచేష్టితయై తమకంబుపర్వ ము
న్నెత్తినతెప్పవాల్పక తదేకమతిం దలపోసె నాత్మలోన్ 265

ఉ. ఈనవమోహనాంగుఁ డిపు డిచ్చటి కెచ్చటనుండివచ్చెనో
సూనశరాసనాబ్జబలసూచనజాతరసంతయుక్తరా
టూన్నులఁగేరు సీమనునిసోయగముంగని దేవతాపురీ
మానినులైన జిత్తనుల మాటికి నువ్విళులూరరే! తగన్. 266

సీ. చికిలిపుల్దిండిరాలకు నుప్పునికపప్పు
తొగరేనినగనొప్పు మొగముచొప్పు
తియ్యవిలాకినగదియ నొంపు నెదనింపు
జడమెకంబదలింపు నడుముసొంపు
చిందమందముఁగోక ఁబరకంతముతీరు
తొవలనుమీరు కందోయిసారు
యేనికకేల్పునెలయించు దొడసంచు
తళిరునొంచు పాదముల్నించు [యొయారం

ఆ. నొక? యీపునోహరాకార మేక్షించి, కాయసాకుమార్య? మీ
మెందునైన నగలదెయితనికోతికేళి, నెనయుసుదతిభాగ్యమెన్న వరమె.

చ. ఎదుట గనుంగొనంబడవ యీ వసికాగ్రణియుదుఁటికెక్కినా

మదియిఁక నెట్టులోర్తు ననుమన్ననినాతఁడు గాంచుఁ జెట్లు లోఁ
బొదలిన మోహతాపశిఖిపాం గిఁక నేగతి నారు నక్కటా!
చెదరని చింతలంనునుగఁ జేసెగదా విధియేమిసేయుదున్!. 268

ఉ. గ్రక్కున నేగి యాసొగసుకానికి నావెత లెల్లఁదెల్పి యీ
చక్కఁదిదోడితెచ్చి మది సంతసమందఁగఁ గూర్చువారు నా
కిక్కడ నెవ్వ రిప్పగది యిట్టుశరాసనసాయకవ్యధం
జిక్కకయుండుదానానని చేడియ చింతమునింగియుండఁగన్. 269

ఉ. ఆతరుణీలలామసఖి యత్తరి నచ్చటి కేగుదెంచి మో
హాతిక్రృశాంగియైన జలజాననఁగన్గొని డాయనేగి యో
భీతకురంగనేత్ర! యిటు బెగ్గిలినెమ్మది లోన నింత యే
లాతపియింప? సీదగుతలం పెరిగింపుము దాఁచ కంతయున్. 270

క. చెప్పిననెప్పనియేనియు, నిప్పుడు సమకూర్తుచెలిమి కెయ్యెడలను నే
దప్పమతెవ్వరు నమ్మిన, కప్పురగంధులికసీకు కమలదళాక్షీ. 271

చ. అనవుడు తత్సతీతిలక మాత్మముపంబున నొంద సిగ్గుపెం
పున దనవాంఛితంబు వెలిఁబుచ్చఁగలేక యొకింతసేపు న
మ్రనవముఖాబ్జయై యితరమానినులచ్చట లేకయుండుటల్
గనుఁగొని యెట్టకేలకు మొగంబొకయించుక యెత్తి యత్తరిన్.272

ఉ. నెచ్చెలిఁ జూచిపల్కుఁ బరుణీ! వినవమ్మ మనోహరాకృతిం
బచ్చనివింటిజోదు గెలువంగల యొక్కవయోవిలాసునిం
ఖచ్చగ రాజవీథి జరియింపఁగఁ గాంచితి నంతనుండి లో
గచ్చుగనంగఁజొచ్చె దమకంబిఁక నేగతిఁ దాళియుండుదున్. 273

ఉ. ఎక్కడఁబోవ నైప దిఁక యేమియుఁదోఁచక మోహవార్ధిలో
జిక్కిన దాని కిట్టితరిఁ జేడియ నీవొకతెప్పకై వడిఁ
గ్రక్కున గానుపించితివి గావున నాతసిదోడితెచ్చి నా
మక్కువఁదీర్పుమంచుఁ బతిమాలిన యాసఖి నవ్వి యిట్లనున్. 274

ఉ. ఈతరి నీకుగానిగుణ మెట్టిదినెమ్మది సంభవించెఁ బ్ర
ఖ్యాతిగ బొట్టుఁగట్టువిభుకం టెఁ విటాకృతిఁ జూడగంటికిఁ
బ్రీతివహించెనే మనసునిల్పఁగలేక పరానుకూలవై
పాతకమేలచేసెదవు బంధుజనంబులు విన్న మెత్తురే?. 275

ఉ. ఉత్తమమైనవంశమున నుద్భవమందితి వింతదాఁకస
ద్వృత్తయనంగనొప్పితివి యేకతసిత్తరి నన్యపూరుషా
యత్తమనోంబుజాత షగుటర్వ్వా మె? సీసరికామినీమణుల్
పొత్తుఁహింతురే సుగతిఁబొందఁగనేర్తువె వారిజాననా!. 276

ఉ. అత్తగయాళి మామకపటాత్ముఁడు చెంత సపత్నినీపయిం
గుత్తుకబంటి బావ ప్రతికూలుఁడు నాథుఁడు కోపథారి ని
న్నత్తినతోడికోడలు మహాశసి యేమిట నెంచిచూచినం
గత్తులబోను కాపురము కామిని! నీతలఁ పొప్ప దియ్యెడన్. 277

మ. అసినం జిత్తములోన భీతిలి పయస్యా! నీవు నాతోడఁ జె
ప్పినసాంసారికధర్మమంతయు నిజంబెకాని నాదేహమా
తనితోఁ గూడక నిల్వ దెట్టులయినం దాత్కూణ్యభావంబునం
జని తో డ్తమ్మిట వానిసత్వరగతిం జాతుర్య మేపారఁగన్. 278

క. వ్యామోహాము దీరినతుది, నేమైనను లెస్సయింక నేమియునన కో
కామిని! ననుఁబ్రపెకింపుము, కాముఁడుమనసీడటంచుఁగరములుమోడ్పన్.

చ. చెలి గని యింత యేలవగఁ జెందుదు? లోకముపాడియెంచి యే
దెలిపితిఁగాని నీకిటుల దెప్పరమాటను నేసహింతునే!
వెలఁది! యనుజ్ఞయిమ్ముచని వేగమ తోడ్కొని వాని నిప్పుడు
న్నలపెదనన్న మోచసునఁ గౌఁగిటఁజేర్చి లతాంగి యత్తఱిన్. 280

ఆ. వీథిమెలఁగుచున్న వీటశిఖామణివ్రేలి, సన్న జాలకమున సతికిఁజూపి
వానిఁదెచ్చినాదుఁనటుఁదీర్పము వేగ, పడతియనుచుఁబంపెఁబంపుటయు

సీ. ఆయళికచరత్న హర్మ్యావతీర్ణయై పురవీథికేగతిఁ బోదుననుచు [ను.
ద్వారబంధంబున డిడ్డివాకిటనిలిచి దైవయోగంబున నవ్విలాసి
యచటికిరాఁగనియాడఁబోయినతీర్థ మెదురైనగతి నితఁ డేగుదెంచె
నిచ్చట కనిచేర నేగిరహస్యసం గతిఁదదంభోజాక్షి క్రమముఁదెలుప

తే. విసియతండాదిబూనినతనవ్రతంబు, దెలిపినసురత్నటంకమే దెచ్చియిత్తు
సంశయింపకరమ్మనిజనము లెవ్వ, లెఱుఁగఁగారాని యొకదారి నెలమి

చ. కొని చని చంద్రకాంతమణికిడ్యసువర్ణకవాటమేఘుఁవా [మాఱు.
హానమణిక ట్టిమప్రకటితాంబుజరాగనిబద్ధవేదికా
ఘనతరమా క్తిక స్రజకకాంతవితానవిలింపకామినీ

జనసమసాలభంజికలసంగతినొప్పుడు మేడలోపలన్. 283

చ. శిల్పికళాచ్య నిర్మిత విచిత్రతరా స్తరణోపరిప్రభా
నల్పసుగంధబంధురలతాంతము భాసురరత్న కాంచనో
త్కల్పితకాయమానరుచికాంతము నై తగుహంసతూలికా
తల్పమునందు నాతని ముపంబుననుంచి లతాంగియంతటన్. 284

ఉ. నచ్చినకూర్మి పెంపెసఁగ నాయిక యున్నెడ కేగి లేమ! నేఁ
దెచ్చితి తప్పితంబుపగిదిం ధనమొప్పి విలాసి నావుడుం
బొచ్చెము లేనికూర్మిఁగల పోటివినీపయటంచుఁ బత్నతి
న్నెచ్చి సరోరుహానన యమేయముదా స్తి నొసంగి యత్తఱిన్. 285

చ. నడుముచలింప వేణి జఘనంబు పయిన్నటియింపఁ గావిపా
వడరుచిజాళువాజిలుగువన్నియచీరపయింజనింప సొం
పడరిన రత్నహారనివహంబు గుచంబులఁ జొక్కళింప న
ప్పుడుతుకవచ్చె బ్రాణసఖిపంపున నారదబ్రహ్మపాలికిన్. 286

క. చనుదెంచిచెలియచెప్పిన,యనువునఁబదియారుమాడలాతనియెదుటం
గనకపుపాత్రంబున నుం, చినఁ గైకొని హర్షభరిత చిత్తుండగుచున్.

చ. తరుణికరంబువట్టి సుమతల్పముమ్మొదిఁకిఁ జేరఁదీయుచుఁ
సరసిజనేత్ర వాకిలిడెసం గనుభావ మెఱింగి లేచి స
త్వరమున తన్మణీగృహకవాటము గొళ్లెము వెట్టి మఱ్ఱినఁ
సురుచిరమందహాసమున సుంపరి మోమఱవాంచి సిల్చినన్. 288

ఉ. కామినిడాసి నిండు బిగకౌగిటఁబట్టి లతాంతశయ్యపైఁ
జేర్చిమదర్పఁజేర్చి తమిపెంపునఁ గామునిభంగిఁ దద్వపు
గ్రామణికేళిదేలు నెడఁ గ్రక్కునదానిసపత్ని యొక్కభా
మామణిదెల్వఁ దత్క్రీమము మాటుగఁదా విని కోపచిత్తయై.

చ. ప్రమదమెలర్పఁ దద్గృహకవాటము డగ్గఱఁజూచి బైటగొ
ళ్లెమువవిలించి యాత్మలవలేశముగొంకక ప్రాణభర్తకు
క్రమమెఱిఁగించి చూపిదుదుఁగాకసితొల్లిటి కోపధృతి పెం
పుమీరగఁగాపువెట్టెసల నారదబ్రహ్మయదేవి యంతటన్. 290

చ. తనపతిరాకజాగయినఁ దత్క్రీమమంతయు జ్ఞానదృష్టిచేఁ
గనుఁగొని చింతలేక మిహికాకరమాళి కృపాకటాక్ష మీ

యనువునసుండె శాంభవగణార్చనమానుటఁగూడ నెట్టు లా
ఘనవ్రతమార్గమే నిపుడు గైకొన యీదినచర్య దీర్చెదన్. 291

వ. అని విచారించి. 292

చ. కులుకుటొయ్యారి గబ్బిచనుగుబ్బలపై నజిజారుపైఁటచె
న్నలరెడు జాగుకొప్పుగళనాపులు డాపలికేలల్లెలగా
సలపలికేల మొల్లవిరిబంతివిటాళిపశీకరైకవృ
గ్వ్యాలనముఁ గల్గిసెల్చె దలవాఁకిలిచెంత వినోదవిధంబునన్. 293

ఉ. ఆగతినిల్చినం బురజనాళి తత్సతిఁగాంచి యిమ్మహా
భాగ యిదేమొకో? యితరపద్ధతి నేఁడు విహించియుండెఁ దా
నేగతినుండుఁగాక! మనకేమిటి కీమె గుణంబులెంచ రౌ
ద్యాగనివాసుఁడే యెఱుఁగునంచుఁ బదానతుఁడౌచు నేగఁగాన్. 294

మ. జలజాతాయతనేత్ర భూపమయం జంద్రార్ధకోటీరుఁ డ
య్యీశభాస్వద్విభవేషియై యొకపుఁగా నేతెంచి యెయ్యాక! మే
పునఁగానిచ్చిన దానిగాంచి పరిజేకంబోయి యోకాంత! యె
క్కడ నేఁ డ్లొనలేదు నీవిలసదాకారాభిలీలాగతుల్. 295

చ. అలికులవేణి! నిర్గ్గనినయప్పటినుండి మదీయచిత్త మ
గ్గలముగ నిన్నుఁజెంది నటిగావున నిత్తరి నీకుఁ బగ్గరో
వెలయిఁడలేదు గాని కలనిత్తము వాఁచక యిత్తుగొమ్ము మా
డలుపదియాఱుటన్న మగుడంబలికెఁ సతిసమ్మతాత్మయై. 296

చ. అనఘతరాత్త! నేఁగొనుపదార్థ మసంతియకాని యెక్కుఁడా
ధనమునకాససేయ ప్రమదంబున లోపలికేగుదెంచి చెం
దినభవదీయవాంఛితము దీర్చికొనం దగు సత్వరంబుగా
ననిన వసస్మితాంచితముఖాంకురహంబున నాతఁ డిట్లనున్. 297

ఉ. ఒక్కెడ మాకుచాలపనియున్నది మే మటపోయి క్రమ్మఱుం
గ్రక్కున వత్తుమీ రిముడుపుగైకొనుమంచు నొసంగఁబోవ మీ
యక్కఱ యీ బీర్పుసిమ్మట పదార్థముఁజేకొనఁజెల్లుఁగాక ముక్త
వక్కినటంచుఁ బుచ్చికొనధర్మమె యంచు లతాంగిపల్కినన్. 298

ఉ. ఇచ్చిన ముల్లెగైకొనుట కేటికి గొంకెద విప్పుఁడైన న
న్నచ్చుగనేల నట్టిసుదనైన నొసంగెదవాఁడనేనుఁ యే

వెచ్చము క్రింపనైన నివినీడునపిమ్మట దెమ్మటన్న నే
నిచ్చునదేమిగాన కోను మిందునిభానన యన్న నిట్లనున్!. 299

ఉ. మాయలమాట లేమిటికి మన్న యమంబు వినుండు తెల్పెద
న్యాయక యీగతిం దివసనాథుఁడు గ్రుంకిన డాఁకయుండి త
త్కాయకలబ్ధిరాత్రిగణకాండసమర్చ లొనర్చునాహారమ
త్యాయతసిష్ఠభానుఁ డుపరాంబుధిఁజేరుచు నుండెగావునన్. 300

ఆ. సమ్మతించి తేని యిమ్ములైయెసఁగునీ
కోర్కె యిపుఁడె తీర్చి కొనఁగవలయు
కానియెడలధనము గైకొనమాటల
ప్రొద్దుఁగడపవ్రతము పోవుననిన. 301

ఉ. కామినియట్టిపోయి తిరుగం జనుదెంతు నటన్నమాత్రసీ
నేమముపోవునే తెలియ నేకని దానవుగాన సింతికిం
గామకుఁ డర్థమిచ్చి తనకార్యముఁ దీరిచికోకపోవఁ డిం
కేమిటికింతచేర్చుకొను మిచ్చెదద్రవ్యము వేగవచ్చెదన్. 302

చ. అని బహుభంగుల న్జలరుహాక్షికి నమ్మికపుట్టబల్క నో
య్యనినొడపాటొనర్చి పదియాఱువరాల్ సతిచేతికిచ్చి యా
ఘనుఁడటఁ బోసిపోయెఁ గలకంఠి యొకించుక సేపుచూచియా
తనిపునరాగతక్రమము దప్పినయంతవిచార చిత్తయై. 303

చ. కటకట! మోసపోతి వినకాయక మేగతిఁదీర్తుఁ బద్మినీ
విటుఁ డుపరాద్రిఁజేరె నలవేడుకకాఁ డిటు రాకయుండె న
క్కుటిలునిమాట దబ్బరనికోకధనంబపుడేల కొంటి నే
డెటువలెఁదొంటిక్రైపడి గణేశ్వరపూజలు చెల్లుఁదైవమా!. 304

ఉ. కాయకలబ్ధికైయరిగి కాంతుఁడుబందిని జిక్కెఁ దత్క్రమం
బీయెడనేవహించి దినకృత్యము దీర్తునటంచుఁ బోసినన్
*మాయవిటుండు ననుమాటల నేభ్రమయించిపోయి రా
డాయె ధనవ్యయంబు కొఱయాయెఁ దదీప్సితసిద్ధిగాకమున్. 305

ఉ. ఇంతటికేమి మన్నియమవిద్దినసంబున గానియట్లు గా
స్వాంతము నందుఁదోఁచె నిఁక పంచనయేటికి చింతఁదక్కుదే
హాంతమొనర్తునంచు నిశితాసియురంబున నాను నంతలో

గంతువిరోధిమ్రోల బొడకట్టినహోలవలంచుఁ జెచ్చెఱన్. 306
తే. అటుల సన్నిధిసేయఁ దవంబుజాఱి
విస్మయానందములు మది వెల్లిగొనఁగ
మ్రొక్కి నిల్చిన శర్వుఁడోముడిత యడుగు
మిత్తు వర మనిపల్కిన నెలసిమీరి. 307
క. గిరిజేశ! మీరొసంగిన, వరముగొన న్నాకుఁబగునె వల్లభుఁడొకచో
వెఱవరియుండఁగ నాతసి, కరుణంబిలుపించియుండుకామితఫలముల్.
తే. అనినపరహాసవదనుఁడై యద్రిసంభ
వాధినాయకుఁ డట్లు? యీ ననుచు ననఘు
భావుఁడైనట్టి యీవర బ్రహ్మనాత్మ
ముదమునఁదలంచె నంతకమున్న యచట. 309
సీ. అలధనికునిపిన్న యాలుసపత్ని కా పరభవవీక్షణ వాంఛదవిలి
రమణుండు రాజకార్యపుఁతమి నంతఃపురమునకు సరగునరాకయున్న
నెప్పుడువచ్చుఁదల్పెప్పుడుతీసిచూపుదునంచు రోరిక నెదురుచూచు
చుంచెనాలో బ్రహ్మ డొక్కింతసేపుండి మగుడఁ నేరకమానసమున
తే. వ్రతముజరుపుటకై వచ్చి బందిపడితి
ప్రొద్దుగ్రుంకుచు నున్నది పోవరాదు
నేఁడు గణపూజసాగ జెన్నిటగణింప
ననుపరిత్యాగనర్హ మా ననుచునుండి. 310
క. తనుపించుకపరవశమై, కనుఁదెఱచిన యంతలోన గఱకంఠుకృపం
బనమందిరమున నిల్చిన, గనితత్కుముదాప్తు మోదకమలధి దేలెన్.
ఉ. అత్తరినాశనుండు హృదయంబున విస్మయ మావహిల్లున
ట్లైత్తి గణేశసర్వదిగధీశ వృషేశ.ముసీశ యుక్తుఁడౌ
చిత్తజవైరిగాంచి కలఁజెందితినో యదిగాక నిక్కమో
యిత్తెఱఁగౌట కేమికత మియ్యెడనంచుఁ దలంచుచుండఁగన్. 312
ఉ. బాలశశాంకశేఖరుఁడు భక్తవరా! యిటురమ్ము! నీదుజం
బాలరుహాక్షినీవచట బండిని జక్కభవద్ప్రితంబుఁ దా
నాలరిగాఁగనీక వెలయాలివిధంబు వహించె సోయగం
బాలలితామలాంగి యహహాయనిమానసమందు మెచ్చఁగన్. 313

చ. అటుల వహించి ద్వారముల కంతట నింతట సంచరించి ని
క్కటకజనంబు లెల్ల నెడగాజననొల్లక పల్లవుండనై
యిటకరుదెంచి బల్మి ముడుపిచ్చెద వచ్చెదనంచు నేగె నం
తటమఱికొంత సేపు గని తన్వీశరీరము వీడఁజూడఁగాన్. 314

గీ. అంతలోనేము ప్రత్యక్షమై వరంబు
వేఁడు మనవుడు నిన్నుఁ బ్రపించియెసఁగు
మనిమెఁ గావున నిటకు రాఁబనిచినాఁడ
నడుగువాంఛితమనిన బ్రహ్మయ్యఁ జెలసి. 315

క. ప్రమదమనోపహారుండగు, ప్రమథేశ్వరుదివ్యపాదపద్మంబులకుం
ప్రమదాకర్తృముతానును, ప్రమదంబునమ్రొక్కి యిటుల బ్రస్తుతిచేసెన్.

సీ. దనసమదేహమంబరధరాధర గేహ పన్నగభూషయాపన్న పోష
కాండధితూణ ప్రకాండశైశవబాణ రాజకిరీటఘోరాజఘోట
సురనుతపాత్రభాసురతమోహననేత్ర నతమునిజాల దీనతతిపాల
కరధృతశూలశ్రీకరపార్వతీలోల నవకృత్తివాసదానవనిరాస

తే. వనజమృదుపాదసేవకావనవినోద
కల్పవిధిదీక్షయాశ్రితకల్పవృక్ష
పరభయదవేష ఘనదయాపరమసీష
కాలముఖశాస్తృతాతకంకాళహస్త. 317

చ. అనియిటుసన్నుతించి ప్రమథాధిపతావకమూర్తి దర్శనం
బొనరుటకంటె వేరె మఱియున్నదె వాంఛితమైన వేడెద
న్ననురతిగూడినట్టి లలనావళితోడుత నన్ను నీపదం
బున దయఁజేర్పవే యనిన భోగివిభూషణుఁ డాదరంబునన్. 318

తే. అట్లయా గాక! యనుచు బ్రహ్మయ్య నతని
కామినీమణి నాతనిఁ గలసినటి
మందయానలఁ బుష్పవిమానపంక్తిఁ
గూర్చి కొనిపోయెఁ గైలాసకుధరమునకు. 319

వ. అంతతద్ధనికాంగనయు బ్రహ్మయ్యసాంగత్యవిశేషంబున తేజోమయ
స్వరూపయై కైలాసంబున కేగుచు నాస్థానంబున నున్ననిజనాథు
నకు తనమోక్షపదప్రాప్తివిధం బెఱింగించి యతండు చూడ

నంతర్ధానంబు నొందిన నచ్చెరువంది వేగంబ యభ్యంతరమందిరం
బునకుం జనిన యాతనిపెన్న యాలెదురువచ్చిసవతినేరం బెంచుచు నత
నింగొని చని యదెచూడుమని తలుపుగొళ్గెంబుదీయ తద్గృహంబు
శూన్యంబైయున్న యాసుమతి లజ్జనొందియుండె నతండొక్కింతసేపు
చింతాక్రాంతుఁడై నిజసతీలలామభాగ్యం బగ్గించుచుఁ బనవారిక
త్తెఱంగు నెఱిఁగింపుచు నంజలినూని యెప్పటియట్లు వర్తిల్లె గావున
దూరదృష్టిగలసతీవతంసంబు మాహాత్మ్యం బిట్టిదని నిజనాథునితోఁ
గ్రమ్మఱ దదవృత్తాంతంబు సత్వంగాఁ జెప్పుంగలంచి శాంతసత్త
క్క యిట్లనియె. 320

ఉ. అత్తరి నచ్చటం గలగణాధిపులెల్లను విస్మయాత్ములై
యిత్తెఱఁ గెందునుంగలవె యింతియుభర్తయు నేకచిత్తులై
బత్తియొనర్చి రంచు బహుభంగుల సన్నుతి సేయు నందులో
నుత్తముఁ డొక్కరుండనియె నుక్తిసుధారస ముప్పతిల్లఁగన్. 321

సీ. శ్రీకాళహస్తిపురీస్థలి నై నరుండన నొక్కభక్తుఁ డంగనయుఁ దాను
నయ్యలేమడిగిన నడుగిడకిచ్చుచు నుండంగ వారఁ యుల్లమలర
కట్టుబట్టయతప్ప గడు లేమిఁబుట్టించి శర్వుండు భక్తుఁడై చలినివచ్చి
బట్టవేఁడినవాని పడతికట్టినదియ్య కొనఁగనేగిన నొంటికోకతనకు

తే. చాల దంచేఁగెనో యని నైనరాఖ్యుఁ
డాత్మనస్త్రీ మొసంగఁ బో నంతలోన
నచటప్రత్యక్షమై తన్మహత్తుఁ దెలుపి
వారిఁ గొనిపోయె నాత్మనివాసమునకు. 322

ఘృణదబ్రహ్మయ్య కథ.

వ. మఱియును. 323

తే. ఘ్రుణదబ్రహ్మయాఖ్యుఁడు గొలఁడొకండు
జంగమారాధనవినోది సత్యవాది
యఖిలవేదాంతవేదనిత్యాను మోది
యమృతసంపాది పరిజనితాన్యవాది. 324

ఉ. భాణవిరోధిబాణ పదభక్తుఁడతండు మహిష్ఠభక్తిక
ళ్యాణమున న్వసించి యనయంబును గాఁవు గోలజాలెడుం

పాణితలంబునం డిడి ప్రభాతమునందు గభీరవాహినీ
వేణుల నేగి యందు మదివేడుక మీనులఁబట్టి వానిలోన్. 325
తే. తొలుతఁ దగులు చేప తుహినాంశుధరునకు
నవలఁదగులు మీన మద్రిసుతకు
మఱియుఁ దగులునట్టి మత్స్యంబు గురునికై
తలగఁవిడచి పిదపఁ దగులువాని. 326
ఉ. బుంగనమర్చి తెచ్చి మదిపొంగకవేగమ తత్క్రియార్పణా
నంగడివీథిలోన నవియన్నియునమ్మి తదీయఁబిచ్చే
జంగమకోటి కర్చనలుసల్పుచు నుండెను నొక్కనాఁడు హృ
త్సంగతహర్షయై యతనితామసాయతనేత్ర నమ్రతన్. 327
చ. వరునకు మొక్కి యిట్లనియె వల్లభ! శ్రీబసవప్రధానుమం
దిరమునఁజేఁడు నాఁడనక తృప్తిగ నీకుయు దొంబదారు వేల్
శరణులు షడ్రసాన్నము మెసంగుసురాగణకోటి నొక్కనా
డరయగ మద్గృహంబున శిలార్చన సేయ వదేమి చెల్పుమా. 328
ఉ. పొందుగ వారిఁబిల్చుటకు బుద్ధిజనింపదొ శక్తిచాలదో
యిందులకేగకుండ బసవేశ్వరుడంపఁగ నడ్డగించెనో
యిందునకేలరారు మదికెంతయుఁ గోరికపుట్టె నిప్పు డా
నందముగాఁ దదీయభజనం బొనరింపఁగ నన్నఁ బ్రీతుఁడై. 329
మ. బాలా! నీకిటువంటివాంఛితములోఁబాటిల్లె మేలయ్యెనే
నీలీలం జని మొక్కి వేఁడికొని నీయిష్టంబు చేకూర త
త్పాలాబ్జాంఘ్రిసరోజభక్తితిలకవ్రాతంబు దోర్తెచ్చె నే
డేలింగార్చన సల్పఁజేయుదుఁ జుమీ డెందంబునం దింపుఁగన్. 330
క. అనిపలికి నతిరయమ్మునఁ, బని వినియాశరణవరుఁడు బసవేశనికే
తనమునకొయ్యనఁజనియట, ననుభవమంటపమునందు నద్భుతలీలన్.
సీ. ఘనపురాతనభక్త గణకాద్యులగువారు
శీలమార్గవిమర్శ సేయువారు
కర్మఫలత్యాగధర్మమెన్నెడువారు
నపవర్గమిట్టిది యనెడువారు
శైవాగమగ్రంథ సంఘానులగువారు

వేదాంతసూక్తుల వెలయువారు
మంత్రమంత్రార్థము ల్మహిమఁ జెప్పెదువారు
త్రివిధార్చనోన్నతిఁ దెలుపువారు
తే. నగుచు యెడ్డోలగంబున్న నబ్జమూళి
భక్తతతిఁజేరి సాష్టాంగవందనంబు
సలిపి వీడ్కొంబు భూతి తత్సన్నిధాన
మందు నిడి భక్తిఁ దొలుకి బ్రహ్మాయ్య యనియె. 332

చ. సవమల చిత్తులార! తమసన్నిధి నేనొక విన్నపంబుచే
సెవ చయ చిత్తమం దునిచి సేవకునింట శివార్చనంబు మే
ల్గదుక నొనర్పఁగా బలచుఁ గన్నడసేయక మీరలన్న నె
మ్మది వెఱగంది వా రనిరి మందనవస్మితవక్త్రపద్ములై. 333

ఉ. ఎన్నఁడు నిన్నె లింగము నిఁకెక్కడ నెయ్యది పేరులింగసం
పన్నఁ డనం బ్రసిద్ధి గనుబండరికేగెడుఁ గాక భూమిపై
నెన్నఁగ వేఱొకండు గలఁడే మమునందఱఁ బిల్చివెట్టి నీ
వన్న సదుక్తి కిట్టులన నాయితుగాదన నాతఁ డిట్లనున్. 334

ఆ. ఘనగుణాఢ్యులార! ఘ్రాణబ్రహ్మాయ్య
నామ మిప్పురంబు ననవసించు
మీకృపాసమృద్ధి నేకొఱఁతయుగల్గ
దరుగుదెండు సంశయంబుమాని. 335

చ. అన విని సమ్మతించి శరణావళిభూతి గ్రహింపఁబొంది య
య్యనఘుఁడు వేగ నేగి ప్రియకఁతయుఁ దప్పకచెప్పి తోంటిలా
గునఁ దనకాయకంబు కొఱకుం జని చాల గలుంగమూలఁగై
కొనిచని యొక్కవీథి వెలకుం బగనమ్ముచు సున్న నత్తఱిన్. 336

క. ఒకభక్తుఁడుగనిచనిగణ, నికరమునకుఁ బద్మవిధంబునిజముగఁ దెలుపన్
నిక్కమొమృషయోయనిపే, నొకనిననుపనేగియాఁతఁడుల్లంబెరియన్.

చ. కనుగొని వేగవచ్చి గణకాండముగన్గొని స్వామిలార! నే
బని విని గాంచి వచ్చితలవాఁ డొకయంగడి హేయ మెంచక
మునమున నొక్కమీనఱిడి మూగిన నీగలఁజేతి కెమ్మ బో
జనుపుచుఁ దీనిగొంచు వెలసొమ్ముచు నున్నవాఁ డనన్. 337

మ. ఓసి వాఁడంపఁబు మోసపుచ్చె నిఁక నే వెంటం జన న్నొచ్చు నే
మని వైసారిణవాసవాన్వితకుటీరాన్నంబు నేఁటట్లు గై
కొనవచ్చుఁ గసిదప్పె నీదినము కక్కా_ర్తింబడం జెల్ల ది
ప్పసిఁకై యాతఁడురా వెసంగదిమి కంపం జెల్లునం చాఘనుల్. 339

క. ఒక్కమతినున్న బ్రహ్మం, డక్కడమిం లేచ్చు నర్థముచేఁ బెం
పెక్కు మతిబోక యత్నం, బక్కజముగఁజేయఁ బనిచెనక్కయలీలన్.

వ. తదనంతరబ యతఁడు. 341

చ. అరిగి గణాళిఁగాంచి శరణార్థిశివార్చన వేళయయ్యె స
త్వరముగ నండు మీర లిట తద్గుణపుంజములోన ధూర్తు లౌ
శరణులు కొంద ఱార! యెకసక్కెములాడఁగ వచ్చి నాఁడ పో
విరసులగాఁగ నెంచితివె వీగలనంబఱు సీమనంబునన్. 342

చ. అసమసుగంధబంధురములై చెలువొందెడు పద్మసాన్నముల్
బసవనియింట నిత్యము నపారముగా భుజియింపుచుండు నీ
కుసుమశరారిభక్తులను గూరిచి పెట్టుదలంచినాఁడ పో
మసలిడి మత్స్యమాంస మనుమానము లేక భవద్గృహంబునన్. 343

ఉ. ఇచ్చటనుండఁగూడ దిఁక నేగుడు ఓవనసాములార! మీ
యిచ్చకొలంది చేకు రెడు హీనపువస్తువు లేల యన్న న
న్నిచ్చికగాంచి రమ్మనెడు మాత్రనె పైఁబడి మొత్తిత్రోఁచిన
న్నిచ్చమునింగివచ్చి తనముద్దియకంతయుఁ జెప్పఁజెప్పినన్. 344

చ. తనమదిలోన కొంతవడి తామరసేక్షణ చింతనొంది యే
జని వినయంబునఁ శరణసంతతికింబ్రణమిల్లి వేగదో
డ్కొనియిటువత్తునంచు గణకూటముఁ జేరఁగ నేఁగి మొక్కియో
యనఘతరాత్ములార! పదరయ్య శివార్చనవేళ మించెడిన్. 345

మ. అనినఁ మీగృహసీమభోజనము సేయఁ సమ్మతింజెంప రీ
యనఘూత్తుల్ చనుమింక నిప్పలుకు మారాడంగ నూహించితే
ని నిజాధీశునకాపరాభవము తన్వీ నిన్నుఁ జెందుం జుమీ
యన ఖిన్నాననయై వెసంజనియె నాత్మావాసముం దేరఁగన్. 346

మ. చనిప్రాణేశ్వరుతోడఁ బద్మతి సవిస్తారంబుగాఁ దెల్పి యో
యనఘాత్మా! శరణాళికై సలుపు నీయత్నం బయో! వ్యర్థమై

చనుగట్లుండె నిఁకేమి యీశ్వరకటాక్షం బెట్లుగానున్నదో
యని యాతండును దానుఁ జెంతయును చింతాక్రాంతులై రచ్చటన్.
తే. అంత వృత్తాంతమును ఫణిహారివలన
విని యమాత్యాగ్రగణ్యుండు విస్మితాంత
రంగుఁడై వేగగణనికరంబు బరియ
నరిగి సాష్టాంగమెరఁగి యిట్లనియెఁ యిపుడు. 348

సీ. ఘనుల్లారయూరకేఘ్రాణవబ్రహ్మయ్యగారి గారియఁ బెట్టఁగార్య మేమి?
హింసాపరుండని యెంచితిరేని జొమ్మయ్యాదిభక్తుల ఖ్యాతివినరె?
యతిసీచకాయకంబనిగణించితిరేని యిదిభర్తకాయకంబదియెకాదె?
కులమె ముఖ్యంబని తలఁచితిరేనికక్కయ్యమున్న గుశరణాళిగనరె?
తే. కర్దమమున తమ్మి కాష్ఠంబులోనగ్ని
పలలమందుపాలు శిలలపసిడి
గలిగి వెలుఁగునట్లు ఘనులెట్లు లుండిరి
కొఱఁతగనమి మీర లెఱుఁగరయ్య. 349

మ. జడధివ్రాతపరీతభూతలమునఁ సాక్షాన్మృగవ్యాధరు
ద్రుఁడుగాఁడే ఘనుఁ డామహాత్ము: డన నిందోపెంపఁగాఁ బొడియే
మృదుభక్తావళిభూతియం దిడుట బ ల్మేలందురే కాఫ్రనఁ
గడువేడ్కం జని యారగింపవలయుం గాకన్న వారంబఱున్. 350

ఉ. దిగ్గునలేచి యాబసవధీమణి సీమఁదీదోచుమార్గమే
మొగ్గగు గాన: బోదమని ముంబఱి చారునిఁ బంప వారలం
డగ్గరఁజేరి యాతఁ డెదురఁ ధరంజాగిలిమ్రొక్కఁ గాంచి వే
యగ్గలమైన ప్రేమ దొలుకాడఁగ లేవఁగనెత్తి యిద్దఱిఁ. 351

క. ఓయయ్యయేమివచ్చితి, వీవెడ కని యడుగ నాతఁడిటె బసవనితో
మీమాలయమున మాధవ,సాయకభక్తాళిగుడుప జనుదెంచెననన్.

చ. అమృతము వీసులం జిలుకునట్లుగఁ దదీచనానుభూతి మో
చము మదిఁ బొంగి పర్వ విని తండ్రి! దయాపరమూర్తి శోకవా
ర్ధి మునిఁగియున్న మాకడకుఁ దెప్పవిధంబున వచ్చినాఁడ విం
క మఱుతుమయ్య యుష్మదుపకారమటంచు నుతించుచుండఁగాఁ.

చ. గొడుగులు నాలవట్టములు గుంచెలు చామరతాళవృంతముల్

పడగలుశోభిలంగఁ బవపాయుఁ డహేయా! యని కంచుసువ్రజం
బెడ నెడనెచ్చరింప బసవేశ పురస్సరులై ముదంబునం
బుడమి చలింపవచ్చె గణపుంజము తద్గృహాసీమకత్తరిక్ష. 354

సీ. ఎదురేగిముచమునముదితయుదానుసాష్టాంగంబుచేసిపాద్యాదులిచ్చి
తోడ్తెచ్చి నిర్మధికోయమజ్జనములు గావించి మడుగులు గట్టి నిచ్చి
వరుసదీర్చిన రంగవల్లులవెంబడి బంతులు సాగించి పత్రపుష్ప
గంధాక్షతాదిలింగసమర్చనద్రవ్యములుగూర్చి తత్క్రియల్ జరుపు

తే. భాసురాచ్ఛిద్రకలికాపత్రభాజ [నంత
నములు మెల్లన ప్రక్షాళనం బొనర్చి
తానె కొనివచ్చి వారికంపజికి వైచి
స్వర్ణరచితప్రభషకముల్ సరసనునిచె. 355

క. అంతటఁ దద్గజగామిని, సంతోష మెలర్ప భక్తసంఘంబునకుం
స్వాంతములుపల్లవింపఁగ, వింతగవడ్డింపఁదొడరెవిభునాజ్ఞ మెయిన్.

చ. కలమపువంటకం బిగురుకాయలుగూరలు గండిపప్పు ద
ప్పళములు చారు రావయిడు పచ్చడు లామ్రరసంబు దేనె య
ప్పళములు బొళ్లుమూలములు బాయసముల్ పులఖండ మూరుగా
యలు వరుగుల్ ఫలంబు లొడియంబులు గమ్మని నెయ్యివెన్నయున్.

తే. గారె లరిసెలు బొబ్బట్లు గరిజెకాయ
లట్లు బూరెలు జంతికెచట్లు మణుగు
బూలు వెన్నప్పములు జటుబూరె లిడ్డె
నలు మనోహరములు వంట చలిమిడియును. 358

తే పరఁగ నమృతంబుతో సరిపాలు పాలు
పేర్మిమంచున నిరసించు పెరుఁగు పెరుఁగు
చాల వెన్నెలరుచి వెలచల్లు చల్ల
మేటిరుచిజాలములలోని తేట తేట. 359

క. ఎవ్వారికెవ్వధి యిష్టం, బవ్వారి వడ్డింప శివుని నర్చించి రుచుల్
నివ్వటిల భక్తులంపలు, నవ్వమ నాకోగిణంబొనర్చిరి తమిచేన్.

తే. అంత గర్పూరతాంబూల మర్పణంబు
చేసి యొకయెడ నంప బాసీనులైన

యవసరంబునఁ నెదుట బ్రహ్మాయ్యకేలు
మొగిచి నిలిచినబసవండు ముదమెలర్ప. 361

చ. అతనిప్రభావమెల్లశరణావళికింగనుపెంపఁబూనియో
యతులగుణాఢ్యనీవహరహంబొనరించెడువేఁట యెట్టిదో
కుతుకముతోఁగనుంగొనఁగ గోరిరిభక్తులుగాన వీరి యీ
పితమొనఁగూర్పుమాయనిన వేగమబ్రహ్మాయ సంతసంబునన్. 362

మ. సకలార్యావరభక్తకోటికడుమెచ్చుం జెంతతన్మజ్జనో
దకకుండాంతికమందు నిల్చికరయుగ్మంబునం జుట్టుజా
రెకబంధారకమందునిల్పితిఁనఁ లేఖాళిబ్రహ్మాచ్యుతేం
ద్రకకుప్పాలకరుద్రగోపగిరిజాతాశ్వమూర్తుల్వడిన్. 363

క. అమ్మొనకొక్కొకపరి గా, లమ్మునరాశ్వణులని చెలంగుచుచసిచి
త్తమ్ములగడువిస్మయమో, వమ్ములు చెనఁగొనఁగలేచిధరణిరథునకున్.

క. సాష్టాంగమెఱుగిశంకర, దుష్టగజానుకవిదూరతోయోద్భవనే
శ్రేష్టఫణినాయకాంగద, యష్టాపవశైలచాపహారిత్రిపురారీ. 365

చ. అనివినుతించుచున్నసమయంబున భూగ్జటిబ్రహ్మాచర్యుఁడ
వ్వానరుహనేత్రగాంచి చెలువంబగుతాపకభక్తికాత్మమె
చ్చొనరపవండుపోవమని యజ్ఞలపుష్పవిమానమెక్కఁగా
బనిచినిజాలయంబులకు వారలఁదోడ్కొనిపోయెఁ నత్తరిన్. 366

చ. బసవఁడుముస్ను గాఁగలుగుభక్తులు హోయిటు లెన్నఁజెవ్వార
వ్వాసుమతిగానలేదితఁడు వట్టినకాయకమోతయిప్పుఁ
యసదృశజంగమార్చన మహావ్రతమంబది యెంతబాపురే
ప్రసవశరారిమెచ్చుగను భక్తుడితండె మదిం దలంచఁగాన్. 367

క. అనియిటు తద్దంపతులును, గొనియాడుచుభోజనమునకుఁ నైచ్చుచుభ
క్తసికాయమునైజనికే, తనములకుఁ దనిమె మాత్రికెనయుఁ జేరన్.

వ. అనిచెప్పి యాజంగమార్యుండితి నెదుటనున్న వారలఁజెల్లనే మన
స్కులై యాపత్సమయంబునైనను భక్తివశక నీశ్వరుకరుణవడ
సిన శరణులురు గలరు తత్క్రిమం బెట్టిదనఁ వినుం డని ట్లనియె.

ఊ. శంకరపాదభక్తు డఘశాసనుఁడాంత వైరివర్గనా
శంకరుఁడార్యసన్నుతుఁడు శాశ్వతకీర్తినుతుండు ఖండితా

హంకరణుండు పావకగుణాఢ్యుఁడు మారట శంభుమూర్తిని
శ్నంకసమాహ్వయుండు గణసత్తముఁడొప్పు ధరాతలంబునన్. 370

మారటశంభుమూర్తి యను నిశ్నంకుని కథ.

ఉ. అతఁడుగురూపదేశమున హాలికుఁడొంచు తదీయలబ్ధి చే
సతతముజంగమార్చనము సల్పుచునుండఁగ నొక్కనాఁడుత
న్మతిఁబరికింప శర్వుఁడు కుమారుఁడు నాతడు చేనుదున్నఁగా
ధృతిగతినొక్కఘోరవిషకృష్ణభుజంగముఁ బంపెనంపినన్. 371

శా. తత్కుంభీనసమాత్త దంతగరళోద్యత్ఫావకజ్వాలికా
ఘూత్కారంబులు పర్వ నాతనిసుతుల్ బొల్వార మూర్ఛిల్లచో
హృత్కంపంబున బొందడఁతులజలం బేతేరసీవిప్పఁ డా
పత్కాలం బరుదెంచె నంచు వడిఁజెప్పంజేరి కించిద్వ్యథన్. 372

క. జనసీజనకులఁదలఁపఁడు, వనితామణినడువడాప్తవర్గముఁబిలువం
డనుమానపడఁడుమాంత్రిక, జనముం బేర్కొనఁడుకాలుజాడింపఁడొగిన్.

క. చెడుపురువని నెమ్మదిలో, దడవఁడునిజకాయకంబుగప్పఁడుపెదవుల్
వడపఁడుదైవముదూరఁడు, బుడుతనిధైర్యముఁగణింపఁబోలునెజగతిన్.

క. అటులుండికొంతవడిక, క్కుటిలోరగవిషము రోమకూపంబులనిం
కుటమైపర్వుచుబలకెఁ, కుటయుంగతనీవ్రఁడగుచుఁ గూలెన్నేలన్.

క. అక్కరణిఁబడినసుతుఁగని, యొక్కింతయువగవకాతఁ డూరకవానిం
గ్రక్కనసీడిచితనవగు, దుక్కిపనుల్ సేయుచున్న ధూర్జటియంతన్.

తే. అప్పటప్పటికప్పరికరిగిభిక్షు, గొనుచువమునన్దరినిమున్ను గురుతెఱిఁగి
శరణుకైవడినొక్కవేషంబుదాల్చి, యలసితనచేనిచెంగటనిలచి యు

తే. జంగమాకృతిగాంచి నిశ్నంకుఁడేరు [స్న.
నిలిపివందనమొనరింప నిటలమందు
భూతిధరియించి యోపుణ్యపురుష యింత
వంటికమువెట్టు మాకొన్న వారమనిన. 378

చ. గరళగళాభయొక్క ఘటికావ్యయమీఁడ నిలుండు తెత్తురో
గిరములుమీకు యోగ్యముగఁ గీల్కొనునాఁకట నంతదాఁకనో
ర్వరయితిరేనిమామకనివాసముఁజేరి భుజింపుఁడేనస
త్వరమునవత్తుఁగాని యటువచ్చినఁచ్చట గాయకంబరున్. 379

చ. ఖదియును మీావిధించుపని యే యటుగావున పొండు వేగ మ
ల్లడె తెరువన్నమల్లి శరణాగ్రణిపోవగ చెంతగాలఁ బెట్ట
గుదిగొను కాలసర్పమునఁ గూలినయర్భకు గాంచి బిట్టు గా
నవరివడంకుచుం దిరిగి యక్షులు మూయుచు భీతుకైవడిన్. 380

క. తనపైఁబడనిశ్మంకుఁడు, పెనుచేతులఁజఱచి యింత వెఱపగ నోహో
యననాతఁడిట్టులను మీా, తనయుండట్లనికి కనలె తలకవు మఁదిలోన్.

సీ. పాపనివధియించే బాఁపపురుషని, దానిఁజంపవదేమి చలఁచినావు
పరులయాపదకైనబరితపెంతురుబుధు, ల్మోాహకుసికడమీాదుపుడమిగలదె
యింతనిర్మోహిని యెందుఁజూడఁగ లేదు, నీయంతకఠినుని నిన్నెకాని
పుత్రలాభంబెంత పుణ్యవంతునకబ్బ, గతిఁజేర్పనేరిక సుతుఁడుకాఁడె
తే. యనిన నిశ్మంకుఁడనియె ఋణానుబంధ
మునను సమకూడుమునుపటి కెనయముఖ్యు
లవనినది దీరఁగోవ్రుదు రంతమంత్ర
మునకు ఏగఁజెంద నేటికో యనఘమూర్తి. 382

తే. పాండుసుతుఁ డర్జనుం డంత పరితపించి
మరలదేనోపెనే యభిమన్యుఁదొల్లి
యెచటితలిదండ్రు లయ్యయో యెచటిసుతులు
చిక్కనేమాయసీపద సేవకుండు. 383

సీ. అనిన మృషాజంగమార్యుండుగినిసి నీ విపరీతవైరాగ్య మిపుడుమాని
భక్తులకెటిగింపు బ్రతిక్రింతురీతసి నెట్లున్న నొక్కమహీత లేశుఁ
బెలిదేవి వేమయ్యప్రీతిచేబ్రదికించె మునుపిల్లనైనారు మనిచెవెలమ
నటుగాన వేగ భక్తాళికిగతిఁజెల్ప పవనీకు నేజతపత్తుగాని
తే. యనిన నిశ్మంకుఁడనియె నోయ్యయ్యసకల
మెటోఁగియుండీయు మీారిటు లేలపల్క
జిక్కిమాదన్న యీాశ్వరుఁ జెందువిధము
దెలిపెనాభక్తులకువాని తీగఁబోణి. 384

క. కావున ననిత్యతనువుల, కేవగఁజెంపంగఁ జెల్లునే యన మది త
ద్దేవుండచ్చెరువందుచు, నాకలికరుగంగవానియన్నమును మునన్.
క. కనుపించినవానికి త, మ్మునిగతివినుపింపనభ్యమోామున యనెనో

యనఘాత్మ మీరలెఱుఁగని, ఘనతరసద్భక్తిపథము గలదేజగతిన్.

శా. సాయంకాలమునందు పక్షులు ధరాజాతంబునం దన్నియుం
దోయం బై వసియించి వేగవిడియందుంబోవ కొండొంటితో
బాయంజాలఁకిచ్చేనే యటులనోభవ్యాత్మ యీసోదర
న్యాయంబిట్టిది వానికైవగవఁగా నర్హాంబె నాకిత్తఱిన్. 387

చ. అనవుడు నీ పోడగతి నంపఁతగుఁ బెవిరాగి వెన్నము
న్నినకులుఁడై నరామధరణీశుఁడు తమ్మునిపాటుఁగాంచి లో
గసివగినౌషధావళుల గ్రమ్మఱి జీవముఁబల్పి కొంటతో
చనిపనిచేసెనో యిటుక చాలదొ యాతని కివ్వధంబునన్. 388

తే భక్తి విజ్ఞానములుగల్గు ఫలము భవ్యాత్మ
మోహమెడ బాయుటయె చాలుగూహకంబు
లెన్ని జన్మములమఁ గల్గునిట్టి తమ్ము
డక్కటా యెంతకరినుఁడవయ్య నీవు. 389

వ. అనిన నతం డిట్లనియె. 390

తే చసిన దేశికవర కరస్థ్ధి జనకుఁడు
జంగమముదాదిసద్భక్తి సాగమూర్తి
సోదరుఁడ పత్యమగుశీల మొనరుము క్తి
తరుణియటుగాక వేఱె బాంధవులు గలరె?. 391

క అనవుడు నాటనిమదిమె, త్తనగానక యవలఁజనుచు దర్వీకరద [న్.
ష్టునివడిగాంచియు తద్గతి, వినుపించిన నిటులఁ బల్కె వెలఁదియతనితో

తే. అంతనొకచోటగూడినజనులువచ్చి, పనులుదీరినతుదివిడిచనరెమగుడ
వగచిరే యొకరొక్కరు వారలట్లు, కాడెయీబంధకంబనిగడచిచనఁగ.

ఉ. అచ్చెరువంది శూలిచను చవ్వల నాతని భార్యగాంచి యా
ముచ్చట లెల్లఁదెల్ప విని మోమున దీనత లేకపల్కినో
సచ్చరితాగ్రగణ్యజనసంతతిధారుణియందుఁ బుట్టుటల్
చచ్చుటలబ్బురం బె సువిచారులు మెచ్చనిమాట లేటికిన్. 394

చ. అతులనదీప్రవాహమున నాడదియీడది రెండుకాష్ఠముల్
జతవడి కొంతదవ్వారిగి లంకతటాలున నడ్డమైనయా
జతవిడి యొక్క టేగునటు సాగరమొక్కటి నిల్చుగావ్రణ

న్వేత కుడువంగనేల ననువీడె నతం డని నెమ్మనంబునన్. 395

క. నావుఁడుగుహానాశరణుం, డావెలఁదుకతోడ నసియె నబలా ధర నీ
భావంబువంటి కఠినపు, భావం బెయ్యెడలఁ గానఁబడ దెటులన్నన్.

క. పెనిమిటికిర్ధాంగం బగు, ననజేఱుఁ యి నెడునుడిలవంబును నీయం
దునఁ గాన మర్ధ దేహాం,గ నిసుం జెంవంగ నెట్లు గాంచం గలవో.

మ పతిదైవంబు గురుండు ప్రాణమనుచుం భావంబులో నిల్పి యం
చితభక్తిం జరియించి యాతఁడు మృతిఁ జెందఁగఁ గేహార్ధమా
తృతసూజన్మపిశాచ ప్రియాప్రముఖులందే భ్రాంతియుక్త లేక యూ
ర్జితబుద్ధిక్ సహాయాసకాసతులు నర్చింపంగ నజ్ఞానులే. 398

చ. అన విని యాలతాంగి వినయంబున నిట్లను దేవ నాథుతో
నసుగమనంబు చేడియల కర్హ మెకాని తలంప వీరశై
ఐనికసూర్ధమం దదిధృవంబుగఁ జెల్లదు మీరెఱుంగరే?
యనుపమవేదశాస్త్రనివహంబులఁ దెల్పెదురీతు లన్నియున్. 399

క. కావున తనలింగం బె, దైవంబు గురుండు తల్లి దండ్రియుఁ బతియుం
జీవంబు గతియు మఱియును, భావింపఁగ వేఱెకలవె భక్తాధీనా.

చ. అనవుడు నేమియుం బలుక కవ్వలికేగి వదీయమాతతోఁ
వనయునివార్త దెల్ప వనితామణి నెమ్మదిఁ గొంకులేక యి
ట్లనెను సమస్తయోనిజవరాగతనీచఘటాలిభిన్నమై
చనుటయెకాక సిల్చునె రసాస్థలి నోబుధవర్య! తెల్పుమా. 401

క. తనయుండనవల్లి యనఁ, ఘననాట్యపుఁ బొమ్మలిం తెకాక సతనులో
ధనదాప్తమాయజృంభ,ణినఁబడుదురు జనులు కడువడిని పక్షిగతిన్.

క. అనియు మృషాశరణుండఁ,వో, సనితాతిలకంబ సర్వ వసుధాస్థలి నేఁ
గనుగొంటిగాన నీతో, నెనయదు కనినాత్మఁ జూడ నెచ్చటి నైనన్.

తే. తల్లిఁ బోలినదైవంబు దయితసోటిఁ
బంధు వాత్మజమోహంబువంటి మోహ
మనని లేదని యనఁగ నీ యట్టితనయుఁ
డట్టులైయున్న గన్నుల నైనఁగనవు. 404

ఉ. ఆమయదేహి వెట్టి వికలాంగకుఁ డైనను దల్లి సూనుపైఁ
బ్రేమవిడంగఁ జాలదు ధరిత్రిపయిం గణియింప రోగి గా

డేమిట వెట్టిగాఁడు రుచిరేతరగాత్రుఁడుగాఁడు నీసుత
గ్రామణి యిట్టివాఁ డదటుగాఁ బడఁజా లెటులేదు నీమదిన్. 405

ఉ. ఇంతటికేమి నీశనయు సిట్టిపదంబును జెందఁజేసె నా
కంతుమదాపహారి కిలకాలము నేమఱిబోక నెమ్మదిం
భ్రాంతి వహించి యాత్మపదపద్మము నమ్మినఁ జువ్వె యింతపై
నంత ఘటించె వెల్లిడిసె నాసతి యాశివుఁ గొల్చుభాగ్యముల్.

చ. అన విని యాలతాంగి శరణాగ్రణి! నన్నిటులేని భ్రాంతి జో
స్పినఫలమేమి? యీశ్వరుని నింద యొనర్పఁగనేల? దేహముల్
పనరుహబుద్బుదంబు లటువంటివి సిత్యములంచు వెట్టులై
చనుదురె? తావకీనపదసారసభక్తులు ధారుణీస్థలిన్. 407

క. చల్లన గంధవహుఁడన, మెల్లక ఫణి మన్ను దినఁగ నోపునె మీఁప
త్పల్లవదాస్యం బేమఱి, యెల్లెడ భక్తుండు మోహ మెదలో నిడునే.

చ. అన విని చెచ్చెర నన్నలి యచ్చట శూలధరుండు వారిదా
సిసి గని తత్క్రమం బెఱుఁగఁజేసిన నిట్లనుఁ దండ్రి! యమ్మచూ
పిన జనయిత్రి వెసి్వసముఁ బెట్టిన నీశుఁడు చంపఁజూచినం
జనవన మాన్ప నెవ్వరికి శక్యము? దుర్భ్రమలేల? నాపుడున్. 409

సీ. అటుబోసి పడియున్న యక్కమారునిదెస
క్రేతెంచి సర్పంబు నెడచివైచి
చెవిదండ మంత్రించి చేమెయి సిమిరి భ
స్మముఁజల్లి లెమ్మనుమాత్ర నతఁడు
కనుతెప్పలెత్తి నిట్టున నీల్గి యూరుపు
లావిర్భవింపఁగా నాఘ్రలించి
పరమేశ్వరా! యని పల్కుచు లేచి చెం
గటనిల్చి యున్న దన్దాంచిమ్రొక్క

తే. నాఁత డోరికుమార! ని న్నహి వధింప
నించుకేనియుఁ గనికర ముంచఁబోక
యూర కున్నారు మీవార లౌర! యెంత
కకినులో యిట్టిజనులను గాన మెచటఁ. [లం

క. ముం దనరు మంత్ర మన రి,చందముఁ గలజనకమాత్రు జాయాగ్రజు

డెంబమున విశ్వసించుట, యంచంబని మాకుఁదోఁచ దదియెట్లన్నన్.

తే. చీమసైతము తన్మింటజిఱుతవొడచి
దంశ మొనరించునప్పుడు దాసిపాటి
కినుకయును లేదు నీయెడఁ గనికరంబు
లేక చరియించువారిపై లేశ మనిన. 412

సీ. ప్వానినాపై వారుజాలినొంచరటించు, నచియింపమీవంటివారికిగునె
యుర్వీపై బొరలుటలుత్తమాంగోపర, తాడనములుబొబ్బ లేడుపులును
మేరుఱుంగకయున్కి కానసాపైనలుంపుఁ, గనితలపోఁతలుతనువిర్తి
యివి మొదలగు చేష్టల వసిసాంసారిక, భ్రాంతులెయాకాక భవదుదార

తే. పత్వయోరుహరిచింతనాపరుల కెందుఁ
గలుగనేర్చునె యాప్తవర్గంబులెల్ల
సర్వసాధనములు గల్గి సక్తనిహతి
కాపరీక్షిన్మహారాజు నాగికొనిరె.? 413

క. అనవిని వారల నంబఱి, ఘనసిశ్చలశీలభక్తికలనకు మదినై
క్కొనుసమ్మదమునముని గణ ధనబోధరవక్రముఖసుపర్వులుగొలువఁ.

ఉ. శంకరుఁ డట్టియుం డపుడు సన్నిధిచేసినఁగాంచి యంత ని
శ్శంకుఁడు దుక్కినిల్పి యతిసత్వకుఁడై చనుదెంచి యాశప
త్పంకరుహద్వయంబు తనఫాలముసోకి నమస్కరించి స
ర్వాంకషగాంగభంగరవవైఖరి సన్నుతిచేసె నేగతిన్. 415

సీ. శ్రీవికచోత్పలాక్షీమనోహరబాణ, బాణసంచిత పాపపంకజాత
జాతరూపధరా ధరాతతకోదండ, దండధరోద్ధవళినదట్ట
దక్షకృతోరువితాననాశీకకరతలన్యస్తభాసురకురంగ
గంగదుత్తుంగతరంగగంగాధర, ధరజామనస్సరస్థాయిహంస

తే. హంసకైరవమిత్ర హవ్యాశనాక్ష, యజ్ఞసవినుతమహాప్రభావ
భావసంభవదుర్మదభావహరణ, రణసిహతసింధురాట్సుతప్రముఖదైత్య.

వ. అని సన్నుతించుచున్న నిశ్శంకుని శంకరుండు నిజకరుణాకటాక్షవీక్ష
ణామృతధారాపరిషిక్తాంగుఁజేసి భక్తపరాధీనచర్యావిశేషంబు
లకు మెచ్చువచ్చె భవనిష్పతం బొసంగెద వేమి మనిన నతండు పు
నఃపునఃప్రణామంబు లొనరించి దేవా! భగవద్దర్శనంబుకంటెవాంఛి

తం బొం డెద్దియసి నిరుపమానందంబున నున్న నతనిపుత్త్రున్ను షా
పరిచారికాసమేతునింగాం గైలాసంబునకుం గొనిపో యె నసి చెప్పిన
తత్సభాసదులైన భక్తు లాశ్చర్యపుంగవుంగాంచి మీరానతిచ్చిన
మహోత్తులచరితంబులు వినుటంజేసి కృతార్థుల మైతిమని యతనిం
గొనియాడి యంపఁగ సిజనివాసంబుల కరిగి రట్లుగావునఁ బ్రాణే
శ్వరా! భక్తప్రభావం బిట్టిదని వర్ణన సేయ బ్రహ్మాదుల కశక్యంబే
యెంతదాన ననిశాంతసత్తక్కపలికిన దన్మనోహారుం డాశ్చర్యంబు
నొంది యిట్లనియె భవత్సేవరిత్రపోనివాసం బెచ్చట నమ్మహాభాగం
గనుంగొన వేడుకపుట్టెనని తత్సతీవతంసంబు భవదభిప్రాయం బెట్ల
ట్లరమ్మసి యతనిం దోడ్కొ ని. 417

ఉ. శైలములు త్తరించి ఘనసాలవనంబులు మించి వాహినీ
జాలము లెల్లడాటి మృగసర్పవిహాయసయామినీచరా
బీలవిహారదేశమయి యెంపగుశైలపరింగజానుహ్మా
న్నీళిపదావలగ్న నిజమానసయై వచియించుసోదరిన్. 418

తే. పతికిఁజూపిన నతఁడు విభ్రాంతుఁడగుచు
నింతతపమొనరించెడు నింతిక్రేల
హరుఁడు ప్రత్యక్షమై నీవ్రేఁడబల యనిన
వినయమున శాంతసత్తక్క యనియె నిటులు. 419

మ. గురువర్యుండొకలింగమిచ్చి యిదినీకు నేనిత్తు తత్పూజనా
చరణుండే సకలంబు సుమ్మనిన నాచార్యాజ్ఞలంఘించి సుం
దరియోగంబె ఘనం బటంచు నెపుడుం దన్నిష్ఠచేనుండి గా
నరసాస్యందసుఁడాదరంబున బ్రసన్నంబౌట లే దీపెకున్. 420

వ. అనిన నతండాచార్యాజ్ఞ మీఱినకళంబునఁగాదె యెంతయోగంబైన
ను బసిగొనవచ్చె నీకది సిం గృతార్థం జేయవలయు నని తలంచిన
నిజపత్నిం గనుంగొని యిట్లనియె. 421

ఉ. సజ్జనులెంతయుం బరవిషాదముగాంచి సహించ రన్నచో
నిజ్జలజాక్షినీగణియింపఁగ సోదరి యేగతి న్మహా
సజ్జలరాసిమున్గకగవాకనిగుం దరిజేర్పకుంట యో
షిజ్జనతావతంస దయఁజేకొని దీని కృతార్థఁజేయవే. 422

తే. అనిన ముదమంది పతికిజోహారుసల్పి, లలితపద్మాసనస్థయైకనతలమున
లింగమూర్తిని నిల్పి సన్నీలవృష్టి, నొందుభావమెలుంగక యుండునంత.
తే. హస్తమున జ్యోతిరాకారుఁ డైనలింగ
మూర్తి యవయవసహితుఁడై ముదిత యెదుట
సన్నిధియొనర్పఁ గాంచి తత్సాధ్వి వినయ
భరితయై మ్రొక్కి యిట్టులఁ బ్రస్తుతించె. 424

ఉత్సాహము. తారహార హీరతుల్యధాళధళ్యవిగ్రహా
శూరమారమారశౌరిసూదనా విషాపనా
సారధీరవారవంద్య సర్వమంగళాధిపా
భారభూరధారమేశ బాణబాణపోషణా. 425

చ. అని వినుతింప శంభుఁడు దయామతి వేఁడుము వాంఛితంబు నా
ఘనకచమాకు మువ్వకకుఁ గల్గఁగఁ జేయుము నీపదంబనక్
అనవుడు నట్లుగాక యసి యప్పుడు దివ్యవిమానపంక్తిచేఁ
గొని చనె రౌప్యశైలమునకుక్ సుర లద్భుతమందిచూడఁగాన్.
వ. కావున పావనసతీవ్రతంస మాహాత్మ్యం బిట్టిపని నిజచ్ఛాత్రుం డైన
యీ హరికదమారనితోఁ దెల్ప సితండు విస్మయఁ జ్జ్యోన్వితుండై
పునఃపునఃప్రణామంబు లొనరించి వధూసహితంబుగాఁ గగకమలం
బులు మొగిచి నిలిచినఁ గరుణార్ద్రదృష్టిం గనుంగొని చెన్నబస
వేశ్వరుసన్నిధికిఁ బొమ్మసి యానుజ్ఞయిచ్చి నిజేచ్ఛం జనియెం గావున
వీరలమాహాత్మ్యం బిట్టి దని మానిరాజయ్యఁ డెల్పిన సభాసదులోఁ
జెన్నబసవేశ్వరుం డత్యంతప్రమోదంబు నొంది యతని నిరంతరరాజ
వదుపచారంబులఁ బూజింపుచుండె. 427

క. హరికదమారనిచరితము, ప్రాకటసభ్యక్తివిసినఁ బఠియించిన ద
ర్వీకరభూషణుకృప నసోకశోభావళులు బరఁగుదురు నను లెపుడున్.
వ. అనిచెప్పిన నగస్త్యుండు తరువాతవృత్తాం తం బేమని యడిగిన. 429
శా. షట్కాలాబ్జధరార్చనా నియమభాగ్యచ్ఛిత్త సంజాత గో
రాట్కాంసారికుజేరపుత్ర సుకుమార శ్రీసమాశ్లేష గో
రాట్కాంతీరవశారద బ్జళశభ్రద్రాజహృచ్ఛశిఖ్యాత వి
ద్వట్కాండాద్భుతబాహుశౌర్యజిత కుంతీవ్యోమ గంగాసుతా. 430

క. శరజాతజన్మమృదుపద, శరజాతవిలగ్నహృదయ సద్డింభక శ్రీ
శరణసమాగతదేశిక, శరణసపర్యావిధాన సంతుష్టమతీ. 431

మాలినీ. సరసగుణనివాసా శంభుపూజావిలాసా
నిరుపమశుభమూర్తీ నిర్మలాచారవర్తీ
దురితతిమిరసూరా తోషితాప్తార్యవారా
పరహృదయవిభేదీ బంధులోకప్రమోదీ. 432

గద్యము. ఇది శ్రీమచ్చెన్నమల్లికార్జున కరుణాకటాక్షలబ్ధకవితామాధురీ ధురీణ కౌశికగోత్రపవిత్ర సుకవిజనస్తుత్యాపాపయామాత్య ప్రణీతం బైన చెన్నబసవపురాణం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థా శ్వాసము.

పంచమాశ్వాసము.

మల్లయ్య బ్రహ్మయ్యల కథ.

శ్రీ విబుధావనకృత్యా
కేవలతరనియమమునితగిరివరభృత్యా
పావనజనతాస్తుత్యా
జావర్ధితనిత్యసత్య యమృతామూర్త్యా. 1

వ. అవధరింపుము కుంభసంభవునకు రేణుకుం డవ్వలికథ యిట్లని చెప్పం
దొడంగె. [మంత్రి

లే, అంతనొకనాఁడు మల్లబ్రహ్మయ్యనాఁగ, భక్తులిరువురు శ్రీచెన్న బసవ
పజ్జవింతగదివిటీలుబట్టువిధము, వెలిసిదుర్మంత్రి యొకఁడుబిజ్జలునిఁజేరి.

చ. నరవర! వింటివేబసవనాథునియల్లుసి సన్నిధానమం
దిరువురు పూరుషోత్తము లహీనబలాఢ్యులు దివ్వటీల వా
రరుదుగనున్న వారలు మహాద్భుతమయ్యెడు వారిచర్య గో
చరమొనరింప నెట్టిసిన సర్వముఁదెల్పెద చిత్తగింపుమా!. 4

తే. వారుచేఁబట్టి దివిటీలు వహ్నిఁ గూర్ప
కయిరగుల్కొను దైలసంగతముగాక
యే వెలుఁగు తేజ మెడలక నెప్పు డచటఁ
గానఁబడునంతదవ్వు సౌగంధ్య మొసఁగు. 5

చ. అనవిని చాబ చెన్నబసవాధిపు నప్పుడె పిల్వఁబంచి యో
యనఘ! భవత్సమీపగతు లై తగుదివ్వెలవారి సిద్ధజ
న్ననుఁ గొలువంగఁ బంపు మనినం బరమేశ్వరుఁ డెంత వెచ్చె నా
ఘనులు దురాగతుం గొలువఁ దా నెటుపంపుదునేమి సేయుదున్. 6

ఉ. పంపఁగరాదు వారి నటఁబంపకయుండిన మామమీఁద నే
తెంపు వహించునో యితఁడు కెప్పరమయ్యె నటంచు చింత త

న్తుంప నొకింతసేపు తనమో మఱవాలిచియుండి యట్టులం
బంపఁగఁ దీర దవ్వాలఁ గనంబడు దీనికిఁ తన్మహత్వముల్. 7

చ. అని మదినిశ్చయించి ఫణిహారిముఖంబున వారిఁ బీఁగాఁ
బనిచి మహీతలేశ్వరునిభాగమునఁ దెల్పఁగఁ బూని జంకిన
వ్రసిజముఖాంబుజాతుఁడయి మౌనము దాలిచి తన్మనోగతం
బనఘులుగాంచి మ మ్మితని కిప్పనసేయుముకొంకనేటికిన్.? 8

క. నావుడువారలయనుమతి, భూవరునకుఁగానుపించిపోయెదమనిసీ
యాఁవాసము చింతాకుల, భావమునం జెందెఁ జెన్న బసవండంతన్.

క. బండారుబసనధీమణి, మండలపతి నడిచినట్టిమార్గము విని యీ
తం డింతకొత్తుకొనె నిఁక, నొండేగతిసంభవించునోయనియుండెన్.

చ. మనుజవరుండు దుర్మతిని మల్లయ బ్రహ్మయగార్ల నిద్ధఱఁ
దనయెడఁ దీవ్రకోపలిడఁగఁదక్షణమాసమయంబునందు రా
బనిచినఁ దేటగాఁ దమప్రభావముఁ జూపుదు మంచు నేగి య
య్యనఘులు వానికట్టెదుట నందఱుఁజూడఁగ నిల్చి చెచ్చెఱన్. 11

తే. పలుఁడిపిడిదివ్వాటీలు చేఁబట్టికగులు
కొలుపునంతటిలోన నకోటిదివ్వి
టీలుగూడినమాడ్కిఁగడిందిమంట
లాత్మతనుతాప మెనరింప నవసివిభుఁడు. 12

ఉ. తాళఁగలేక తాల్మిచెడి తల్లడమందుచులేచి నేలపై
వ్రాలుచుఁ బొర్లుచుఁ విహితవర్గముఁ జీరుచుఁ బెద్దవిఁడుపై
సోలుచు నల్గడల్ బెగడిచూచుచుఁ గ్రమ్మఱిగన్నుమూయుచుఁ
గే లెదఁజేర్చుచుఁ జలువక్రేవలకేగుచు నీరుద్రావుచున్. 13

క. వా మెత్తియఱచుచుండఁగ, నా మెఱబసవేశుఁడసియె నవనీశ్వర! నీ
కాయపరితాపవేదన, బాయువిధం బొకటిదోఁచె పరికింపంగన్. 14

చ. అదిమెటులన్న మాధవశరాపరమూర్తులు శౌంభవేందిరాం
బుధవనుల్ మవాత్ములని బుద్ధిదలంపక దుష్టబోధ నీ
మదిఁగనిదివ్వాటీలిడఁగ మల్లయ బ్రహ్మయగార్లనిత్తరి
న్మదమునఁ బంచుహేతువున మంటలు నీకుదయించె మించుగన్. 15

క. కావున నప్పనియెఱఁ నిపు, డాపీఠుల మాన్ప నీకు నారోగ్యమగున్.

నావుడు పతిదోచసిమది, చేవిసకైకబొమ్మటంచుఁజెప్పినమాడ్కిన్.

సీ. ఆసైగఁగనితెలియకభూవగునకుకోపమువచ్చి ననుచుబెత్తములవారు
వారలఁగదిసియవ్వలకేగుమని బెట్టుగదిమిన చిఱునవ్వుఁగదుర నిండ్లు
దరికేగి కచ్చట ధరణీశుతాపంబు మంత్రించినట్టులమానుటయును
బసనని గని యతం డసమాక్షితుల్యసీ కతననేటికిఁబ్రతికితి నటంచు

తే. వేయువిధములఁ గొనియాడి వీడుకొల్పి
చచ్చి పుట్టినయట్టుల సంతసిలుచుఁ
గొలువుచాలించి నగరిలోపలికి నరిగె
రాజమంత్రియు సిజమందిరమున కరిగె. 17

సీ. ఆమఱునాఁడు ప్రసాధిపవర్యుండు నేఁములేకయే నిర్మిమిత్త
మల్లయ్యమధుపయ్యలనుభక్తవర్యులఁబిలిపించికన్నులఁబెఱుఁజేయ
పిసబిసవఁడు కోపవిశేషుఁడై బిజ్జలుండక్కటా! చెడచూచెననుచువారి
రప్పించి యక్కులనెప్పటి యట్లున బడసి భక్తాళి కప్పట్టణమున

తే. నింకనుండుటతప్పునేఁడిట్టులయ్యె, నిన్న నట్టులయ్యెనితనయున్న కడను
వేగజగదేకమంత్రిరావించియతని, కెల్లభక్తులువినుచుండసిట్టుఁనియె.

మల్లయ్య మధుపయ్యల కథ.

సీ. జగదీశ! నీవుముక్త జంగమేతరకృత్య మొనరించి వారల కీనుకకోర్వ్ఁ
జాలకవేగతచ్చరణంబు నొందిన సిచట శివద్రోహి యింకఁగొంత
గాలంబునకుఁబుట్టలడు తద్ద్రోహి గీటణచుమస్పాతుదీనికని యెతగిన
యట్టిప్రాయశ్చిత్తమనిరిగావున నిపు డవనీశుఁడిట్టి ద్రోహంబొనర్చె

తే. అట్టులగుట జంగమాజ్ఞఁదప్పక నేఁడ, ఖిలునివాని బట్టిపిలుకుమార్చి
సకలభక్తివితతి సన్నుతింపఁగ సుమ, కార్ముకాపహారి కరుణఁగనుము.

క. అనితెలిపి యతనిఁబోపం, బనిచి యమాత్యేశ్వరుండు భగినీతనుజ
న్మునికెఱుఁగఁజేసియాతనియనుమతిఁబరివెడలనడిచియాక్షణమాత్రన్.

సీ. మడివాలు మాచయ్య మసణయ్య మాదిరాజయ్య యేకాంతరామ
య్యమిండ, సంగయ్యవనిపురశంకర దేవయ్య యచ్చయ్య మధుపయ్య
యసిమిపయ్య, కలికేతబ్రహ్మయ్య కక్కయ్య తెలుఁగు జొమ్మయ్యబ
ల్లేశమల్లయ్యవీర, బ్రహ్మయ్య కన్నడ బ్రహ్మయ్య కిన్నర బ్రహ్మయ్య
ప్రేశలబ్రహ్మతయ్య.

తే. ఆత్మదేవయ్య సురియచోడయ్య భాస్క
రయ్య కొట్టసబాచిదేవయ్య హిల్ల
పళబ్రహ్మయ్య ముసిడిచౌడయ్య నాగు
మయ్య పదమరసయ్య శూలాయుధయ్య. 21

చ. మొదలగుభక్తరాజి కడుమోదముతోడ జనుదేఱ నచ్చటక
గదిలి సమస్తశైవశుభకారణ కప్పడి సంగమేశ్వరం
బదె యిదె యంచునేగి బసవాధిపుఁడచ్చట దేశికాగభి
వ్యదనముఁ జెంది యాతనిప్రసన్ననిఁ జేయ గణాలిచూడఁగన్. 22

చ. గురుఁడుపదరంబువిచ్చి కడుగ్రుచ్చియుఁగౌఁగిటజేర్చు చాట్పున
స్వరగుణధుర్యుఁడైన బసవప్రభులోపలఁ జేసికొంచు వే
నరిగె గృహాంబులోపలికి నంతట మోర్గిసె సుపర్వదుందుభుల్
గురిసె లతాంతవృష్టి సుమకోమలు లాడిరి మింట జంటలై. 23

తే. అంతయునుగాంచి యచటిభక్తాళి యాత్మ
భరితచింతల శ్రీచెన్నబసవవిభునిఁ
గాంచి మీమామ యిటులయ్యెఁ గాన నింక
భారకుండపు నీవె మాపాలికనిన. 24

క. నేనెంతవాఁడ మీరలు, పూని నడుపు డనిన నెట్లుపోయెదనని లో
నూనినభక్తింబచ్చన, ణానుత్తుఁడైయపుడెవారియందఱతోడన్. 25

తే. అచటఁబాసి వచ్చి యతిరమ్యమగునొక్క
వనముఁజేరి బసవవర్యచర్య
లుగ్గడించుకొనుచు నుండిరచ్చటబస
వండు వెఱలఁబడవ పట్టణమున. 26

సీ. ధరణివణంకె మాతంగమువములింకె
తారలురాలె సౌధములుగూలె
వనతతులెండె సర్పములతోఁకలు మండె
వకడులుగూసె దిక్పాళిమూసె
రవియుగ్మ ముదయించె రాజంతకునిఁగాంచె
పిడుగులుపడి యిరాగుదులు పడియె
సస్యముల్మాడె శీర్ష ముల కాకములాడె

కండలు గురిసె చీఁకటులు బెరసె
తే. కవణముల్ పుచ్చె మృత్యువుఁగాన వచ్చె
యగ్గిచల్లారె నిండ్లవయ్యములుచేరె
ధూళిమినుగప్పె వడిసుడిగాలిరొప్పె
ప్రజలకళయెల్లఁదప్పె నప్పట్టునందు. 27

వ. మఱియు నీపృథ్వీంబులగు ననేకదుర్నిమిత్తంబులు పుట్టిన. 28

చ. అటు చని యింకుకీడుగని యంచఱుఁ దిలి చింతనొందిరం
తట జగదేవమంత్రిపుణదా శివపూజయొనర్చివేగని
క్కటకపతింవధింపఁ జనగావలె నంచు సిజాలయంబుఁ జే
రుటఁ గని తల్లి తక్కిమము రూఢిగము స్వామియుండుటఁ గృపన్.

మ. శరణద్రోహము విన్నయంతటనె యాచండాలు మర్దింపఁబో
రరుదేరం జనునే? గణాజ్ఞఁగొని మీరాలస్యముం జేతురే
హరుఁ డిబ్బంగినిమెచ్చునే పరికింపండా చెలదెబ్బింప యే
కరణిం బాయునటంచుఁ బెక్కుగతులం గర్జించి తర్జించినన్. 30

చ. శిర మటువంచి తప్పితము చెందెఁ గదా యని లజ్జనొంది స
త్వ్వరమున నీకుఁ బూన్చి తనతల్లి యొసంగిన భంగి వేగ మో
గిరము భుజించుచుండఁగ నశ్శిషచిత్తులు మల్లబ్రహ్మగా
రిరువురువచ్చికూడి భుజయించిరి యాతనితోడ వేడుకన్. 31

ఉ. ఆగతి నారగించి పరమాద్భుతవీరరసాతిరేక సం!
యోగమనస్కులై మువురు నుర్వినిగూల్పగ నిశ్చయించి ర
క్తాగరుచందనాంబరసుమాదులుదాల్చి యమాత్యమాతకుం
జాగిలియాపె దీవన లొసంగిన నైకొని లేచి చెచ్చెఱన్. 32

చ. కరములు మండలాగ్రములు ధారిలఁగ గేహమునిర్గమించి భూ
వరసభచేరఁగా నరిగి వాంఛితైణికనర్తకాదిబం
ధురతరలీల లెంచుచు కుతూహలియై కరదీపికాసము
త్కరరుచిపర్వమానికపు గద్దియపైఁ గొలువున్న బిజ్జలున్. 33

చ. తటుకునఁగాంచి కన్గవలదారుణహేళ్నికణంబు లొల్కఁను
చ్చటతరసింహనాదముల తారలుమేరలు మీరి ధారుణిం
బోటితోటరాల పర్వులుఁ ద్రొక్కుచు నంబఱమీఁద నొక్కటఁ

బటపటపండ్లుగీటుచు సభాజనముల్ వెఱగంది చూడఁగాన్. 34

మ. ప్రళయాఖ్యలకపాలిపాలికల తద్రాజాధముఁ జేరిని
శ్చలులై యేసిరి ముప్పిరొక్కఁ బొగి చంచచ్ఛాత ఖడ్గంబులం
బలవత్సింహకిశోరమర్దితమహానాగంబు చందంబుగా
నిలఁపైఁగూలె నతండు బెగ్గిలి జనుఁ బెల్లన్ స్వసింబారఁగన్. 35

వ. ఇట్లు బిజ్జలుంబరిమార్చి ముప్పురు రాజమందిరంబు వెడలి రప్పుడు
జగదేవ్రుండు మల్లయ్యబ్రహ్మయ్యగారలఁ బత్నమయసముచితాలాపం
బుల వీడ్కొలిపి నిజసదనంబులకుం జని నమస్కారపూర్వకంబుగా
నంతవృత్తాంతంబు తల్లి కెఱిఁగించి తవనుగ్రహంబు వడసి రాజసే
వాపరాధం బొనరించుట విన్నయంతనే వానిం జంపక జాగుచేసిన
తప్పున కాత్మతనుత్యాగంబే ప్రాయశ్చిత్తంబని గండక త్తెఱఁ గళంబున
దవిలించుకొను నంతటలోన సర్వేశ్వరుం డగుపార్వతీశ్వరుండు ప్ర
త్యక్షంబై యతని తన్మాతృపుత్రమిత్రకళత్రాదులను స్వశరీరంబుతో
కైలాసంబునకుఁ గొనిపోయె మల్లయ్యబ్రహ్మయ్య లప్పుడే కళ్యాణపు
రంబు వెడలి చెన్నబసవేశ్వరనివాసం బరయుచుం జని యతనిఁగాంచి
గణప్రకారం బంతయుండెల్ప వారు నచ్చటనేయుండి రంత నిచ్చట
సూర్యోదయంబగుటయు పట్టణంబున. 36

చ ధరణిపుచాపుతెల్లముగఁ బత్నీయబాంధవులెల్ల గాంచి హ్మా
ద్భరితవిషాదవేదనలఁ బల్లడమందుచు వానికగ్నిసం
స్కారమొనర్చి యింత బలుగాఁడవసుల్ బసవ్రుం డోనర్చెగా
కొరులకు శక్యమే మనకుఁ గొప్పదు వీని నుపేక్షసేయఁగన్. 37

తే. ఇంత పనికొప్పుకొను బసవేశ్వరుని ద
ాఫ్తులను వానియల్లుని నవనివిభుఁ డి
తోటివారిఁగఁజేయుఁ డె సూటియనుచు
నంచ తాలోచనలొనర్చి రంత మీఁద. 38

వ. కొన్నిదినంబులు చన్నపిదప. 39

చ. అరిబలభంగగంగ చతురంగబలంబులతోడ నాచమూ
వరులను బంచి తన్న ప్రతి బంధుసు లాప్తులు చేరి కాహళా
ధిరవము లొక్కపెట్టి దివిదీటుకొనఁ సమరానుకూలభా

సర్వతరవేషు లై పురమవార్యబలోద్ధతి సిర్గమింపఁగన్. 40

కే. స్యందన స్వజపటాంచలజాతవాతములల్ తోయకపంక్తులమూలఁజేయ
పటుతరసింధురపక్షట్టనంబుల ధరమోయు శేషహి శిరమువంచ
తురగరింఖోదూభ్భతధరణీపరాగంబు సారసబాంధవ సరణిఁప్ప
భటసింహానినస్వనార్భటులుముదాపహా దిగ్గజంబుల నిలఁమొగ్గఁజేయ

తే. నడచె నత్తరిబలవితానంబు బాణ, మండలాగ్రపరశ్వధభిండివాల
పట్టిసకుఠారముద్గరప్రాసముఖ్య, సాధనప్రభలాఁలసమితి వెలుఁగ. 41

వ మఱియు నవ్యాహినివాహినియుంబోలెబహుళహారివిరాజమానం
బై పుష్పితోద్యానంబునుంబోలె మదభ్రమరసారంగవిలసితంబై ధరా
ధరగహ్వరంబునుంబోలె నుప్పటిసింహానాదంబై వైకుంఠంబునుం
బోలె చక్రిసంచారస్థానంబై సత్యలోకంబునుంబోలె లోకేశ్వరభా
షావిశేషోత్సాహసహితంబై కైలాసంబునుంబోలె నభంగధర్మవా
హంబై భాగీరథంబునుంబోలె సింహబలారికర్ణశల్యట్టహాసంబై భా
రతంబునుంబోలె నసమాస్త్రనిరుద్ధంబై రామాయణంబునుంబోలె
విశ్వామిత్రప్రతానవాసనంబై పాకాశంబునుంబోలె రాజహంసవి
లాసభాసురంబై పాశ్చిమాటాలాబునుంబోలె శరధారాప్రకృష్టంబై
ఘోరకాంతారంబునుంబోలె ఖడ్డాచ్ఛభల్లపుండరీకాధిష్ఠితంబై వెం
పుమిగిలి నడతెంచుసమయంబున నన్వయంబున నున్నశరణపుంగవు
లకోలాహలంబొలిం చి సమున్నతవృక్షారోహులై తమమీఁదఁ
జాడివెట్టనచ్చిగని సముద్దీపితకోపాటోపంబున. 42

కే. గట్టుతున్కలుసేయుఁజెట్టఁదేరయ్య మదకరివిపళించుమాచనిభుఁడు
గిరిజేశుఁబల్కించుకన్నడబ్రహ్మయ్యనవ్రనిప్రేమపుఁబూన్చుబ్రహ్మతయ్య
విశ్వాధికుఁడనొంచువేమనారాధ్యుండునాల్కపీఠనఁచ్చునాగవరుఁడు
గెలకపుత్తడిబొమ్మలకేతజ్రహ్మయ్య మహిచిరంజీవియామాచిరాజు.

తే. వీరు మొదలుగాఁగలుగు నేఁబ్బారువీరు
నడబలగర్వితస్థితులును నవసహాసి
మఱియు నొకలక్షతోంబదియామడువేఁ
చరులు పంక్రొంమవే ల్మిండజంగమములు. 43

క. మఱియునసంఖ్యాశములగు, కఱుకంఠపదాబ్జభక్తగణసింహంబుల్
దరిలేనిశౌర్యకలపం, బిరుతివియకశత్రుసైన్యభీకరతనులై. 44

చ. నడుములుగట్టుచుం బెలుచ నన్వచుఁ బండులుగీటుచుం బొమ
ల్గుడుచుచు మండలాగ్రణయముల్ జళిపించుచు గూఢపర్మముల్
దొడుగుచు గోఅమీాసములు దువ్వచు బాహావు లప్పళించుచుఁ
గడువడినిన్నుఁదాఁకుచు నకంపితవృత్తిఁ జెలంగియార్వఁగన్. 45

తే. అట్టి కోలాహలం బప్పుడరసి చెన్న
బసవఁ డరుదెంచి తద్భక్తపవ్పయోజ
ములకు సాష్టాంగమెఱుగి కేల్మోడ్చి నిలిచి
వినతిపూర్వకముగ నిట్లు విన్నవించె. 46

మ. తగునే మీాఁవలు కోపగించ ఘనశాంతంబొనడింబుచ్చి యీా
పగిదిం శైవమహాత్వము ల్మదిఁ దలంపంబోకవర్తించుదు
ష్టగుణుల్ దాఁమె నశింతు రె ట్లసిన భస్మస్వర్ణగేహారిప
న్నగహారున్మడియింపఁ బొల్పడితనంతందానకీడొందఁడే. 47

తే. అరిమదేభములకు సింహమహితకాన
నమున కగ్నియ మిత్రమేఘముల కలన
సఖమురిపుశైలములకు వజ్రంబుమీాఁదు
జ్ఞానభక్తివైరాగ్యనిష్ఠలు దలంప. 48

క. అటుగాన మీాఁవలిత్తఱి, కుటిలాత్ములమీాఁదజనఁగఁగూడదు నిలువుం
డిటులక వారికి నీకమీా,వటనగుఫలమనిన సమ్మదంబునశరణుల్. 49

ఉ. వైరులమీాఁదఁబోక నిలువంబడు నంతటిలోన దుష్టచే
ష్టారిబలంబులోన నిబిడాంధతమంబు విధిప్రయుక్తమై
ధారుణిమిన్ను మోసె నొడిదంబుగఁ బట్టినవాన తచ్ఛమూ
వారము విస్మయంబును వివర్ణతదోఁపఁగ నత్తరిక్తవెసన్. 50

మ. ప్రళయాంభోధరనిస్వనంబుపగిదిం బ్రహ్మాండభాండంబు భీ
తిల నొక్కుమ్మడినార్చి త మ్మొరలు మర్దింపంగ నేతెంచు ద
ట్టులఁ దోపంవము దామెయొండొరులఁ బట్టండీయఁజూచుకభయా
కులులై వైఁబడి రుగ్రఖడ్గశరశక్తుల్ పూని భీమాకృతిన్. 51

వ. ఇట్లు: 52

చ. భటసికరంబుఁదెంచుచుద్వీపప్రకరంబులఁగూల్చుచుఁ హాయ
చ్ఛటల నడంచుచు స్తైర్యము స్యందనవర్గముఁ జక్కఁ జేయుచుఁ
జటులధసుగ్ర ప్రకాండహతి సల్పుచు వర్మచయంబుఁజించుచుం
బటుధవళాతపత్రముల పంక్తులు భూమిదోరంగఁ జేయుచున్. 53

వ. మఱియును. 54

సీ. మణికేతనోద్దండఘృణి కొంత వడ్వాగి
యవిబడ చనలేక నడలుకథులు
ప్రచురముక్తాచ్ఛత్రరుచి కొంత వడినేగి
యవిగూలతడఁబడి నొవులు కరులు
పటుసజ్రనఖరప్రభలకొంత యొడమేగి
యదిజార నిలఁబడునట్టి హారులు
బళిపించు ఖడ్గప్రభలుకొంతఁ బడవేగి
యవిపోవ నలుదిక్కు లరయు భటులు
తే. నగుచు నగ్గాఢతమమున నంతకంత, కగ్గలం బైన వీరరసాతిరేక
కలననందఱుయదువుల కరణిపోరు,సలిపి సమసిరిన్వ్యశేషంబుగాఁగ. [చక్ర.
క. అంతటనగ్గాఢతమం, బంతయువిరియంగజైనులందఱుహతులై
యెంతయు వేడుకఁగనుగొని, యంతక హారుభక్తవితతియార్చిరిపెలుఁ

ఉ. అత్తరిమ్రొక్కి చెన్నబసవార్యుఁడు వారలతోడ నోశర
ణ్యోత్తములార! మీరలు మహోన్నతు లేమని చెప్పవచ్చు మీ
మత్తిలి మిమ్మెఱుంగక సమస్తరిపుప్రకరంబువచ్చి యు
వ్వెత్తుగఁగూలె పాపమతు లెయ్యెడలం జయమందనేర్తురే. 57

తే. శరధిచే సీత నీదుట జ్వాలదరణ్య
పావకజ్వాలకరమునఁ బట్టుకొన్నుట
తూగిపారెడు నది కేల నాఁగికొనుటఁ
గాదె మిముఁజైసు లణపఁగఁ గడఁగుటెల్ల. 58

చ. అని యిటు సన్నుతించి మదహర్షముతోడుత వారు దాను నా
దినమటుపుచ్చి రేపకడ తేజమెల్పుఁగ నందు వాసికాం
చననవరత్నసంఘటితసౌధవిరాజితమై తనర్చి పే
ర్చిన హులికాఖ్యపట్టణము చేరఁగఁ దద్ధరణీపుఁ డత్తఱిన్. 59

క. చారుల ముఖమునవిసిఘన, భేరీముఖరవములవరఁ బ్రియబంధు చమూ
వారముతోనెదురుగఁజని, దూరంబునభక్త సంతతులుగాంచివెసన్.

చ. కరిదిగిపాదచారియయి గ్రక్కునఁజేరఁగ నేగి నెన్నొసల్
ధరపయి సోఁక జాగఁబడి తద్గణకోటికి మ్రొక్కు నంతలో
వరగుణుఁడైనచెన్న బసవ ప్రభువర్యుఁడువచ్చి యాతనిం
గరమునఁ గ్రుచ్చి వేగ బిగికౌగిటఁజేరిచి సమ్మదంబునన్. 61

ఉ. చెప్పఁగ విందు నిన్ను నృపశేఖర! భక్తపరేణ్యుఁ డంచు నే
నిప్పుడుగంటి మోహనముఁ దహించె మదీయహృదిం బలింపఁగా
ముప్పరిగొన్నభక్తి కరము ల్లుఘళించి యతండువల్కెఁ ని
ట్లొప్పునె నన్ను మీరొకగణోన్నతుఁ డంచు గణింపధీమణీ. 62

చ. అని వచియించి క్రమ్మఱ మహావినయంబునఁ బల్కె వీరభ
ద్రనృపతియోమహాత్మ! శరచంబునకుం భుజగారి శంబరా
కునకు చకోరమధ్యమునకు న్వలి జిక్కవగాఁచి యుండులా
గున భవదంఘ్రిచర్మనముఁ గొరి వసించితి నింతకాలమున్. 63

క. దీనుఁడు పెన్నిధి గనుగతి, నే నినుఁ జూడఁగఁగంటి నేటికి నాదా
నేనగపటలము విరిసెను, భాసురగతిఁ బొందితిం గృతార్థుఁడ నైతిన్.

చ. శ్రితజనపోష మచ్ఛవనతీమకు మీవరు డే మదీయవాం
ఛిత మెనగూడునట్లు దయసేయుఁ డటంచును నా గణేశసం
తతి నొడబాటొనర్చి ప్రమథంబున నాత్మపురాధివాసుల
ద్భుతమతుల్లై కనుంగొనఁగ దోడ్కొనిపోయి మణీగృహంబునన్.

తే. వారినందఱినునిచి యపారభక్తి
సేవలొనరించి వేడ్కభుజింపఁజేసి
పిదప నొక్కమనోహరసదనమందు.
శివకథాగోష్ఠి నున్నట్టి యవసరమున.. 66

క. చెన్న బసవేశుగసుగొని, సన్నుతగుణధుర్యుఁడగు రసాతలపతికే
లున్న దురుగదియఁజేరిచి, విన్నపమొనరించె నిట్లు వినయమెలర్పన్.

చ. ధరణిపునీతఁజేయ గిరిశన్వినుతాంశముదాల్చి నాగమో
దరమున ద్వాపరాబ్దములు తా వొనరించి రసాతలేశకుం

జరుసభమాత్సకిర్ణమున సంభవమై ఖలజైన బౌద్ధసం
హరణ మొనర్చి శైవసమయం బచటం బ్రబలంగఁ జేయవే. 68

చ. సిను.గొనియాడ వాగ్ధవఫణిప్రవరాదులకైన శక్తిలే
వన మముబోఁటి కెట్టు లగు నాశ్రమజంగమకల్పవృక్షసం
జనిత పదాకటాక్షహతశైవవిపక్షవిశుద్ధభావ స
జ్జనపరిరక్షయంచుఁ బసు సన్నుతిసేయుచు నున్న భూవిభున్. 69

తే. ఎలమిఁగని చెన్న బసవేశుఁ డిట్టు లనియె
నధికముగ స్తోత్రమున కర్హులయిన యిమ్మ
హత్తుల నుతింప బగుఁగాక నగునె వీరి
దాసుఁడగు నన్నుఁ గొనియాడ ధరణినాథ!. 70

సీ. కమలబాంధవునితోఁ గదలు మెర్వుడుప్రయ్వ
దేవతాకుజముతోఁ డెల్లదుమ్మ
చామీకరాద్రితోఁ జొటబెర్గినదిబ్బ
సింహడింభకముతోఁ జెప్పులపిల్లి
వాహినీనాథుతో వరిమళ్ళకాలువ
వ్యాళనాయకునితో వానికట్టె
యైనతేయఖగంబుతో సూరఁబిచ్చుక
రాజరత్నంబుతో గాజుపూస
తే. సాటికానట్టి పగిది నీశరణకోటి
తోటి సరరాని నన్ను సంస్తుతులు సేయ
నగునె వీరిమాహాత్మ్య మెట్లనిన వినుము
పార్థివేశ్వర యనుచుఁ జెప్పంగఁ దొడఁగె. 71

క. భావపోద్భవసంసర
పావనతరపాదపద్మభజనామోద
ప్రావృతమతి యీ యొట్టివ
దేవరసయమహిమ మొదటఁ దెల్పెద వినుమా. 72

సీ. ఒకనాఁడుబెజ్జలుండొ డ్డోలగంబుండి బసవయ్యఁగనుకొని పిలిపించుటుల
మాభక్తులనుపమమహిమాఢ్యులనియెప్ప డెప్పుడుబలుకుదురివ్రవట్టి
బూటకంబులు వినఁబోలదు నీమాట లందఱికంటె వార్ధికు లెట్లు

లెక్కఁజెక్కఁడవార లేమేమిచేసి విఖ్యాతిఁబొందిరి త్రిజగంబుమెచ్చ
తే. నరయ నాల్గుయుగంబుల బరఁగుమాన
వాధిపుల నడవడులు విన్నట్టులయిన
నిట్టుపల్కఁపు తద్విధ మెట్టిదనిన
సావధానత వినుమమాత్యాగ్రగణ్య!. [రాముఁ

సీ. మహిపులమయ్యేసు మాఱులువధియించి ధరకశ్యపున కిచ్చుపరశు
డబ్బిబంధించి దశాస్యునిఖండించి ప్రబలె శ్రీదశరథరామ విభుఁడు
కఱకంఠు మెప్పించికాలకేయాదులనొక్కఁడుబరిమార్చెనింద్రతనయుఁ
డరులఁజెండాడిదేహంబునహరిగద్దెనుండఁడోవిక్రమార్కుండు మొన్న
తే. నరయ వీరలుగాక మహాప్రతాప
గరిమఁ దగురాజు లిప్పుడు గలరు ధరణి
నిట్లు మీవారు నడిచిరే యెన్నఁడైన
నని యుపాలంభనము దోఁప నాడుటయును. 74

చ. విని బసవేశ్వరుండు పృథివీవర! యెన్నటనుండి నీమదిం
జననమునొందె నింతటివిచారము మాతృవిధారు సత్క్రియా
ఘనతరదుర్గతినిస్పృహలఘస్మరు నస్తికభోగభాగ్యలక్ష
వినతి యొనర్చితీవు గణవీరమహత్త్వమెఱుంగ కిట్టులన్. 75

వ. అని పల్కి జంగమప్రభావం బొక్కటి చెల్వొవ వినుమని దండనా
యకుండు. 76

సీ. ఆకారరేఖచే నాదరబ్రహ్మయ్య ప్రథితకళాస్ఫూర్తి పండితయ్య
గురుభక్తి బిళ్లమ ధరణీతలేశ్వరుం డురుగానవిద్యచే నొడయ నంబి
భూరిశౌర్యంబుచేఁ జేరమభూభర్త యంగలింగజ్ఞత ననిమిషుండు
పటుతరసత్త్వసంపద యిర్యదాండ్రారి కలిమికి బళ్లాణగహ్వరీశుఁ
తే. డిమ్మహాభక్తుఁ డని జనులెల్లఁ దన్ను
బ్రస్తుతింపంగ నెగడె ధరాతలమున
భవ్యజంగమసందోహ పాదపద్మ
చంచరీకుండు శ్రీవీరసంగమయ్య. 77

వీరసంగమయ్య కథ.

చ. అతని భయోవిలాస సుషమా కృతులం గని పెద్దతండ్రి యీ

నుతునకుఁ బెండ్లిచేయఁ దగుచో టరయఁ బలె నంచు తత్పురో
హిత గురయుక్తుఁడై వెడలి హేమమణీమయగోపురాంతరాం
చితపటచిత్రసుప్రకటసింహభయాకులవాసవైభమై. 78

క. తనరిన ఓంకారపురం
బున కేగి తదిందిరావిభూషణమై యొ
ప్పిన తన మేనమఱది గృహా
మున కరిగినవాఁడు గడుప్రమోదముతోడన్. 79

చ. కనుగొని కౌగిలించుకొని గద్దియలందగువారితోడ నా
తని వసియింపఁజేసి యుచితం బగుపూజ లొనర్చి సేమముల్
విని యుడుపంగఁబెట్టి యటుపిమ్మట నిష్టవినోదలీలలఁ
బనియుచు మీదురాక సుఖబంబగు వా కని పల్కఁబల్కినన్. 80

వ. తద్గురుభక్తాఖ్యుండు. 81

క. నీపల్కినపల్కులు నిజ,మాపగిదిని శుభము జెందునన నవ్వాలయఁ
దాపగఁ జేటికి వచ్చిన, మీపసు దెలుఁగింపు బావ! మేలమురాలున్. 82

శా. అనిన మావీరసంగయ్య కనఁగ! నీదు
పట్టియగు చంద్రిణీదేవిపరిణయంబు
సలుప నూహించి మీతోఁడఁ జెలుప వచ్చి
నార మనఁబుడు నాతఁ డానంద మొంది. 83

క. మీరుస్వాతంత్ర్యులు మీమదిఁ,గోరిన పని యడ్డగించు కొనువారిటి నై
వా రచ్చటి కిచ్చటికిం, భాసకులై మమ్మునడుగఁ బనియేమిటికిన్?.

చ. అని వచియింపఁ దత్సభికులంతయు సంతసమంది బాపురే!
పనినిధిమేఖలావలయ వాసజనంబులయందు బంధుభా
వనఁ దిలకింప వీరి సరివారలఁగాంచితిమే యటంచు పె
క్కునుతులొనర్చి గత్తటీనకుంతలకౌతుక మూహిల్లఁగన్. 85

క. మున్నెఱఁగై సేసియుంచిన, కీన్నియ రప్పించి తండ్రికాంచనమణిపీ
ఠిన్నిలిఁపిన దీవెన లిడి, యెన్నికలగ్నంబు సిద్ధియించిరి విప్రుల్. 86

క. అంతటఁ దత్కన్యామణి,నంతిపురంబునకుఁ బనిచి యాగృహపతి దా
సంతోషంబున నంబర, సంతతి గట్టుంగ నిచ్చి సమ్మతినపుడన్. 87

ఉ. వారు ముదంబునం దిరిగివచ్చి సుహృజ్జనకోటితో సవి

స్తారముగాఁగఁ దత్క్రీమము సర్వ్వముదెల్పి వివాహాయోగ్యసం
భారముఁదెల్లఁ గూర్చుచును బంధులకుం శుభలేఖలంపుచుఁ
దోరపువేడ్కనుండిరి ఘనుండగు సంయకత్సంబునన్. 88

వ. అంత నచ్చట నోంకారపురాధినాథుం డగుభాస్కరావనిపాలుం
డొక్కనాఁడు బాహ్యాళివేడలు సమయంబున నత్యంతరూపవిలాస
భాసురయగు చంద్రిణీదేవిం గనుంగొని తత్సాంపర్యంబున కచ్చెరు
వంది మానవికారపూరితమానసుఁడై తనలోన. 89

చ. సురగరుడోరగప్రముఖసుందరులం బ్రకటింపవింటి ని
ధ్వరణినేకకోమలలతానిభరాత్రులఁగంటిఁ గాని యా
సరసిజనేత్రవంటి నెరజవ్వనిఁజూచి యెఱుంగ దీని నే
పరిణయమైనగాక సుమబాణునిబారికి నోర్వశక్యమే. 90

తే. శైవలాంకజ విద్రుమశంఖగరిత, రంగస్థితినాగపులినహార్మ్యచలోచ
నాధరగళ స్తనవళిరోమాళిజఘన, చరణయుగాయింతిసౌందర్యజలధిగాదె.

సీ. యువిదలమిన్న భూర్యుగ్మంబుగానదాపోడిమచెఱకు విల్వానినేల?
పడ్తుక నెఱివేణి పరికింపఁదావిడి పోవు తుమ్మెదనారిఁ బూననేల
నెలనాగవాలూచ్చపు లెఱుఁగడా? ధరగూలుపుష్పబాణంబులుపూననేల?
కలకంఠిజంఘలఁదెలియఁ డాయెడుగంటి నానునక్రాంకంబు పూననేల?

తే. తలపనఖిలజగద్వస్తుతాకతవ్య, వేదియగుమాధఘ్ననుద్భవించి యెంత
తప్పుపనియెనరించెకందర్పుఁడిట్టి, బేలగాకున్న శివునిచేనేలమడియు.

సీ. కనకాంగినెఱివేణిఁగనుగొన్నయంతనే విరిపైన నాలజ్జనిరియఁజొచ్చె
విద్రుమాధరిమోమునీక్షించునంతనేతలపనాధైర్యంబువోరగఁజొచ్చె
కామినినేత్రముల్ గాంచినయంతనె యంచనామదిచంనలింపఁజొచ్చె
సుందరిజఘనంబుఁజూచినయంతనెయొప్పెననాబుద్ధియుమలఁజొచ్చె

తే. నలిన చిత్రాంగముల పాటి నెనయవచ్చి, పోలఁజాలనివార్షికనీలమేఘ
శర్వరీనాథచంచలాసైకతముల, సరణి నేనింక నేజాడ? నైసువాఁడ.

తే. ఒక్క సన్నిధిపాల ద్విపేంద్రయాన
త్రివళిచతురాస్యపంచమ శ్రీనివాస
షట్పదాలక యగుదీని సప్తపదము
లేను ద్రొక్కింపఁ గలుగుట యెన్నఁడొక్కొ?. 94

సీ. శర దిందుముఖియయూనగరిమ త్తేభంబు పీనపయోధరపిఱుదుపృథ్వీ
రంభోరు వీక్షణరాజి యుత్పలమాల ఘ్రాతోదరీనాస చంపకంబు
శష్కులికాంచిత శ్రవణమేనసుగంధి తరుణిపాదయుగంబుసరసిజంబు
రమణి మాధుర్యస్వరము మత్తకోకిల కార్ముకభ్రువ్రు నీలకచముకుంద
తే. మబల కాంతి విద్యున్మాల యబ్జసదృశ
కంతి రోమాళి పరభుజంగప్రయాత
మాత్ర! యీయింతి శుభలక్షణాంగయీట
నిఖిల సత్కవివరవర్ణ నీయగాదె. 95

చ. అని మదిలోనఁ దన్నుఁ గొనియాడుచుఁ బోవక నిల్చుభూపతిం
గని యిదియేమొకో యనుచుఁ గన్నియ త త్తరమంది లోనికిం
జన ధరణీశ్వరుం డవల సాగి చన న్వాలె నన్నసిచ్చ లే
క నిజగృహంబుఁజేరి యెడగానియటుల్ బిలిపించిమంత్రులన్. 26

చ. తనతెఱఁగెల్లఁ జెప్పి వనితామణి తన్వరియించు నట్ల త
జ్జనకుని మందలించి యట జా గొనరింపక రండు పొం డనం
బనివిని వారలాతనికిఁ బార్థివువాంఛనెఱుంగఁ జెల్వినన
న్వాని మదిలోఁ గలంగి గృహనేతయమాత్యులతోడ ని ట్లనున్. 97

తే. అంత భూభర్త జామాత యగుటకంటె
మాకు వేఱొక సంతోషమహిమ గలదె
యైన నొకవిన్న పంబును నవధరింపుఁ
డెటుల కీమాట మించినదేమి నేతు?. 98

తే. ఎన్నదగు వీరసంగయ్య కే లతాంగి
నిత్తు మని మున్నె విబుధులయెడల నిశ్చ
యించినారము వలువది కేమి పల్కు
ననినఁ జని వారు నృపునితో నట్ల తెలుప. 99

చ. కువలయభర్త వారిపలుకుల్ విని నంతనె కిన్క నెమ్మదిం
దనిలిన నాఁగి యాప్తవిబుధవ్రజమంచఱఁ జేరఁ బిల్చి యా
ప్రవిమలగాత్రి తండ్రినొడబా టొనరించి మదీయభావసం
భవపరితాపవేదనలు బాపుదు పొం డనినఁ రయంబునన్. 100

ఉ. వా రరుదెంచితచ్చరణ వల్లభుఁగన్గొని యోమహాత్మ! నీ

సారవివేకదానగుణ సాహసకీర్తి కళాప్రపూర్ణతల్
వారిధిమేఖలావలయ వాసజనప్రచయంబునందు నే
వ్వారికి లేదు నీమహిమ వర్ణనసేయఁగ మాకుశక్యమే!. 101

చ. అని కొనియాడి రాజహృదయస్పృహాముఖ సచివాననంబులఁ
గని పరదేశవాసివలె వేఱొకభంగిని నాడవచ్చునే
జనపతి వేదమానపులసాటిగ నెంచకు తత్కృపారసం
బెనసిన మేరువౌ తృణ మహీనబలుం డతఁ డెన్నిభంగులన్. 102

ఉ. ఆడినమాట తప్పననునాగ్రహముంచకు కన్నెయన్న చో
జూడరె వేఁడరే యెవరు శోభనవేళల తగ్గుమొగ్గుగా
జాడలెఱుంగఁగావలదె సారసనేత్రమణీమయంబులో
మేడలసంచరించుటకు మీమదికిఁ బ్రియమూనదయ్యెనే. 103

క. కావున మామాటలు నీ, భావంబునఁ బాదుకొల్పి పార్థివునకు సౌ
ఖ్యావహముగ నిక్కన్నియ, నీవలయు నటన్న నాతఁ డిట్లనిపలికెన్.

ఉ. పావనులార! మీరనెడు పల్కులె సత్యముగాని యింక నా
భావము వేఱెయొక్క లఘుపద్ధతికిం జొర దట్టులౌట ధా
త్రీవరు నిప్పు డెప్పగిదిఁ దెల్పఁగవచ్చునొ తెల్పి తన్మనో
వ్యావృతవాంఛఁబుచ్చి శమితాగ్రహుఁజేయుఁడు పేయునేటికిన్.

క. తొల్లి హరిశ్చంద్రమహీ, వల్లభతల్లజుఁడు సత్యవాక్యధరము పైఁ
జెల్లింపఁబడిన భాషలు, తెల్లముగా వినని యపుడు ధీయుతులారా!

క. అటులగుట దీననగు ఫల, మెటులైనను లెస్సమీర లెఱుఁగని పదమే
నిటులనుచును దెల్పంగన, ఘటనాఘటనాధ్యులార్యగణనుతచరితుల్.

చ. అన విని వారలంతటు తదానతిఁగైకొని సత్యనిష్ఠనీ
యనుపుననుండఁ గావలదె యంచు మహాద్భుత మందిక్రమ్మఁ బం
జని తగువేళ భాస్కరరసాతలనాథునిగాంచి తా మునుఁ
బనివిని వారితో ననిన పల్కులు సర్వము దెల్పెక్రమ్మఱన్. 108

ఉ. రాజకులాపతంస! రిపురాజవితానతమిస్రహంసమీ
యోజన కాతఁడాత్మముద మొందుచు మున్నుగమాటమిందుటఁ
భాజనమయ్యె చింతలకుఁ బ్రాజ్ఞులపద్ధతు లిట్టివేకదా!
యీజగమంతె మీరలు గ్రహింపని ధర్మము లెందు గల్గెడిన్. 109

క. మీరే లెడు రాజ్యంబున, సారమతిక సత్యనిష్ఠ సలుపుచునుండే
వారలు గలుగుట మీకే, తోరపుసత్కీర్తికాదె దుష్టవిదూరా. 110

ఉ. కావలెనన్న నీవెలఁదికంటె మనోజ్ఞవిలాసరూపరే
ఖావిమలాంగులై తనరు కన్నియలెందఱు లేరు? నీకు త
త్పావనశీలుమాట యధృవంబుగఁజేయ ననుగ్రహింపు పృ
థ్వీవర! నేఁడు మామనవిచప్పకనన్న ధరస్థితాస్యుఁడై. 111

క. మంచిది పొండనివారల, బంచి ధరావరుఁడు పంచబాణవశుం డై
యించుక నిలువఁగఁ జాలక, పంచాననమధ్యయున్న భవనంబునకున్.

క. ఏకతమయేగ నాతని
రాకను తలిదండ్రులరసి పరిచలితతనులై
వ్యాకులము నొందఁగనుగొని
యాకన్నియధైర్యమూది యపుఁడి ట్లనిరెన్. 113

ఉ. ఏమిటి కింతభీతి? ధరణీశ్వరుచే నగునట్టి దేమి నా
స్వామియనుగ్రహంబున వెసం జని వానికి లోకులీకమ
ద్ధీమహితోక్తుల న్మనసుఁ ద్రిప్పి బిరాన సాగఁబంపి మీ
కోమలపాదపద్మములకున్ బ్రణమిల్లఁగ నేగుదెంచెదన్. 114

చ. అని యిటు లూరడంబలికి యప్పుడు చంద్రిణిదేవి భూపతిక
గనుగొని చెల్లెలుం గనెడు కాంక్షమెయిక జనుదెంచినారొ ర
మ్మని మణిపీఠమిచ్చిన నిజాస్యను న న్కళవప్ప నాతఁ డొ
య్యన వసియించియున్నఁగమలాయతలోచన పల్కెఁ క్రమ్మఱన్. 115

తే. అన్న నాపైనిప్రేమచే నరుగుదెంచి
నారొ? మేలయ్యె నాయంతవారుతోడఁ
బుట్టులౌట మదీయమగా పుణ్యమహిమ
గాదె? యేభాగ్యములకైన కడిమగలదె? 116

చ. అన విని యాతఁ డిట్లనియె నంబురుహాయతనేత్ర! నీపయిక
ఘనతరవాంఛనేనిపుడు గన్గొనవచ్చిన నిట్టులాడఁగా
జనునె? కఠోరవాక్యములు సర్వములున్నె యెఱింగి నన్ను వం
చనయొనరింపఁజూచుటకుఁ జాలఁగ నద్భుతమయ్యె నెమ్మదిన్. 117

చ. వనధరవేణి! నాపయిన వైభవమూపవిలాసవైఖరుల్

గని తముదారె వారిరుహగంధులు కొందలు నన్వారించి రా
యనువునఁగాదు సేవ భవదాకృతికిఁ భ్రమఁజెంది వేడ్కఁ గ
న్గొన నరుదేర నామనసునొవ్వఁగ నాడఁగ నీకు నాయమే? 118

చ. అలయికలేక యెంతపనియైనఁ దలంచినమాత్రఁగూర్చుకో
గలుగు బలంబునాయెడలఁ గల్గియు నీమదినొచ్చునంచు ని
ట్లులనొకరుండవచ్చితి కడుంబ్రియమందఁగఁ గారవించి నా
పలుకగ్రహించి నన్ను మరుబారినిద్రోయక యేలు కోమలీ? 119

చ. నిరుపమభోగభాగ్యములు నీవశమానటుసేయువాఁడ నా
తరుణుల నీవుబంచె దెటు తప్పకయట్లుల సేయువాఁడ భా
సురతరతావకీయకృపఁజూప్పడురీతి మెలంగువాఁడ న
న్నరిణయమై సుఖింపు మని నం జలజాసన వాని కిట్లనున్. 120

క. పరిణయమొందిన సతులం,గరిమం బెండ్లాడువారు గలరె?ధరఁ మ
ద్గురులుననుమున్నె యొసఁగిరి, సరసాగ్రణియైనవీరసంగయకెలమిన్.

ఉ. రాజవు సర్వశర్మపరిరక్షణదక్షుఁడ విట్టు లన్యనీ
రేజదళేక్షణాతతిపరింపఁగ నెమ్మది వాంఛసేయుటే
యోజ దశాస్య కీచకమహాగ్రబలాధికు లిట్టికోరిక
న్తేజమువృంగి కీర్తిచెడి నీఅయిపోవుట నీవెఱుంగవే ? 122

తే. పరసతీసంగమంబునఁ బరిణవిల్లు
సౌఖ్యమిల నణుమాత్రమై పరఁగు దాన
నొదవు పాపంబు భూమిధరోపమాన
మై నిలచు నేటి? కిట్టి తుచ్ఛానుభవము?. 123

ఙ. సరసాన్న పానములుమం,దిరమునగలిగియును తిరియ దివిరెడుగతిభా
సురకులకామినులుండఁగ, ధరణీశ్వర! యన్యవాంఛదవులంబనునే?

వ. అనిన నతండచ్చోటిమాటలుగీటునం బుచ్చుచు క్రమ్మఱ ని ట్లనియె.

*సీ. బాల!నీనీక్షణబాణములో నామీఁదప్రాలి దేహంబుదూరకయున్న
తరుణి! నీమధ్య కేసరినావఁనోగుహానెనసిప్రాణంబులు గొనకయున్న
తరలాక్షి! నీయూనవంతినామోమీను*యట్టాడికొలరాయకయయున్న
పడతి!నీనూగారుపామునాయెదుటఁగన్పట్టిప్రాణముగ్రసింపకయయున్న

---

* 'మట్టాడి' యని పాఠాంతరము.

తే. ధర నహింసకు మిక్కిలి ధర్మపథము
లేవనెడుమాట నీమది బాదుకొల్పి
ప్రేమ దొలుకాడ స్మరతాపపీడపీడ
నన్ను చయనేలుకోగదే? సన్ను తాంగి. 126

వ. అసినఁ దవ్యఘావతంసం బిట్లనియె. 127

ఉ. నాలుక నంటినంత నె ఘనంబుగఁ జేవగు వేము మీఁదరో
గ్గాళినడంపదేహమున కంచితసౌఖ్య మొసంగు మెక్కుచో
మేలగు మాధురింబరఁగు మీఁదట ప్రాణ మెడల్చునాభి యా
పోలిక తెల్లమా పిదప పుణ్యము పాపము సేయువారికిన్. 128

వ. కావునఁ బ్రస్తుతసుఖంబు నఖిలషిం చి ఘోరదుఃఖంబు నొందకుమనినఁ
దద్ధారుణీవల్లభుం డి ట్లనియె. 129

సీ. సుదతి! నీజం కెన చూపున బెదరించు నతిగంధపొడిబూది జల్లుమేన
తెరవ! నీకొనగోళ్ల చురుకులంటఁగ జేయుతరళాక్షి! నెఱివేణిత్రాటమోదు
చతురాస్య! నీబాహులతికలబంధించుసరిగళరవమంత్రసరణి నెఱపు
కోమలి! వరకుచకుంభముల్గాన్పింపు చెలి! యధరామృతసింధువొసఁగు
తే. నాతి! నీదేహవిద్యుతిజ్యోతినిలుపు, పడతి! నీనెఱిగాలిచేఁ బారఁజిమ్ము
పంకజానన! ననుఁబట్టిబాధ పెట్టు, గదుసువలరాచభూతంబువిడుచుఁగాని. 130

క. వేఱొకయొక సరణినామఱి, మీఱినతాపంబు చెడదు మీనేక్షణ! నం
దేకృపంగనుగొనుమీఁక, మాఱాడకుమనినఁగుపితమానసయగుచున్. 131

క. నోటికి వచ్చినగతి యిటు, మాటికి దుర్భాషలాడ మనుజేశ్వర! నీ
కేటికి? ధర్మముచెడి మముఁ, బోటులఁ గాసింపనీదు పోడిమిచెడదే!. 132

చ. అనవుఁడు తోకద్రొక్కిన మహాహివిధంబునఁ గోలఁ బెట్టు దా
కిన పులిరీతి బిట్టుదరి కిన్కమనంబుననుప్పతిల్ల లో
చనములు నెఱ్ఱిదోఁప పెలుచేం దనుగన్గొను రాజుఁగాంచి బ
ల్మిని తనుబట్టునో యనుచు మీనవిలోచన జంకె నెమ్మదిన్. 133

క. దుర్వార్ధుఁడు కామాంధుఁడు, భర్మవిహీనుఁడుపీఁడు తలఁచినతలఁపుల్
నిర్మూలము చేసి కృపా, భర్మాచలధస్వినన్ను భావింపఁడొకో. 134

క. పులిబారిఁ జిక్కి ధేనువు, మెలగంగాలేనికరణి మీఁదెఱుఁగని యీ
పలుగాకి బారిఁజిక్కితి, తలఁగిచనంజాల నింక వది యెయ్యదియో!.

సీ. వీని నెట్టులయిన విడఁజిమ్మిపో యెద నంటినాయబలను న్యాయసహిత
ధర్మమార్గముల బోధ యొనర్చితలఁగెద నంటినామమున్ను నేనాడినట్టి
పలుకులన్ని యునునిష్ఫలములై చనుపద్ది చేసి యెవ్వరికైనఁ జెప్పికొందు
నంటినామఱవీనికం టెనిక్కుడ నెక్కుఁడగువాఁడు లేఁడుకోపాగ్ని శిఖల
తే. మడియఁ జేయుదు నంటినా పుడమి యేని;
గూల్చుట మహానుపర్వినిగూల్చుకం టె
నెక్కుడగుపాపమని యందు రెల్లబుధులు
గాన యెద్దియుపాయంబు గానఁబడదు. [దోఁ

క. అని చింతనొందుసమయం,బుననొక్కయుపాయముర గభూషణకృపఁ
చిన నబ్బాలారత్నమునఁ, జనపతి కనుకూలయైన చందముదోఁపన్.

ఆ. కాలయాపనంబు గావించిభూపతి, సాగనంపి తండ్రి సంధిబప్ప
నింక నిలువ్రుదాన నేనంచు మదినిశ్చ,యించి యతనితోడ నిట్టులనియె.

ఉ. ఎన్నివిధంబులఁ బలవదేమిటి కీతమకం బటన్న నా
విన్నప మొక్కటైన నృప! వీనులఁజొన్నవు నీకుఁ గట్టిగా
నన్నుపరిగ్రహించెడి మనం బిఁక నింగిని మాన్పువార లీ
యున్న జనంబులోఁగలరె? యు క్త మయు క్తము నెన్న నేటికిన్. 139

మ. ననుసంతోషము నొందఁ జేయుటయె మిన్నాయంచు నూహించి తే
ని నరాధీశ్వర ! యేడునాఁడు లెడమీ యంగావలెఁ నేటికిఁ
జినఁగా భూనగధీశ! పూజసలుపఁ నాయంబు మావంగడం
బున నేనట్లయెనవ్వఁగావలయు ముప్పూటల్ వివాహార్థమై. 140

ఉ. నావుడు సమ్మతించి జననాయకుఁ డింటికిఁబోయెఁ బోవ త
త్ప్రాపనశీల యంత తలిదండ్రులకాగతిఁ దెల్ప వారు థా
త్రీవరు దుండగంబు సుదతీమణి పూనికయంత వ్రాసి స
ద్భావుఁడు వీరసంగయకుఁ బంపినఁగాంచి యతండు నెమ్మదిన్. 141

చ. హరహర! యెంతపాపమున కాస్పదవృత్తి వహించె నేఁడు భా
స్కరధరణీతలేశ్వరుఁడు చంద్రిణి నేక్రియవాంఛఁదీర నే
పరిణయమాడు? నాకుటిలభావుని నేక్రియ దెప్పరింతు? నే
సరణిఘటించునో శరభ సాళువమూర్తి యటంచు నత్తటిన్. 142

వ. చింతాక్రాంతుం డై యున్నతరి తజ్జనకాదు లతనియొద్ది కరుదెంచి

తస్ముఖంబున నావృత్తాంతంబు విని బలభద్రవిరోధంబు చెందుట భావ్యంబుగాదు కళ్యాణోత్సవంబు సమకూడదు రహస్యంబుగాఁ జని వివాహంబొనర్చుకొనివచ్చుట మే లని నిశ్చయించి యాస్థితి సంగయ్యతోఁ దెలిపి యతనిం నొడంబఱచి పెండ్లికొడుకుం గావించి యొకయుత్తమాశ్వంబుపై నెక్కఁబనిచి యుచితపరివారంబుతో

తే. తారు వేడుక వెడలి యోంకారపురముఁ [నేగి.
జేరఁ బోవుచుఁ దమవార్త వారి కెఱుక
పఱుపఁ దగువారిముందటఁ బంపి తోనె
నాఁటిరాత్రియె యేగి చన్నగరమునకు. 144

చ. సిరి దళుకొత్త నిప్పగిదిఁ జేర నిగూఢత వియ్యపెల్లు స
త్వరమునఁ జూచి యప్పుడె వివాహము నేర్పునఁ జేసి తవ్వధూ
వరులహాయంబుపై నునిచి బంధులతో నరుదేరి యప్పురం
బురువడి నిర్ఘుంచిరి మహోత్సకతం విభవంబు మీఱఁగన్. 145

ఉ. భూరిగుణాఢ్యుఁ డిప్పగిదిఁ బోవుచునుండఁగ నంతలోపలన్
జారుఁ డొకండువచ్చి ధర జాగిలిమ్రొక్కి మహీశ! నీమదిన్
గోరిన చంద్రిణీమణిని గొంకక నొక్కఁడు బెండ్లియాడ పెం
పొ ప్రహినేగె దానవసాధిపవర్యుఁ డుగ్రకోపుఁడై. 146

మ. అపురా! యెంతకువచ్చె నాసుకతి సూర్యున్గొల్చి నిన్గాంతు మూ
డవనాఁడొం డొక మాయఁబన్నినను వీడంజేసి లోలోపలన్
ధవునిం బిల్వఁగఁ బంచి తోన గనియెన్ నమ్మంగరా దెయ్యెడం
జివురుంబోడులఁ జేలనై విడిచితిన్ జేఁజిక్కఁ కాంతామణిన్. 147

చ. భువి పులినోటికంఁగొనుపోలిక వేడుక నేవరింపఁగో
రు వనజనేత్రిదోడ్కొని యెరుల్ గనకుండ వివాహుఁడై సుబాం
ధవుఁడయి యేగె వానిపటుపీర్వము గీటణగించి యిప్పుడా
యువిదమరల్చి తెత్తు నని యుగ్రదవానలరేఖ మండుచున్. 148

ఖా. సేనానాథులఁ బిల్వఁగాఁ బనిచి యక్షీణోద్ధతి స్నీకలా
హీనాత్మున్నడియించి తత్సుదతిఁ వెం డేగుండు మీవెంటనే
నేను స్వచ్ఛెదనంచుఁ బంప భటదంతిస్యందనాద్యాదిసే
నానీకాభియుతంబుగాఁ గదలి రుద్యద్బాహుదర్పంబులన్. 149

శా. ఆరీతిఁ జని వారలంబఱు వివాహాయాతమర్త్యావళిం
దూరం బేగఁగనీకఁ జుట్టుకొన నిర్దోషాత్ముఁడౌ వీరసం
గారాధ్యుండు హయంబుసిల్పి రిపుసేనాళి న్వాలోకించి యిం
కేరీతిఁ జనవచ్చు శత్రువులనే నెబ్భంగి నిర్జించెదన్. 150

చ. పటుతరదర్పమొప్ప పరిపంథులఁగూల్పఁగ శక్తిచాల దే
నట నిటఁ దప్పరించిచన నాయితుగాదు లతాంగిఁ జేకొనం
గుటిలమహాధ్వం డిటుల కొంకక నాపయి దాడివెట్టి హా!
కటకట! కాంతసిచ్చి చనుకంటె శరీరము వీఁడ మేలగున్. 151

ఉ. కాంత నెపంబువెట్టి నను కత్తులపాలుగఁజేయఁ బూనినేఁ
డింతకు దెచ్చినాఁడు హృదయేశ్వరుఁడా శరభావతారుఁ డా
వంతయునైన బ్రాణమున కాసయొనర్ప సతీలలామకై
చింతయొనర్తు సేనగలిసెఁ వెనవెడ్డియొకో తలంపఁగన్. 152

వ. అని యొక్కింతసేపువిచారించి యంతలోననే తెలివొంది యాహా!
పాంచభూతికవికారంబున కెంతతలంపుపుట్టె సకలజగత్సంహారకార
ణం బైనత్రిపురారింగొలుచువారల కసాధ్యంబులుం గలవే? యని
నిశ్చలచిత్తంబున నివ్వీలితనేత్రుఁడై యీశ్వరపదధ్యానంబు సేయు
నంతలోన. 153

శా. కాళీదుర్గలుపక్షముల్ రవిశశిగ్లౌనేత్రముల్ తీవ్రవం
భోళిప్రాయనఖంబు లష్టచరణంబుల్ వ్యాధిమృత్యూరు లు
త్తాలజ్యోతిశరవ్యయంబు తటిదుద్యజ్జిహ్వలౌ కాలనల
జ్వాలాభైరవకుక్షిపక్షములు దీవ్యద్బాహుసాహస్రమున్. 154

చ. తనరఁగఁ గానుపించి మది తల్లడమందకు వత్స! శౌరభం
బననగు మూర్తి నే నిటదయాఘళిఁదావకవాంఛఁదీర్పఁగాఁ
బనిగొని వచ్చినాఁడ నవపద్మదళాయతనేత్ర! వేగఁ జే
కొని పరిపంథిసంతతులఁ గూల్పఁగఁజాలుదు వంచుఁ బల్కుచున్.

తే. పావకాస్త్రస్వరూపమై పరఁగుమండ
లాగ్ర మొకటిచ్చి యాయుజ్జ్వలాయుధంబు
శత్రువులమీఁదఁ జళిపింప జ్వలనశిఖలు
దీనఁ జనియించి తచ్చమూహానిఁ జేయు. 156

చ. అనుచుఁ దిరోహితుం డిటులఁజెప్పగఁ దెప్పిరి యద్భుతంబుగాఁ
దనకరమందు వాడియడిదంబుఁ గనుంగొని మోదమంది సం
గన తనతల్లిదండ్రులకు ఖిన్నముఁ జూపి ప్రసన్నుఁడై వచిం
చిన శరభేశభాషితవిశేషము సర్వము తెల్పి యంతటన్. 157

ఆ. సంతసంబెసంగ సకలబంధువులకు,జడుపువాపియపుడు పుడమింపఁగఁ
గడలుద్రిలలీలగర్జోపమాన మా,సింహనాద మెలమి సేయుటయును.

వ. అమ్మహాధ్వని వినువంతనె పరిపంథివరూధినీసముచ్చయం బెల్ల బెదరు
గదుర డిల్లపడిచూచుచున్న సమయంబున వారిపిలుంద నరుగుదెంచు
మానవపతి దానును భయకంపితతనుండై డాయనోడి తత్ప్రాం
తోన్నతశైలారోహణం బొనరించి కనుంగొనుచుండె నంత నబ్బ
లంబులు నిజసేనానాయకప్రేరితంబులై ధైర్యంబు నవలంబించి
యసిముసలముద్గరప్రాసాదిసాధనంబులతో సమరాభిముఖు లై
యొక్కపెట్టుకవిసిన నవ్వీరసంగమేశ్వరుం డత్యంతభక్తితాత్పర్యం
బున శరభసాళువమూర్తింవలంచి పావకాస్త్రస్వరూపంబైన నిస్త్రిం
శంబొఱ వెఱకి ప్రావృట్కాంచలోపమానంబుగా జళిపించిన దత్ఖ
డ్గంబువలన సంవర్తసమయతాండవధురీణత్రిపురహాల ఫాలాంబకో
ద్భూతతేజోమూలికాభీలం బై యొక్కయనలం బావిర్భవించి త
నై వ్యకులంజుట్టుముట్టి దహించి పంచత్వంబునొందించిన నంతొక్క
శరణపుంగవుప్రాణంబుల బ్రహ్మరంధ్రంబులవ్రచ్చుకొని తేజోరూపం
బునవివంబున కేగునవసరంబునఁ దత్కళేబరంబాయోధనబహిఃప్రదే
శంబునఁబడిన వీరసంగయ గనుంగొని. 159

ఉ. అక్కట! మోసమయ్యె శరణాగ్రణిజీవముఁ గొంటి సింక నా
కెక్కడి మోక్షమేడ యశమే ఁటిది భక్తి? మదిష్టమూర్తినేఁ
డిక్కడ భక్తహింస ఘటియింపఁగఁ బోలును వాడి ఖిన్నమే
నెక్కరణిఁ గా సహింతు తనకీపగయున్నెటనుండి యుండెనో. 160

చ. అనుచు విషాదమగ్నహృదయాంబుజుఁడై గణవర్యతోడఁ దా
నును మృతిఁజెందఁగాఁదలఁచి యూలొక్కను ధైర్యమునఁగటారిచే
ఁగొని యద సూనునంటనె యొకో యని తచ్ఛరణుండు లేచి యో!
యనఘ! యిటేలచేసెదని హస్తముపట్టి మఱల్చె నంతటన్. 161

శా. శైలాగ్రంబున నున్న రాజవరుఁ డాచందంబు వీక్షించి స
చ్ఛీలుం డీతఁడు శర్వభక్తతతి వంచింపండు నేనిప్పుడా
లీలంబోయి మదీయపద్మినతుఁ జై లేవంగఁబో నంతలో
గూలం జేయుదు మత్ప్రసూరవిహతిం గొంచింపఁగా సంగయున్.

వ. అని తలంచి. 163

చ. గళహృదయాంశీర తలకాయములఁ శశిహారనాయ కో
జ్వలమణిశాటికామకుట చర్చ లెడల్చియు గొప్పశక్తిచే
వెలయు శివాక్షముల్ గిరిశపేటిక కావిపటంబునఁ జటా
వళిభసితంబు దాల్చి గణవర్యుని చందముఁదోఁప నత్తఱిన్. 164

క. చనుదెంచి యెదుటనిలచిన,జననాయకుఁ గాంచివీరసంగయ్య ముదం
బునఁగేవలశరణాగ్రణి,యని యెదురుగనేగి మ్రొక్కునంతటిలోనన్.

క. కేల నున్నట్టి శితకర, వాలంబున నతనిశిరమువైఁగ నదిపూ
మాలికయై కంఠంబున, వ్రేలె ధరావల్లభుండు వ్రీడం జెందన్. 166

క. ఆక్షణమున గిరిజేశ్వరుఁ, డీక్షేంద్రము నెక్కి నిర్జరోత్కరయుతుఁడై
సాక్షాత్కరింప సంగయ, యక్షీణముదంబుతోడనతనికినతుఁడై. 167

మాలినీ. శమనమదవిభంగా ! చంద్రఖండోత్తమాంగా !
కమలనిధినిషంగా! కాళికాత్తాబ్జభృంగా!
యమృతనిజనిభాంగా! హస్తసంభక్తరంగా!
దమిసుతగుణసంగా! దైవవేళ్యాభుజంగా!. 168

తే. అనుచు వినుతించు నాతనిఁ గని శివుండు
వాంఛితం బెద్ది వేడు మోవత్స! యసినఁ
బెండ్లివారికి మాకు నీపృథివిపతికిఁ
దావకీనపదం బిమ్ము ధర్మవాహ. 169

వ. అనిని శర్వుం డిట్లనియె. 170

క. శ్రీవీరసంగసంతత, కోవిదనుతసుగుణసంగకువలయపతి దు
ర్భావుఁడు వీనికిమోక్షం, బేవిధి నివ్వంగవచ్చు నెఱుఁగవెయనినన్.

శా. స్వామీ ! యిట్టుల నానతీయతగ దీసర్వంసహాభర్తచే
నే మీపాదముఁజూడగంటిఁ గడువర్ణింపంగ నీచిహ్నముల్
చా మై దాలిచి మిమ్ముఁగన్గొనియె నీతం డెన్ని చంపంబులక్

సామాన్యం డనియెంచఁబోక దయమోక్షం బిచ్చి రక్షింపవే !. 172

చ. అనిన దరస్మితాంచితముఖాంబుజుఁడై పరమేశ్వరుండు త
జ్జనవరుఁ బెండ్లివారలను సంగయ నాతని యంగనామణిం
గొని చనె రౌప్యశైలమునకుఁ గుర చెచ్చెరువంప నట్లుగా
వున శరణప్రభావము లపూర్వము లాత్మగణింప భూవరా!. 173

బెట్టిదజేవరసు కథ.

వ. అనిన బసవేశ్వరునితో బిజ్జలుం డి ట్లనియె. . 174

ఉ. తొల్లిటివట్టిముచ్చటలు దొడ్డగఁ జెప్పిన నెట్లు నమ్ముదుఁ
గల్లయె నిక్కమో? యపుడు గన్గొనవారలలోన నేరికం
జెల్లవు తత్ప్రభావములు చెప్పినయట్టుల నీగణాళిలోఁ
జెల్లము చేయుమా యొకని దివ్యమహత్త్వముచూడ నిత్తఱిన్.

క. అన బసవేశ్వరుఁ డిట్లను, జననాయక! యెవ్వరైన శరణావళి చే
కొనవ్రేలిగోరఁబోలరు,మునుపే?మిపుడేమి?తథ్యముగఁగనుమనుచున్.

క. కట్టెదుట నిల్వఁబడ నీ, బెట్టిదదేవరసుగారి పృథువిక్రమ మా
పట్టణభర్తకుఁ జూపఁగఁ,దొట్టిన సంతోషమాత్మఁదొలుకఁగఁబలికెన్.

క. నృపుఁ డన్న మాటవింటివె,యపరిమితమహాప్రభావ యనునంతనె తాఁ
గుపితాంతరంగుఁడై కా, శ్యపి గగనంబంటఁబెరిగె సభ తల్లడిలన్.

వ. ఇట్లు పెరిగి బసవేశ్వరు నుద్దేశించి. 179

సీ. సరసిజాతాబ్జ నక్షత్ర గ్రహంబులు బారనూదునో యో ప్రపన్న పోష!
మలజాడిసుకలఁ బొమ్మలరీతికరములఁ బట్టి యాడింతు నో భానుతేజ!
యేడుసముద్రంబులిలవసంతంబుగాఁజల్లునాఁపుదునో ప్రసన్న హృదయ!
యుర్వీధరంబులొన్డొంటితోఁడాకించియురుము సేతునుమామనోవసంత!

తే. యేమియానతియనిబసవేశ్వరాక్ష, సంజ్ఞనొకగట్టు పెకలించిశయకనిష్ఠ.
కాంగుళిపునర్భవంబుచేనాకసమున, కెగరఁజిమ్మినదిబంతిపగిదినెగసె.

క. ఆరీతి నెగయు గిరిఁ గని
యేరిపయింబడునో యనుచు నెంతయు సభలో
వారెల్ల బెదరి గనుఁగొన
భోరున నది పుడమిదొరగి పొడిపొడియయ్యెన్. 181

ఉ. అత్తరిలేచి బిజ్జలధరాధిపుఁ డంగముకంపమొంద న
త్యత్తముఁడైన దేవరసు నొయ్యనఁజేరి నమస్కరింపుచు
న్మత్తుఁడ క్రోధచిత్తుఁడ క్షమాగుణహీనుఁడ నైననాకు నీ
విత్తరికూర్మిచే నభయమీయఁగదే శరణాగతావనా!. 182

సీ. భీరహితపురామురారివీరానీక మారకుండగు నాగహారిరూపు
ఘోరపరాక్రమ తారకదైత్య సం హారుఁడైనట్టి కుమారురూపుఁ
బాకమేశ్వరభక్తిదూరదక్షవినాశ కారుఁడౌ వీరావతారురూపు
సీరేజభవశిరో దారణుండగు కాల భైరవమూర్త్యాఖ్య శూరురూపుఁ
తే. బోలు నీరూపు శమియించి పూర్వసరణిఁ
దనరి జనలోచనానంద మొనరఁజేయు.
మని నుతించిన నెప్పటితనువుఁదాల్చె
బసవముఖభక్తతతికి సంతసమెలర్ప. 183

క. వరగుణుఁడగు బెట్టిదఁడే, వరసు చరిత్రంబు వినినఁ బఠియించిన యా
నరుఁ డరితరిఁబొరిగొని సు, స్థిరతరశుభసంతతులను జేకొనుధరణిన్.
క. కావున ఘనుఁడీ బెట్టిద, దేవరసయమహిమలిట్టి తెఱఁగగు మతియున్
భూవిదితంబుగఁ జిత్రము, పావనగుణవీరభద్ర పార్థివ వినుమా.
క. కలిదుర్మాయాహితుఁడు, సలలితజంగమపదాబ్జజాతాసిళితుం
డలఘుతరకీర్తియుతుఁడీ, గిలకదమారయ్యయితనికృత మెఱిగింతున్.

గిలకదమారయ్య కథ.

సీ. తనువునభస్మలేపనమొప్ప నొనరించి గండపెండెరమొక్క కాలిడాల్చి
కరకచల్లాణంబు కాసెతోబిగియించి, కటికంపుపోగు లేర్పడధరించి
గళమునపాలకాయలసంకుసరులేసి ఘనమైనమేనయోగములుదొడగి
ఫాలభాగమునందుఁబ్రాణలింగమునిల్పి పసిమిమీఱెడుశాల్వపైనిగప్పి
తే. కన్నొనల కజ్జలముద్దిద్ది కావిబొట్టు
ఫలకమునఁబెట్టి నాభితలమున ఘంట
నునిచి యొకకేల గిలకయు నొక్కకేల
బొమ్మయును బట్టి కళ్యాణపురమునందు. 187

ఉ. వంచన యేమిలేక గణవర్యగృహంబుల కేగి గిల్కువా
యించుచుఁ గేలిబొమ్మ నటియింపఁగఁ జేయఁగఁజూచి వారు మ

న్నించి యెసంగు కాంచనమణిప్రచయాంబరవస్తుజాలముల్
కొం చరుదెంచి భక్తవరకోటిసమర్చ లొనర్పుచున్నెడన్. 188
తే. ఆవిధము జనులంతట నాడుకొనఁగ
విని గణాచారి సంగయ్య యనెడు భక్త
పుంగవుఁడు తీవ్రకోపవిస్ఫూర్తితోడ
మాచయాఖ్యునిబిలిపించి తూలిపలికె. 189
ఉ. మాయలబొమ్మ వట్టి పలుపూరు నటింపఁగఁజేసి దాన నా
దాయముగూర్చి శైవగణతండసమర్చ లొనర్పకున్న లే
దాయనె వేఱెయొక్కనయంబగు కాయక మిట్లునేతయే
నాయము మాననూనవగు నాభరణోక్తులి భక్తకోటికిన్. 190
క. మేదిని శరణులు లింగవి, నోదంబులు సితరమగు వినోదానుభవం
బేదిక్కన నొనరించిరి, నీదగు చరితంబుదలఁప సింధ్యం బయ్యెన్.
తే. కుండచరపుర కుమ్మరగుండవిభుఁడు
చప్పటలు వేసి చారమచక్రవర్తి
హరుని నాడించి రాగతి యవలఁబుచ్చి
మాయచేఁబట్టి యాడింప నాయమగునె. 192
చ అనవు డతండు మ్రొక్కి వినయంబున నిట్లను సంగమేశ! నీ
యనుమతి యట్లుగాఁగ ననయంబుఁ జరించెదఁ బొమ్మ యింకఁ జే
కొన నని పల్కి గేహమునకుం జని యెప్పటిరీతి కాయకం
బునకయి యొక్కమేటిగణపుంగవునింటికిఁబోయి యచ్చటన్. 193
చ. అలరకరస్థలింగమపు డాత్మకరంబున నిల్పి వింతగాఁ
గిలగిలనాగ గిల్కి యొకకేలఁ గదల్పఁగ హస్తపద్మసం
కలితభవుండు షట్పదమునై వడిఁ గంతులువేయఁజొచ్చె వి
చ్చలవిడి చూచువారు మది సంతసమందఁగ నంతలోపలన్. 194
ఉ. శైవగళోత్తమాంగకరసారసకక్షముఖాంగదేశయు
క్తావనలింగముల్ ప్రకటితకాంచనపీఠనియుక్తలింగముల్
స్థావరలింగముల్ గదలి తాండవమాగతినాడఁజొచ్చినం
భావములందు నద్భుతము పర్వఁగ భక్తవరేణ్యు లొండొరుల్.
తే. మేటికలలోన వస్త్రంబు మూటలందు

కరతలంబున నున్న లింగములు గంతు
లేయఁగాఁజొచ్చె యిదియేమి మాయమొక్కొ!
యనుచు నందఱు బసవాలయమున కరిగి. 196

ఉ. ఆతనిఁగాంచి తన్నటనమంతయుఁ జెల్ప స్వలింగమూర్తి ము
న్నా తెఱఁగొటఁజిత్తమున నద్భుతమందగ శంకరప్రియా
ర్చితము పూర్వశైవసికరంబులు స్థావరపీఠలింగసం
ఘాతము నాట్యమట్లనె భయం బెవనొందఁగ వచ్చిచెప్పినన్. 197

మ. పరిశీలింత మటంచు నున్న యెడ నొప్పం బట్టణోదంతముల్
నిరతంబు న్వినుపించుచారుఁ డొకఁ డోలిన్వచ్చి సేవించి యో
వరమంత్రీశ్వర! యిప్పురాంతరమున న్వాక్రువ్వఁగా రాని చి
త్రరసంబొక్కటిఁ గాంచివచ్చితిని దథ్యంబెట్లనఁ జెల్పెదన్. 198

వ. గిల్కదమారయాఖ్యుం డొక్కభక్తసత్తముండు. 199

తే. బొమ్మనాడించి తల్లబ్ధి పూటపూట
నయ్యలనుబూన్ప సంగయ్య యనెడిభక్తుఁ
డీసరణిగూడవన బొమ్మ నెడమకేల
లింగమూర్తి నాడించె భక్తాంగణముల. 200

తే. మాదఁ డింతటి భక్తుఁడో? మదనవైరి
తనకుఁ దా నాట్యమాడె నాతండు చెప్పి
నటుల సీచిత్ర మెచ్చటనైన గంటి
మే? యనిన దండనాథుండు మెచ్చి యపుడు. 201

క. వారందఱితో సంగయ, గారి శుభాగారమునకు గ్రక్కునఁ జని జో
హారుతగలింగనర్తన, కారణమునఁ జోద్యమంద ఘనపదములకున్.

క. జోహారుసేయ నాతం, డాహా! యిదియేమి వింత? యధికులు మీ రి
ట్లూహింతురె? యనిక్రమ్మఱ, నాహారభక్తార్యవితతియడుగులకొరగెన్.

వ. తదనంతరంబ. 204

చ. బసవఁడు సంగమేశుఁ గని పల్కెను గిల్కదమారశూరి శ్రీ
వసదృశబోధసల్ప మము నందఱి నిత్తఱి లింగమూర్తిచేఁ
బసచెడి మోదచేసితివి బాపురె యాతనిచర్య లెన్నఁగా
బిసరుహగర్భశేషగిరిభిద్గురుముఖ్యుల కైనశక్యమే. 205

ఉ. మాయగ బొమ్మచేసి గణమండలియిండ్లకు కోతికైవడిన్
బాయక త్రిప్పి వారి పదపంకజము ల్గొలువంగఁజేసె న
య్యాయతశౌర్యుఁ డిట్టిగతి యర్థము గాదని మాన్పఁజెల్లునే
ధీయుత! యింకనైనఁ దొలితీరున వానిఁ జరింపఁజేయవే. 206

చ. అనవుడు లజ్జనొంది బసవాధిప! నేరము చేసినాడ నీ
యనుపమ మర్మమే నేఱుఁగ నైతి నటంచు వచించి వేగ మా
రని చిలువంగఁ బంచి గణరత్నము తావకదివ్యలింగమూ
ర్తిని నటియింపఁజేయకుము వేశికవర్యుల యాజ్ఞ నీవనన్. 207

ఉ. ఓగురులార! తొంటిగతి యోగ్యము గాదని యంటి రిప్పుడీ
లాగున గూడదంటిరి కళాధరభూషణ భక్తపూజ లే
లాగున నింకఁజేయుదు తలంపఁగ కాలము మించఁ జొచ్చె నా
కేగతి యానతిచ్చెదరొ యిండని మారని గాంచి నన్వచున్. 208

క. సంగయతో బసవసదివ,పుంగవుఁడును నితనికొక్క బుద్ధి దెలుపుఁ డీ
జంగమగురులింగార్చన,భంగము గాకుండ ననిన భయకంపితుఁడై. 209

చ. గిలకదమార! తొంటిదగు కృత్యముఁజేకొని పొమ్మటన్న న
ప్పలుకుఁ దలంధరించి యటవారలకుం బ్రణమిల్లి మెప్పట
ట్టుల బొమఁగొంచు వేచనై గడున్నయమందుచు నైజవృత్తి యో
యలఘుఁడు వీరభద్రసుధాధిప యన్నదరం బె యాతనిన్. 210

వ. తదనంతరంబ సకలశివలింగంబు లీనర్తనంబు మానుటయు బసవేశ్వ
రాద్యఖిలభక్తపుంగవు లీతనిమాహాత్మ్యంబు గొనియాడుచు నిజని
వాసంబుల కరిగి రట్లు గావున. 211

క. అలఘుతరభక్తియుతుఁడగు, గిలకద మారన్న మహిమ: గీర్తించిన ని
శ్చలమతివినినన్యాయం,దొలఁగుఁ గసద్గురుకృపాయుతుఁడగునరుఁడిలన్.

ఈయురు లింగపెద్దయ్య కథ.

వ. అదియునుంగాక. 213

ఉ. ఈయురులింగపెద్ది పథ మేమని చెప్పఁగ వచ్చు దేశికేం
ద్రాయతసత్కృపాగతి శివాధిపమంత్రకళారహస్య బో
ధాయుతుఁ డాశ్రితావనవిధానవిచక్షణుఁ డిష్టలింగపూ

జాయనసప్రవర్తి సుకృతాత్ముఁడు సూన్నతవాక్యుఁ డిమ్మహిన్. 214

ఉ. ఈతఁడు మోగులూకఁ జరియింపుచుఁ దా నొకనాఁడు పుష్కరో
దూభృతమరందపానపటుతుందిలషట్పదమేచకప్రభా
శ్వేతవకందదర్శనవికస్వరహృచ్ఛిఖిభాసితప్రభూ
జాతకుడుంగమాసవసి స్వైకతదేశమునందు నొక్కచోఁ. 215

తే. కలితపద్మాసనస్థుఁడై కనులుమూసి
జపమొనర్చెడి జంగమ సార్వభౌము
ధీరు నురులింగ మనిమెడు దివ్యపురుషుఁ
గాంచి యల్లంతనుండి జాగఁబడి మ్రొక్కి. 216

చ. నిలచిన కొంతసేపటికి నీలగళాపరమూర్తియైన య
య్యనఘుఁడు మానసృత్తి నిడి యక్షులువిప్పి కనంగనంతలో
పలఁ దిరుగంగమొక్కివెలివాఁడ మనుష్యుఁడ వెద్దయాఖ్యుఁడఁ
ఖలుఁడను నన్ను శిష్యునిగఁ గైకొని వేగ కృతార్థుఁజేయవే!. 217

క. జననియుజనకుఁడు దాతయు,ఘనద్వైద్యముగురుఁడునీవగతియును నీవే
యని నమ్మి నిన్నుఁ జేరితి, ననుకరుణాదృష్టిఁగనుము నతజనపాలా!218

చ. అనవు డతండొనర్చు వినయంబున కెంతయు బ్రీతిజాగి హీ
నున కెటులియ్యగాఁదగు మను ప్రభులింగము నన్నుగొంకలోఁ
బెనఁగొన కొంతసేపతనిఁ జేరొక్కనకూరకయుండి వానితో
నినుమును బెన్నడేనెఱుఁగ నీగుణమెట్టిదో యేఁడనుందువో?. 219

వ. అనిన నతం డిట్లనియె. 220

క. ఇప్పరి నెప్పుడు యుండుదు, చెప్పంబనియేమి కరుణఁజేపట్టిన మీ
కప్పుడె నాగుణమగపడు,నప్పాయనిజాగిమొక్కియతఁడిట్లనియెన్.

క. గురుశుశ్రూషయెనర్చుచుఁ, జిరకాలంబునకుఁ గాక చేకూరునె నీ
యురువాంఛయనినమితియే,ర్పఅచినవఁటెసేయువాఁడపావనచరితా!

తే. అనిన వ్యాకరణవర్షంబు లధికభక్తి
భూతిరుద్రాక్షధారివై భూతనాథ
భక్తు లెదురైన మొక్కుచుఁ బరిచరింపు
మనిన నవ్వుగాక! యసిపోయి యనుదినంబు. 223

క. ఉరులింగము బోధించిన, కరణిన్ గ్రుమ్మరుచు వంటగట్టియ లొక మో

పరుదున వారల గేహా,వరణములో బయలనుండి వైచుచునుండెన్.

ఉ. ఈగతి మూఁడునాలుగయిదేడులు స్రచ్చి యితండు వేడ్కచే
నాగురువర్యభవ్యకరుణాగతిచే ఫలియించు నంచు నే
వేగ ప్రభాతవేళ నిలు వెల్వడి నాటినినంబునంసు స
ర్వాగమవేది యాగురునియంగణమందు: జరిందుచుండఁగన్. 225

ఉ. నిద్దుర లేచి యాఘనుఁడు సీలగళుక్ స్మరియించువేళ నా
పెద్దయ సంచరించుసడి వీనుల సోఁకిన నాప్రభూడయో
యెద్దో యటంచుఁ వాశియని యేక్తగ ముమ్మరుఁడల్క నాతఁ డీ
ప్రొద్దునకబ్బె నాకు గురుబోధితమంత్ర మటంచు నాత్మలోన్. 226

తే. కంటిభాగ్యంబుభక్తినిగంటిగీర్తి:,గంటి: బెన్నిధిగంటిమోక్షంబుగంటిఁ
గంటి జ్ఞానంబునింకనేఁగడమిలేక, యుంటిని త్తఱినీగురుమహిమవలన.

చ. అని యిటుల న్నుతించుసమయంబున: వద్దుకుఁ డేగుదేర నా
తని కతిభక్తి మ్రొక్కి యమృతప్రణమంత్రరహస్య మబ్బె మీ
ఘనకృప నంచు బల్కిన మొగంబున నివ్వెఱ దోఁప వాశి యం
చని మును తాను వల్చుమహితాక్షరము ల్మను వయ్యె వీనికిన్.228

చ. పలుమరుఁ బల్క మంత్రమయి పాఁపిలె నౌర! తవట్టిరవద్వయం
బిల సితవర్ణుఁడౌ కతన నీశ్వరుఁ డీగతి సంఘటించె నం
చలమినప్రేమఁ బెద్దయ! కృతార్థుఁడవైతి వపొమ్మటన్నఁ జా
గిలిపడిమ్రొక్కి యేగె వడి గేరుచు బొంగుచు గంతు లేసుచున్.

క. ఆరీతి నరిగి సద్గురు, భూరికృప న్మంత్రసిద్ధిఁ బొందినవాఁడై
ధారుణి జానెండెత్తున, ధీరుఁడు పెద్దయ్య మెఱసి తిరుగుచునుండెన్

ఉ. అంతటఁ వత్సరాధిపతి యాత్మముపంబున నొక్కబావి ద్ర
వ్వింత మటంచు నుప్పగులఁ బిల్వఁగఁబంచి యనుజ్ఞయీయ వా
రెంతయుఁ ద్రవ్వినఁ జలము లేమియు నూరక చట్టు వడ్డ దా
ఁ జింతిలి రాయి దొల్చు ఘనశిల్పికులఁ నియమింప వారలున్. 231

తే. చేతనయినంతయాచట్టు చెండిచెండి, యించుకైనుదానిభేదించలేక
విసివిభూపతికాగతివిన్న వింప,మదినివేఱొండుదోఁచకమంత్రిఁజూచి.

క. నీ కేమిఁ దోఁచు నాశిల, యేకైవడిఁ జెగు జలంబు లేగతి నూర్పఁ
మాకేమి చెలియకున్న ది,యాకూపను పనికివచ్చుననువుం జెప్పుమా.

ఉ. నావు డతండు మొక్కిక్కి నరనాయక! యొక్కటి దోఁచె నామదిం
దావకపట్టణాంతరమున న్వసియించువమహాజనంబు లీ
బావి జనించు చట్టుపయిఁ బాదము లుంచిరయేని దీనిలో
బావనసీక మూరు యిది భాగ్యమయేసి యొనర్పు మీ వనన్. 234

ఉ. పెద్దల వారిఁ గన్గొని పురంబున నాకసి సుప్రసిద్ధులౌ
పెద్దల నెల్ల నిచ్చటికిఁ బిల్వఁడు పొం డన వార లేగి యా
శుద్ధి యెఱుంగఁ జెప్ప విని చోటులనుండిమొ వారు వచ్చినఁ
గద్దియ డిగ్గి మొక్కిక్కి నరనాథుఁడు నద్భుతవారయుక్తుఁ డై. 235

ఉ. తవ్వినబావి డగ్గఱి బుధప్రరకంబున కర్థి మ్రొక్కి మీ
రివ్వల కూపమందు దిగి యిద్ధభవత్పదపద్మపాంశువుల్
నివ్వటిలంగఁ బ్రోక్కుఁ డనలీలగ నీరము పుట్టు నన్న వా
రవ్విధి సల్పినఁ సలిలమందు జసింపమి రాజుఖిన్నుఁ డై. 236

క. ఉన్న యెడఁజారుఁడొక్కరు, డన్నరపతిగాంచిదేవయంత్యజుఁడొకరుం
డున్నాడుధరకుజానెపు, మిన్నగజరియించుపదము మెట్టఁడుభూమిన్.

ఆ. తన్మహత్త్వమెన్నఁదరముగాదేరికిఁ, గాన వానిచేత నౌనొయేమొ
వారిఁదీనిలోనమూరఁజేయఁగనన్న, బిలువఁబనిచె నృపతి పెద్దయాఖ్యఁ.

చ. పిలిచిన వేగ వచ్చి తనపెంపు గనంబగ భూమి కెత్తుగా
నిలిచినవానిఁ గాంచి ధరణీపతి యద్భుత మంది వీనిచే
సలిలము నూరు చట్టురు నసంశయ మంచుఁ దలంచి నూతిలో
పలిశిల వీడజేయుట యుపాయముఁదోఁచిన నేయుమీవనన్. 239

ఆ. ఆతఁడట్లు సేతునది యెంతపనియని, గురునిపదములాత్మఁ గుదురుకొల్పి
వాశియనినఁబట్టుపదలియూచట్టుబి, ట్టెగసి బయలుపడియెజగతిపణఁక.

ఉ. వెంటనె తియ్యనీరు ప్రభవించినఁ గన్గొని భూసుభర్త మి
న్నంటగఁ బొంగి సంతసము నద్భుతము న్మది బర్వ నేఁడు ము
క్కంటిదొ కాక యన్యులనఁగాఁ జన దిప్డు మదీప్సితంబ నే
పంటు ఫలింపఁజేసె ననపాయముగా నని యెంచి వానితోన్. 241

క. అద్దంపశోకహారున, కుద్ది యన న్వచ్చు ని న్న హొ! గుణగణకా!
పెద్దలఁగాఁ బెద్దవైతివి, పెద్దయ్యా! నీకు సాటి పృథివిం గలరే?. 242

వ. అని సన్నుతించుసమయంబున, 243

సీ. ఇంద్రియద్భుతం బని మదిగణించెడివారు పోడిమిచెడిచిన్న వోవువారు
నెవరితోడజెప్పక యిండ్లకేగుడువారు నొకరిచాటునినొకరుంపువారు
తలపంచియేమియుఁబలుకకుండెడువారు వెచ్చనినిట్టూర్పులిచ్చువారు
కాలియంగుళులతో నేలఁగీచెడువారు వెతలచేనాత్మలవిసుగువారు
తే. నగుచు నంబలిపెద్దలు వగచుచుండు
సమయమున వచ్చి యురులింగసద్గురుండు
తనకు మొక్కిన శిష్యుని సెనయు దోలుక
గ్రుచ్చి కౌగిటఁ జేరిచి మెచ్చుఁదనర. 244

క. శైవాగమోక్తసరణి, న్భావనతరలింగమొసఁగ భక్తవరేణ్యా!
నీవే నేనే నేనే, నీవే యిద్దఱికి భేద మించుక గలదే! 245

క. జాతీశుఁడు బిళ్లముచే, ఖ్యాతిఁ గనినపగిది భక్తగణములలో నీ
చేతఁగడు వన్నె కెక్కితి, మాతండ్రీ! నీవు శిష్యమాత్రుఁడనగుదే!.

తే. అనఘ! నీమామ పూర్వమై యస్మదీయ
నామధేయంబు గలుగంగ నాకుఁ గోర్కె
పెరిఁగెనటుగాన నురులింగ! పెద్దయాళ్వుఁ
దాల్పు మని పల్క నాతఁడు దాల్చి వెలసె. 247

క, ఉరులింగపెద్దినిర్మల, చరితము సభ్భక్తి సభలఁ జదివిన వినినఁ
గురుకారుణ్యంబున సు,స్థిరవాంఛాఫలసమృద్ధిఁ జెందునరుఁడిలన్. 248

ఈండ్రగ మారయ్య కథ.

249

వ. అదియునుంగాక.

క. వేండ్రపుఁగినుకకనాదు, త్తండ్రిపయింబొడమి వాని తలయిలగూలం
గండ్రించువేల్పుపగతుం, డీండ్రగమారయ్యయితని నెన్నఁగదరమే.

251

వ. ఇతండు కల్యాణపురంబుననుండుచు ననుదినంబున.

చ. మొలచుట్టు న్వడిగోలుదాన నగుబల్తోలాపయిం గీతక
త్తులు నూఱుఁ బుసలంబు వామభుజమందుఁ దాని కిర్వంకలఁ
కలులొట్లుండిడ కట్లనిచ్చిన పటుంపం గొమ్ము కాల్చంపముఁ
దలకోరాముడిగుడ్డయుఁ బనకఁబాత్రితగ్గకాలమం దెప్పుమున్. 252

క. నిజకాయకమునకై యం, గజరిపుపదపూజనములు గావించి మనోం
బుజమలరనేగిసుర దె, చ్చిజనులకమ్మియు ధనంబుఁ జేకొని యెలమిన్.

చ. తనయిలు సేరి వాఁడియడిదంబున నాత్మకరద్వయంబు ఖం
డన మొనరించి శర్వసికరంబులు మొక్కఁగఁ దారకాద్రికిం
బనిచి భజించివచ్చి మునుపంటివిధంబున నంటికొన్న పా
వనశయవారిజాతముల భాపగణార్చ లొనర్చు నిత్యమున్. 254

క. ఈరీతివ్రతమునలుపుచు, మారయ నొకనాఁడు నగరమార్గంబునరా
థారుణిపతి సభ కేగుచో, దారిన బసవండుగాంచి దండమొనర్పన్.

తే. మగుడ నతియొనరించు నమ్మహితుఁ డేగు
పిదప బసవండు సభ కేగి వేగ మఱలి
తత్ప్రసాదేచ్ఛ మారనిధానమునకుఁ
జనియె ముదమున మూఁడవజాముతఱిని. 256

క. చని దంపతులకు విందన, మొనరింపఁగ నుల్కి వారు దండేశుని గ
న్గొనియట్లుగోళ్లనలుపుచు, వినయంబుననిట్టు లనిరి వికసితముఖులై.

ఉ. పావన మయ్యె మాగృహము పాపము లెల్ల నణంగెఁ బుణ్యముల్
ప్రోపుగఁజేరె ముక్తిసతిఁబొందుటగూడె ఫలించెఁ గోరికల్
దేవరదాన లిందు నరుదే నీక జాగొనరింప కీశ్వరా
ర్చనవిధి సల్పఁగా వలయు జంగమవర్యులతోడ నీ వనన్. [మ

ఆ. ఇట్లుగాకయనుచు నమ్మంత్రిశేఖరుం,డపుడెవారలిడినయమృతమయ
హాప్రసాదతృప్తుఁడై తడనుజ్ఞచే, నెలమి నిజగృహమున కేగె నంత.

క. కొండెవమాచయ ధరణీ, మండలపతిఁజేరి యాంధ్రమారనియింటం
బండారిగుడిచెననిబలు, కొండెముగాదెలుపనతఁడు కోపోద్ధతుఁడై.

క. అప్పుడె బసవామాత్యుని, రప్పించిటుపల్కె మొగము రాజగమికే
తప్పులు లేవనితలఁచితో, చెప్పఁగవినరానిపనులు నేయందగునే?261

మ. కులశీలంబులు నీటఁబుచ్చి విభుధోక్తుల్ గాలిఁ బోఁజేసి వూ
ర్ధ్వలచర్య ల్వ్రీడనాడి శాస్త్రనియమంబుల్ త్రోసి కల్లమ్ముపా
రలయిండ్లం గుడువంగ నెంచితివె సర్వజ్ఞుండవే యైనఁ ద
త్కులమున్ జూడక నీపు మిన్నకయె కర్కోర్తిఁ బడం జెల్లునే? 262

ఉ. చేతులుగోసి యీశ్వరునిచెంతకు నిత్యముఁ బంచుచున్నవి
ఖ్యాతి గణించి తేమొ యవగారుడమా కెటు గంగలేక నీ
వాతనిపెంపు మాకు ఘనమై కనుపట్టెద వన్న నవ్వి యో

భూతలనాథ! తన్మహిమ పొల్లుననాడుట నీకుఁబాడియే.? 263

క. మారయ మదవిదళుని, మారయయనివినుతికెక్కెమహినెల్లెడనా
మారయమహిమోన్నత్యము, నారయగాగలమెభూవరాధిపయసినన్.

ఉ. మాటల కేమి యీశ్వరసమానుఁడు వాఁ డనునంత నమ్ము న
న్మాటయ యతండు ప్రత్యయముఁ జూపఁగ నోపినవాఁడయేని న
ప్పాటున సమ్మతింతు మసి పల్కినఁ దద్బసవేశ్వరుండు మో
మోటమి లేక వాని మహిమోన్నతఁ జూపెద రమ్ము భూవరా.?

క. అని పరివారముతో న, జ్జనపతిదోడుకొని వానిసవనంబునకుం
జనఁగనియాతఁడెదురొక్కిసి,వినయంబునమ్రొక్కిబసవవిభుఁడిట్లనియెన్.

చ. అకుటిలతావకవ్రతమహత్వముఁ జూచుట కిన్నరాధినా
యకుఁ డరుదెంచెఁ గావున రయంబున నీతనికోర్కె దీర్పవే
సకలజనాక్షిపర్వముగ శంకరతుల్య! యటన్న నాతఁ డిం
చుక మదిఁ గొంకు లేక వనసుంపరి దానును భక్తినమ్రుఁ లై. 267

క. చెఱుకులు నటికినచాడ్పున, కఱుకుకఱుక్కునగనాత్మకరములునాల్గుం
దఱిఁగికొనునంతలోనన్, గరకంఠునిపురికిఁజనియె గగనతలమునన్.

చ. అటు చని పార్వతీశుల పదాంతికమందున వారిలె నయ్యెడం
బటుగతి సిద్ధరాముఁ డనుభక్తవరేణ్యుఁడు గాంచి వచ్చి మా
కిట నట నైనభూధరను తేశవివాదముఁ దెల్ప నేను వి
న్నటులను వీరభద్రసుధాధిప! నీకెఱిఁగింతు నంతయున్. 269

క. ఆరీతిఁ దనదుపదముల, మారాంతకచరణముల గ్రమంబునఁబడు నీ
రేరుహావదనప్పూరుష, చారుకరాబ్జములుగాంచి శైలజ మదిలోన్.

తే. అద్భుతం బంది విభుఁ గాంచి యనియె నీశ!
సంతతము రెండుపురుషహస్తములు వచ్చు
చుండు నేఁ డిది యేమొకో యనిదకరయు
గంబు నరుదెంచెఁ దెలుపు నిజంబు గాఁగ. 271

చ అన విని శంకరుండు గిరిజాత్మజకిట్లను నీంద్రమాత్ర డా
త్మసిరుపమప్రభావము తనర్ప బసవానుమతింధరాధి నా
థునకెఱిఁగింప బూని తనతోయరుహాననహస్తపద్మముల్
నినుఁ గొలువంగఁ బంచె నన నెమ్మదిఁ బార్వతి సంతసింపుచున్. 273

ఉ. దీనజనానురాగ భవదీయపదార్చకసన్మహత్వముల్
పూనినుతింప థాతృషణపుంగవదీవులకైనశక్యమే?
మానితసత్యసంధులసమానతకారతులద్రిధైర్యులం
హీనులచయాపహారులసమున్నతి తేజులునీతికోవిదుల్. 273

చ. అని కొనియాడుచుఁ గిరిజయాత్మలినీలకచోమృతంబులో
కనికర సన్ను తాద్భుత సుగంధము బంధురపాండురప్రభా
వినికృతహంసమైనసురవృక్షసుమన్ని హాదావమప్పుడా
ఘనకర యుగ్మయుగ్మమున గట్టిగఁజట్టి ప్రియుండు నవ్వఁగన్. 274

ఉ. అంతటఁ దత్కరంబులు శివాంఘ్రులు సన్నిధినుండి థాత్రికిన్
వింతగవచ్చి సభ్రపదపీఠం బరివేష్టితపారిజాత పు
ష్పాంతర సింధుపారణంసమాగతషట్పద బృంవర్తూంక్రియా
కాంతదిగంతరంబులైన రాజముఖ్యు లెవ్వఁగందిచూడఁగన్. 275

క. ఆరీతి వచ్చి తత్కర, వారిజయుగయుగము పూర్వవైఖరియపుడా
మారనికి నతసిసాధ్విక, థారుణిజనులెల్లఁజూడ దనిలివెలింగెన్.

చ. అది గని బిజ్జలావనితలాధిపుఁడద్భుతసాధ్వసత్రముల్
హృదయములోనమప్పిరి వహింపఁగ శ్రీబసవేశుఁగాంచి యా
సభమలచిత్తుసన్నహిమ స్వాంతమునన్ దెలియంగలేకనే
బదరితి కొన్నిమాటలవి పాటియెనర్పక నన్నుబ్రోవరే. 277

చ. అని వినుతించి మొక్కుచు ధరాధిపుఁ డాత్మగృహంబుఁజేరునం
త నచటిభక్తపర్యులుముపంబునమారసిగాంచిబాగురే
ఘనతరభక్తినిష్ఠలకుగాయజుసంహారసత్కృపారతిం
గనుటకు నీవె మేటి వికగల్గుదురే సినుఁబోలువారిలన్. 278

చ. బసవనిదూరనాఁడుజనవర్యుఁడులజ్జవహింపలోకము
ల్వాసువకసన్ను తింపనిజవిశ్రుతకీర్తులతావితానము
ల్దైసలనలంకరింప గణధీరులకెల్లనుసంతసంబుమా
నసములనింపనిత్తఱిగనంబడచేసితి నీమహత్వముల్. 279

వ. అని పెక్కువిధంబులఁ బ్రస్తుతింపుచు బసవేశ్వరప్రముఖభక్తులాత్మ
నివాసంబులం జొంది చట్లుగావున వీరభద్రానీపాలా! యితని మహి
మం బెట్టిదిఅంగు. 280

క. ఈయీాంద్రమహారయ చరిత, పాయకసభ్ క్తి వినిన బరియించిన దీ
ర్ఘాయువునారోగ్యశ్రీ, శ్రేయస్సంతానవృద్ధిజెందు నరుఁ డిలఁ. 281

వ. అదియునుంగాక. 282

చ. సుజనహితంబు సదర్థితము సూన్యతనాక్యము శాంతవృత్తి భా
జనపరిపూ పాదభ్ క్తి గణవల్లభ దాస్యము దివ్యబోధ స
ర్వజనవశీకరంబుగతరాగత నైజగుణంబు లొట్టుచే
నిజగుణగ్రామఁ డవ్యు ధరణీశ్వరులి నీతఁడు మానవేశ్వరా!. 283

గుణీంద్రుని కథ.

వ. ఇమ్మహాత్ముండు కల్యాణగుణంబునం దనుదినంబు. 284

క. రేవణకవ్వెంకిత రా, జీవంబునఁ దాల్చి భ క్తసింహుల యిండ్లం
గానభిక్షమునుఁగొని నై, జావాసము జెంది దానవనుతుఁ డిలఁ. 285

ఉ. వచ్చినజంగమాళి కవారితభ క్తి భజింపఁ జెట్టుచుఁ
బచ్చరితుం డితం డనుచు సర్వజనంబులు సన్నుతింపఁగా
దెచ్చిన భ్యాత పర్తిక గణేతరులెవ్వరు వేలసంఖ్యలై
వచ్చిన నిష్టభోజనముల వారలదన్పుచు నుండు నంతటఁ. 286

చ. జనపతి తత్క్రీమంబు విని నైఁపకదుర్మతి నా గుణాఢ్యవం
చన మొనరింప-బూని యొకసక్కముగా బసవేశుతోడ ని
ట్లనియె మహాత్మ! యిప్పుగము నందొక భక్తు డునేలసంఖ్యవ
చ్చిన మనుజాళి కోప్పితము చేకుర నట్టు మనోహరాన్నముఁ. 287

క. అసివింటినదియెనిక్కమొ, యసృతమో? బసనఁడనిదొ నవసీశ్వర నీ
నినినంత మట్టుసత్యా, బనఘాత్ముండతనిమహిమయఁటియెఁగాపన్.

చ. కపమునఁబట్టి భిక్షగొనుకన్నెర గొప్పదిగాదు మానెడొ
టరు బది నిండ తండూలము లక్ష్యాల నెవ్వారవేడ కింటికిం
బరుప్రన వచ్చి సద్గురుకృపాగతీ యక్షయమైనవాటిచే
గురుతుగ కోటిసంఖ్యజనకోటుల కాఁడను బెట్టు నన్నముఁ. 289

వ. అనిన నమ్మహీశ్వరుం డిట్లనియె.

తే. అట్టులయినసంతాన్న దానవ్రత, నిష్ఠుఁడై చరించు నిజగుణేంద్రు
మందిరమున గుడవ మాకిష్టమైనది, నేడుపోదమసినన్నపతిఁగాంచి.

చ. బండరిపల్కినో మనుజవల్లభ! నీకెటు దోచె నట్లపో

దండరుదెండిపాగ మది దారొక్కనుకూహాకు మీర లేయు దం
దండరథాశ్వవీరభటదానసుహృజ్జనబంధుయుక్తుఁ డై
దండిగ నేగుదెంచె నసుధావరుఁడాబసవండుతోడరాన్. 292

తే. అటుల తనయింటికేతెంచు నవనిజాని
బసవనామాత్యుఁ గనుఁగొని ప్రమదమాత్మ
నలరెనెదురేగి నిజగుణి యచటభక్తి
నికరములకెల్ల కేల్మోడ్చినిలుచు నంత. 293

ఉ. ఆతనిగాంచిపల్కె బసవన్నమహాత్మధరావరుండు నీ
ఖ్యాతికి బ్రీతిజెంది భవదాలయమందుభుజించువేడ్కచే
నీతరివచ్చినాఁడితని యీప్సితముల్ ఫలియింపఁజేయవే
పాతకజాతదుర్నిపినపావకతావకభావమేర్పడన్. 294

చ. అనిన మహాప్రసాద మని యంబరిదోచ్చొనిపోయి మున్నుగా
ఘనతరభక్తిచే శరణకాండసమక్షలొనర్చి పిమ్మటన్
వననిధిగాంచి భక్తపరివారముతోడను భాసనంబులం
దొనరఁగఁజేసి దివ్యమహిమోన్నతిసద్గురు సంస్మరింపుచున్. 295

మ. కపళీరాజనఖాజపంక్తు లమరంగా వైచి యంతర్భతం
బొదవంజాకళలాటికూపకసభక్ష్యాఖాచ్చహాయ్యంగనీ
నగధిక్షీరసమేతపాండుకదమాన్నం బల్లి వడ్డింపనే
మెనలిప్పన భుజియింపమున్ కొనిరి భూమీపాలకుండాదిగిన్. 296

దండకము. యిఁటీతి తజ్జేను లారోగణంబొప్పగాఁ జేయుచుం దారు ర
మ్యోక్తులిం పొందఁగా నొండొరుల్ సారె నీభక్తవర్యప్రథానంబు
లెక్కింప వాక్కానిసీనాథ ముఖ్యానరుల్ శక్తులేపూని తాజేయు
చున్నట్టియాకాయకం బెంత యీనచ్చికూర్చున్న సంఘంబు సంఖ్య
న్వీచారింపఁగా నెంతయెవ్వారి కెవ్వారినేతీరుగానిష్టమౌనట్టిచంద
బు గంత్రృప్తిగావేడి వడ్డించె నౌరా భళీ భాగుమేలాయె నిట్లుండవ
ద్దానెతాంతానదాసక్రమంబంచు సీరీతిగా భోజనం బబ్బునం బిం
చుక్రంతైనముం దోఁచఁదాయంగదాయింట నేపంటుకం విసర్జించియే
తెంతు నంచుఁ మహిఁ ధోమ్మయై వేయునర్షంబులున్నంతకం దొఁ

గజంబై ముహూర్తంబ న ర్థింపమేలన్న నంవంబునఁ హీనమౌజైన
నంశంబునం బుట్టి యేభోగము న్నేక చింతింపుచుఁ బెద్దకాలంబు
జీవించుకంటేఁ ఋణంబైన భక్తాశ్యుఁడైయుండుట ల్మేలటంచుఁ దు
రిం గుత్తు కంటంగభక్ష్యావళుల్మెక్కి సంతృప్తిలేకయ్యయో! నెత్తిపై
నోరుగల్పించితే నింకనుంగొన్ని భక్షింపనచ్చుఁ గదా యట్లుగా
నేటికిఁ జేయఁడా బ్రహ్మ పాపాత్ముడంచాతనిం దూరుచుం గూని
పాండ్యుండు నాసాంఖ్యతోండాహ్వాయుండాదియూవార లీజైనవం
శోద్భవుల్గారె? మారారి భక్తాగ్ర్యులయియంతవారైరి యూరీతినీ బౌ
ద్ధవంశాభిమానంబుఁ బెన్నీటిలోముంచి యేడాటిగా వీనశైవంబుచే
కొందమంచుఁ వివాహంబులుఁ పండుగఁ బబ్బనుల్ మున్ను
మాయిండులఁ జేయుటల్లేదొ!యీవస్తుజాలంబులఁ దండిగావండ
లేదో! భుజింపంగలేదో! యహా! యిట్టిసౌకర్య మేమెన్నఁడుంగంటిమే
వీరిచేనైనపాకంబు తీరిట్టిదో లేక శ్రీకంఠభక్తాళిగేహంబులందంత
టఁ సౌష్ఠవంబిట్టుగానుండునో యంచు నేనట్టిసౌఖ్యంబునం దా
సగీలొఁకంటచేకదా సర్వదేశాగతా నేకభక్తావళుల్ లక్షయతొం
బదారేవ్వలు బండారియిల్వొళ్లఁగా లేక యేచోటికిం బోదురు రండు
రండంచుచుం వడిఁగేరుచుఁ బ్వరంచెం డటంచుఁ నురంబెత్తికొం
చుఁ జరంబయ్యెనంచుఁ శిరంబంటికొంచుఁ గడుందియ్యమంచుఁ
వడిఁ బావుకొంచుఁ గదఁజూచుకొంచుఁ న్నెడఁ ద్రిప్పుకొంచుఁ
గడుంజుఱునం జుఱుచుఁ గఱునం దేర్చుచుఁ నిఱునంసీల్చుచుం
నేడఁతో బిజ్జలాధీశు పూర్వంబుగా నంకఱుంభోజనం బొప్పుఁగాఁ
జేసి యప్పిమ్మటన్. 297

క. నిజగుణసన్నుతిఁజేయుచు,నిజగేహంబునకుఁజనియె నృపతిలకుఁడువా
నిజనములహాహాయనఁబూ,నిజశంబులు మెచ్చనితఁడు నెగడెఁభక్తిన్.

మిోమాంసుని కథ.

చ. అనియనువీరభద్రవసుధాధిపుతో ననునాగమాంబికా
తనుభవుఁ డీమహత్తునికతంబున నయ్యె మదీయమాతులా
వనివరదేశికేంద్రులకు వాద మడెట్లున బిజ్జలుండువో
యనిజగుణేంద్ర నింటభుజియించుటఁ దా నతికోపచిత్తుఁడై. 298

శా. మీమాంసుం డిదియేలకోతలఁప నీభూనాథుఁ డాత్మీయవం
శామంబక్రమ మెల్లమిన్నకయె మాయంజేసి దుశ్చేష్టుఁ డై
కామించెఁశివ భక్తు లిండ్ల గుడుపంగా నిట్టి దుర్వ్యర్తనం
బేమాన్పింపకయున్న పాపమగునా కిప్పట్టునం చెంతయున్. 300

చ. సరగునవైనమైబలసి ఛాత్రసహస్రము గొల్వఁ బుస్తుకో
త్తరభరభృత్కరుల్ నడువఁ డమ్మట కాహళశంఖభేరికా
దిరవములుల్లసిల్లఁ బరవీరభయంకరమైతనర్చు మే
ల్బిరుదవితానమొప్పవెడలెం గురు డందలమెక్కియుక్కునన్. 301

శా. ఈరీతిఁ జనుదెంచి భవ్యతరకల్యాణాంతికోద్యానవి
స్ఫారాక్షోణితలంబునన్విడియ నవ్యార్తల్ ధరానాథుతో
చారుల్ దెల్పినలేచి యప్పుడుసుహృత్సంఘంబుతోవేగస
చ్చారుండై చనిచొచ్చె సూర్యకిరణాసాధ్యోపవన్యంతమున్. 302

వ. చొచ్చి చనిచని ముందట. 303

చ. కనుఁగొనె నేలతేఁడుమణికాంచనభూషణభూషితఁ బృగా
జనయుతుఁ గోపిచందనవిశిష్టసమంచితఫాలుఁగతిఁ దే
శనిరుపమేంద్రజాల మనుసంచయసంపుటు నంగలిప్తచం
దనుస్ఫటికాక్షమాలు గుణధాము నసామ్యుని నైజదేశికున్. 304

ఉ. కాంచి నమస్కరించి మణికాంచనముఖ్యము లైనవస్తువుల్
సంచితభక్తి మ్రోలనిడ సర్వముఁ జూచి యితండు చిత్తమం
దెంచమదీయ భక్తియెడ నేమఱఁడంచుముదంబు నొంది ము
క్తాంచితహార మొక్కటి ప్రియంబుగ దీవెనతోడ నిచ్చినన్. 305

చ. అదియరుతం ధరించుకొని యాకురువర్యునిభద్రదంతియై
ముదమునఁనెక్కఁగాఁ బనిచి ముంగలకొంచనవేత్రహస్తుఁడై
పద తొలగుం డనంచును యవాయ్యజనంబుల దా నవల్చుచుఁ
జదనము జేయఁదెచ్చి మణిసౌధమునన్వేసియించి భక్తితోన్. 306

తే. సింహపీఠంబునంచుంచి చెంత నర్హా
మైన గద్దియ తాసున్న యవసరమున
బసవఁ డేతెంచి నిజపీఠమునవసింపఁ
గాంచి మీమాంసుఁ డాత్మలో ఘనులుగదుర. 307

చ. నరవరుతోడ నిట్లనియె నన్దనిమ్రొక్కఁగ మోలగద్దెపై
సరగునగూరుచుండె మదిజంకొకయించుకలేక యోగి యో
గురువరుఁడో యితండుప్రతికూలునిరాజసభాంతరంబులఁ
దిరుగుచునుండ నీవగునె తెల్పుము వీఁ డెవడన్న నమ్రుఁడై. 308

ఉ. దేశికసార్వభౌమ! గణియింపఁగ నీతఁడు మర్త్యమాత్రుఁడే?
పాశుపతాగ్రగణ్యుఁ డరిభంజనుఁ డాశ్రితపోషణుండు భా
షాశరదిందు సన్నిభయశఃపరిపూరితదిక్తటుండు పం
చాశుగదుర్వికారహరుఁడంచితసూన్నతవాక్యుఁ డిమ్మహిన్. 309

సీ. తనయిల్లు దోఁచవచ్చిన తస్కరులుగాల్చు
వంగకాయలొనర్చె లింగములుగ
జంగమం బడిగిన ముంగలిజొన్నల
రాశి ముత్యములగాఁ జేసి యొసఁగె
బండార మొకమిండ భత్తునకిచ్చి య
ప్పటిగతినాకు గన్పడఁగఁజేసె
వాదించి సభవెలి వాఁడభక్తులఁ జేలి
నేలజాలై పాఱపాలుపితికె

తే. చల్లలమ్ముచు పురవీధిగోపపడతి
పంకమునజారి యొఱఁగుచో బసవయనుచుఁ
బల్కనిటనుండి పడకుండఁబట్టెదాని
నితని మహిమపథం బిట్టి దిదియఁగాక. 310

చ. శాత్రవలోకసంచయము సల్పి చతుస్సరిధీసమభ్యయా
ధాత్రికివేడ్కమీర ననుదక్షునిఁ గానొనరించి మారభి
ద్గోత్రశశాంకహీరశరకుండలినాథ సదృష్టకీర్తికిం
బాత్రునిఁజేసి మాన్పె బసవండితఁ డెన్నినమంత్రిమాత్రుఁడే. 311

క. ప్రతివాదిభయంకరుఁడూ; ర్జితశాంభవభక్తి ధనుఁడు జితషడ్వర్గుం
డితనిని సామాన్యజనుని, గతిచుల్కఁగమీరు చూడఁగావలదనినన్.

ఉ. వాలముదొక్కఁబడ్డ ఫణివైఖరినాజ్యముపోయ భగ్నుడై
జ్వాలలుగ్రక్కు తీవ్రశిఖిచందమునఁగనలొంది యోరి? భూ
పాలకయంటి వీవు పరవాదిభయంకరుఁ డీ యితండు చాల్

చాలుమదీయ సన్నిధివశం బగు నేనుడువెత్తదీనికిన్. 313
తే. వేదవేదాంతశాస్త్రాగమాదులందు
మంత్రతంత్రౌషధక్రియామహిమలందు
చోద్యమౌయింద్రజాలాదివిద్యలందు
నాకుసరివారుఁగలరె? భూలోకమునను. 314
క. ఏనిత్యవలనదానా, తోవాదించఁగలఁడనుచు దండేశునిది
కైకవెసఁదిరిగి మహాప్ర,భావం బేర్పఁడఁగవైచె వాక్పటిమిన్. 315
ప. ఇట్లు వైచిన. 316
క. మనమునసనించుకఁగొంకక, కనుఁగొనలక్ష నవ్వి తనదుకట్టెదుటవసిం
చినసందికోలశాంత,య్యనుఁగనిబసవయ్యసైఁగనటుఁజూపుటయున్.
సీ. ఆలిపత్రికయాతఁడుగైకొని కొంకోకింతయులేక గోఅజీరె
మీమాంసుఁడదివోవతామసంబునచెడకట్టివైచినదానిగాఁమమరె
గడువడిక్రమ్మడి కనుకట్టువైచిన బుస్సునెగనూది పోవఁజేసె
యిట్టితోల్కట్టవండేశుని మర్దింపవైచినశాంతయ్యచూచి తనదు
తే. పావరపులు వదిలినమీఁదికెగసి
యొకటియాకట్టు హరియించె నొకటివాని
మోముపైఁబడి పండ్లూడ మోదె సభికు
లెల్ల విస్మయ చిత్తులై చల్లడింప. 318
క. ఆదెబ్బకుమీమాంసుఁడు, మేదినిఁబడి మూర్ఛఁజెంది మెల్లనదనకే
లూనుకొనిలేచిబసవని, పాదంబులమీఁదవ్రాలిప్రణుతించెనిటన్.
ఉ. మారటిరుద్రమూర్తియసమానజగద్భరితాచ్ఛకీర్తిదు
ర్వారకళాప్రపూర్తి నినువర్ణన సేయఁగ నెవ్వడోపు నీ
చారుమహత్త్వముల్ దెలియఁజాలకనెగ్గొనరించినాఁడ నా
నేరము లెల్లనైచి కరుణింపఁగదే శరణాగతావనా. 320
క. దోషాచలమవసంహర, శేషునిమహిమాంబుదెలియనెఱుఁగకఖలుఁడై
దూషించిభద్రుచేగని, వ్యూషనిగతినన్ను జెందెభూనుతనీచేన్. 321
చ. అనినినుతించునాతని దయంగని శ్రీబసవండు బిజ్జలే
ద్రునియెడవీడు కోల్పడసితోషము మీఱఁగ నందికోలశాం
తుని వదిమెచ్చుచుం గృహగతుం డగుపిమ్మటరాజదేశికుం

డునచటవేడుకఁ మదిఁ గడున్మదిఁ బర్వఁగ వేగన త్తజిన్. 322

వ. మితశిష్యయుతుఁడై యసమతశుభకరం బైనబసవేశ్వరమందిరంబు
నకేగిన నతనిరాక యంతర్గేహంబుననున్నఁ బనతోఁడచారుం డొక్క
రుండు మ్రొక్కుచు సవినయంబున. [లాప

ఆ. తెలుపవచ్చి యిందుకొలువుకూటంబున, నతఁడు దాను ననునయాను
ములవసించునంత నలుదెసఁగోడల, వ్రాసినట్టిభ క్త పరుటఁజూచి.

క. మీమాంసుం డచ్చెరువడి, స్వామీ! బసవేశ! యిట్టిసలలిత భక్తో
ద్దామాకృతిగనుప్రతిమల, కేమహితీవములుగలుగు నెటులుండునొకో!

క. అనవుడుదరహసితానన, మొనరఁగ నీకోర్కె యటులనుండునటులనే
గనుపించెద నిటుగనుమీ, యనిశరణొనరించిపిలువ నక్షణమాత్రన్.

క. కీలూడి పడినకైవడి, నేలకు దిగనురికి తోడనే జీవములుం
గీలుకొన సంపడింపుచు, కాలాంతక భక్తపర నికాయములంతన్.

సీ. జడముడుల్వీడిన సవరగాముడుచుచు
జిలుగువన్నియల బొంతలు దులుపుచు
తళుకుమనెడు శూలములు లీలఁద్రిప్పుచు
వీవనలను మేను విసరికొనుచు
వాలుగడ్డంబులు కేలఁజాడింపుచు
మొలకట్లు కచ్చడంబులు జెఱుపుచు
జటిలమౌ రుద్రాక్ష సరములు విప్పుచు
కటిఘాలలు భుజాగ్రముల నిడుచు

తే. నిలచిన తదీయపటముల కెలమి మ్రొక్కి
మంత్రివర్యుండు నగుచు మీమాంసుఁ జూచి
తే యసిన నద్భుతంబంది యాయమాత్య
నభినుతింపుచు నటగురుఁ డరిగె నంత. 328

క. బసవేశ్వరుఁ డిప్పటిగతి, వసుధీశ్వర రాజ్యభార వహుఁడై గణప
ద్బిసరుహ పూజలొనర్చుచు, నసమాన మహత్వయుక్తుఁడైవిలసిల్లెన్.

వ. అని యిట్లుచెప్పి చెన్నబసవేశ్వరుండు వీరభద్రానీశ్వరునిలో మతీ
యు ని ట్లనియె. 330

కూలిచామయ్య కథ.

మ. గణవర్యుం డన వన్నె కెక్కి మహినీకై కూలిచామయ్య స
ద్గుణవర్ణ్యవ్రత సత్యవాక్యనిలస ద్ధాంభీర్య శేషాహి భూ
షణపాదాంబుజ భక్తికామముఖ హృచ్ఛక్యోష్టసహ్యారితో
ల్బణకీర్త్య న్వహాదీనరక్షణకళా! ప్రావీణ్యసంపత్తిచేన్. 331

తే. అతుల ప్రఖ్యాతిగాంచి కల్యాణమందు
నిత్య మీతండు భక్తుల నిలయములను
చేతనగు కూలిపనిచేసి చేరుధనము
వలన జంగమపూజలు సల్పుచుండి. 332

క. ఒకనాఁడు రేపకడను, తున్నకలీలం బసవమంత్రి జూచుటకై త
త్పరికటాలయబాహ్యద్వా, రకవాటసమీపచత్వరంబునకొకచోన్.

సీ. అచటనుండియయాత యాతజనంబుల సందడి కటునిటు జఱుగనేర
కొక్కింతనిలచి తానొయ్యనసాస్థాన సదనముఁజేరంగ జని యగణ్య
భక్తసముచ్చయ పరిషేష్టితుం డగు బసవనిఁ గనుఁగొనఁ బడయలేక
యెడగల్గసిలచి యయ్యెడనున్న వారలఁ గనిదండనాథునిఁ గనఁగనీయ

తే. పూర్ణమగు కోశమంతటఁ బొదివికొనిన
మఱీకంబుల కైవడి మాచృశులను
మిగుల నన్యాయ మిది యిట్లు దగునె? యనుచు
నందఱువినంగ నాడ నయ్యవసరమున. 334

సీ. వినికొందఱయ్యలు కనలుచుఁజూచి వీఁ డొక్కఁడనుం డిటకేగుదెంచె
నెవరురానిచ్చి రీ మాహత్తులనెల్లఁ జులకఁగాగణియించిపలుకఁజొచ్చె
కైకూలిమాటలు గాదనకున్న వీఁ డేగతిబల్కఁ నిం కెన్ని యేని
గాన యిచ్చటనుండఁగానీక వెడలింపు డని మెడపట్టితోయంగ వెడలి

తే. కన్నుగవనీరుజారగగనలిమిగుల, కలతమది దేర మోము వెల్వలఁగబార
జేరివం చకతలిఁజేరిచమటలూన, చని యెవగగూర నిజనివాసంబుఁజేర.

వ. ఇట్లు చని పరిభవచింతాడ్తోలాయమానసుం డై యేమియుందోఁచక
నిజభవనాంగనప్రాంతస్థితశాండిల్య మహీరుహామూల వితర్దికనాసీనుం
డై యాత్మగతంబున. 336

చ. బసవనిఁ జూచి వేడ్కమది బర్వఁగనేనట కేలపోతి త
వ్వసతి వసించునట్టి గణవర్గము నేటికిఁదూలనాడితిం
గసరున వారునన్నడువఁగాబడి యుండఁగ మోసెనేడయో
కుసుమశరారి నిత్యమగు కూలిఁబాసితి మోసపోయితిన్. 337

ఉ. పాపము లేమియు నొ్చదువజేసెగదా గణవర్గమెల్ల రు
ద్రాపరమూర్తియైన బసవాధిపుఁ జూడగనీక కొల్వులో
జూపర నస్వనాతనువు సృక్కటజేయుట కల్మికల్లు దా
రిపగిదిం దిరస్కృతివహింతురె థారుణి థారుణీరథా. 338

ఉ. ఏమిటఁబూజచేసె బరమేశ్వర యీబసవండు తొల్లి నే
నేమి కొఱంత జేసితి నశిష్టనికంతర భాగ్యయుక్తుఁగా
నామహితాత్మునుంచి లఘులైన దరిద్రము సంఘటించి బ
ల్బాములనొంపఁజేసి తిది భావ్యమె నన్ను గణాలిలోపలన్. 339

క. కూరిమి నెవ్వరసిరిగల
వారలకే కూర్తురనెడు వార్తయె ధరపై
నారూఢమయ్యె నీ విటు,
గౌరీధవనన్ను మిగులగాసియిడుటచేన్. 340

వ. అని యిట్లు పరమేశ్వరుఁ దూలనామచు సాయకంబున కలుఁగక జం
గమార్చనవిధిఁ దలంపక యుండె నక్కట. 341

థా.దండేశాలయమందు నెప్పటిగతిం దత్పూపకాకావళుల్
వండంబూనినతండులప్రముఖముల్ నస్రుగ్రజంబంతయుఁ
భాండాకంబుల నించునంతనవి గానంగాని విభ్రాంతితో
నుండఁ నేఁజని తత్క్రీమంబు వెలుప స్వీతాకుఁడై యత్తఱిన్. 342

ఉ. ఎన్నడు లేనివింత యిదియేమకొయిప్పుడుగంటి లింగసం
పన్నగణేశ్వరప్రకర భవ్యకృపారతియందుఁ దక్కువౌ
నన్నది లేదు తొల్లియిది యద్భుతమై కనుపట్టె యేమి కా
కున్నదొ? యింకమీఁదఁ శరణోచితకృత్యము లేమితప్పనో!. 343

సీ.అయ్యలబొడ్డగనునంతనె నైదురేగియడుగులకొఅగెనోయర్ఘ్యసాద్య
ములొసంగనోపీఠములనిల్పనోనేమములుచెలియంగనోయడలగలుగు
తలపులీడేర్పనో పంపినపనిసేయనో రుచికరముగాసారభోజ

నమొనర్పఁజేయనోసుమదామచంపన తాంబూలములసమ్మదంబునొంద
తే. సలుపనో హంసతూలికా శయ్యల శయ
నింప జేయనొ తత్పదసీరజంబు
లొత్తనో యేమికత మొ ద్రవ్యోత్కరంబు
మాయమయ్యె గణార్చనా సాయమొదువ. 344

చ. అనియిటు చింతనొందుసమయంబునఁ జారుఁ డొకండునచ్చి వం
దనమొనరించి యోబసవ! తావకసేవక విన్నపంబు హృ
ద్వనజమునం బరాకిడక తాలిమితో విను విన్నవింతు నీ
దినమున నిప్పారంబునను ధీరుఁడు భక్తవరేణ్యుఁ డొక్కచోట. 345

క. మారేడుసీడనివకరు,నీరోరుహమందునిల్పె నిగళద్బాష్పా
పూరితముఖుఁడై తతపణి, హారునిదూరుచునసించె నది యెట్లన్నన్.

చ. గురుతరమైనలేమి సమకూరిచి యెవ్వరికంవరాని రా
సిరిగల దండనాధు గృహసీమకుఁబోవఁగఁ బంచి యచ్చటన్
శకణులచేతఁ దాడనమొనర్పఁగఁ జేసి వ్రతంబుఁ బాసి యి
ద్ధరననుపల్కగాఁ గనుట ధర్మమె? నీకిది ధర్మపావనా. 347

చ. అనుచు వచించె నాబసవఁ డద్భుతమందుచు లింగదర్పణం
బునకయి పూలిచామయ విభుక్రమమంతయుఁ గాంచితప్పు న
చ్చెనని తదీయయాభవనసీమకు సత్వికవృత్తినేకతం
బునఁ జని తత్పదాబ్జముల సొంత ధరాస్థలి జాగిమ్రొక్కుచున్. 348

ఉ. దీనతఁదోఁప నిట్లనియె దేవ కృపారసదృష్టిమీరు నన్
గానఁగవచ్చుటేనపుడు గానక మోసముఁజెందినాఁడ నె
చ్చోట్ల ననుఁబోలి దుర్మదవశుండు ధరాస్థలిలోన గల్గునే
జ్ఞానము లేదు భక్తియును సొజ్జయెఱుంగ వివేకహీనుఁడన్. 349

ఉ. కావున నింకనైన దయఁ గన్గొని సాయెడ తప్పులెల్లయున్
నావలఁదోర్చియేలుమెడ యైనగణార్చనవేళ దప్పుఁ ద
ద్భావన జంగమావళికుథావ్యధఁ జిక్కుఁ దదీయసేవ నా
జీవనమాట మీరు మును చిత్తనునండె యెఱుంగలేకొకో. 350

వ. అని యిట్లాత్తనింద్యభక్తోత్కర్షంబు దోఁపనాడుచున్నఁ బసవేశు
నింగనిచామయ్యభక్తియుక్తుగ్రమ్మఱనమస్కరింపుచునిట్లనియె. 351

శా. దేవా! నన్నిటు పెద్దసేయఁదగునే దీనుఁడ మీపాద స
త్సేవాసక్తుఁడ మీమహత్త్వములు నాచేఁజెప్ప శక్యంబె యీ
జీవాహీనులకైనమాదృశుల రక్షింపంగ సిద్ధాత్రివై
భావప్రోద్భవసంహరాంశమున నుత్పన్నుండవై భక్తిచేన్. 350

క. సురమణి కన్నులఁగేలం,బరుసము ధరియించి సకలభక్తాధ్వసము[న్.
త్కరములకీప్సిత మొసఁగుచు,ధర వెలసితివిట్టులొరులతర మెయెనర్ప

క. శరనిధులు మేరఁదప్పిన,గిరులు చరించినను నింగి క్రింది కొఁగినఁ
స్థిరధైర్యకొఁతయగునే,యురుతరభవదీయమహిమ యొకచోనైనన్.

వ అనిన విని వినయసల్లాపంబుల ననునయించి బసవేశ్వరునిజమందిరంబు
నకుఁ బోవం బనిచిన నతండు సంతోషితస్వాంతుండై యెఱిఁగి యం
తకమున్న యప్పటియట్ల యఖిలయంబైనపదార్థంబులు గాంచి యచ్చె
రువందుచు తత్క్రమంబు వారలతో నుగ్గడింపుచు నుండె నిట చామ
య్యయుఁ దనసాధ్వికిం దనవృత్తాంతం బెఱిఁగించి నిత్యకృత్యంబున
కేమి యింతప్రొద్దుజరిగెనని విచారింపుచు వీథికేగునప్పుడు దైవయో
గంబున నొకభక్తుండుతనయింటికిఁ గూలికింగొనిపోయి యాప్పటి యా
తనిపడియెసంగినఁ గొనితెచ్చి జంగమార్చనవిధిసలిపెఁగావున నితనిఁ
మహత్త్వం బిట్టి దని తెల్పి వీరభద్రనృపతిం గాంచినం బసవేశ్వరుం
డిట్టి మాపథవర్తులైన జంగమ మూర్తులలో నేనెంతవాఁడ నన్ను
మీరిన్నిభంగులం గొనియాడం దగునే యనిన క్రమ్మఱ నతం డిట్లు
నియె. మహత్తా! యిమ్మహత్తులచర్యలు విని కృతార్థుండ నైతి.
కల్యాణంబున భక్తతృప్తినలన నాత్మతృప్తిపహించు శరణుండు గలఁ
డని విందు నతం డెవ్వరనిన చెన్నయ్య మన్నించి యిట్లనియె. 355

సీ. ప్రతికూలభార్యయాకతననింటఁగణార్చ పొసఁగకచేన్గావఁ బోవునప్పు
డప్పరినెదురైనయయ్యనొక్కనిగనిచనిమునుతాఁదెచ్చుపడ్రసాన్న.
మూలతద్ధనునిత్యతృప్తిఁబొందించియీతనిఁదృప్తియేనిజలింగతృప్తిగాఁగ
వరలుకొన్నాళ్లిటుజరగఁగనొకనాఁడుతావెంటఁగొనిపోవుశైవయుఁడు
తే. కనులనొప్పిజనించినఁదనువుపీడ,నందశ్రమనొందికనఁజాలకాత్మదేహ
మెడలదలచిప్రత్యక్షమౌమృడునదీశ,భక్తులనుగూడెఁగంగళబవవిభుడు.
చ. అనియిటు శాంభవోత్తమమహత్త్వముఁ దెల్పుచువేడ్కమీఱఁనా

దినమటుపుచ్చి యట్టిపగిది న్నిరతంబును భక్తవర్యగో
ష్ఠినలరుచుఁ శివార్చనము సేయుచు నచ్చట కొన్ని నాళ్లు ని
లచెను బసవేశ్వరుం డసిన చెన్నసుధీశుఁడు సంతసించుచున్. 357

ఆ. అటులనుండితోడియయ్యలువీరభ, దోర్విపతియుదానునొక్కనాఁడు
సముచితేష్టగోష్ఠిసలుపుచుఁ బద్ధరా, వరునిఁజూచిచెన్న బసవఁడనియె.

ఉ. ఈశ్వర మూర్తియైన బసవేశుదయ న్నిముబోఁటి వీరమా
హేశ్వర పాదసేవన లభిష్టముఁ దేరఁగఁజేయఁగంటి నీ
విశ్వములోన జన్ములు వీడి కృతార్థుఁ డనైతి నింకనే
శాశ్వతమైన మోక్షపదసౌఖ్యముఁ జెందఁగనూహఁచేసితిన్. 359

చ. అనవుడు కేలుమోడ్చి వసుధాధిపుఁడిట్లను దేవ! మిమ్ము గ
న్నానినది యాది నన్యమగు కోరిక లెల్లఁ దృణీకరించి పా
వనభవపంక్రియుగ్మ మెడఁబాయకయుండఁ దలంచినాఁడఁ గా
వున సహచారిఁజేసికొని పుణ్యునిగా ననుఁగావవే దయన్. 360

క. శరణాగతజలవాంఛా, పరిపూర్తియొనర్చుటుచితపద్ధతిగాదే?
వరగుణులకెందునే మీ, వరవుడ నాకోర్కిఁదీర్చ వలదే! యసినన్.

చ చిఱునగవాననాబ్జమునఁ జెన్నువహింపఁగనాగమాత్మజుం
డతిముదిఁ బల్కఁ నీతలఁచినట్టుల యీ నిఁక నేడువేవిన
న్నుతిముతి చీకటింగణసమూహముతో నిటుదెల్ప బోక నం
దఱు మయిగ న్వలెఁ సురవితానసుతామృత పెన్నఁజేరఁగన్. 362

క. అప్పెన్న నదీతటమున, నిప్పలభూజవ్యయంబుఁ జేరొక్కాన దగువె
ల్తిప్పకరుగసాధనమై, యొప్పుననుచుఁ దెప్పనృపతియుత్తునకుఁడయ్యెన్.
వ. అంత. 364

రజతశైలంబుకరుగుట.

క. లేపిన పిమ్మట నాగాం, బొవరతనయుండు కల్యవర్తనలెల్లన్
వేవేగఁదీర్చి సహచరు, లావీరగణాళితోడ నతఁడిట్లనియెన్. 365

తే. సన్నుతంబైన వసుధలోనున్న నదుల
కన్నిటికి మిన్నయైతగియున్న యట్టి
పెన్న యున్నతిఁదలఁచిన యన్నరాళి
కెన్నఁగా మోక్ష మబ్బుతి వెన్నగాదె! 366

ఉ. కావున నన్నదీవరము గఱ గొన వేడుకయయ్యె పోదమే!
పావనులార! యంచు నొడబాటొనరించి సమస్తభక్తులఁ
గోవిదుఁడైన వీరనృపకుంజరుఁడుం దనతోడఁగూడి రా
బావకసంభవాంశజుఁడు ప్రీభవమొప్పఁగ నేగె నత్తఱిన్. 367

వ. ఇట్లు చని చని. 368

సీ. ఆత్మాంబుసంస్మరణానందమానస సంఘమరం హేహూభుజంగనకుల
స్నానసందర్శనాసక్తజనస్తోమ పాపకాంధధ్వాంతభానుదీప్త.
వైరిజనస్నాత్యవగలోకస్రప్తజన్మార్జితపృజినానిలానిలాశి
నిజతోయపాయిమనుజసముదయకృత పాపభూమీజాతపరశుధార
తే. పూరి సుకృతవంశోద్భూత భోగిమాన
కమఠనక్రజలూకకర్కటకేముఖ్య
జంతుసముదాయవిహరణ స్థానమగుచుఁ
గన్నులకువన్నెఁ జెన్నొందు పెన్నఁ గనిరి. 369

మ. కని డాయం జనునంతవీఁచెపయిఁ దత్కల్లోలినీతుంగభం
గనితాంతోచ్ఛ్రితశ్రీకరప్రజలకంగత్తుంగభూమాలతీ
కనకామ్రాదివసుంధరారుహసమాక్రాంతప్రసూనప్రభూ
తనిరాఘాటసుగంధబంధురజగత్ప్రీణాంకురవ్రాతముల్. 370

ఆ. అమ్మరు దాన్వితముల పథాభ్యాస మపన
యించి యొకరమ్యతలమున నెల్ల భక్త
వరులు దానును శ్రీచెన్న బసవవర్యుఁ
డెలమితోడుతఁ గూర్చుండి యిట్టు లనియెఁ. 371

ఉ. భక్తవరేణ్యులార! ననుభవ్యకృపారతి మీప్రసాదసం
యుక్తునిఁ జేసి యేకొఱఁతయున్న ఘటియింపఁగనీక యేలుటన్
వ్యక్తిగ సర్వవాంఛిత సుఖానుభవంబులఁ జెంది తింక నే
ముక్తిపదంబుఁ జెందెద నమోఘముగా నెలవిచ్చిఁ బంపరే!. 372

చ. అనవుడు తద్గణాధిపులు హా! యిటులాడఁగఁ గూడునయ్య? సం
గన బసవేశ్వరుండు కడఁ గాంచినఁ బిమ్మట నీవె మాకు ది
క్కని యెద నమ్మి మోచమెలయన్ నినుజుట్టుకయుంటి మట్లు గా
వున మము వీడి నీవొకడవుం జనుటొప్పునె? వెండికొండకున్. 373

క. నినుఁబాసి యొక్కనిమిషం,బును భూమిఁజరింప బుద్ధిపుట్టదు మా కో
యనఘాత్మ! మమ్ముఁదోడ్కొని, చనుసీతోఁగూడననినసమ్మతమతివై.
తే. చెన్న బసవనిపలుకుమీచిత్తమెట్లు,లటులయానింకజాగుసేయంగవలవ
దరుగవలెరండుశివపురికితిరియమున, ననినదద్భక్తపుంగవులతనితోడ.
ఉ. కోవిదవర్య! యిందఱము కుండలికుండలురాజధానికిం
బోవఁగ మార్గ మెప్పగిది? బొందులతోడనొ లేక కాయముల్
బోవఁగఁ దోచియో కరుణఁ బూనివచింపుడు నామహత్తులా
రా! వినుఁ డిందఱొక్కమొగి రాజధరుం గనురీతిఁదెల్పెదన్. 376
ఉ. శారభమూర్తియై హరుఁడు చండరయంబున నేగుచున్నదీ
తీరజపిప్పలాఖ్య జగతీరుహాయుగ్మము మీఁద సిల్పినా
భారము వైచె నీతరులు బొపురే! యంచు గణించి కామసం
చారము నిత్యజీవిత మొసంగె దయామతితోడ వానికిన్. [లు
సీ. ఆవృక్షములనున్న యాకులుతండముల్ సాచిమేయుదిగంతసామజము
వేడ్కనాకుజములవేరులువట్టియుయ్యలలూగుదురుపాపతలిరుబోండ్లు
స్వర్బాల లాచెట్లశాఖలచాటున, సంతరింతురు గికురింతలాట
లాభ్రమ్రానిగవనీడ నధివసించుజనాళి, దివమునఁగాంక్షించుదీపకాంతి
తే. పన్న గోపరిసీడజాతప్రతాన,సంతతులలోరహస్యముజరుగకునిక్కినైన
లోనగనైచింతలోకపాలోత్కరంబు,వాసిగొనియాడదరమెవాగ్వరుని
తే. అమ్మహీజపమిచ్చటి కనతిదూర,మున వసించిన నచటికి జనివిలాస.
గతిదదారోహణమొనర్చిఖండపరశు,పదము జేరుదమసిప్రేమముదవజేసి.
తే. అచటుబాసిబసవనామాత్యభాగినే,యుండుసముపభక్తియుక్తుడగుచు
జనినదీసమీపమునన్నకుంజరా,శనయుగంబుఁగాంచిసమ్మదమున,
వ. తద్భక్తవరులతో నిట్లనియె. 381
క. అనఘాత్ములార! యల్లన వె,కనుగొంటిరె పిప్పలాఖ్యగనుకుజవరముల్
దిననాథథారుణాతప, జనితశ్రమపథికజాత సమ్మపకరముల్. 382
క. అని డాయ నేగునంతక, మునుశరర్వుఁడు భక్తసింహాములతోభువిపీ
ఠంబునిసిజతనయుఁడువచ్చెం,దనపురకనిమిగులసమ్మదం బిగురొత్తన్.
చ. నిరుపమరత్నకాంచనఘృణివ్రజకాంతము లైన యుయ్యెలల్
సిరిగలవెండికొండియముచేతుల వ్రేలుచు నుండునట్లి త

త్తరువరుశాఖలఁ శరణతండముతో హరుఁ డూఁగుచుండి భా
సుకతనిజాగమం బెదురుచూచుచునుండె నుమాసమేతుఁ డై.
ఉ. ఆతతివేడ్కఁ జెన్నబసవాధిపుఁ డాతరుశాఖలందు సం
భూతములయ్యెనో యన నపూర్వముగాఁ జెలువొందు నట్టి సం
ఘాతముగాంచి యోశరణకాండములార! భవుండు మీకు వి
ఖ్యాతిగఁబంపెఁగాంచనమయాసనముల్ గనుఁగొంటిరే యనన్. 385

చ. హరి గుహనాశ్రయించిన జనాళి కవారణమౌక్తికంబు వే
మరు భగవత్కటాక్షవిభవాతిశయంబునఁ జెందు మాకు శం
కరకృపఁగాంచుటే గణన గావునఁ బోదమె యంచుఁ చద్దనో
త్కరములు పల్క నత్తజి మొగంబున లే నగ వంకురింపఁగన్. 386

వ. చెన్నబసవేశ్వరుం డున్నియంతికమున్న బసవేశ్వరుఁ గర్భంబుఁ
జూచిన పిమ్మట కొందఱు భక్తపర్యులతోఁ గప్పడి సంగమేశ్వరం
బున వసియించిన నాగమాంబిక తనయుఁడు కైలాసగమనోన్ముఖుం
డగుట లింగదర్పణంబునం గని సంతోషబాష్పధారాపూరితశరీర
యై యెదురేగ నాయమ్మ యడుగులు తన ఫాలభాగంబు సోఁకం
బ్రణమిల్లినకుమారునిం గ్రుచ్చియెత్తి పెద్దదడవు కౌఁగిటఁజేర్చుకొని
మూర్ధాఘ్రాణం బొనరించి బహుకాలవియోగదుఃఖంబుఁ బాసి
సంతోషించుచున్న జననిఁ దోడ్కొని పిప్పలాపాతంబునకుం జని త
ద్భక్తవరుల నందఱ నాలోకించి. 387

ఉ. ఓగుణులార! యెక్కుఁడిదె యుయ్యలతోట్ల నింక నిత్తఱిం
జాగొనరింపనేల? యని సంతసమొప్పఁగఁ దల్లి నొక్కది
వ్యాగమనూనదామమయమై చెలువొందెడు తోట్టెనుండి వే
వేగమ వీరభద్ర పృథివీవరుతోఁ నొక తోట్టెలోపలన్. 388

క. వసియించియంతఁదద్దణ,విసరారోహణముఁగాంచి విశ్వేశ్వర స[దెన్.

ద్విసరములు దలఁచునంతనె,యసదృశపూర్వనతారుఁడై చెలువొం
క. దాశ్వశములు కేల్గన్నులు,మేదురముఖపట్కమును నమేయములౌశ
క్త్యాదివరసాధనంబులు,పాదుకొనువెలుంగుగుహానిభక్తగణంబుల్.
క. కని తోడనె పూర్వప్రమ,థ నికాయశరీర సమితిఁ దాల్చిరి.నాపం
బునఁబాసినాగమాంబిక,యనుపమనాగేంద్రగమనయై చెలువొందెన్,

ఉ. నరహరి వైరిమంత్రనుత నాగలతాదళభక్షణంబుచేఁ
కురుపదకృత్రిమంబయినఁ గొంచముచే దగు త్రోక్కఁడైనచోఁ
బరఁగఁగఁ బుల్లనౌ గృహ విభాషితలక్షణమైన తియ్యనౌ
ధరణిని మంత్రవేత్త లిటు తప్పకబోధలుచేతు రీయిలన్. 392

ఉ. కుండలిహారసూనుఁ డిదిగోఁ జనుదెంచె నటంచు వేడ్క నా
ఖండలముఖ్యనిర్జరనికాయముసంభ్రమమొందఁ భేరికా
డాండరవంబులఁ సురజనప్రభవాతోషిలాసన్నృత్యముల్
మండితపుష్పవర్షములు మాగధసన్నుతు లొప్పెమిన్నగన్. 393

క. అత్తఱి నద్భుతమొదవఁగ, నత్తరుయుగ్మంబుసురపదంబునకెగయన్
మొత్తముగనింద్రముఖసుర, సత్తము లెదురేగుదెంచి సరగుననతులై

సీ. గజముపై ధ్వజమూసి క్రతుభుగ్వరేణ్యుండు
ధూపపాత్రధరించె తోయజుండు
వేత్రహస్తుం డయ్యె చిత్రభానుసుతుండు
ఖడ్గంబు ధరియించె కిర్బురుండు
జలకలశము దాల్చె సలిలాధినాథుండు
కేల వీవనగొనెఁ గీర్తసఖుఁడు
బంగారుపావలు వట్టెకుబేరుండు
సూటిమార్గముచూపె శూలధరుఁడు

తే. పడఁగఁ గొడుగును పైవిప్పె పాఁపఱేఁడు
స్వస్తి చెప్పంగఁ దొరకొనె జలజభవుఁడు
తోరణాకృతిఁ జెలువొందె తారకాళి
యమరసేనాని కైలాస గమనవేళ. 395

ఉ. ఈగతి షణ్ముఖుండు గిరిజేశ్వరసన్నిధికేగి నమ్రుఁడై
జాగిలిమ్రొక్క వారలతిసంభ్రమమొప్పఁగ నాత్మనందనుం
వేగమ గ్రుచ్చియెత్తి కనువిందుగఁ జూచుచు కౌఁగిలించుచుం
గాగము మీఱఁ బల్మరు శిరంబులు మూర్కొనుచుండి రయ్యెడన్.

క. నాగేంద్రగమనతోల్లిటి, లాగునగిరిజాతఁగొలుచులలనలలోనం[వన్.
దాఁగలసియుండెప్రమథులు, నాగతిహరుఁగొలిచియుండిరతిముదమొద

క. ఆపిప్పలతరుయుగ్మము, గోపతివాహనునిభక్తిఁ గొలుచుచుఁ దద్ద్వా

రోపాంతంబునచాయా, వ్యాపకమై నిలచెఁబ్రమథు లచ్చెరువందన్.
క. అంతటనిటభూతలమున నంతంతట చెన్నబసనయాఁధ్యుఁడు మా
కాంతపురి కఖిలజంగమ, సంతతితోఁదనుఁబ్రలిడక చనెననువార్తన్.
క. విని యొంఁగోరులతో నపు డిట్లని రాహా! యిట్టిచిత్ర మవనింగలదే
తనువులతో శివపురికిం, జనుటొప్పునెయీతఁడెంతసద్భక్తుండో.389
క. తానొకఁడెకాఁడు తనతో, మానక చరియించు భక్తమండలినెల్లన్
బూని కొనిపోయినాఁడఁట, గానఁగలేమైతిమతనిగలసిచనంగన్.400
తే. పసినిపగ్గైనవృత్తంబుపట్టునీడు, గాకకసుగాయకెంగైనఁగలదెవిపుట
తపసుపండినవారితోతగిలిచనఁగ, నేలసమకూరుమనబోటిహీనులకును.
ఉ. ఎన్ని భవంబులెత్తిన గిరీశునిసన్నిధి కిట్లు బోవఁగాఁ
జన్నె యితండు వీరనృపచంద్రునిమోక్షిల వసించునాఁడె నీ
కన్నసమర్థు లెవ్వరిక గారు దురాత్ములఁ బ్రోవుమంచు నా
పన్నతఁజేరకొల్చిన కృపావరుఁడాతఁడు వీడ నాడునే. 402
చ. వలదని మాన్పిన న్వీడక వానికి ముక్తజని యొక్క రొక్కఁడే
చలదళశాఖిపైఁగొమల సందులసందుల డాగి వారలా
గొలుసులతోట్లు నెక్కుతరి గొబ్బున చేరులుపట్టి ప్రేలినం
గలుగు గిరీశలోక మటుగాకయ వెట్టులమైతి మక్కటా! 408
చ. గురుస్రుల సెంపచేసితిమొ?కూడితిమో ? యితరాంగనాగతిం
శరణులఁగాంచితిమొక్కితిమొ? ప్రసాదములో రుచులెంచినాకమో?
పరధనకాంక్షఁజెందితిమొ? పాసితిమో? వ్రతనిష్ఠ పార్వతీ
శ్వరునిసపర్య కాలమున సల్పితిమొ? భక్తిస భక్తిమార్గముల్. 404
క. ఆడితిమో!యసృతంబులు,గూడితిమో! యేరుమాలికుజనులపొందుఁ
బీడితిమో లింగార్చన,నోడితిమో యీయంతరాహితోత్కరమునకున్.
క. కొలచితిమో పెరవేల్పుల, నిలచితిమో శూలధరునినిందించునెడన్
వలచితిమో?దుర్వ్యర్థులు,విలచితిమో?వేదమంత్రవిద్యావితతుల్.
క. కాకున్న చెన్నబసవం, డాకాంక్షిన్మనలఁగొంచు నరుఁగడె!యనిచిం
తాకులమతి నుండిరి భూ,లోకంబున నఖిలశరణులుం గడుభక్తిన్.
చ. సదమలమానసంబున రసాస్థలి యిక్కథ యెవ్వరేనియున్
జదివినవిన్న వాసిన నిశాకగనూళికృపా సమృద్ధిఁ బెం

పొదవఁగ భోగభాగ్యములు పొంది చిరా యురుపేతులై తుదిఁ
ముదమునఁ గాంతు రబ్జభవముఖ్యులకందని మోక్షసంపదన్. 408

వ. అని యిట్లు రేణుక గణాధీశ్వరుండు బాహులేయవృత్తాంతంబు సవి
స్తరంబుగాఁ జెల్వినఁ కుంభసంభవుండు నచ్చటి మౌనీశ్వరులును
సంతోషితస్వాంతు లై దేవా! భవదీయకృపావిశేషంబున సమస్త
సాధనహేతుకంబైన చరిత్రంబువినఁగలిగెఁ గృతార్థులమైతిమని పెక్కు
విధంబుల గొనియాడుచున్న వారల నుచితసల్లాపంబుల నీడ్కొని
యయ్యోగిపుంగవుండు నిజేచ్ఛంజనియె నబ్బాసవాలుగమియు నేత
త్కథాశ్రవణం బొనరింపుచు నెప్పటియట్ల సుఖంబుననుండిరి. 409

చ. వనరుహరాజతేజ! నవవాహన! కర్ణసమానదాన! పా
వన! శివలింగ సంగ సురవల్లభ! మంత్రవిశేషభాషణాం
చన! నగవర్య! ధైర్య రిపుసంచయఖండనశౌర్యధుర్య! శో
భన! సుగుణాలవాల! కవిబంధుబుధాశ్రితజాలపాలకా! 410

క. కంబర్పసదృశవితరణ, కందలితాంతాస్త్రశీతకరనిభరూపా
కుందాభకీర్తిపూరము, కుందాగ్రజబాహుబల యకుంఠితవిభవా.

ఉత్సాహము. శర్వశర్వరీంద్రచంద్ర తారదాభ్ర ఫేనగో
పార్వమాపతాశనేశ హారహీరశారదా
పర్వతాధినాథగోప పారదాబ్జతారకా
గిర్వరాత్మజాతతుల్య కీర్తిపూరితోర్వరా. 412

గద్యము. ఇది శ్రీమచ్చెన్నమల్లికార్జునకరుణాకటాక్షలబ్ధకవితామాధురీ
ధురీణ కౌశికగోత్రపవిత్ర సుకవిజనస్తుత్యాపాపయామాత్య పరిణీతం
బైన చెన్నబసవపురాణం బనుమహాప్రబంధంబునందు సర్వంబును
పంచమాశ్వాసము సంపూర్ణము.

చెన్నపురి : 'వాణీవిలాస' ప్రెస్సున ముద్రితము.—1925.

REHBOQE238

ఆంధ్ర గ్రంథములు.

శ్రీమదాంధ్ర భారతము-పద్యకావ్యము:—

అనేకవ్రాతప్రతుల సహాయమున చిరకాలమునుండి సంపూర్ణ పరిశ్రమముతో బరిష్కరింపబడినది. మేలు కాగితములపై స్ఫుటముగ నచ్చొత్తించి మంచి కాలికోబైండుచేయబడియున్నది.

7 సంపుటముల ప్రతి	1-కి రూ.	15	12
3 సంపుటములప్రతి	...	15	0
ఆది, సభాపర్వములుగల సంపుటము	...	2	4
ఆరణ్యపర్వము ,,	...	2	4
విరాటకోద్యోగపర్వములు ,,	...	2	4
భీష్మద్రోణపర్వములుగల సంపుటము	...	2	4
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,,	...	2	4
శాంతిపర్వము ,,	...	2	4
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు గల సంపుటము		2	4
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	6	8
యుద్ధపంచకము ,,	...	4	4
శాంతిసప్తకము ,,	...	4	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము.	...	6	0
డిటో అత్యుత్తమప్రతి, రెండుసంపుటములు		8	0

సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేకనూతనాంశములుచేర్చి చిన్నసైజున ముద్రించినారము. టీక, వివరణము మిక్కిలి విపులము; ఈవఱకు ప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నవి. మేలుప్రతి, కాలికోబైండు 3 8

బసవపురాణము, క్రొత్తకూర్పు ... 2 4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	REHBOOK E 238
పుస్తకం పేరు	చెప్పుకోదగ్గ ప్రయాణాలు
తారీఖు	16/12/23
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	287
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	1, 281
లేని పేజీలు	
తయారు చేసినవి	sandhya
పేజీలు విడదీసినవి	sandhya
స్కాన్ చేసినవి	pradhyusha
పరీక్ష చేసినవి	Lakshmi
పేజీలు సరిచూసినవి	
బైండింగు చేసినవి	
ప్యాకింగు చేసినవి	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good